A-000203

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## DEBATES.
### OFFICIAL REPORT

Sixteenth day of the Third Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 8th September, 1969.

The House met at Half Past Eight of the Clock.

*( Mr. Speaker in the Chair )*

## ORAL ANSWERS TO QUESTIONS

### LEGAL AID TO THE POOR

451 -

*1107 Q.—Sri S. Vemayya (Sarvepalli) :—Will hon. the Chief Minister be pleased to state ;

(a) the districtwise amount allotted and spent for the legal aid to the poor for the year ending 31-3 1960 ; and

(b) whether the expenditure has decreased to that of the corresponding previous year ?

The Minister for Education deputised the Chief Minister and answered the question (Sri P. V. Narasimha Rao) :—(a) A statement s placed on the Table of the House.

(b) There was no expenditure during 1967-68 in both the Andhra and Telangana regions. Hence the question does not arise.

## PAPERS LAID ON THE TABLE OF TH HOUSE

(VIDE ANSWER TO L. A. Q. No. 1107 (STARRED [* 451]

Statement showing the Districtwise Distribution and Expenditure under N. H. 19. 'General Administration–District Administration A (i)–4 Contingencies "Grant of Legal aid to poor and Deserving persons" for the Year 1967–68, 1968–69 and 1969–70.

| S. No. and name of the District. | Allotment for 1967-68. | Expenditure for 1967-68. | Allotment for 1968-69. | Expenditure for 1968-69 |
|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. |
| 1. Srikakulam | .. | .. | 200 | 150 00 |
| 2. Visakhapatnam | .. | .. | .. | .. |
| 3. East Godavari | 200 | .. | .. | .. |
| 4. West Godavari | .. | .. | .. | .. |
| 5. Krishna | .. | .. | .. | .. |
| 6. Guntur | .. | .. | .. | . |
| 7. Nellore | .. | .. | 300 | 247 [illegible] |
| 8. Kurnool | .. | .. | 200 | .. |
| 9. Chittoor | .. | .. | 300 | 100 00 |
| 10. Cuddapah | .. | .. | .. | .. |
| 11. Anantapur | .. | .. | .. | .. |
| Total .. | 200 | .. | 1,000 | 537-61 |
| 12. Hyderabad | 200 | .. | 500 | .. |
| 13. Nizamabad | 300 | .. | 300 | .. |
| 14. Karimnagar | 300 | .. | 500 | .. |
| 15. Mahaboobnagar | 800 | .. | [illegible]00 | .. |
| 16. Nalgonda | .. | .. | 300 | .. |
| 17. Warangal | 300 | .. | 300 | .. |
| 18. Medak | .. | .. | 300 | .. |
| 19. Khammam | 1,200 | .. | 1,200 | 1,085 99 |
| 20. Adilabad | 100 | .. | 200 | .. |
| Total .. | 2,700 | .. | 8,900 | 1,085-[illegible] |
| Grand Total | 2,900 | .. | 4,900 | 1,62[illegible]-63 |

శ్రీ ఎస్. వేమయ్య :—ప్రశ్నలో 2వ భాగానికి జవాబు చెప్పడం లేదు అన్నారు. దానికి కారణం ఏమి? Table మీద ఉంచినటువంటి జాబితా చూస్తే శ్రీకాకుళంగాని, విశాఖపట్నంగాని, మొత్తం గుంటూరు వరకు ఆరు జిల్లాలలో ఏమాత్రం ఖర్చు పెట్టినట్లు కన్పడడం లేదు. విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, క్రిష్ణా, గుంటూరు, నెల్లూరు, తరువాత కడప

అనంతపురంలో కూడా ఖర్చు పెట్టబడలేదు. దానికి కారణం ఏమిటి. అక్కడ దరఖాస్తులు రాలేదు అనేదానికి వివరణ ఇవ్వగలుగుతారా.

శ్రీ పి. వి. నరసింహారావు :—అంతేనండి. దరఖాస్తులు లేకపోవడం మూలాన ఖర్చుపెట్టడం జరగలేదు. అంతేకాదు అన్ని జిల్లాలలోను అదే result కన్పడుతుంది.

శ్రీ ఆర్. సత్యనారాయణ రాజు (నర్సపూర్) :—అధ్యక్షా, అసలు ఏదో క్రొత్తగా allot చేసిన గ్రామాలనుంచి దరఖాస్తులు రానట్లు కన్పడుతుంది. అసలు దీనికి కారణం గ్రామాలలో ఉన్నటువంటి హరిజనులు మొదలగువారికి, అసలు వారికి తెలియక ఒకవేళ పెట్టడం లేదేమో. ఎందుచేత ఇది ఉపయోగించుకోవడంలేదు. స్పష్టంగా enquiry చేసి వాళ్ల డబ్బు సద్వినియోగం చేసుకోవడంకోసం తెలియపరిచేటటువంటి విధానంకూడా ప్రభుత్వము తీసుకొంటె బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—అధ్యక్షా, ఈ విషయము ఇదివరకు ఆలోచించడం జరిగింది. ఇప్పుడు ఉన్నటువంటి నియమాలలో procedure లో కొద్దిగా ఇబ్బంది ఉంటె, దానిని మార్చి వీలైనంతవరకు అందరికి అందుబాటులో ఉండేటట్లు చేయడం జరిగింది. దీనికి publicity ఇవ్వడం అంటె, ఎంత పెద్ద ఎత్తున ఇస్తే సరిపోతుంది. సరి మనకు ఇచ్చింది 20 వేలు రూపాయలు, మరి publicity దానికి మించిపోతే, మళ్ళీ ఇబ్బంది వస్తుంది. Rules చాలా మార్చడం జరిగింది. చాలావరకు ప్రజలకు తెలుసును. Publicity అంటె, అంత పెద్ద ఎత్తున ఇవ్వడం బాగుండదేమో.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—దీన్ని గురించి ఇంతకుముందు మంత్రిగారి నోటీసుకు తీసుకువచ్చాను. కలెక్టరుగారి దగ్గర ఈడబ్బు పెడతారు. Case అయిన తరువాత, దానిని certify చేసిన తరువాత డబ్బు ఇవ్వాలి. అందువల్ల ఇది ఎక్కువ సద్వినియోగం కావడానికి, జిల్లా జడ్జికి డబ్బు మీద control మార్చడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇది కేవలం courts దగ్గర ఉన్నటువంటి కేసులకే కాదు, ఇతర కేసులకుకూడా ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు Revenue Department లో ఉన్న ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటికైతే collector దగ్గర ఉంచాము. అసలు applications రాకుండానే ఖర్చు జరగడం లేదు అని తెలుస్తున్నప్పుడు ఆ ఆఫీసర్లను మార్చడం మూలానా పెద్దగా జరిగేదేమీ ఉండదు.

శ్రీ ఎ. మాధవరావు :—అది కాదండి. జరిగేదేమిటంటె applications రాక కాదు. Advocate ను కూడా నియమించకుండా మీరు Judge కి మార్చకుండా Judge ఉత్తరువులు ఇవ్వలేకపోతున్నారు.

Sri P. V. Narasimha Rao :—We shall look into that aspect.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—చిత్తూరు జిల్లాలో వంద రూపాయలు ఖర్చు పెట్టారు. ఎన్ని కేసులకు పెట్టారు. ఇప్పుడు మనం అనుసరిస్తున్నటువంటి

విధానం ఏమిటి. ఏ విధానం ద్వారా ఇప్పుడు ఖర్చు చేస్తున్నాము ఇది ఎన్ని కేసులకు ఖర్చు పెట్టారో తెలియజేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు: —వందరూపాయలు అండి. 1, 2 కేసుల కంటె ఎక్కువఉండదు. సాధారణంగా 200 రూపాయలవరకు ఇవ్వడం జరుగుతుంది per case. I do not know exactly the number of cases, but Rs. 100 would obviously been either one or at the most two cases.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి): —అసలు మొత్తం ఇచ్చామని ప్రపంచానికి చూపించడానికి అగుపడుతున్నది గాని పనికోసం ఉద్దేశించిందికాదు ఇది. అందువల్ల ఎవరు దరఖాస్తుపెట్టుకొన్న డబ్బులేదని ముందుచెప్పుతారు. ఆతరువాత ఏమీలేదంటారు. Collector దగ్గరఉన్నా, ఎవరిదగ్గరవున్నా, అసలు application పెట్టుకోగానే ఇస్తారుని హామీఇస్తే చాలు. పెట్టిన applications రెండిటికి ఇస్తే చాలు. అదే publicity అవుతుంది.

శ్రీ పి. వి. నరసింహారావు: —డబ్బుఇవ్వడం రిరిగింది, applications వచ్చినమేరకు, ఇప్పుడు వెయ్యిరూపాయలు Collector దగ్గరవుంటె, 10 వేలు applications వస్తే, ఎవరికి యివ్వాలనే సమస్య వస్తుంది. అసలు applications వెయ్యిరూపాయలమేరకే రానప్పుడు, మనగౌరవసభ్యులు చెప్పేమాట ఎట్లా వుద్భవిస్తుంది ?

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) : —సరే applications రావడం లేదుగనుక ఖర్చుకాక పోవచ్చును అంటున్నారు. అదిఅలా ఉండగా, మొత్తము ఈరెండు సంవత్సరాల లెక్కలుచూస్తే 5, 6 వేలరూపాయలకంటె ఎక్కువఖర్చు పెట్టలేదని తెలుస్తుంది. కాబట్టి ఇది కేవలం లాంఛనప్రాయంగా ఉన్నదితప్ప మరేమికాదు. కాబట్టి, ఈమొత్తాన్ని increase చేయడం ఒకటి. రెండవది కేసుపూర్తి అయినతరువాత మొత్తం ఇచ్చేదానికంటె, కేసులు మొదట్లో registration చేసుకొనిన సందర్భములో దానికి అవసరమైన examinations మొదట్లో చేయించి కేసుపూర్తికాకముందే ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు: —కేసు పూర్తిఅయినతరువాత ఇవ్వడం లేదంటె. ఇటీవల కొన్నిమార్పులు చేశాము. Prima case ఉంటె, గనుక ఇవ్వడానికి అవకాశం ఉన్నది. మొట్టమొదట ఆకేసును చూడాలి. అతను poor అవునాకాదా అనేది ఒకటి. రెండవది, కేసుయొక్క merit చూచి, అది deserving ఇవ్వవలసిన యోగ్యత ఉన్నది అంటె, ఇస్తారండి.

శ్రీ టి. సి. రాజన్ (వలమనేరు) : —అధ్యక్షా, తాలూకా level లో కూడా ఈ legal aid committees నిర్మాణంచేశారు కాని ఒకసారి కూడా వాళ్లు సమావేశం అయిందిలేదు. ఈ rules ఏమిటో, applications ఎవరికి ఇవ్వాలో ఆ procedure ఎవరికి తెలియదు. ప్రజలకు ఆ procedure తెలియకపోతే applications ఎట్లా పెట్టుకుంటారు ? పేద ప్రజలనుంచి

దరఖాస్తులు లేనట్లుగా తెలుస్తుంది. కాని there are number of cases అందువల్ల దానిని కొంచము ప్రచారముచేసి పద్ధతిలో, పత్రికలలో ఉండే వాళ్లకు మీరు ఆదుకొంటారో పత్రికాముఖంగా తెలియజేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— వారుచెప్పింది కొంత వరకు నిజమే. ఇప్పుడు తాలూకా level లో కమిటీస్ ఇటీవల పెట్టడం జరిగింది. అవి అంత active గా పనిచేయకపోవడం మూలానకూడా ఈవిధంగా జరిగివుండవచ్చు. We shall try to activise those committees.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు):— ప్రభుత్వఉద్దేశం బాగా నే వున్నది. ఎవరైనా దీనిని వుపయోగించ దలచుకొంటె తాశీల్దారుకు apply చేయాలి. తాశీల్దారు దానిని approve చేయాలి తరువాత, ప్రతికోర్టుకు కొంతమందిని నియమించారు, to aid poor people Government instructions. ఈ విధంగా వున్నవని వారికి అవివంపిస్తే వారువచ్చి వీళ్ళకొరకు appear కావాలి, Lawyers ఏమో they should apply to the Government to get that ai because I am aslo in the list of advocates. ఇదివరకు 5 సంవత్సరాలుగా నేను ఒకరిని defend చేసిందిలేదు. ఈ ఇబ్బంది వున్నది. అందుకని ప్రభుత్వం వారు ఏకోర్టుఅయితే వున్నదో ఆకోర్టుకే deserving and poor persons కు fre aid ఇవ్వడం కొరకు అధికారం ఇచ్చినట్లయితే చాలా సౌలభ్యముగా ఉంటుంది. మీరు allot చేసిన డబ్బుకూడ వినియోగించుకోడానికి అవకాశం ఉంటుంది. అలాంటిది ప్రభుత్వము ఆలోచనచేసి చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు:— జిల్లాకు ఒక వెయ్యిరూపాయలుఉంటె, జిల్లాలో 10, 12 కోర్టులు ఉన్నచోట. మళ్లీ దానినికూడా విభజించి ఇవ్వాలంటె, అది మరీ చిన్నమొత్తం అయిపోతుంది. అదిఇవ్వడానికి వీలుండదు. జిల్లాకంటె lower levels కు వెళ్ళితే ఈడబ్బు చాలదు. చాలాఇబ్బందులు వస్తాయి. ఒక్కొక్క కేసులో వందరూపాయలుకూడా ఇవ్వడానికి వీలుండదు. కనుక ఇప్పుడు ఉన్నదానినే ఇంకా stream line చేయడానికి అవకాశం ఉన్నదేమో చూడవచ్చును. అందుచేత, ఇప్పుడు ఉన్నమొత్తంలో మరీ విభజించడంమాత్రం అతి సాధ్యపడదు.

Sri G. Sivayya- -You give the amount only to the District Judge at least, so that he can dispose it of very early.

శ్రీ పి. వి. నరసింహారావు:— అది మాధవరావు ఇప్పుడే సూచించినారు. That we shall look into.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు) :— Poor people కు legal aid ఇస్తున్నారు. బాగానే ఉన్నది What are the conditions to get this legal aid, and what is the procedure to get this legal aid? Another thing దరఖాస్తు applications వచ్చినప్పుడుకూడా, the Collector, who ever he is, is refusing the applications. Is it a fact.

శ్రీ పి. వి. నరసింహారావు: —ఇపుడు దీనికిసంబంధించి తాలూకాలలో కమిటీలు వున్నాయి. జిల్లాలలో ఒక కమిటీఉన్నది. అవసరం ఉన్నవాళ్ళు వారికి apply చేయాలి. వాళ్ళు అన్ని aspects చూస్తారు. ఈ apply చేసినటువంటివ్యక్తి బీదవాడు అవునాకాదా, ఇతను ఏకేసుకోరకైతే అడుగుతున్నాడో. దాని merit చూస్తారు. అందులో prima facie case ఉన్నదా అని చూస్తారు. ఇవి రెండుచూచి డబ్బుఇస్తారు. కనుక. procedure లో ఏమైనా కొంతఇబ్బందులు ఉన్నాయేమో, actual working లో కొంతఆలస్యం జరిగితే జరగవచ్చు గాని అసలుడబ్బు ఉండగా refuse చేయడంమాత్రం జరిగి ఉండదు. నాకు తెలిసినంతవరకు అటువంటికేసులు ఏవైనా గౌరవసభ్యుల దృష్టికి వచ్చినట్లయితే తెలపాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్) :-పబ్లిసిటీ ఇస్తే ఎక్కువ అప్లికేషన్సు వస్తాయి. కాబట్టి పబ్లిసిటీ ఇవ్వటం బాగుండదు; డబ్బు కొద్దిగా ఉంది అని చెబుతున్నారు. డబ్బు కలిగిన బలవంతులైనవారు పెట్టే లిటిగేషన్సుకు గురై అన్యాయం పొందుతున్న పేద వర్గాలకు సహాయం చేయటానికి అదనంగా డబ్బు ఇవ్వటానికి ఆలోచిస్తారా? పబ్లిసిటీ చేస్తే కేసులు ఎక్కువ వస్తాయని భయపడితే మీరు చేసే సహాయం నామకహా అవుతుంది.

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇపుడు మనం కేటాయించిన డబ్బు అంత పెద్దగా లేదు. కాబట్టి చాలా పెద్ద ఎత్తున పబ్లిసిటీ ఇవ్వటం సమంజసంకాదు. అయినప్పటికీ పబ్లిసిటీ జరుగుతూనే ఉన్నది. శాసనసభలో శాసనపరిషత్‌లో దీనిని గురించి చెబుతుంటే పబ్లిసిటీ జరగకుండా ఎందుకు ఉంటుంది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆస్తులు కోల్పోతున్నవారు కూడ ఉన్నారండి.

శ్రీ పి. వి. నరసింహారావు :—పేదవాడు అయిఉండి, డబ్బు పెట్టుకోలేక లిటిగేషన్‌లో తాను ముందుకు సాగలేక ధనవంతునితో అతనికి పోటీ పడే పరిస్థితిలో వీడికి కొంత సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో యీ స్కీము పెట్టబడింది. ఇంకా అవసరం ఉంటే దీనిని పెంచటానికి ప్రయత్నం చేయటానికి వీలుంటుంది. అంతకన్నా ప్రస్తుతం చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :—మన ప్రభుత్వం ఏదో ఆశయంకు కోసమని—ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీము పెట్టారు. దానిని పెద్ద ఫార్స్ చేశారు. అక్కడ స్థానికంగా బార్ అసోసియేషన్స్ ఉన్నవి. వారితో సంప్రతించి, దీనిని ఎఫెక్టివ్‌గా ఎట్లా ఇంప్లిమెంట్ చేయాలి అన్నది ఆలోచించి ఎక్కువ కేటాయిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—న్యాయవాదులను, ముఖ్యమైనవారిని సంప్రతించి యీ రూల్సు చేయటం జరిగింది. 66 లో మనం సవరించినటువంటి రూల్సు ఇదివరకుకన్నా చాలా బాగా ఉన్నవి; ఇవి సింప్లిఫై అయిఉన్నవి అని అందరు అన్నారు. వాస్తవానికి వర్కింగ్‌లో ధరఖాస్తులు రావటంలేదు. అంతకన్నా ఎక్కువ ఇబ్బందులు ఇందులో ఏమీ కనబడటంలేదు.

(శ్రీ) బి. వి. సుబ్బరామరెడ్డి (కాళహస్తి) :—కమిటీ ఉంది, కమిటీ చెప్పిన వారికి ఇస్తామన్నారు. ఆ కమిటీ అంటే ఎవరు? క్రిమినల్ కేసెస్‌కుకూడ ఇస్తారా? పేదవారు అంటే—ఎంత ఉంటే పేదవారు అని లెక్కలో తీసుకొంటారు?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—జిల్లాలో కలెక్టర్ చైర్మన్‌గా ఒక కమిటీ ఉంది. The Committee at the taluk level consists of the Tahsildar as Chairman and the Senior Block Development Officer as Vice-Chairman. One or two lawyers are members. అందులో ఒకరిద్దరు న్యాయవాదులు మెంబర్స్‌గా కూడ ఉంటారు. వారు మొట్టమొదట ఇవన్నీ పరిశీలిస్తారు.

(శ్రీ) సి. వి. కె. రావు (కాకినాడ) :—ఇందుకు చేసిన ఎలాట్‌మెంటు తక్కువే కాకుండా, చాలా అసంతృప్తిగా ఉంది. తూర్పు గోదావరి జిల్లాకు 67-68 లో 300 రూపాయలు ఎలాట్ చేశారు. సర్కారుజిల్లాలో ఇంక ఏ జిల్లాలోను ఎలాట్ చేయులేదు. తూర్పు గోదావరి జిల్లాలో 68-69 లో ఒకరు. కూడ ఎలాట్ చేయలేదు. దీనికి సంబంధించిన రూల్సు కాపీ టేబులుమీద పెడతారా?

Sri P. V. Narasimha Rao:—I have no objection, Sir. I can pl. ce a copy of the rules on the Table of the House.

(శ్రీ) ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—పశ్చిమగోదావరిజిల్లాకు సంబంధించినంతవరకు ఎట్టి కేటాయింపు జరగలేదు. దానికి కారణం అర్జీలు రావేగు అంటున్నారు. అర్జీలు వచ్చినా, రాకపోయినా సంవత్సరానికి ఇంత అని ఎలాట్‌మెంటు చేస్తారా? పూర్ మెన్ అంటే- డెఫినిషన్ ఏమిటో చెబుతారా?

(శ్రీ) పి.వి. నరసింహారావు :—జిల్లాకు వెయ్యి రు.లు చొప్పున కేటాయించాలని అనుకొన్నాము. గత సంవత్సరం ఏమీ ఖర్చు కాలేదని ఎలాట్‌మెంటు కాస్త తక్కువ చేసినప్పటికీ వెయ్యి రు.ల మేరకు దానిని పెంచటానికి అవకాశం ఉన్నది. ప్రతి జిల్లాకు ఇవ్వటానికి అవకాశం ఉన్నది. ఇటీవల ఏవైనా అప్లికేషన్స్ ఉంటే మళ్లీ దానిని వెయ్యి రూపాయలమేరకు పెంచటానికి ప్రయత్నం చేయవచ్చును.

### PENDENCY OF WRIT PETITIONS

452—

*971 (0584-1). Q.—Sri T. C. Rajan:—Will the hon. Chief Minister be pleased to state:

(a) whether it is a fact that a number of writ petitions against the Government are pending in the High Court for the simple reason that the Government have not filed counter affidavit;

(b) if so, how many writ petitions are pending against the Government from 1965 to date; and

(c) whether Government is contemplating to create any Liason Department to expedite the disposal of all these writ petitions?

Sri P. V. Narasimha Rao: —(a) No, Sir.

(b) About 4000, but this pendency is not due to non-filling of counter-affidavits.

(c) A Liaison Officer has already been appointed to do Liaison between the Departments of Government and the Government Pleader's Office in the High Court for expeditious disposal of all Petitions and for pursuing action.

శ్రీ టి. సి. రాజన్ :—3ర నుండి 4 వేల వరకు రిట్ పిటీషన్స్ పెండింగ్ లో ఉన్నవి. చాలామట్టుకు యీ కౌంటర్ ఎఫిడవిట్ వేయటంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నది. కొందరు రిట్ పిటీషన్ దాఖలు చేసినవారే ప్రభుత్వాన్ని లోబర్చుకొని కన్సర్న్ ఆఫీసర్సను యీ కౌంటర్ ఎఫిడవిట్ వేయటాన్ని ఆలస్యం చేయిస్తున్నారని నాకు తెలుస్తున్నది. లయిజాన్ ఆఫీసర్ సరిగా పని చేయటంలేదు. దీనిని ఎక్స్పిడేట్ చేసి యీ రిట్ పిటీషన్స్ త్వరగా డిస్పోస్-ఆఫ్ అయ్యేటట్లు చేయకపోతే మనకు రావలసిన సేల్సుటాక్స్, ఇన్కమ్టాక్స్—ఆగిపోతుంది, దీనికి ఏదైనా ప్రభుత్వం పరిశీలిస్తుందా?

శ్రీ పి.వి. నరసింహారావు :—గవర్నమెంటు ప్లీడర్ ఆఫీసు నుండి దీని వివరాలు కనుక్కొన్నాము. కౌంటర్స్ మనం ఇవ్వకపోవటంవలన సంవత్సరాల తరబడి కేసులు ఉండటం అన్నది అంత పెద్దగా లేదని తెలుస్తున్నది. కాకపోతే దానికి ఒక డ్యూరేషన్ ఉన్నది. హైకోర్టుకు కేసు వెళ్లినతర్వాత..............

శ్రీ టి.సి. రాజన్ :—పెద్ద-కాకపోతే ఎంత ఉంటుంది? అర్థ అయినా ఉంటుందా?

శ్రీ పి.వి. నరసింహారావు :—లేదని చెప్పారు. The Principal Government pleader has reported that cases of delay in the filing of counter-affidavits are not there. వారు లేవనే చెప్పినారు. నేను ఏదైనా కొద్దిగా ఉండవచ్చునని చెపుతున్నాను. మనం అనుకొన్నంత సీరియస్గా లేదని చెబుతున్నాను. డిస్పోజల్ కూడా సరిగా ఉన్నవని హైకోర్టువారు చెబుతున్నారు. They say that the disposals are more than the institution. ఏమైనా క్రింద జిల్లాలనుండి తాలూకాలనుండి ఫోగట్టా రావలసినచోట్ల కొంత కొంత ఆలస్యం అయితే జరగవచ్చును. ఇపుడు లెయిజాన్ ఆఫీసర్ను పెట్టిన తర్వాత కొంత ఇంప్రూవ్మెంట్ కనబడింది. We shall further see that the functioning of the liaison officer is improved.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట) :— 67 సంవత్సరం జనరల్ ఎన్నికలు అయిపోయిన దగ్గరనుండి ఇంతవరకు సర్వీసెస్నుండి ఎన్ని రిట్ పిటీషన్స్ గవర్నమెంటుకు ఎగెనెస్ట్గా ఫైల్ చేయబడినవి? అందులో ఎన్ని డిస్పోజల్ అయినవి? ఎన్ని గవర్నమెంట్కు ఎగేనెస్ట్గా అయినవి? అట్లా ఎగెనెస్ట్ అయినవి—ఆ జడ్జిమెంట్ సారాంశం గురించి సభ్యులకు సప్లయిచేస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :— దానికి వేరే ప్రశ్న వేస్తే సమాధానం తెప్పించి చెబుతాను. ఇది కేవలం కౌంటర్ ఎఫిడవిట్‌కు సంబంధించింది. I can get that information if a separate question is put.

శ్రీ కె. ప్రభాకరరావు :— రిట్ పిటిషన్ వేసినపుడు డిపార్టుమెంటల్ హెడ్ ఇచ్చే కౌంటర్‌కు, సెక్రటరీ ఫైల్ చేసే కౌంటర్‌కు మధ్య చాలా వ్యతిరేకంగా ఉండే పరిస్థితులు ఉన్నవి. ఉదాహరణకు— కర్ణపాలెం డ్రయినేజ్ రిట్ పిటిషన్‌లో సెక్రటరీగారు—శాంక్షన్ చేయటం తప్పు అని రిట్ పిటిషన్‌దారుతో అంగీకరిస్తూ కౌంటర్ తయారుచేశారు. చీఫ్ ఇంజనీర్ సమర్థిస్తూ చేశారు. ఈ లెయిజాన్ ఆఫీసర్ పరస్పర వ్యతిరేకంగా ఉండకుండా ఎఫిడవిట్ దాఖలు చేసే పద్ధతి అనుసరిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— ఆ విధంగా ఇద్దరు ఆఫీసర్స్ వేరు వేరుగా ఇస్తే అది పొరపాటు. అసలు యీ లెయిజాన్ ఆఫీసర్‌ను పెట్టడానికి అదికూడ ఉద్దేశ్యము. ఏదైనా—కారణం చేత ఆయన దానిని చేశారా, లేదా—అన్నది స్పెసిఫిక్ కేస్ ఉన్నట్లయితే చూస్తాను. I shall look into it and I will take that case from the hon. Member.

శ్రీ బి. నిరంజనరావు :— ఈ కౌంటర్ అఫిడవిట్ పడేవే కేసులలో— గవర్నమెంట్ ప్లీడర్స్ ఆఫీసులో జూనియర్స్ వేసిన రిట్ పిటిషన్స్‌దగ్గర యీ లేట్ అవుతున్నది. అది ప్రభుత్వదృష్టికి వచ్చిందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :— గవర్నమెంట్ ప్లీడర్ ఆఫీసులో ఆలస్యం జరగటంలేదు. ఈ ఆలస్యం అన్నది క్యూములేటివ్. అక్కడక్కడ కొద్ది ఆలస్యం జరిగినా, చివరకు ఎక్కువ ఆలస్యంఅవుతుంది. At many points we have to tighten up things. That is why a liaison officer is appointed and we shall see that functioning is improved so that he can become more effective.

శ్రీ జి. శివయ్య :— ఈ రిట్ పిటిషన్స్‌లో కొన్ని ఎమర్జెన్సీవి ఉన్నవి. అవి తొందరగా డిస్‌పోజ్ ఆఫ్ కావలసిఉంటుంది. ఉదాహరణకు—పుత్తూరులో ఒక డాక్టర్ ఉన్నాడు. The follwing doctors have been appointed tempoarily on non transferable basis in...... ..place'. అని అమర్జెన్సీ పీరియడ్‌లో ఆర్డర్ ఇచ్చారు. దానిప్రకారం ఎపాయింట్ చేశారు. ఆయనకు క్వాలిఫికేషన్ ఉన్నా, లేకపోయినా ఆయన ఐదారు సంవత్సరాలు పర్మినెంట్‌గా అక్కడ కూర్చున్నారు. తర్వాత ప్రభుత్వం వారిని ఊస్టు చేసింది. Then all those doctors have gone to High Court and filed writs and got stay of Govt. orders. అటువంటి సందర్భాలలో ఉన్న రిట్స్‌ను త్వరగా డిస్‌పోజ్ ఆఫ్ చేస్తే తప్ప, లేకపోతే అక్కడి ప్రజలకు చాలా ఇబ్బంది ఉంది. అటువంటి కేసెస్ డిస్టిన్‌గ్విష్ చేసి, ఏది ఎమర్జెన్సీ కేస్, ఏది కాదు అన్నది ఆలోచించి, ఎమర్జెన్సీ కేసెస్ త్వరగా డిస్‌పోజ్ ఆఫ్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

Sri P. V. Narasimha Rao :— I agree with the hon. Member although that particular case of Puttur he is referring to can be termed as emergency case is a different matter. But these cases have to be

listed as emergent and non-emergent and emergent cases will have to be attended to at once.

### ADDITIONAL MUNSIF-MAGISTRATE COURT AT PALASA

453—

*135 (1719) Q.—Sri N. Ramulu :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to start an Additional Munsif-Magistrate Court at Palasa in Srikakulam District; and

(b) if not, the reasons therefor?

Sri P. V. Narasimha Rao :—(a) Yes, Sir. Orders are being issued shortly.

(b) Does not arise.

(శ్రీ) ఎన్. రాములు :—అడిషనల్ కోర్టా, ఇండిపెండెంట్ కోర్టా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—అడిషనల్ కోర్టు.

### SENIOR CERTIFIED SCHOOLS

454—

*159 (2053) Q.—Sri R. Mahananda (Darsi) :— Will hon. the Chief Minister be pleased state:

(a) the number of Senior Certified Schools in our State for Boys and Girls, and the number of students in them:

(b) what are the activities introduced in these schools to correct character of the inmates and to eke out the livelihood;

(c) the expenditure incurred by the Government on these schools in 1966 67 and 1967–68; and

(d) the income derived by the sale of the goods produced by the students during the same period?

Sri P. V. Narasimha Rao :—(a) In all there are two Senior Certified Schools. One for boys and the other for Girls. Both the Schools are located at Hyderabad. There are 330 Boys School, while there are 77 Girls in the Girls Certified School. As there is only one institution for girls in the entire State it admits both the Senior and Junior girls.

(b) Senior Certified School for Boys:—Education up to elementary standard in the school is being given and inmates with good behaviour and educative background are admitted in out-side schools. The inmates will be trained in tailoring, blacsmithy, cane weaving and pottery according to their aptitude. Discipline is imparted at every stage. There is a library to improve their knowledge and ther are recreational activities like games scouts and debates.

Girls Certified School: – Education upto VII standard in the school is given and good behaviour girls are sent to out-side schools. Special classes are conducted in Hindi with the co-operation of Hindi Prachar Sabha. Regular classes are conducted in tailoring, embroidery, Knitting and oil painting. Instructions are given in morals and hygiene. Music and dance classes are conducted. Before and after school hours the children are engaged in gardening, outdoor and indoor games.

(c) The expenditure during 1966-1967 for Senior Certified School for boys was Rs. 2,23,547-04 ps. and that for Girls Certified School Rs 61,736-22. The expenditure during 1967-68 for Senior Certified School for boys was Rs. 2,68,941-95 ps. and that of Girls Certified School Rs. 73 001-00.

(d) The income derived by the Senior Certified School for boys during 1966-1967 was Rs. 1,825-25 while that of the Girls Certified School was Rs. 228-20. The income derived during 1967-68 by the Senior Certified School for boys was Rs. 2,805-31 and by the Girls Certified School was Rs. 154-79.

Sri D. Venkatesham :— What would be the nature of offences on account of which they are admitted in this school?

Sri P. V. Narasimha Rao :— These schools are meant for boys within a given age range. So, the specification of offences is not there. It is only age. If they fall within that range and if the Magistrate says that they may be sent to a certified school, instead of jail, they are sent.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : — ఏలూరులో ఉన్న స్కూలు ఏమిటి?

Sri P. V. Narasimha Rao :— That is a junior certified school; but not a shnior certified school.

### NELLORE DISTRICT JAIL

455—

* 180 (2324) Q.—Sri R. Mahananda .— Will hon. the Chief Minister be pleased to state :

(a) how many prisoners can be accommodated in the District Jail, Nellore ;

(b) the number of prisoners that are kept in the jail during 1967-68 ;

(c) whether any cottage industries are there in the Jail; if so, what are they; and

(d) the number of prisoners engaged in each industry and their earnings on an average in every month in 1967-68 ?

Sri P. V. Narasimha Rao :— (a) District Jail Nellore can accommodate 500 prisoners as detailed below:

| | |
|---|---|
| Convicts | 416 |
| Remand and under trial prisoners | 72 |
| Female Prisoners | 12 |
| Total | 500 |

(b) 1,11,169 prisoners were kept in the jail for defferent periods during 1967-1968.

(c) Yes, Sir, the following Cottage Industries viz. Carpentary, cotton tape weaving, Tailoring, Amber Charka and Dhobi are functioning in the jail.

(d) A statement showing the number of prisoners engaged in each industry month-wise and their earnings for each month is separately laid on the Table of the House.

## PAPER PLACED ON THE TABLE

*Statement showing the Number of Prisoners and their earnings in the industries of District Jail, Nellore*

( Vide answer to L. A. Q. No. 2424 [*455] )

| Sl. No. | Name of the month | Carpentry: Labour Engaged | Carpentry: Earning | Carpentry: Production | Cotton Tape: Labour engaged | Cotton Tape: Earnings | Cotton Tape: Production | Tailoring: Labour engaged | Tailoring: Earnings | Tailoring: Production | Dhobi: Labour engaged | Dhobi: Earnings | Dhobi: Production | Amberchorka: Labour engaged | Amberchorka: Earnings | Amberchorka: Production. |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | April 1967 | 908 | 1118.70 | 5593.50 | 502 | 131.35 | 656.75 | — | — | — | 100 | 10.19 | 50,96 | 40 | 65.86 | 65.86 |
| 2. | May '67 | 1014 | 1094.60 | 5473.00 | 1012 | 213.40 | 1067.00 | 44 | 222.76 | 232.76 | 108 | 10.58 | 52 92 | 297 | 62.30 | 62 30 |
| 3. | June '67 | 1077 | 1059 00 | 5295.00 | 843 | 235 20 | 1176.00 | 104 | 217.64 | 227·64 | 104 | 10·19 | 50.96 | 260 | 55·20 | 55.20 |
| 4. | July '67 | 999 | 1083.30 | 5416.50 | 997 | 111 72 | 558·60 | 100 | 120.39 | 130 39 | 104 | 10 56 | 52.78 | 260 | 67.72 | 67,72 |
| 5. | Aug. '67 | 921 | 1054.00 | 5270.00 | 350 | 118.80 | 594·00 | 64 | 4.01 | 4.51 | 208 | 10,54 | 52.71 | 260 | 47.80 | 47.80 |
| 6. | Sep. '67 | 679 | 431·00 | 2155.00 | 928 | 237.60 | 1188.00 | — | — | — | 208 | 11.10 | 55·51 | 260 | 57:62 | 57.62 |
| 7. | Oct. '67 | 884 | 680·60 | 3448·00 | 830 | 172.26 | 861.30 | — | — | — | 192 | 10.19 | 50.96 | 222 | 67.12 | 67.12 |
| 8. | Nov. '67 | 917 | 976.80 | 4884.00 | 243 | 39.60 | 198.00 | — | — | — | 200 | 10.57 | 52.85 | 250 | 72.62 | 72.62 |
| 9. | Dec. '67 | 916 | 975.40 | 4877·50 | 1004 | 198·00 | 990.00 | — | — | — | 208 | 10.47 | 52·36 | 260 | 87·06 | 37.06 |
| 10. | Jan. '68 | 792 | 939.90 | 4699.50 | 952 | 158·40 | 792.00 | — | — | — | 194 | 10.75 | 53.76 | 210 | 19.61 | 19.61 |
| 11. | Feb. '68 | 737 | 964.40 | 4822.00 | 646 | 118·80 | 594.00 | — | 112.00 | 122.00 | 194 | 10.19 | 50.96 | 216 | 28·40 | 28.40 |
| 12. | March '68 | 2120 | 797.30 | 3986·50 | 81 | — | — | 139 | 746.85 | 756 85 | 200 | 11·00 | 55,02 | 239 | 35.00 | 35.00 |
| | | 12,014 | 11,184.00 | 55,920.50 | 8668 | 1735.13 | 8675.65 | 451 | 1428,05 | 1474.15 | 2018 | 126·33 | 631.75 | 2774 | 616.81 | 616.31 |

శ్రీ సి. వి. కె. రావు :—నవంబరు 67 న 947 మంది లేబర్ ఎంగేజ్ అయి ఉన్నారు. వారు ఎర్న్ చేసినటువంటి 976 రూపాయలు. మార్చి 69 న 2120 మంది లేబర్ ఎంగేజ్ అయి ఉన్నారు. వారు ఎర్న్ చేసినది 797 రూపాయలు మాత్రమే. చాల డిస్క్రిపెన్సీ ఉన్నది. పని చేయడానికి తిండి సరిగా పెట్టడం లేదా?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఈ ప్రిజనర్స్ ఒక రకమైన వారు ఉండరు. రెండు రోజులు మూడు రోజులు శిక్ష అనుభవించే వారు కొందరు ఉంటారు. నెల రోజులు రెండు నెలలు అనుభవించే వారు కొందరు ఉంటారు. వాళ్ళ కెపాసిటి ఫర్ వర్క్ చాల వ్యత్యాసంగా ఉంటుంది. అందువల్ల ప్రిజనర్ అనే వాడిని మనం ఒక స్టాండర్డ్ వ్యక్తిగా భావించడానికి వీలు లేదు. ఇటువంటి వ్యత్యాసాలు రావడం సహజమే.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— నెల్లూరు జిల్లాలో 500 మంది ఖైదీలకు వసతి కలిగినటువంటి సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. మొత్తం ఆ సంవత్సరంలో రిలీజ్ అయిన వారు, అడ్మిట్ అయిన వారు అంతా కలిసి లక్ష పైచిలుకు అని చెప్పారు. అలా కాకుండా ఆ సంవత్సరంలో నెల గాని రెండు నెలలు గాని 500 పైగా ఎంతమంది ఉన్నారు అనేది కావాలి. మొత్తం లక్ష మంది అంటే మాకేమి అర్థం అవుతుంది. 500 మంది కంటె అదనంగా ఉంచుతున్నారని మా ఫిర్యాదు.

Sri P. V. Narasimha Rao:—The answer has been given in terms in which the question is put. ఈ రకంగా వేరే బ్రేకప్‌గా ప్రశ్న అడిగినట్లయితే అది కూడ తెప్పించి యిస్తాను. నెల్లూరు జైలులో ఒక వైపు రైల్వే అఫెన్సెస్ అని, ప్రొహిబిషన్ అని చాలమంది రోజు రావడం తెల్లవారి వెళ్ళిపోవడం జరుగుతూ ఉంటుంది. నాకు తెలుసును కనుక చెవుతున్నాను. These jobs do not really mean any overcrowding or inconvenience, Sir, by and large.

శ్రీ ఎ. మాధవరావు :—ఈ కేసులకు సంబంధించినటువంటివన్నీ లెక్కకు రాకుండా పోయేటటువంటి పరిస్థితులు అక్కడ ఉన్నాయి. తెలుసునా? దానిని గురించి ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—లేదు, We can look into it, Sir.

శ్రీ టి. పాపిరెడ్డి (ఆలూరు) :—ఈ జైలును ఎయిర్ కండిషన్ చేసే ఉద్దేశ్యం ఉన్నదా?

శ్రీ పి. వి. నరసింహారావు :— సభవారు దానికి ప్రత్యేకమైన డబ్బు కేటాయించినట్లయితే చేయకుండా ఎట్లా ఉంటాము లేకపోతే ఎందుకు చేయలేదని మళ్ళీ అడుగుతారుగదా?

DEEPENING OF BUCKINGHAM CANAL

456—

* 514 (2514) Q.—Sri G. Sivaiah :—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the Government will consider to take necessary steps to deepen and widen the Buckingham Canal in Andhra Pradesh and also Krishna Canal, Eluru Canal, Masulipatnam canal K. C. Canal for navigation purpose and

(b) what other steps would be taken by the Government to improve the inland Navigation in Andhra Pradesh ?

The Deputy Chief Minister (Sri J. V. Nasasinga Rao) :—

| | |
|---|---|
| (i) Buckinghm Canal : | yes. Sir |
| (ii) Krishna Canal or say Krishna East Bank Canal and Krishna West bank canal : | No, Sir. |
| (iii) Eluru Canal, Musulipatnam Canal : | No; Sir. |
| (iv) K. C. Canal : | No, Sir. |

(b) Various proposals for improvemet of water ways in the State have been sent to the Government of India for inclusion in the 4th plan. The Central working Group on Roads and other modes of Transportd have recommended schemes costing Rs. 24 lakhs only for inclusion in the Plan.

శ్రీ జి. శివయ్య :— బకింగ్‌హామ్ కెనాల్ గత 20 సంవత్సరాలలోగా ఎప్పుడైనా రిపేర్స్ చేశారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— వార్షిక్ మెయిన్‌టెనెన్స్ తప్ప యితర వర్క్స్ ఏమి కాలేదు. రిపేర్ కావాలనే ఉద్దేశ్యంతో ఒక స్కీము 1956 లోనే కేంద్ర ప్రభుత్వానికి రూ. 125 లక్షలది పంపబడింది. దానిని యిప్పుడ రివైజ్ చేస్తే రూ. 197 లక్షలు అయింది అది ఏట్లా అయినా ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో మద్రాస్ వారి నుండి, ఆంధ్ర ప్రదేశ్ నుండి తోగట్టా అంతా సేకరించేదానికి ఇన్‌లాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్టు కమిటీ వస్తుంది. ఇక్కడ 12 వ తేదీన వచ్చి నాతో కలుస్తుంది. వారు సీరియస్‌గా దీని ఇంప్రూవ్ చేయాలని ఆలోచిస్తున్నారు.

శ్రీ బి. నిరంజనరావు :— కేంద్ర ప్రభుత్వానికి పంపించామని చెప్పారు. దానిలో కృష్ణా జిల్లాలోని బందరు కాలువ గాని, ఈస్ట్ బ్యాంక్ కెనాల్ గాని ఇన్‌క్లూడ్ అయినాయా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— కాలేదని మనవి చేశాను.

శ్రీ బి. రత్నసభాపతి :— ఇదివరకు 67-68 లో నెల్లూరు జిల్లా దిగువకు యిది రిపేర్ చేయడానికి రూ. 10 లక్షలు శాంక్షన్ చేసి ఉన్నారు. అది ఎంత వరకు ఉపయోగం అయింది. అది సరిగా ఉపయోగపడిందా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— నార్మల్ మెయిన్‌టెనెన్స్ జరుగుతున్నది. ప్రత్యేకంగా ఫలాన రీచ్ విషయంలో కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ బి. రత్నసభాపతి :— సెంట్రల్ గవర్నమెంటువారు అలాట్ చేసిన .0 లక్షలు అవి.

శ్రీ కె. వి. నరసింగరావు :— సెంట్రల్ గవర్నమెంటువారు మూడవ ప్రణాళికలో రూ. 10 లక్షలు యిచ్చారు—for purchase of indigenous type of dredgers. అని డ్రెడ్జర్సు మాత్రం అప్పుడు కొనడం మాత్రం కాలేదు.

శ్రీ కె. ప్రభాకరరావు :—క్రితం సంవత్సరం యిదే ప్రశ్న పాపిరెడ్డి గారు వేస్తే మంత్రిగారు ఇమిడియేట్‌గా రిపేర్స్ చేయించడానికి కాంటెంప్లేట్ చేస్తున్నాము. నావిగేషన్ పర్పసెస్‌కు కూడ వీలుగా ఉండేటట్లు చేస్తున్నామని ప్రామిస్ చేశారు. దానిని గురించి యింతవరకు యాక్షన్ తీసుకొన్నారా ? తీసుకుంటే ఎంత డబ్బు ఖర్చు పెట్టారు ?

శ్రీ కె. వి. నరసింగరావు :—నార్మల్ మెయిన్‌టెనెన్స్ క్రింద రిపేర్స మాత్రం జరుగుతున్నాయి. ఒక పర్టిక్యులర్ రీచ్‌లో గతసారి చెప్పినప్పుడు బాగు చేయిస్తాము అని అన్నాము. అది చేయడానికి అప్పుడే ఉత్తరువులు యివ్వబడినాయి. కాని నేను యిప్పుడు మనవి చేసినది పూర్తిగా నావిగబుల్ చేసే దానికి ఆ గ్రాన్ మెంట్సు కొరకు.

శ్రీ వా, గాలి గోపాలకృష్ణయ్య :—ఇదివరకు మూడు కోట్ల రూపాయిలు సెంట్రల్ గవర్నమెంటు ఎలాట్ చేసి, దానికి స్కీము వెయ్యమని, సెంట్రల్ గవర్నమెంటు ఒక కమిటీని వేసి, యం. యల్. ఏ.లను అందరినీ పిలిచారు, సజెషన్స్ యివ్వమని, అప్పుడు, అడిగితే, దానిమీద ఆలోచిస్తున్నామన్నారు. అది ఏమైనది ? తరువాత, మొన్న తుఫానువలన రొంపేరుకు దెబ్బతగిలి, యీ కాల్వ పూర్తిగా యిసుక మేట వేసేసింది. ఇప్పుడు ప్రవాహం పోవడం లేదు. ఈ రెండు విషయాలనుగూర్చి చెప్పండి.

శ్రీ కె. వి. నరసింగరావు :—ఇప్పుడే నేను మనవి చేసినట్లుగా, సెంట్రల్ గవర్నమెంటువారు నియమించిన ఒక కమిటీకి నేడో రేపో యిక్కడకు వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇదివరకు మూడు కోట్ల రూపాయిలు ప్రొవైడ్ చేసి మమ్ములను పిలిచారు—మీరేమైనా సజెషన్స్ యిస్తారా ? అని. దానిపైన ఏమి చేశారో తెలియడంలేదు. ఇప్పుడు రొంపేరుకు దెబ్బతగిలి, అది కాస్తా మేట అయిపోయింది. ప్రవాహం పోవడం లేదు. దానిని గురించి ఏమి చేశారని అడుగుతున్నాను.

శ్రీ కె. వి. నరసింగరావు :—రొంపేరు గురించి ప్రత్యేక ప్రశ్న వేయండి. నావద్ద ప్రస్తుతం వివరాలు లేవు. ప్రత్యేక ప్రశ్న వేస్తే తెప్పిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మొన్న తుఫానుకు యిసుకమేట వేసుకునిపోయింది.

శ్రీ కె. వి. నరసింగరావు :—ఆ వివరాలు నావద్ద లేవు. ప్రత్యేక ప్రశ్న వేస్తే తెప్పిస్తాను. ఎక్కడ ఏమి జరిగిందో హఠాత్తుగా అడిగితే నాకు ఏమి

తెలుస్తుంది? ఇప్పుడు అడిగారు. ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు తెప్పిస్తాను అని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది తెలియకపోతే మీరు అక్కడ వుండడం, మేమిక్కడ వుండడం దేనికి? ఇంక యీ డిపార్టుమెంటు ఎందుకు? మొన్న వచ్చిన తుఫాను ఫలితంగా కమ్మమూర్ కెనాల్ ఆగిపోయింది, యిసుక మేట వేసుకుపోయింది, మైలున్నర, అదేమైనదని అడిగితే, తెలియదు అంటే యింక మీరెందుకు అక్కడ, మేమెందుకు, యీ డిపార్టుమెంటు ఎందుకు?

శ్రీ కె. వి. నరసింగరావు :—ప్రత్యేక ప్రశ్న వేస్తే నేను వివరాలు తెప్పిస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డీపెనింగ్ ఆఫ్ బకింగ్‌హామ్ కెనాల్ గూర్చి అడగడం జరిగింది. డీపెనింగ్ లేదూ, ఏమీ లేదు, మొత్తం కాల్వ పోతున్నదని చెబుతుంటే దాని సంగతి మాకు తెలియదు, ఎప్పుడో చెబుతామంటే ఎట్లా? మూడు నెలలు అయిపోయింది; అతీగతీ లేదు, అడిగితే, మాకు తెలియదంటారు.

శ్రీ కె. వి. నరసింగరావు :—నేను అదే మనవిచేస్తున్నాను. రిపేర్ను కొరకు 197 లక్షలు కావాలని ఒక స్కీము పంపించాము. అక్కడ ఒక కమిటీ వుంది. వారు ట్రాఫిక్ సర్వే అంతా చూచిన తరువాత, వారంతా స్వయంగా యిక్కడికి వస్తున్నారు — ఇన్‌లాండ్ వాటర్ ట్రాన్స్‌పోర్టు కమిటీ, వారు వచ్చి చూచిన తరువాత, ఎంతవరకు డబ్బు కేటాయించాలి? దానివలన ప్రయోజనమేమైనా వుందా, లేదా అనేది వారు నిర్ణయించేస్తారు. ఇంక, మొన్న సైక్లోన్ గురించి ప్రత్యేక ప్రశ్న వేస్తే వివరాలు తెప్పిస్తాను. తక్షణమే ఏమైనా రిపేర్ను చేశారా, లేదా అనేది మనవి చేస్తాను.

శ్రీ యస్. వేమయ్య :—నేను ఇంతకుముందు, లోగడకూడా వ్రాశాను. గుంటూరు జిల్లాలో, నెల్లూరు జిల్లాలో కొన్ని రీచెస్‌లో పడవలన్నీ నిలిచిపోతు న్నాయని వ్రాశాను — దానికేమీ రిప్లయ్ రాలేదనుకోండి. అప్పుడప్పుడూ చెప్పడమేమిటంటే—డ్రడ్జర్సు వస్తున్నాయి, కొత్తవి కొన్నాం, యిక మీదట యిబ్బందేమీ ఉండదు అని. అక్కడ పడవలన్నీ ఆగిపోతున్నాయి కాబట్టి, కనీసం వెంటనే దర్యాప్తు చేయించి, యీ రీచెస్‌లో మేటవేయకుండా చేసి, పడవలుపోవడానికి త్వరగా ఏమైనా చర్యలు తీసుకుంటారా, డీపెనింగ్ ప్రపోజల్స్‌తో ముడిపెట్టకుండా?

శ్రీ కె. వి. నరసింగరావు :—తప్పకుండా చూస్తాం.

Mr Speaker :—Question Nos. 457 458 and 469 relate to the same matter. Their answers may be read together.

### REORGANISATION OF TALUKS

457—

* 480 (2203) Q.—Sarvasri K. Butchirayudu (Kovvur) and R. Mahananda :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether there is any proposal with the Government to reorganise the taluks in the State in the interests of administrative convenience ; and

(b) if so, when it will be done ?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—(a)&(b):- Yes, Sir.

The Board's final report in the matter is still avaited.

### Constitution of New Districts

458—

*488 (2810) Q.—Sri K. Buthciah (Chilakaluripeta) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether any proposal is under consideration of the Government to constitute a new District consisting of some parts in Guntur, Nellore and Kurnool district ; and

(b) if so, the names of the Panchayat Samithis to be reorganised thereby ?

Sri P. Thimma Reddy :—(a) Proposal for the formation of a new district, with head-quarters at Ongole, and cons sting of portions carved out of the existing districts of Guntur, Nellore and Kurnool is under active considerationof the Government. A preliminary notification inviting objections and suggestions to the proposal is prepared to be issued shortly.

(b) The matter is still under consideration of the Government·

### New Districts

459—

*1018 (2422-M) Q.—Sri G. Siviah :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) at what stage the constitution of a new district inAndhra Pradesh stands ;

(b) what are the areas that are likely to be taken into the new dis'rict firkas in various districts ; and

(c) whether the Government will consider to create one more new district in Rayalaseema area in order to bring down the vast territory in each district in Rayalaseema area for a better and prosperous administration, if not why not ?

Sri P. Thimma Reddy :—(a) and (b) A proposal for the formation of a new district, with head-quarters at Ongole, and consisting of portions carved out of the existing districts of Guntur, Nellore and Kurnool is under active consideration of the Government. A preliminary notification inviting abjections and suggestions to the proposal is proposed to be issued shortly.

(c) Proposal for the creation of one more district in the Rayalaseema area is not now under consideration of the Government·

శ్రీ కె. బుచ్చిరాయుడు :— ఇప్పుడు ఒంగోలు హెడ్ క్వార్టర్స్‌తో ఏర్పడే కొత్త జిల్లా—గుంటూరు, నెల్లూరు, కర్నూలు పార్ట్స్‌తో కలిపి — అంటున్నారు, అది రాయలసీమకు చెందుతుందా; సార్కార్స్‌కు చెందుతుందా; తెలంగాణాకు చెందుతుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— తెలంగాణా విషయం అటుంచి, రాయలసీమ, సర్కార్స్ అనేవి వారవారగా లేవు....

శ్రీ కె. బుచ్చిరాయుడు :— ఇప్పుడు రాయలసీమ బోర్డును ఏర్పాటు చేస్తున్నారు, ఒంగోలు జిల్లా ఆ బోర్డు క్రిందికి వస్తుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— వారు అడిగిన ప్రశ్న సబబుగానే వున్నది. ఒకప్పుడు రాయలసీమ అనేట్లయితే....రాయలును మనస్సులో పెట్టుకుని మాట్లాడితే నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు రాయలవారి ఆధీనంలో వున్నాయి. అక్కడ ప్రత్యేకంగా వారుయుద్ధాలు చేయడం. శ్రీహరికోట ఐలెండ్ కుపోవడం, దేవళాలు కట్టించడం....ఆరకంగా ఆయనకు నెల్లూరు జిల్లాతో పెద్ద సంబంధంవుంది. తరువాత, రాజకీయ కారణాలవలన ..

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— శ్రీకాకుళం జిల్లాలో పొట్నూరు వరకు దిగ్విజయం చేసి, అక్కడ స్థంభం పాతారు. ఈ మధ్య అంతాపోయిందా? నెల్లూరు మాత్రం జ్ఞాపకం వుందా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— నేను మొట్టమొదటనే మనవిచేశాను. రాయలసీమ అనీ, సర్కార్స్ అనీ లేదు. కాని చరిత్రలో కొన్ని కారణాలవల్ల, కొన్ని పరిస్థితులవల్ల రాయలసీమ అనీ, సర్కార్స్ అనీ అనుకుంటున్నాం. అందువల్ల వారవారగా ఏమీలేవు. ఈ జిల్లా— ఇప్పుడు రాయలసీమ అనుకునే కర్నూలు జిల్లా, సర్కార్స్ అనుకునే గుంటూరు జిల్లా, ఇద్దరికీ కావలసిన నెల్లూరుజిల్లా, మూడు జిల్లాలనుంచి తీసుకుని ఏర్పాటు చేస్తున్నాం.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— ఇది రాయలసీమ బోర్డు పర్వ్యూ క్రిందికి వస్తుందా, రాదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఆ విషయం నిదానంగా చెబుతాను.

Sri G. Sivayya :—The hon. Minister said that they are considering the question of reorganisation of the taluks. At what stage is the consideration? Is it mere "consideration" or only just at the thinking process or any effective steps being taken in this regard. Further, may I know the intention of this Government to bring into existence a new District in this coastal area and not bring into existence a new District in Rayalaseema area?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— తాలూకాలకు సంబంధించి— కాళహస్తి తాలూకా చాలా పెద్దది. 92, 96 పంచాయితీలు వున్నట్లుగా వుంది. అక్కడ ఏర్పేడు అని ట్రంకురోడ్డులోనే వుంది. దానిని హెడ్ క్వార్టర్స్‌గా ఒక తాలూకా చేయాలని ఒక ప్రపోజల్ కన్సిడరేషన్‌లో వుంది. తరువాత, పెట్‌పల్లి అని,

కరీంనగర్ జిల్లాలో వుంది; అది సబ్ తాలూకాగా వుంది. దానిని అప్‌గ్రేడు చేయాలనే ప్రపోజల్ వుంది. పుంగనూరు తాలూకానుంచి కొన్ని గ్రామాలు తీసి పలమనేరులో చెయ్యాలని కొన్ని ప్రపోజల్స్ వున్నాయి. గజపతినగరం గురించీ యీ మధ్యనే స్వయంగా మనవి చేయడం జరిగింది. ఆ రకంగా తాలూకాలలో వర్కింగు సౌకర్యం కొరకు ఏమైనా మార్పులు చేయడం గాని, సబ్ తాలూకాలను హెడ్ క్వార్టర్సు తాలూకాలుగా చేయడం గాని, కొన్ని ప్రపోజల్స్ వున్నాయి. తరువాత, ఫ్లాక్సు 800 పైన వున్నట్లుగా వున్నది, తాలూకాలు 200 వున్నట్లుగా వున్నది. ఒక్కొక్క బ్లాకును ఒక్కొక్క తాలూకా చేయడమనేది కూడా....ఒక ఆలోచన ప్రభుత్వంలో వుంది. ఈ విషయాలన్నీ కూడా బోర్డ్ ఆఫ్ రెవిన్యూ వారు చూస్తున్నారు. కొంతవరకు అవి కలిసి వచ్చాయి.

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల):— ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేయడానికి స్టెప్స్ తీసుకుంటున్నామన్నారు. ఆ కొత్త జిల్లా ఏర్పాటుకు అయ్యే ఖర్చు గురించి ఏమైనా అంచనా వేశారా? అయితే ఎంత అవుతుంది? ప్రస్తుతం మన రాష్ట్రం వున్నటువంటి ఆర్థిక దుస్థితిలో యీ ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వం భావిస్తున్నది?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అవన్నీ యోచించే, ప్రత్యేక జిల్లా అవసరమనుకున్నాం, చేస్తున్నాం.

శ్రీ ఎ. మాధవరావు:—ఇట్లా పీస్‌మీల్‌గా చేసే బదులు ఒక కమిటీని నియమించి, రాష్ట్రంలో ఏ ఏ జిల్లాలో, ఏ ఏ తాలూకాలలో ఏ విధంగా పరిపాలనా సౌలభ్యం కొరకు ఎట్లా చేస్తే బాగుంటుందో ఆలోచింపజేసి, దానిని అమలుజరుపుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇంకా ఏమైనా ప్రపోజల్స్ వుంటే ప్రభుత్వం కన్‌సిడర్ చేస్తుంది. ఒక కమిటీనివేసి పరిశీలించాలని అనుకుంటే అప్పుడు యోచిస్తుంది ఆ విషయం.

శ్రీ టి. జి. తిమ్మయ్యశెట్టి (ఆదోని):—ఆదోని తాలూకాలో ఎమ్మిగనూరు సబ్-తాలూకా ఒకటి వుంది. అది చాలా పెద్ద తాలూకా అని, దానిని బైఫర్‌కేట్ చేయాలని, యిదివరకు ఒక ప్రపోజల్ వుంది. దానికి తోడుగా, గుత్తి తాలూకాలో ఉరవకొండ, గుంతకల్లు చేరి....అది కూడా చాలా పెద్ద తాలూకా అని చెప్పి అనుకుంటున్నారు. అది కూడా విభజించే దానిలో లెక్క వేసుకుంటారా? అది కూడా కన్సిడర్ చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కన్సిడర్ చేస్తాం.

శ్రీ బి. రామసుబ్బారెడ్డి (కాళహస్తి):—తాలూకాను, జిల్లాను బైఫర్‌కేట్ చేసేటప్పుడు జనాభానుబట్టి చేస్తారా, వైశాల్యాన్నిబట్టి చేస్తారా, ఆర్థిక సౌష్టవాన్నిబట్టి చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అన్నీ చూస్తాం.

Sri D. Venkatesam :—Has the Government received any representation at any time for the formation of this new District or what are the reasons which promoted the Government for the bifurcation of these Districts? Will the Government kindly enlighten us as to what is the cost involved for forming this new District, Sir?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పబ్లిక్ నుండి అప్పుడప్పుడూ, సభలు జరిగినప్పుడు, సమావేశాలు జరిగినప్పుడు, జిల్లాలు పెద్దవిగా వున్నప్పుడు, జనాభా ఎక్కువగా వున్నప్పుడు, యీ ప్రపోజల్స్ వస్తూ వుంటాయి. కర్నూలు జిల్లా విస్తీర్ణం 9 వేల చ. మైళ్లు. విస్తారం చాలా ఎక్కువగా వున్నది. 18 తాలూకాలు వున్నాయి అనుకుంటాను. అదే విధంగా, నెల్లూరుకూడా దాదాపు 8 వేల చ. మైళ్లు వున్నది. చాలా పెద్ద ఏరియా. గుంటూరు జిల్లా పాపులేషన్ 30 లక్షలకు వస్తున్నది సంవత్సరానికి ఒక లక్ష పెంచేస్తున్నట్లుగా వున్నారు. కర్నూలు జిల్లా పాపులేషన్ 19 లక్షలు వుంది. It is a big area. తరువాత, నెల్లూరు జిల్లాలో 20 లక్షలు వున్నది. పాపులేషను చూచినా, ఏరియా చూచినా పెద్దవిగా వున్నాయి కాబట్టి నాలుగవజిల్లా ఏర్పాటు చేయడం అవసరమని భావించడం జరిగింది. The 4th District was felt necessary to be carved out.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— గవర్నమెంటు రెండు లక్షలు అనడంకంటె చంపేసే ఆలోచన వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లేదు, గోపాలకృష్ణయ్యగారుకూడా హెల్పు చేయవచ్చు పాపులేషను పెంచడానికి.

శ్రీ ఎన్. రాములు :—శ్రీకాకుళం జిల్లాలోని పలాస సబ్ తాలూకాను తాలూకాగా చేసే ఆలోచన వున్నదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వారు చెప్పే సలహా తీసుకుంటాను. వారు యింకా ఏదైనా వ్రాస్తే మేము తప్పకుండా వాటిని గురించి ఆలోచిస్తాము. We will certainly consider.

ASSIGNMENT OF BANJAR LANDS

460—

*491 (2349) Q.—Sri P. Gunnayya [Put by Sri Vavilala Gopalakrishniah] :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that applications requesting for the assignment of Banjar land of 200 acres were sent on 29-12-1968 to the Government by the Harijans of Kotipalli village, Bobbili Taluk, Srikakulam District; and

(b) if so, the action taken by the Government on the said applications?

Sri P. Thimma Reddy :—(a) A petition dated 20-12-1968 of Sri R. Asirayya and 26 other Adi-Andhras of Kotipalli village for assignment of Government banjar land measuring Acs. 105 in the village was received by Government.

(b) Action is being taken by the Tahsildar, Bobbili to assign land to all the 27 applicants.

(శ్రీ) ఆర్. సత్యనారాయణరాజు :—200 ఎకరాలు ఆ గ్రామాలలో ఎవరిచేతిలో నైనా ఆక్రమణలో వున్నదా, ఆక్రమణలో లేదా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అట్లాలేదు. వీరిలోనే 12 మంది తలోక రెండు ఎకరాలు దున్నుకుంటున్నారు. అదికూడా వారికి యివ్వడం జరుగుతోంది.

(శ్రీ) ఎస్. వేమయ్య :—68 వ సం.లో ధరఖాస్తులు వున్నాయి. యాక్షను తీసుకోబడుతోంది అంటున్నారు. ఆలస్యం అవుతుంది, తొందరగా చేయిస్తారా?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—డిసెంబరులో పిటిషను వచ్చింది, పంపడం జరిగింది. ఈ ప్రశ్న పంపిస్తే తహశీల్దారు చేసేస్తున్నారు. ఆలస్యం లేదని వ్రాశాడు.

### MISAPPROPRIATION OF FUNDS IN KODAKONDLA P. S.

461—

* 33 (6620) Q.— Smt. N. Vimaia Devi (Chennur) :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether the hon. Minister, Panchayati Raj is in receipt of a letter Dt. 22-8-1967 from Smt. N. Vimala Devi, M. L. A. regarding the misappropriation of the funds of the Kodakandla Samithi, Warangal District by the Ex-Senior Account-int of the said Samithi; if so, the action taken thereon; and

(b) whether the B. D. O. Kodakandla, Collector, Warangal and Special Secretary Panchayat Raj Department are in receipt of a letter dated 21-11-1967 from Smt. N. Vimala Devi, M. L. A. about the misuse of powers by the Panchayat President of Kodakandla Panchayat Samithi, Warangal district and if so, the action taken thereon?

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy) :—(a) The answer is in the affirmative. A report from the Collector of Warangal in the matter has been obtained and is under examination.

(b) The Block Development Officer, Panchayat Samithi, Kodakandla was in receipt of the said letter. The Collector, Warangal had received a copy of the same. No such letter was received by the Government. The irregularities committed by the president in sanctioning certain works in anticipation of approval of Standing Committees were subsequently rectified by obtaining ratification by the Standing Committees concerned. In respect of certain other works wherein the President had exceeded his powers in sanctioning them, the concerned Standing Committees have yet to ratify the sanction. The Block Development Officer, Kodakandla is reported to have been initiating neecssary action to get the remaining items placed before the ensuing Standing Committees for obtaining their ratification. It may also be pointed out that the President, Panchayat Samithi, Kodakandla has been removed from his office by the Government in G. O. Ms. No. 597 P. & P. R. dated 27-9-68 consequent on the no confidance motion successfully carried against him by the Samithi members.

(ఎ) అవును; కలెక్టరు దగ్గరనుంచి రిపోర్టు వచ్చింది. అది విచారిస్తున్నాము.

బి. అవును. ఈ ప్రెశిడెంటు చేసిన ఇర్రెగ్యులారిటీస్ స్టాండింగు కమిటీ ముందు పెట్టి కొన్ని రాటిఫై చేయించుకున్నాడు. ఇంకావున్న ఇర్రెగ్యులారిటీస్ రాటిఫై చేయడానికి బి.డి.ఓ. గారు ఆలోచిస్తున్నారు. (ఇంటరప్షన్) అది స్టాండింగు కమిటీముందుపెట్టి రాటిఫై చేయించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రెశిడెంటుగారిమీద నో కాన్ఫిడెన్సు మోషను పాస్ చేయడంవల్ల వారిని రిమూవ్ చేయడం అయింది.

శ్రీ కె. గోవిందరావు(అనకాపల్లి):—67 లో పెట్టిన పిటిషను ఇది. అంతకుముందు ఎంతకాలం క్రితం జరిగిందో అసలు యిది. మంత్రిగారు చెప్పిన దానినిబట్టి ఒక్కొక్కటి నెమ్మదిగా రాటిఫై చేయించుకుంటున్నారు. ఇంకా ఎంతకాలం యిస్వదలచుకున్నారు రాటిఫై చేయించుకోడానికి?

శ్రీ టి. రామస్వామి :—రాటిఫై చేయకపోతే-స్టాండింగు కమిటీ రాటిఫై చేయకపోతే ఆ ప్రెశిడెంటు మీద సర్చార్జి వేస్తారు.

శ్రీమతి ఎన్. విమలాదేవి:—ఈపరిస్థితి మేము ప్రభుత్వానికి తెలియచేసినది 22-8-67 న. రెండు సంవత్సరాలపైన యిప్పటికి సమాధానం వచ్చింది. స్టాండింగు కమిటీలో పెట్టి సభ్యులముందరకు తేవడం జరిగిందంటున్నారు. అది నిజమైన సంగతి కాదు ఈ రామిరెడ్డిగారనేవారు సీనియరు అకౌంటెంటు వీరు ఎంతడబ్బు తిన్నారు? వారిమీద తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ టి. రామస్వామి :— ఇది టెంపొరరీ మెస్ప్రోప్రియేషను. రామిరెడ్డి గారు చేసినది 4,889.60 రు లు. ఒక సంవత్సరం అయిన తరువాత బి.డి.ఓ. నోటీసు యిస్తే అపేళ డబ్బు కట్టేశారు. బి.డి.ఓ. గారు సస్పెండు చేసి, క్యూమలేటివ్ ఎఫెక్టుతో రెండు సంవత్సరాలు ఇంక్రిమెంట్సు ఆపుచేసి పనిష్‌మెంటు యిచ్చారు. అపీలులో ప్రెశిడెంటుగారు ఆ క్యూములేటివ్ ఎఫెక్టు తీసేసి రెండు ఇంక్రిమెంట్సు స్టాప్ చేస్తే సరిపోతుంది అన్నారు. మాకు ఉత్తరం వచ్చిన తరువాత నేను మళ్లా సబ్‌కలెక్టరుకు పంపి ఎంక్వయిరీ చేయించాను. అందులో వారు పనిష్‌మెంటు ఇనాడిక్వేట్ అన్నారు. వారికి నోటీసు యిచ్చి ఆ పనిష్‌మెంటు ఇన్‌హాన్స్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీమతి ఎన్ విమలాదేవి :—పదివేలపరకూ తిన్న సీనియరు అకౌంటెంటుపైన రెండు యింక్రిమెంట్సు ఆపమని ప్రభుత్వం తెలిపిన సంగతి వాస్తవమే. కాని సమితి ప్రెశిడెంటు దానిని త్రోసిపుచ్చి, అతనినుంచి అపీలు తీసుకొని రెండు ఇంక్రిమెంట్సు ఆపడం లేకుండా చేయడానికి చూస్తున్నారు, దానిపైన ఏమిచర్య తీసుకుంటారు?

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు వారికి యిచ్చిన పనిష్‌మెంటు యింకా ఎక్కువ చేయాలనే ఉద్దేశ్యంతో వారికి నోటీసు యిచ్చిన తరువాతగాని చేయడానికి లేదు.

శ్రీ కె. బుచ్చిరాయుడు : — మంత్రిగారు రాటిఫై చేసుకుంటున్నారు అన్నారు. మిస్ప్రోప్రియేషనుకూడా రాటిఫై చేయవచ్చా?

శ్రీ టి. రామస్వామి :—మిస్ప్రాప్రియేషను చేసినది రాటిఫికేషను కాదు. ఆ ప్రెశిడెంటు కొన్ని ఖర్చులు పెట్టారు స్టాండింగు కమిటీ శాంక్షను లేకుండా వాటిని రాటిపై చేయించుకుంటున్నాడు. మీస్ప్రాప్రియేషను వున్న అమౌంటు కట్టేశారు.

Sri G. Sivayya :—Is it a fact that the Senior Accountant and the Loans Inspector of the Samithi have collected about Rs. 1401.34 by issuing manuscripts in the beginning and misappropriated the same amount for a short period and then when questioned they have accounted for the amount other than Rs. 4000 and odd.

శ్రీ టి. రామస్వామి :—మిస్ప్రాప్రియేషను అయిన మొత్తం వసూలు చేశారు. 1401.34 రు. లు అందులో సీనియరు అక్కౌంటెంటు చేసినది టెంపొరరీ మిస్ప్రాప్రియేషను 4,639 కృష్ణమూర్తి అనే జూనియర్ అక్కౌంటెంటు చేసినది 3,938 లోన్సు ఇన్‌స్పెక్టరు చేసినది 887 రు. లు.

శ్రీ జి. శివ్వయ్య :—ఈ వసూలు చేసినది 14 వేల చిల్లిర జమ్రావాశారా? Has it been credited to the account on the same or the next day or have they kept the entire amount for a certain period with them and then credited ?

శ్రీ టి. రామస్వామి :—కలెక్టరుగారి రిపోర్టు ప్రకారం ఈ మూడు అమౌంట్సు కూడా ఒక సంవత్సరం వరకూ వారి దగ్గర వున్నాయి. టెంపొరరీ మిస్ప్రాప్రియేషను చేశారు.

Sri Vavilala Gopalakrishnayya :—The balance amount of Rs. 4639 was kept with him from 20-4-66 to 28-4-1967, i. e., for one year and his amount has not been remitted by him till the B. D. O. issued stern directive on 25-4-1967. This clearly shows an act of temporary misappropriation.

అంటే, కొంత కాలం కొంత డబ్బు వాడుకోవచ్చునన్నమాట. ఎప్పుడు కట్టాడు ? కలెక్టరుకు యిప్పుడు వ్రాశామంటున్నారు. ప్రత్యేకంగా అందులో అప్పులు వున్నారా ?

శ్రీ టి. రామస్వామి :—వారు చెప్పినట్లుగా 22-4-66 వ తేదీ నుంచి 25-4-67 వరకూ, బి. డి. ఒ. నోటీసు యిచ్చే వరకూ అతని దగ్గర ఆ డబ్బు వుంది. వెంటనే డబ్బు కట్టేశాడు కాబట్టి టెంపొరరీ మిస్ప్రాప్రియేషను అంటున్నాము. అప్పుడు కూడా కట్టకపోతే పర్మనెంటు మిస్ప్రాప్రియేషను అవుతుంది. బి. డి. ఒ. యిచ్చిన పనిష్‌మెంటు చాలదని కలెక్టరు రిపోర్టు చేశారు. We are taking action. We will certainly enhance punishment

Mr Speaker :—They are taking necessary action against all of them who were responsible for misappropriation. What else do you want the Minister to do ?

శ్రీ ఎ. మాధవరావు ;—ఇది క్రిమినల్ అఫెన్సు అవుతుంది కాబట్టి చార్జి పెట్టదలచుకున్నారా ? That he has not stated.

*re* :—The Labour Minister continues as President of I.N T.U.C.

As soon as any person becomes a Minister he should cease to be the president or office-bearer of any other private organization. He is continuing as the head or an office bearer of many labour organizations. That is not fair. Therefore, will he consider to resign from them?

Mr. Speaker :—He will consider about it.

Sri Konda Lakshman Bapuji :—It is a well established policy throughout the country and the world but it is not being practised here. When the Minister is there, I would request you to kindly allow him to state what he wants to say.

Mr, Speaker :—I am not asking him to make any statement about it. He said he will consider about it.

శ్రీ జి. సంజీవరెడ్డి :—ఆ సజెషన్స్ నేను ఒప్పుకోవడంలేదండి. నాకు అటువంటి అబ్లిగేషన్ లేదు. ఇదేవిధంగా తోతిబాసుగారు కలకత్తాలో డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు, వారు నంబర్ ఆఫ్ యూనియన్స్‌కు ఉన్నారు. అదేవిధంగా థామస్‌గారు నంబర్ ఆఫ్ యూనియన్స్‌కు ఉన్నారు.

Mr. Speaker :—You also get information from other State Governments regarding the practice which is followed in other States మిగతా రాష్ట్రాలలో అంతా ఏమి చేస్తున్నారో ఆ సమాచారము తెప్పించండి.

శ్రీ జి. సంజీవరెడ్డి :—ఆ సమాచారము నా దగ్గర ఉందండి. అటువంటి ప్రొహిబిషన్ నాకు ఏమీ లేదు. ఉండాలా వద్దా అనే నిర్ణయము నేను చేసుకోవాలి.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—అధ్యక్షా, మన మంత్రిగారు చెప్పినటువంటి విషయం చాలా కాంట్రవర్షియల్ విషయం. ఎందువల్లనంటే, కేంద్ర ప్రభుత్వమునుంచి చాలా స్పెసిఫిక్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. ఒకసారి మంత్రి అయిన తరువాత మరొక నాన్-అఫిషియల్ ఇన్‌స్టిట్యూషన్‌లో తాను హెడ్‌గా గాని ఆఫీసు బేరర్‌గా గాని ఫంక్షన్ చేయడానికి వీలులేదని స్పెసిఫిక్‌గా సెంట్రల్ గవర్నమెంటువారు ఇచ్చిన సందర్భము ఉన్నవి. అందువలన, ఇప్పుడు వాళ్లవారి ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారము వెళ్లుతున్నారా లేకపోతే ఎక్కడైనా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్‌ను డిస్‌ఒబె చేసి అనేక సంఘటనలు జరుగుతూంటే ఆ సంఘటనలు మాత్రము ఇక్కడ దృష్టికి తీసుకువచ్చి నేనుకూడా వ్యవహరించవచ్చును అనేది ఇప్పుడు చాలా స్పష్టంగా విచారించవలసియున్నది. ఎందుకంటె నాన్-అఫిషయల్ ఇన్‌స్టిట్యూషన్స్ వక్రమంగా పనిచేయడానికి అవకాశం ఉండదు. ఎప్పుడైతే మంత్రి నాన్-అఫిషయల్ ఇన్‌స్టిట్యూషన్‌కు హెడ్‌గా ఉంటాడో అందులో నాన్-అఫిషయల్స్ తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా ప్రకటించడానికి అవకాశము ఉండదు. ప్రభుత్వానికి చెప్పడానికి అవకాశము ఉండదు.

శ్రీ కె అచ్యుతరెడ్డి(కొడన్‌గల్) :—మినిష్టర్ ఆ కంసర్డ్ పోర్ట్‌పోలియో పెట్టుకొని ఆ విధంగా ఉండవచ్చునా అనేది సమస్య.

Mr. Speaker:—I have asked him to ascertain information from other states-the practice that is followed in other states as well as in other countries also.

Sri Pragada Kotiah:—There are instructions on this. I would request the hon. Minister to place on the Table of the House a copy of the instructions issued by the Government of India in this regard. They are very specific that no Minister should continue as an office-bearer or a member of any non-official institution.

Sri V. B. Raju :—Even though the matter is not on the agenda, but a very important matter has been raised in the House. I do not want a wrong precedent to be created in the State. The hon. Minister himself will consider how it would look like when he is the Labour Minister and President of the Unions and if any matter has to be decided by the Government. It is a very dangerous situation. He need not ask any Government from other States. The hon. Minister, when joins the Cabinet, he should take the permission of the hon. Chief Minister as to in what organization he can continue to be an office-bearer. If I remember correct, the hon. Chief Miniter uses his best discretion. In fact, this House is also concerned. This House would never like that the hon. Labour Minister should be the President of a Labour Union. That is the very fundamental point. We

should not create bad precedents. I request the hon. Minister to give a serious consideration to this matter.

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—I have asked the Secretary again to make any changes, if necessary, in consultation with the leaders of all the parties in the House regarding the changes to be made in the arrangements which have been made for regulating admission of non-members within the premises so as not to cause any kind of inconvenience to the hon. members who want to attend the proceedings of the House. I have sent a note to the Secretary Within about half-an-hour or one hour, in consultation with all the leaders of the parties, he will be making some changes.

Yesterday, you made one suggestion that policemen whether in uniform or not, should not be allowed inside the premises of the House for regulating admission or whatever it may be. So far as I know, the practice so far as this House is concerned in the past--we have been requisitioning the services of a few police officers and men to see that no dis-order or untoward incident takes place within the premises of the House. You complained that some C. I. D. officers were there in the lobbies. I have given instruction not to admit any police officer within the lobbies. No body will be allowed inside the lobbies. Still if you want to offer any suggestion you can do so and that suggestion will be considered. No money is sanctioned for purposes of posting any man by the Legislature Secretariat. It was not done in the past nor has it been done this year so that we have no man working under us. We have necessarily to requisition the services of others and they only work under us and not under instruction of any police officers or government. That is the practice which has been followed in the previons years and this year also.

श्री बदरी विशाल पित्ती :—इस बारे मे मैं बाद मे बात कर लूंगा। क्योंकि कुछ दोस्तों से भी मुझे बात करना है, लेकिन गृह मंत्री नें जो कहा कि पोलिस की रोकथाम बाहर नहीं है उन्हों नें झूट कहा। बागे आम के पास कंट्रोल रूम के पास जो रास्ता है वहां मेरी मोटर को रोके। जब मैं नें कहा कि मैं सदन का सदस्य हूं तो उन्हों ने आने की इजाजत दी उन्हों ने जो कहा गलत बात कही कि इन्तेजाम नही है ट्रेफिक के इन्तेजाम के लिये पोलिस रहती है और सदस्यो के रोकथाम के लिये नही। खेर मैं इस बारे मे बाद में बात कर लूंगा।

Mr. Speaker :—This is my ruling. Sri Badri Vishal Pitti has given notice of a matter of privilege under Rule 171 of the Legislaitve Assembly Rules on the ground that the Police......

(Sri Badri Vishal Pitti made an interruption and wanted to speak)

Mr. Speaker :—Please hear me; you will be given discretion. Number of members had raised this matter and took objection to the Presence of the Police in the premises of the Assembly.

Sri Konda Lakshman Bapuji :—Even outside.

Mr. Speaker: —Outside the House—I am not concerned.

Sri Konda Lakshman Bapuji:— But the motion covers "outside" also.

Mr. Speaker: — Outside the premises of this Legislature I am not in any way concerned.

श्री बदरी विशाल पित्ती :—पोलिस रोकती है इस लिए वह प्रिविलेज का मामला बन जाता है।

Mr. Speaker: —If the Police obstruct outside, you can take action in a court of law.

Sri Ch. Rajeswar Rao :—Even hypothetically, if the Member coming to the Assembly to discharge his duties is obstructed then naturally that comes under privilege.

Mr. Speaker :— If a separte motion is given, I will certainly consider. This is with regard to the presence of Police within the premises.

Sri Konda Lakshman Bapuji :— What I want to impress upon you, Sir, is that this question raised by Sri Badri Vishal Pitti covers all the privileges both within the House and outside the House.

Mr. Speaker :— So far as this motion is concerned, it refers to "within the premises".

Sri Konda Lakshman Bapuji: —It is not so; it covers both.

Mr. Speaker :— This is what it says:

"నేను జైలునుండి విడుదలైన తర్వాత మొదటిసారిగా శాసనసభకు 1–9–69 వ తేదీన హాజరు కావటం జరిగింది. ఎప్పుడైతే నేను గేటు లోపలికి ప్రవేశించుచుంటినో, నా కారు కొందరు పోలీసులచే ఆపబడి, మరియు. తర్వాత నా ముఖము వైపు చూస్తూ కారును శాసనసభ ఆవరణలోనికి పోనివ్వకుండా జరిగినది:"

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय, सब बाहर ही से तो आते हैं। आप की हद मे और गेट मे आनें से पहले ही वह रोड पर रोक देते हैं।

Mr. Speaker :— Anyhow, I have given instructions not to cause any inconvenience to the Members coming to the House. On all the occasions when the issue was raised I informed the House that usually whenever the Assembly is in session, a posse of a few Police Officers and men are requisitioned under the instructions of the Presiding Officer as a precautionary measure to prevant any untoward incidents inside the Assembly, that all of them function under the directions of the Presiding Officer. They have been informed that this is not a new practice followed only by this Legislature but that it is generally done in all the Legislatures when in session. About the incidents referred to by the hon. Member viz., stopping of his car at the gate and that some of the police men stared at him-that cannot be considered as in any way interfering with the rights of the hon. Member. As the House has been informed more than once, neither the Chief Minister nor the Minister for Home nor the Commissioner of Police nor the Assistant Commissioner of Police against all of whom

the hon. Member has complained are in any way responsible for the presence of the Police and that they are under my direction. This being the real position, if at all the member has to complain, he should do so against me (i. e., the Presiding Officer). Since he has sought to complain against me, it is not proper for me to decide the issue. Hence the hon. Member is permitted to raise the issue in the House and after seeking the leave of the House under the rules can either move a motion to ask the House to straightaway decide it or ask the House to refer it to the Committee of Privileges. It is left to you. You can do whatever you like.

श्री बदरी विशाल पित्ती :—ठीक है, मैं इस बारे में आप से बाद मे बात करूंगा। और इसके बाद उस को लेंय करेंगे।

Calling attention to matters of urgent Public Importance.

*re*:—Grievances of the A. P. Panchayat Raj Ministerial Employees Association.

శ్రీ సి. వి. కె. రావు: — అధ్యక్షా! నేను ఇచ్చిన కాల్ ఎటెన్షన్ మోషన్ పంచాయితీ రాజ్ మునిసిపాలిటీస్ ఉద్యోగులకు సంబంధించినటువంటిది. వేలకొలది పంచాయితీ ఉద్యోగులు యీనాడు యీ పంచాయితీరాజ్ క్రింద పని చేస్తూ ఉన్నారు. 1964 లో 1,900 బ్లాకులు ఏర్పడినవి. ఇవి పంచాయితీ రాజ్ ఉద్దేశ్యంతో ఏర్పడినపుడు పూర్వం ఉన్నటువంటి లోకల్ బాడీస్ విధానానికి వీటికి తేడా ఉన్నది. ఈ సందర్భంలో పంచాయితీ ఉద్యోగులను గవర్నమెంటు ఉద్యోగులను వేరుపర్చటానికి వీల్లేని పరిస్థితులు ఉన్నవి. గవర్నమెంటు ఉద్యోగులకు ఇచ్చే సదుపాయాలు, జీతభత్యాలు పంచాయితీ ఉద్యోగులకు కూడ వర్తిస్తుంది అనే సూత్రాన్ని గవర్నమెంటు అంగీకరించింది. 19-9-69 నుండి గవర్నమెంటు ఉద్యోగులకు ఇచ్చినటువంటి జీతాలు, అదనపు సదుపాయాలు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో పంచాయితీ, మునిసిపల్ ఉద్యోగులకు వర్తిస్తుంది అని గవర్నమెంటు నిర్వచించింది. అ సందర్భంలో వేలకొలది ఉద్యోగులు ఎంతో ఆశతో ఉన్నారు. గవర్నమెంటు ఉద్యోగి- రెవిన్యూ డిపార్టుమెంటు నుండి, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు నుండి- మేనేజర్సుగా వస్తూఉన్నారు. పంచాయితీ డిపార్టుమెంటువారు కూడ మేనేజరు క్రింద పనిచేస్తూఉన్నారు. ఈ పద్ధతిలో అన్యోన్యత ఉంది. పనులు, హోదాలో భేదం లేదు. గవర్నమెంటు కూడ 19-8-69 నుండి వారికి ఇచ్చిన సదుపాయాలు వీరికి కూడ ఇస్తానని అన్నప్పటికీ, ఇంతవరకు ఎందుచేత జాగు చేస్తున్నదో అర్థంకాదు. గవర్నమెంటు 13-6-69 న తిరిగి ఒక జి. ఒ. ఇష్యూ చేసింది. ఆ జి. ఓ. లో యీ లోకల్ బాడీస్ వారికి ప్రత్యేకంగా సెపరేట్ ఆర్డర్ ఇష్యూ చేస్తామన్నారు. ఎందుచేత? ఇది అసందర్భంగా వున్నది. ప్రభుత్వము ఇవ్వము- అనలేదు. సెపరేట్ ఆర్డర్సు ఇస్తామన్నారు. గవర్నమెంటు ఉద్యోగులకు ఇచ్చిన జీత భత్యాలు, ఇతర సదుపాయాలు పంచాయితీ ఉద్యోగులకు, మునిసిపల్ ఉద్యోగులకు వర్తింపచేయటానికి ప్రభుత్వం అంగీకరించినపుడు- వీరికి ఎందుచేత సెపరేట్ ఆర్డర్సు ఇవ్వవలసి

ఉన్నదో నాకు అర్థంకావటంలేదు. రెండు మూడు నెలలైనా, ఇప్పటికి ఆర్డర్సు ఇవ్వలేదు. సేలరీస్, అలవెన్సులు, లీవ్ అలవెన్సు, ట్రావెలింగు అలవెన్సు, సూపర్ యాన్యుయేషన్ పెన్షను— యీ విషయాలన్నీ గవర్నమెంటు ఉద్యోగులకు, పంచాయితీ మునిసిపల్ ఉద్యోగులకు సమానంగా వర్తిస్తాయి కాబట్టి, అవి తక్షణమే అమలుపెట్టాలని మనవి చేస్తున్నాను. ఈ డబ్బు కూడ 50 పర్సెంట్ స్టేటు గవర్నమెంటు ఇస్తున్నది. 50 పర్సెంటు సెంట్రల్ గవర్నమెంటు ఇస్తున్నది. ఈ కమ్యూనిటీ డెవలప్‌మెంటు గ్రాంటు క్రింద 50 పర్సెంటు స్టేటు గవర్నమెంటు, 50 పర్సెంటు సెంట్రల్ గవర్నమెంటు ఇస్తున్నది. కనుక సెంట్రల్ గవర్నమెంటు నుండి పుచ్చుకొనే డబ్బు ప్రభుత్వం తన పాలసీని నిర్దేశించినపుడు- ఇంత జాగుచేయటములో అర్థము లేదని మనవి చేస్తున్నాను. స్టేటు గవర్నమెంటు ఎంప్లాయీస్‌కు యీ సదుపాయం చేసి నందుకు 5 న్నర కోట్లు అవుతున్నది, అది హర్షించదగినదే. ఈ పంచాయితీ, మునిసిపల్ ఉద్యోగులకు ఇవ్వటానికి 7 లక్షలు అదనంగా ఇవ్వవలసిఉంటుంది. ఇది జాగుచేయటం సబబుగా లేదు. ఈ 7 లక్షలు సెంట్రల్ గవర్నమెంటు తన షేర్ ఇచ్చినపుడు స్టేటు గవర్నమెంటు తన షేర ఇచ్చి డిస్‌బర్స్ చేయటం మంచిది. వారికి న్యాయం కలుగజేయాలని కోరుతున్నాను.

The Minister for Panchayati Raj (Sri T. Ramaswamy):—Sir, it may be mentioned that a Memorandum dated 17–8–69 addressed by the representatives of the Andhra Pradesh Panchayat Raj Ministerial Employees Association and Andhra Pradesh Municipal Employees Association to the Chief Minister, Minister for Finance, Minister For Panchayat Raj, Minister for Municipal Administration, requesting the extension of revised scales of pay ordered in G. O. Ms. No. 173 Fin., dated 18–6-69 to them was received by the Government on 19–8–69. The requests contained in the Memorandum are under the consideration of the Government in consultation with the Board of Revenue. Particulars called for from the Board of Revenue (Panchayat Raj) as to the extra cost on this account are awaited.

సి. వి. కె. రావు:— ఎంతకాలం పుచ్చుకొంటుంది?

టి. రామస్వామి:— త్వరలో చేస్తాము. We are reminding the Board of Revenue also to send the particulars.

ref: Failure of the managements of Pithapuram, Kirlampudi, Chellore and Samarlakota Sugar Factories to pay Rs. 100 per Tonne of Sugar Cane.

వై. సూర్యనారాయణమూర్తి (పిఠాపురం):— అధ్యక్షా! పిఠాపురం, కిర్లంపూడి షుగర్ మిల్, సామర్లకోట మిల్స్ మేనేజిమెంటు రైతులతో ఒప్పందమైన రూ. 100 లు రేటు యివ్వనందున ఈ కాల్ అటెన్షన్ యివ్వబడిందని మనవి చేస్తూ ఈ నూరు రూపాయలు ధర రైతాంగమునకు

యిచ్చుటలో ఫాక్టరీలు మేనేజిమెంటుతో అశేష[illegible] నిలిపిన గౌరవనీయులు ముఖ్యమంత్రిగారు, అనాటి వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ [illegible]రెడ్డిగారు, ప్రస్తుత వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ వెంకటరత్నంగారు నా యీ చర్చను సావధానముగా విని, చర్చలో పాల్గొని అశేష రైతాంగమునకు న్యాయమును చేకూర్చవలసిందిగా కోరుచూ, గౌరవనీయులైన స్పీకరుగారు కూడ అనేక వేల రైతాంగమునకు ముఖ్యవిషయము కనుక ప్రాముఖ్యత యివ్వవలసిందిగా కోరుచూ చర్చ ప్రారంభించుచున్నాను.

అధ్యక్షా! కిర్లంపూడి షుగర్ మిల్స్ పిఠాపురం మేనేజిమెంటువారు 1968 నవంబరులో చెఱకు ఆట ప్రారంభిస్తామని రైతులకు [illegible] ప్రభుత్వానికి నోటీసు జారీచేసియున్నారు. [illegible] రైతులకు ఫాక్టరీ మేనేజిమెంటుకు కనీస ధర విషయములో ఒప్పందమునకు [illegible] ఒప్పందము జరిగిన వెంటనే ఫాక్టరీ ప్రారంభించు [illegible] ఫాక్టరీ నవంబరులో తెరవసందుకు [illegible] రైతాంగమునకు వ్రాసినారు. డి॥ 17-12-68 తేదీన కిర్లంపూడి షుగర్ మిల్స్ వారు రైతు సంఘమునకు 1968-69 సీజనులో [illegible] చెఱకు ధర మెట్రిక టన్ను 1కి రూ. 100లు యిచ్చుటకు ఒప్పుకొనుచున్నాము. [illegible] అని, దీనిపై అదనపు ధర యివ్వబడదని, ఒక అంగీకార పత్రమును వ్రాసి యిచ్చినారు. దీని నకలు మంత్రివర్యులకు యిచ్చుచున్నాను. — నం. 1

ఇదిగాక డి॥ 19-12-68 తేదీన యిచ్చిన ఒప్పందపత్రంపై ధృవపరుస్తూ రైతులకు చెఱకు ధర మెట్రిక టన్ను 1కి రూ. 100లు చొప్పున యివ్వగలమని రైతు సంఘమునకు వ్రాసిన లేఖ మీకు యిచ్చుచున్నాను.— 2.

నం. 2 లేఖలో ఉన్న సారాంశము— ఎ. [illegible] ప్రకారము చెఱకు కనీస ధర మెట్రికు టన్ను 1కి రూ. 73.70 పైసలు కనుక టన్ను 1కి రూ. 74లు చొప్పున యివ్వబడునని. బి. ఒక మాసము తరువాత [illegible]లో రూ. 6లు చొప్పున మొత్తం 80 రూపాయల చొప్పున యివ్వబడునని, సి. మరల చెఱకు ఆట సీజను అయిన ఒక మాసములో రూ. 10లు చొప్పున టన్ను 1కి రూ. 90లు ప్రాప్తికి యివ్వబడునని, డి. ఆఖరుసారిగా సెప్టెంబరు 1969 సంవత్సరంలో మిగతా రూ. 10లు చొప్పున బట్వాడా చేయబడును. అనగా ఒప్పందం ప్రకారము టన్ను 1కి రూ. 100 లు ఈ పై విధముగా పూర్తి చేయబడును. అని యున్నది. డి. 17-12-68 న యిచ్చిన ఒప్పందములో ఒకే ఒక అంశము, మేనేజిమెంటు వారు ఉదహరించి యున్నారు. అది ఏమనగా, 1968-69 సీజనులో ప్రభుత్వం వారు ఒకవేళ కేన్ పర్చేసింగ్ టాక్స్ అదనముగా విధించిన యెడల ఆ అదనపు టాక్స్, మేనేజిమెంటు వారు మెట్రిక్ టన్ను 1కి రూ.100 లు యిచ్చే దానిలో మినహాయించుటకు మాత్రమే ఉదహరించినారు. మేనేజిమెంటు

రైతులకు చెఱకు తూకము అయిన వెంటనే యిచ్చే రశీదుల మీద కూడ రూ. 100 ల ధర అని వ్రాసి యివ్వడము జరిగినది. ఉదహరణకు 16-4-69 తేదీన రైతుకు వ్రాసి యిచ్చిన రశీదు తమద్వారా మంత్రివర్యులకు యిచ్చియున్నాను. రైతు పేరు సి. హెచ్. అచ్చయ్య తండ్రి సీతన్న కుమారపురం—నం 3.

అంతేగాక 1968—69 సీజన్‌కు మేనేజిమెంటు వారు చట్టము యొక్క రూల్స్ ప్రకారము చెఱకు ధర ఒప్పందము మీద కేన్ కమిషన్ వారికి, కేన్ ఇనస్పెక్టరు గారికి పంపించిన రిటరన్స్‌లో కనీస ధర, మెట్రిక్ టన్ను 1 కి రూ. 100 లు చొప్పున యిచ్చుటకు ఒప్పందమైనదని పంపించి యుండవచ్చును. గౌరవమంత్రివర్యులు ఆ రిటరన్స్ ఆఫీసర్ల వద్ద నుండి తెప్పించి పరిశీలించిన యెడల నేను పైన పేర్కొనిన విషయములు యదార్థములని ఋజువు కాగలదు తర్వాత రైతు సంఘము 17-6-69 తేదీన రైతులకు యిచ్చిన రశీదులపైన స్ప్రియల్ నలాఖరు నుండి రూ. 100 లు ఉదహరించ లేదని రూ. 100 లు వేయవలసిన రైతు సంఘము మేనేజిమెంటుకు ఒక లేఖ వ్రాసినారు. దీని నకలు కూడ యిచ్చుచున్నాను. దీని పైన మేనేజిమెంటు వారు 17-12-68, 18-12-69 తేదీలలో రైతు సంఘముతో అయిన ఒప్పందమునకు విరుద్ధముగా ఏవో కుంటి సాకులు చెపుతూ, ఒప్పందములో లేని విషయములు తెలుపుతూ 2-7-69 తేదీన వారి నోటీసు బోర్డులో రూ. 78.70 పైసలు మాత్రమే యివ్వగలమని ఒక నోటీసు పెట్టినారు. దీని నకలు కూడ యిచ్చి యున్నాను. దీనికి సరియైన సమాధానము 24-7-69 వ రైతు సంఘము మేనేజిమెంటుకు పంపించినారు.

1968—69 సీజనుకు ఫాక్టరీ మేనేజిమెంటు ఒక లక్ష, ఏబది వేలు చెఱకు ఆడెదమని రైతులవద్ద కాంట్రాక్టులు తీసుకొని ఒక లక్ష ముప్పది వేలు సుమారు మాత్రమే ఆడినారు. తద్వారా రైతులకు విశేషమైన కష్టనష్టములు సంభవించినవి. ఈ కష్టములకు కారణము, ఫాక్టరీ ఒక నెల ఆలస్యముగా ఆట ప్రారంభించుట చేతనే. ఈ ఆలస్యమునకు కారణము మేనేజిమెంటు వారు చెప్పినది ఏమంటే—చెఱకు ధర రైతాంగముతో నిర్ణయము కాలేదని, తర్వాత డిశంబరులో టన్ను 1 కి రూ. 100 లు ధర యిచ్చుటకు ఒప్పందమైనది. ఈ ఒప్పందమువలన యిది ఆలస్యమైనదని తెలియజేసిరి.

కేంద్ర ప్రభుత్వము యొక్క 1966 షుగర్ కేన్ కంట్రోల్ ఆర్డరులోని అమెండ్ మెంట్ క్లాజ్ 3 వ సబ్ క్లాజ్ నకు 18-5-68 తేదీన జారీ చేయబడిన ఎమెండ్‌మెంటు ప్రకారము చెల్లించుటకు అంగీకరించిన చెఱకు ధరను సప్లయి చేయించుకొన్న 14 రోజులు మించకుండా డబ్బును చెల్లించవలెనని యున్నది. దీని తాలూకు నకలు మంత్రివర్యులకు అందజేయుచున్నాను. అంతేకాకుండా

ఆంధ్రప్రదేశ్ షుగర్ కేన్ రెగ్యులేషన్ ఆఫ్ సప్లయి అండ్ పర్చేజ్ ఆక్ట్ 1961 యొక్క సెక్షన్ 19 సబ్ సెక్షన్ 3 ప్రకారము మేనేజిమెంటు చెఱకు సప్లయి చేయించుకొన్న 14 రోజులలో చెఱకు ధర చెల్లించనిచో భూమి శిస్తు బకాయి వలె అనగా రెవెన్యూ రికవరీగా ప్రభుత్వము ఆ సొమ్మును వసూలు చేయుటకు అధికారము కలదు. అందుచేత యీ పై చట్టము ప్రకారము మేనేజిమెంటు వారు డబ్బు యిచ్చుట లేదు. కాబట్టి ప్రభుత్వము వారు భూమి శిస్తు బకాయిలవలె జరిగిన ఒప్పందము ప్రకారము టన్ను 1 కి రూ. 100 లు ప్రాప్తికి వసూలు చేసి రైతులకు యిప్పించవలసిందిగా కోరుతున్నాను. రాబోయే సంవత్సరాలలో కూడ ఫాక్టరీ వారు రైతుల అనేకమైన కష్టాన్ని కల్పించే విధానం కూడ గోచరం అవుతున్నది. అందుచేత ఈ మేనేజిమెంటులో ఉన్న ఫాక్టరీలను కోఆపరేటివ్ బేసిస్ గా రైతులకు యివ్వడం గాని లేక గవర్నమెంటు టేకప్ చేసి దీనిని ప్రారంభించినందువలన గాని రైతులకు ఈ కష్టం రాదని తమకు విజ్ఞప్తి చేస్తూ ఏ విధంగా అయినా సరే 14 రోజులలో యివ్వలేదు కనుక రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద వసూలు చేసి, లక్షలాది రైతులను దావాలకు పోకుండా ప్రభుత్వం వెంటనే ఈ చర్య తీసుకొని చెరకు రైతాంగానికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కాకాని వెంకటరత్నం) :—అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో 8 పంచదార ఫాక్టరీలు కలవు. ఇవి పిఠాపురం, సామర్లకోట, చెన్నూరు గ్రామములలో ఉన్నవి. వీటిలో పిఠాపురం, సామర్లకోటలో గల ఫాక్టరీలు వీటికి సంబంధించిన చెఱకు పెంపకందారుల సంఘం వారికి వ్రాసిన లేఖలలో చెఱకు టన్ను 1 కి 100 రూ. ల చొప్పున చెల్లించడానికి అంగీకరించాయి. చెన్నూరులో ఫాక్టరీ దానికి సంబంధించిన చెఱకు పెంపకం దార్ల సంఘంతో యిటువంటి అంగీకారమునకు రాలేదు. 1966 చెఱకు నియంత్రణ ఉత్తరువులోని సబ్ సెక్షన్ 8 ప్రకారం పంచదార ఉత్పత్తిదారులు చెఱకు తమకు అందచేయబడిన తేది నుంచి 14 రోజులలో పంచదార ఉత్పత్తి దారులు చెఱకు పెంపకందారులకు మధ్య ఒప్పందం అయిన రేటు ప్రకారం నిర్ణయించబడిన ధర చెల్లించవలసి యున్నది. చెఱకు నియంత్రణ ఉత్తరువులోని మూడవ క్లాజు సబ్ క్లాజ్ 8 ప్రకారం ఒప్పందం అయిన తరువాత యివ్వక పోవడం, 1961 ఆంధ్రప్రదేశ్ చెఱకు సరఫరా కొనుగోలు క్రమబద్ధీకరణ చట్టంలోని 19 వ సెక్షన్‌లోని సబ్ క్లాజ్ 8 ని కూడ ఉల్లంఘించడం కాగలదా అనే అంశమును పరిశీలించడం అయినది. పిఠాపురం సామర్లకోట ఫాక్టరీ యజమానులు వారి ఏరియాకు సంబంధించిన చెఱకు పెంపకందారుల సంఘాల వారికి వ్రాసిన లేఖలలో 100 రూపాయల చొప్పున చెల్లించడానికి అంగీకరించాయి. ఫాక్టరీల నుండి పై రేటు చొప్పున చెఱకు ధరను భూమి శిస్తు బకాయిగా వసూలు చేయవచ్చునని ప్రభుత్వానికి సలహా యివ్వబడినది. చెన్నూరు పంచదార

ఫ్యాక్టరీ విషయంలో రైతులకు ఫ్యాక్టరీ 100 రూపాయలు చెల్లించు విషయమై ఎట్టి ఒప్పందము లేదు. ఫ్యాక్టరీ రైతులకు 100 రూపాయలు యిచ్చు విషయమై రాష్ట్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వానికి వ్రాసి యున్నది. ఆ లేఖకు జవాబుకై వేచి యున్నాము.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి :—రైతులందరు యిప్పుడు ఊడ్పులు చేసుకొనే టైమ్‌లో డబ్బు యివ్వకుండా ఆపు చేశారు. దానివలన రైతులంతా అప్పులపాలై పోయి చాల దుర్భరమైన కష్టంలో ఉన్నారు. కనుక మంత్రివర్యులు కలుగజేసుకొని తొందరగా రైతులకు డబ్బు యిచ్చే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కాకాని వెంకటరత్నం :—దాని విషయం ఆలోచనలో ఉన్నది· తీసుకుంటాము.

*re* :—ALLEGED POLICE EXCESSES IN COMBATING NAXALITES.

శ్రీ ఆర్. సత్యనారాయణ :— అధ్యక్షా, ఈ మధ్య కాలంలో మన రాష్ట్రంలో నక్సలైట్స్ అనే పేరున పిలవబడుతున్న ఉగ్రవాదుల మీద ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో వారిని చట్టవిరుద్ధంగా అక్రమంగా అరెస్ట్స చేయడమే కాకుండా పట్టుకొన్నటువంటి వారిని చెట్లకు కట్టి కాల్చి వేసిన సంఘటనలు అనేకం మనం చూస్తున్నాము· నేను కాల్ అటెన్‌షన్ యిచ్చిన సందర్భంలో కూడ ప్రత్యేకించి ఒకటి రెండు సంఘటనలు ఆ తీర్మానంలో తీసుకురావడం జరిగింది. అయితే, వారి యొక్క రాజకీయాలు....... ఒక విధంగా తప్పు విధానాన్ని చేపట్టినప్పటికి, ఏ ప్రభుత్వం అయినా చేయవలసిన కర్తవ్యం ఏమిటంటే—ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు, వారిపైన నేరాలు వుంటే వారిని శిక్షించాలి; లేదా కోర్టు విధించే శిక్షలకు బద్ధులై వుండాలి. కాని, యీ మధ్య మన ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులను చూస్తుంటే మధ్యయుగాలనాటి సంఘటనలు గుర్తుకువస్తున్నాయి. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం ఏజెన్సీలో ఒక కొండ మీద ఆరుగురు గిరిజన కార్యకర్తలను, తులసి కొండల్లో సుమారు పన్నెండు మంది గిరిజనులను, అక్కడ ఏ విధమైన పోరాటం లేకుండానే—పత్రికలలో వక్రంగా చిత్రించుకున్నా—వాస్తవంగా ఆ గిరిజన కార్యకర్తలను పోలీసులు చిత్రహింసలు పెట్టి, కాల్చి వేసిన సంఘటన ఒకటి జరిగింది. అంతేగాక, యింకొక విచిత్రమేమంటే—శ్రీకాకుళం జిల్లాను ప్రభుత్వం కల్లోలిత ప్రాంతంగా ప్రకటించినప్పటికి, గుంటూరు, కృష్ణా జిల్లాలలో నక్సలైట్ రాజకీయాలకు లోబడిన కొంతమంది విద్యార్థులను అక్కడ అరెస్టు చేయడం, అరెస్టు చేసిన వెంటనే వారిపై కేసులు పెట్టడంగాని, జైల్లో పెట్టడంగాని ఏమీ లేకుండా అరెస్టు చేసిన పది పదిహేను రోజులవరకూ పోలీసు కాంప్స్‌లో పెట్టి వారిని చిత్రహింసలపాల్జేయడం జరిగింది. ఒక ఉదాహరణ చెబుతాను. గుంటూరు మెడికల్ కాలేజి స్టూడెంట్ యం. వెంకటరత్నం అనే అతనిని—అతని స్వగ్రామం దివి తాలూకా

దేవరకోట అనే గ్రామం—ఆ స్టూడెంటును బందరులో అరెస్టు చేశారు — దాదాపు పదిరోజులపాటు పోలీసు కాంప్సులో పెట్టి చిత్రహింసలు పెట్టారు. పదిరోజుల తరువాత అతనిని గుంటూరు సూపరింటెండెంటు ఆఫ్ పోలీసుకు హాండోవర్ చేశారు. ఆ తరువాత ఆయన నాలుగు రోజులు గుంటూరు జిల్లాలో త్రిప్పుతుని, తరువాత, రహస్యంగా వైజాగ్‌కు తీసుకువెళ్ళి, అక్కడ, దాదాపు పదిహేను రోజుల తరువాత, బందరులో అరెస్టు చేసిన ఆ వెంకటరత్నం అనే స్టూడెంటును వైజాగ్‌లో అరెస్టు చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. పత్రికలలో కూడా ఆ రకంగా వచ్చింది. ఈ రకంగా అనేకమంది విద్యార్థులను, యువకులను. వారికి నక్సలైట్ ఉద్యమంతో సంబంధంవున్నా, లేకపోయి నప్పటికి, అనేకమందిని తీసుకువెళ్ళిన సంఘటనలు నా దృష్టికి వచ్చాయి. అంతేకాకుండా, యీ మధ్యనే విజయవాడలో మోహన్‌రెడ్డి అనే యువకుడిని, సత్యనారాయణ, వెంకట్రావు అనే వారిని అరెస్టు చేయడం జరిగింది. ఇంత వరకూ వారి జాడ తెలియలేదని వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నవి. నక్సలైట్ కార్యకర్తలని ప్రభుత్వం ఎవరిని అరెస్టు చేసినప్పటికి, అరెస్టు చేసిన వెంటనే ప్రకటించడం, ప్రకటించడమేగాక ఆ కుటుంబాలవారికి ఆ విషయం తెలియచేయవలసిన అవసరమూ వున్నది. ఆ రకంగా తెలియచేయకుండా, ఆ విద్యార్థులను యువకులను అక్రమంగా అరెస్టు చేసి, శ్రీకాకుళం జిల్లాకు తీసుకుపోయి, అక్కడ పోరాటంలో పాల్గొన్నారని చెప్పి కాల్చివేయడం ఎంత మాత్రమూ సహించరాని విషయం. నేను చెప్పిన ఒకటి రెండు సంఘటనలే గాక, యీ విధంగా అనేకచోట్ల జరుగుతున్నది. ఇప్పుడు నేను చెప్పిన వెంకటరత్నం విషయం చాలా ఆశ్చర్యకరమైనటువంటిది. అలాగే వెంకటరావు అనే యువకునిజాడ యింతవరకూ తెలియలేదు. వారి కుటుంబాలు ఎంతో ఆందోళన చెందుతున్నవి. వారు ఎక్కడవున్నదీ ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి. అరెస్టు చేసిన వెంటనే జైలుకు తీసుకువెళ్లాలి తప్ప యీ విధంగా కాల్చివేసే పద్ధతిని మాత్రం అరికట్టాలని నేను కోరుతున్నాను. అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే రిలీజ్ చేసి, వారి కుటుంబాలకు హాండోవర్ చేయాలని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు (హోంశాఖా మంత్రి) :—అధ్యక్షా, తమకు తెలుసు గత సంవత్సర కాలంనుంచీ మన రాష్ట్రంలో, శ్రీకాకుళం జిల్లాలో, ఖమ్మం మెట్టు, వరంగల్లు జిల్లాలలో యీ నక్సలైట్స్, సాయుధ పోరాటమనే పద్ధతి తీసుకుని, గ్రామాలలో దోపిడీలు చేయడం, హత్యలు చేయడం, తద్వారా అరాచకాన్ని సృష్టించి ప్రభుత్వాన్ని కూలద్రోయాలనే నినాదాలతో ఉద్యమం తీసుకుని, యీ కార్యక్రమమంతా చేస్తున్నారు. ముఖ్యంగా, శ్రీకాకుళం జిల్లాలో చాలా దారుణమైన కార్యక్రమాలు చేశారు. సుమారు 100 లూటీలలో పాల్గొని, లక్షలాది రూపాయల ఆస్తిని దోచుకున్నారు. 20 మందిని హత్య చేశారు. ఇవి చాలా దారుణంగా చేయబడిన హత్యలు. ఒక మనిషిని చంపి, తలకాయ వేరే తీసుకుపోయి, చెట్టుకు కట్టారు. ఇది చూసి ప్రజలంతా భీతా

వహం చెందాలని యీ విధంగా చేశారు. ఇంకొక హత్యలో యింట్లో వున్న అతడు రూపాయలు దోచుకుపోయి, అతని భార్యాపిల్లలూ చూస్తూవుండగా, ఆ మనిషిని యిష్టమొచ్చినట్లు ముక్కలుముక్కలుగా నరికివేశారు. ఇటువంటి సంఘటనలు అనేకం వున్నాయి. ఇటువంటి దారుణమైన కార్యక్రమాలద్వారా ప్రజలలో భీతావహం కలగచేసి, ప్రభుత్వయంత్రాంగాన్ని విచ్ఛిన్నం చేసి.... యీ కార్యక్రమాలు ఉద్దేశపూర్వకంగా, ప్లాన్ ప్రకారం మన రాష్ట్రంలో, శ్రీకాకుళం జిల్లాలో, ఖమ్మంమెట్టు, వరంగల్లు జిల్లాలలో యీ నక్సలైట్స్ పార్టీ చైనీస్, కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మావోసెటుంగ్ నాయకత్వంలో చేస్తున్నట్లుగా వారు కరపత్రాలు వేస్తున్నారు—ఇప్పుడు వారు కలెటన్షన్ నోటీసు తీసుకువచ్చారు కాబట్టి, ప్రభుత్వం ఏమి చేసింది, నక్సలైట్స్ యొక్క దారుణ హత్యలు, కార్యక్రమాలు ఏవిధంగా వున్నాయో నేను క్లుప్తంగా మనవిచేస్తాను.

శ్రీకాకుళం జిల్లాలో 56 లూటీలు చేశారు; 20 మందిని హత్య చేశారు. విశాఖపట్నం జిల్లాలో ఒకరిని హత్య చేశారు. గుంటూరు జిల్లాలో ఇద్దరిని హత్య చేశారు. వెస్టు గోదావరిలో ఒకరిని హత్య చేశారు. ఖమ్మంమెట్టు జిల్లాలో ఇద్దరిని హత్య చేశారు. వరంగల్లులో ఒకరిని హత్య చేశారు. లూటీలు చేసినటువంటి సంఘటనలు యింకా అనేకం వున్నాయి. గౌరవసభ్యులు ప్రభుత్వంమీద చార్జి వేశారు, ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తున్నదని. ప్రభుత్వంమీద శ్రీకాకుళం ప్రాంతంలోకూడా చార్జ్ వున్నది. ప్రభుత్వం సక్రమంగా, సరియైన సమయంలో వ్యవహరించకపోబట్టే యింతమంది అమాయకులు చనిపోయినారని. ఈ పరిస్థితులలో శాంతిభద్రతలు కాపాడకుండా ప్రభుత్వం చేతులు ముడుచుకుని కూర్చోవడం సాధ్యంకాదు. అందుచేతనే, శ్రీకాకుళం జిల్లాను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించి, అక్కడ పోలీసుబలాన్ని పంపించి, యీ అరాచకాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కార్యక్రమం తీసుకున్నది. దాంట్లో కొంతమంది చనిపోయారని వారు చెప్పారు. పాలకొండ హిల్ ఏరియాలో పన్నెండుమందిని పోలీసులు చంపేశారని చెప్పారు. పన్నెండు మంది కాదు, పదిమంది పోలీసు ఫైరింగ్స్‌లో చనిపోయారు. పోలీసు పెట్రోలింగు వస్తుండగా, 300 మంది సాయుధులైన నక్సలైట్స్ వారికి ఎదురుతిరిగి కాల్పులు జరపడం, దానిపై పోలీసులు కాల్పులు జరపడంవలన, ఆ ఫైరింగ్‌లో పదిమంది చనిపోయారు. మిగతా వారు పారిపోయారు. అట్లానే యింకొక సంఘటనలో అయిదుగురు చనిపోయారు. ఈ దాడుల సందర్భంలో పోలీసులు కూడా దెబ్బలు తగిలాయి. పదిహేడు మంది పోలీసు ఉద్యోగులు గాయపడ్డారు. ఒక డి.వై.యస్.పి, ఒక సర్కిల్ ఇనస్పెక్టర్, ఒక సబ్-ఇనస్పెక్టర్, 14 మంది కాన్‌స్టేబుల్స్-బాణపు కాటులు వేయడంవలన ఒక సర్కిల్ ఇనస్పెక్టర్ చెయ్యి పనికిరాకుండా పోయింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు, పోలీసులు ప్రజాజీవనాన్ని రక్షించడానికి కార్యక్రమం తీసుకోవలసిన అవసరం వున్నది. అందుచేతనే యీ కార్యక్రమాన్ని తీసుకుని, పోలీసు పటిష్టంగా పనిచేస్తున్నది.

కాబట్టి, దీనికి వేరే ప్రచారమేమీ యివ్వకుండా, సానుభూతితో సభ్యులు యీ విషయాన్ని ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ఈనాడు నక్సలైట్స్ చేస్తున్న కార్యక్రమాలవలన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రజలకు రక్షణ లేకుండా పోయింది. వారు కాల్చివేస్తున్నామని చెప్పారు. అది సరికాదు. ఎక్కడ, ఏ కాల్పులు జరిగినప్పటికి, వెంటనే మాజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ చేయబడుతుంది. ఆ మేజిస్ట్రీరియల్ రిపోర్టును కలెక్టర్ పరిశీలించిన తరువాత, గవర్నమెంటువద్దకుకూడా వస్తుంది. అసలు న్యాయంగా అక్కడ యీ కాల్పులు జరగవలసిన అవసరం వుందా; లేదా? అక్కడ ఫోర్స్ వినియోగించవలసిన అవసరం వుందా? అని ప్రభుత్వం ప్రతి కేసునూ పరిశీలిస్తుందని మనవి చేస్తున్నాను. 40 సందర్భాలలో పోలీసులు, నక్సలైట్స్ దళాలు ఎదురుబొదురుగా కాల్చుకునే సంఘటనలు జరిగినవి.

ఇంక, అరెస్టుల విషయం వారు చెప్పారు. చాలా మందిని అరెస్టు చేసి చెప్పడం లేదన్నారు. అరెస్టు చేసిన వారిని పి. డి. యాక్టుక్రింద పెట్టడం, మర్డర్ కేసులో వారిపైన ఆ విధంగా చార్జిషీట్ పెట్టి, యీ కేసులు నడపడం తప్ప, ఎవరిని అరెస్టు చేసినప్పటికి, వారికి ప్రభుత్వం యింకా ఎక్కడనో దాచుకునే అవకాశంలేదు, దాచుకోవడంలేదు. కోర్టులలో వెంటనే ప్రవేశపెట్టడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. అటువంటి సంఘటనలకు సంబంధించి వివరాలను వారు కాలెటన్షన్ మోషన్‌లో యివ్వలేదు. దయచేసి, అటువంటి వేమైనా వుంటే, పేర్లతో యిస్తే నేను విచారణ చేయిస్తానని మనవి చేస్తున్నాను. నేనుకూడా స్వయంగా వెళ్ళి ఆ ప్రాంతాలన్నీ చూశాను. అక్కడ పోలీసులు ఏమి కార్యక్రమాలు చేస్తున్నారు? అక్కడి గ్రామాల పరిస్థితి ఏవిధంగా వుంది? చూడడానికి, అక్కడ భీతావహం చెందిన ప్రజలకు ధైర్యం చెప్పవలసిన అవసరమున్నదని నేను స్వయంగా వెళ్ళి చూశాను. అక్కడి ట్రైబల్ పీపుల్ యొక్క సంతోషమానికిగాను ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేస్తున్నదని మనవి చేస్తున్నాను. పోలీసులు అక్రమంగా ఎవరినీ చంపడంగాని, అరెస్టు చేయడంగాని లేదని తమద్వారా సభ్యులకు హామీ యిస్తున్నాను. అటువంటి సంఘటలేవైనా జరిగాయనుకుంటే దయచేసి ఆ వివరాలను నాకు పంపిస్తే తప్పకుండా వాటిని విచారణచేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— నక్సలైట్లు వాస్తవంగా చేస్తున్న సంఘటనలు వుంటే సరేసరి. కాని నక్సలైట్లుతో ఏవిధమైన సంబంధం లేనివారినికూడా ఆ పేరుతో తీసుకుపోయి చిత్రహింసలు చేసిన సంఘటనలుకూడా వున్నాయి. విచ్చలవిడిగా ఇట్లా అత్యాచారాలు జరుగుతున్నాయి. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటుందా ?

శ్రీ జె. వెంగళరావు ;—బాధించడం, కొట్టడం, అరెస్టులు చేయడం — ఇవి ప్రభుత్వానికి సంతోషకరమైన విషయాలు కావు. వారు చెప్పినటువంటి

ఘటనలు ఎక్కడైనా వుంటే మా దృష్టికి తెస్తే విచారణ చేయిస్తానని చెబుతున్నాను.

*re* : TERMINATION ORDERS SERVED ON TECHNICAL PERSONS WORKING UNDER RURAL INDUSTRIES.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— అధ్యక్షా, రూరల్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టులో 200 మందిని 31-8-69వ తేదీన తొలగించడానికి నోటీసులిచ్చారు. ఆ ప్రాజెక్టు లాభదాయకంగా లేనందువల్ల, నష్టం వున్నందు వల్ల ఇట్లా తీస్తున్నారా, లేక ధనాభావం వల్లనా? ఉద్యోగులకు నోటీసు లిచ్చారు. ఈ పాటికి రిట్రెంచిమెంటు కూడ అయిపోయి వుంటుంది. దీనివల్ల వారికి ఉద్యోగాలు పోవడమే గాక, సుమారు 3 లక్షల రూపాయలు విలువచేసే యంత్రాలన్నీకూడా మూలపడిపోయాయి. అసలు ఇటువంటి ప్రాజెక్టులు ఎందుకు ఓపెన్ చేయాలి? కొంతకాలం వరకు ఎందుకు జరపాలి? నష్టానికి ఎందుకు గురికావాలి? 200 మందినీ ఉద్యోగాలనుంచి తొలగించడానికి కారణం డబ్బు లేకపోవడమేనా? డబ్బు లేనందువల్లనే తీసేస్తున్నామని చెప్పారు. నాకు ఒకరు ఏమి చెప్పారంటే — ఈ డబ్బంతాకూడా యీ మధ్య గుంటూరు, కృష్ణా జిల్లాలలో సైక్లోను రావడం వల్ల అక్కడకు మార్చారు అన్నారు ఇది నిజమైతే, శోచనీయమైన విషయం. అంటే, అక్కడ ఎఫెక్టు అయినవారికి డబ్బు పంపించకూడదని కాదు, నెల్లూరు మునిసిపాలిటీవారు రెండువేల రూపాయలు సైక్లోను ఫండు పంపించమంటే ప్రభుత్వంలో వున్నవారు లేదు అన్నారు. అక్కడకు డబ్బు కావాలంటే లేదంటారు. ఇంకొక చోటకు డైవర్టు చేస్తారు. అసలు ప్రభుత్వానికి ఒక నిర్దిష్టమైన పథకం లేదా? అసలు ఒక స్లోగన్ కోసమే యీ రూరల్ ఇండస్ట్రీస్ ప్రాజెక్టువంటివి ప్రారంభిస్తారా? ఈ ప్రాజెక్టు యీవేళ క్లోజ్‌డౌన్ చేస్తే, మళ్లా ఎప్పుడు తెరవడానికి అవకాశం వుంటుంది? రిట్రెంచి అయిన ఉద్యోగుల గతి ఏమి కావాలి? ఇదంతా ఊహాగానంలో, అల్లకల్లోలంలో పడిపోయిందా అనిపిస్తున్నది. ఆ యంత్రాలు పోకుండా, ఉద్యోగులు రిట్రెంచి కాకుండా చూడవలసిందని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, రూరల్ పైలట్ ఇండస్ట్రీస్ అని మూడు జిల్లాలలో ప్రారంభించారు. అవి ఆల్ ఇండియా పాట్రనులో వచ్చాయి. సెంట్రలు గవర్నమెంటు పద్ధతి ఏమిటంటే — ఒక స్కీము తీసుకొచ్చినినాలుగు సంవత్సరాలు నడిపి మధ్యలో వదలిపెట్టి పోతూవుంటారు. తల్లి చచ్చిపోయిన బిడ్డను ఎవరో మోసుకువచ్చినట్లు స్టేట్సు ఆ భారం మోయవలసి వుంటుంది మాధవరావుగారు యీ డబ్బు తీసుకుపోయి సైక్లోను ఎఫెక్టెడ్ పీపుల్‌కు వాడుతున్నారు అంటున్నారు. అదేమిటో నాకు అర్థం కావడంలేదు. మాధవరావుగారికి వచ్చినది రాంగ్ ఇన్ఫర్మేషను, సైక్లోను డబ్బే సైక్లోనుకు వాడుతున్నారు. అసలు సెంట్రలు గవర్నమెంటు యిచ్చినదేవాడలేదని మేము బాధపడుతుంటే వారు అట్లా చెప్పడం సరికాదు. సెంట్రలు గవర్నమెంటువారు

యీ స్కీముకు కొన్ని సంవత్సరాలు డబ్బు యిస్తామని చెప్పారు. ఇటువంట స్కీము తీసుకున్నప్పుడు డబ్బు వచ్చినా రాకపోయినా ముఖ్యంగా సర్వీసెస్ ఏమవుతాయనేది ప్రధానంగా ఆలోచించవలసిన విషయం. ఇప్పుడు యీడబ్బు- వీరి జీతాల డబ్బు తీసుకుపోయి ఆ సైక్లోనులో వారికి యివ్వలేము. మొత్తం గవర్నమెంటు సైక్లోనులో కొట్టుకుపోతే ఏమి అవుతుందో తెలియదు కాని, యీ డబ్బు సైక్లోనువారికోసం ఖర్చుచేయలేదు. ఒక్కొక్క దాంట్లో 6 బ్లాకులు కలిపారు. 6 బ్లాకులలోనూ 6 మంది ఇండస్ట్రియల్ ఆఫీసరులను వేశారు. ఈ ఇండస్ట్రియల్ ఆఫీసర్స్ ఎటువంటివారంటే-వారు వారి పనులు- పొలం పనులు వగైరాలు చూచుకోవచ్చు, ఒకటవ తేదీన మాత్రం వచ్చి జీతాలు తీసుకోవచ్చు. ఏమీ అభ్యంతరం లేదు. మన ప్రభుత్వం వారికి మంచి పని యిచ్చారు. ఫర్టిలైజర్స్ వచ్చినప్పుడు అవి తీసుకొని అమ్ముకుంటారు. జీతాలు తీసుకుంటారు. కాని, యీ పేరుతో పర్కట్సును టెర్మినేట్ చేసి బజారులో వదలడం న్యాయం కాదు. లేకపోతే, వారికి వేరే ఉద్యోగాలిస్తారా? బ్లాకు డెవలప్ మెంటులో ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ ఆఫీసరులను వేశారు. చాలా ప్రమోషనులను వేశారు. వారికి మూడు సంవత్సరాల ట్రెయినింగు అన్నారు, మళ్ళా రెండు సంవత్సరాల ట్రెయినింగుకు మదరాసు వెళ్ళుతున్నారు. వారిని ఇప్పుడు స్కూలు మాస్టరుగా వెడతావా అంటున్నారు. వారికి ట్రెయినింగులు యిచ్చి, టెక్నికల్ పీపుల్‌గా తయారుచేసి ఇప్పుడు బజార్లో పారేస్తే ఏమవుతారు? వారు ఉద్యోగాలు చేస్తున్నారు కదాయని ఎవరో పిల్లనిచ్చి పెళ్ళిళ్ళు చేస్తే, వారికి పిల్లలు పుట్టడం—ఒక సోషల్ ప్రాబ్లెం తయారవుతోంది. వారికి ఉద్యోగాలిచ్చే విధానం వుందా లేక అన్ కేర్డ్ ఫయిల్డుగా వదిలేసి ఫామిలీ ప్లానింగులోగాని, ఎండ్రిన్ యిచ్చిగాని చావమంటారా?

The Minister for Small-Scale Industries.—(Sri G.C. Venkanna) Sir, in accordance with the decisions of the Government of India three Rural Industrial Projects were set up in the State at Anantapur, Nalgonda and Narsapet during the year 1962-63. In order to encourage the growth of village and small-scale industries there is a scheme for imparting training in improved technology in various trades like carpentry, Blacksmithy, wood carving, mat weaving and Fruit preservation depending upon the response of the artisans and subject to the availability of funds given by the Government of India. The Government of India were requested to allocate the amount of Rs. 84.7 lakhs for the year 1069-70 for the continuance of the existing schemes. They have finally allocated only Rs. 6.03 lakhs and advised the State Government to close the Units from 1-6-1969. When the Government of India were addressed again by the Director of Industries, they have expressed their inability to provide more funds in view of the drastic cut in the Central Budget. They have advised the State Government to transfer the Departmental Units functioning in the Rural Industrial Project area to Small-Scale Industries Corporation or Corporative Bodies or other Organisation to take up planning-cum survey and extension work. In the circumstances,

one month notice was issued to the staff working in the Rural Industrial Projects. The Director of Industries has submitted a proposal to the Government for the continuance of the staff till 31-3-1970, and requested that Rs. 11 30 lakhs be sanctioned over and above the amount of Rs. 6.03 lakhs already given by the Government of India. To avoid hardship to the employees, the Government have issued orders continuing the staff in the said three Units till 30-9-1969. The Government are examining the question of issuing additional funds required for financing the project till 31-3-1970. The Director of Industries has reported that most of the persons working in these projects have been appointed temporarily under the schemes which are being continued year after year. No written assurance has been given to the employees at the time of their initial appointment and as such they cannot claim their right. For future appointments, these employees will however be eligible for terminal benefits. The Director of Industries will expedite the possibility of retaining the senior-most people in other Centres, taking into consideration the over-all seniority and also to negotiate with the authorities of the Units to absorb the staff working there. The Director of Industries has reported that steps are being taken for the disposal of the Units and the negotiations would also be made with the prospective purchasers for the absorption of the staff working in the Projects.

శ్రీ ఎ. మాధవరావు :— కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు డబ్బు ఇవ్వరో అప్పుడు బైట వారికి అమ్మివేయడానికేనా మీ యంత్రాంగం అంతా ఉన్నది? లేక సమాజానికి ఉపయోగ పడడానికా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— టెంపరరీగా అప్పాయింట్ చేస్తాం అంటున్నారు. ఈ ప్రభుత్వానికి లేబరు డిపార్టుమెంటును నడిపే హక్కు ఉందా అని అడుగుతున్నాను. మీ వద్ద ఉండేవారికి టెంపరరీ అంటారు, లేబరు డిపార్టుమెంటు ద్వారా మిగతా వారికి ఏదో చేస్తామంటే ఎవరికి నమ్మకం ఉంటుంది? చేతకాకపోతే ప్రభుత్వం మొదటనే దూరంగా ఉండవచ్చును. ఇటువంటి వెధవ ప్రాజెక్టులను ప్రారంభంచేసి మధ్యలో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు తీసివేస్తే వారి కుటుంబాలు ఏమి కావాలి?

శ్రీ సి. సుబ్బారాయుడు :— వారు చాలా సర్వీసు పుటప్ చేసారు. వారి కంటె జూనియర్లను ఇతర డిపార్టుమెంటులకు పంపి అక్కడ అబ్సార్బ్ చేయడం వల్ల వారికి రిట్రెంచిమెంటు తప్పిపోయింది. వారి కంటె సీనియర్లు ఇక్కడ ఉన్న వారు ఎఫెక్టు అవుతున్నారు. టెంపరరీ అంటే ఎన్నాళ్ళు? 12, 14 సంవత్సరాలు పనిచేసినా టెంపరరీయేనా? ఈ ప్రాజెక్టులలో ఏవి లాభదాయకంగా పని చేస్తున్నాయో, ఏవి పని చేయడం లేదో మంత్రిగారు చెప్పాలి. కేంద్ర ప్రభుత్వం గ్రాంటుు విషయం అట్లా ఉంచండి. తాడిపత్రిలో బాండేజీ క్లాత్ యూనిట్ ఉంది. మన రాష్ట్రంలో ఒకటే ఉన్నది. అది లాభదాయకంగా పని చేస్తున్నది. అక్కడ వారికి డబ్బు పే చేయడం లేదు. దానిని గురించి మంత్రి గారు చెప్పాలి.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—చదువుకున్న వారికి ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారు. ఉన్న వారికి టెంపరరీ అంటే ఎట్లా ? వారిని మధ్యలో తీసివేస్తే ఫ్యూచర్ ఏమి కావాలి ? ఉద్యోగం ఇచ్చినప్పుడు పర్మనెంటుగా వేయాలి కాని టెంపరరీ అంటే ఎట్లా ? How is it possible, Sir ? It is not good on the part of the Government to say that it is temporary appointment.

శ్రీ జి. సి. వెంకన్న :- ఇది కేంద్ర ప్రభుత్వం స్పాన్సార్డు స్కీము. వారి డబ్బుతోనే రన్ చేస్తున్నాము. ఈ సంవత్సరం డబ్బు ఇవ్వకపోవడం వల్ల, కొద్దిగా ఇవ్వడం వల్ల, 31-7-1969 వరకు రన్ చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశం ఏమిటంటే—ఇవి కమర్షియల్ బేసిస్ మీద పెట్టినవి కాదు. రా మెటీరియల్స్
అప్లై లభిలిటీనిబట్టి యూనిట్లుపెట్టి అక్కడఉండే ప్రజలకు ట్రయినింగుయిచ్చి ఇండస్ట్రియలిస్టులను ఎంకరేజిచేసేస్ ఉద్దేశంతో ప్రారంభంఅవుతున్నాయి. వీటిని క్లోజుచేయడంఅంటే లాక్ అండ్ కిలో పెట్టడంకాదు. ప్రవేటు ఇండస్ట్రియలిస్టులకు అక్షన్ చేయడం మరొకవిధంగా రన్ చేయడమో జరుగుతుంది.

శ్రీ ఎ. మాధవరావు: —ప్రభుత్వము దివాళా తీసినదని—

శ్రీ జి సి. వెంకన్న: —ప్రభుత్వమే శాశ్వతంగా జరపాలని ఉద్దేశము కాదు. ప్రవేటు ఇండస్ట్రియలిస్టులకు ఎంట్రస్టు చేయాలనేదే ప్రభుత్వఉద్దేశం. శక్తి లేక కాదు. ప్రభుత్వం ఇటువంటివి క్లోజుచేయాలని కాదు. బైటవారికి ఇచ్చినతరువాత కొత్తవి ప్రారంభంచేయాలనే పద్ధతిలో ప్రభుత్వం నడుస్తున్నది. ట్రయినింగుఇవ్వడం, పబ్లిక్‌కు సర్వీసుచేయడం—ఇవేఉద్దేశాలు. ప్రవేటువారు తీసుకునేవరకు ప్రభుత్వమే కారీఆన్ చేస్తుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: —నిరుద్యోగం విషయం ఏమి చెబుతారు ?

శ్రీ జి. సి వెంకన్న: —వీరందరు ఎక్కువ సంవత్సరాలుగా ఉన్న వారనడానికి లేదు. 1968 తరువాత అప్పాయింటైనవారున్నారు. Gazetted posts—Superintendents (General Engineering workshops)—3, Technical staff-86, Ministerial Services : U D Cs 7, L D Cs-15, Typists-4, Peons-18, Chowkidars-26-Altogether-159. సినియారిటీని బట్టి ఎక్కువభాగం టెక్నికల్ పీపుల్‌ను అక్కడికక్కడే ప్రభుత్వానికి సంబంధించినవాటిలో అబుసార్బు చేస్తామని చెప్పాము. వాటిని ఆపేటప్పుడు కూడా కొన్నికండిషన్లుపెట్టి ఈ స్టాపును తీసుకోడానికి ఏర్పాట్లు చేస్తామని మనవిచేస్తున్నాము.

శ్రీ సి. సుబ్బారాయుడు: —మినిస్టీరియలు సర్వీసెను గురించి నేను మాట్లాడడంలేదు. టెక్నికల్ పీపులును కొంతమందిని ఇతరడిపార్టుమెంటులకు ట్రాన్స్‌ఫరుచేసారు. అప్పట్లో వారిని ఆప్షన్ అడిగిచేసారు. ఇప్పుడు రిట్రెంచ్‌మెంటులో వారికంటె జూనియర్లు సర్వీసులో కంటిన్యూ అయి సీనియరు

రిట్రెంచి అయినారు. కేంద్ర ప్రభుత్వం గ్రాంటు ఇవ్వలేదనే కారణంచేత సీనియర్లు ఊస్టు అయి జూనియర్లు కంటిన్యూ అవడం జరిగింది. దీనిని తీక్ష్ణంగా పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ కె. మునిస్వామి: —వారు అబ్సార్బు అయ్యేవరకు జీవన భృతి వారికి కలిగిస్తారా?

శ్రీ ఎ. మాధవరావు: —డబ్బుఉండేవరకు పరిశ్రమలు పెట్టడం, అందరూ తినడం, తరువాత క్లోజుచేయడం—ఇదేనా మన పరిస్థితి? ఉన్న యూనిట్లను మూసివేయడము. ఉద్యోగులను తీసివేయడము, వాటిని ప్రయివేటు వారికి అమ్మడం—ఇదేనా మన ప్రభుత్వపద్ధతి?

శ్రీ జి. సి. వెంకన్న: —పైలట్ ప్రాజెక్టులంటే ఏమిటో అర్థంచేసుకుంటే మాధవరావుగారు అట్లా మాట్లాడరు. వాటిఉద్దేశం ఏమిటంటే—to give training and encourage private industrialists, that is all.

శ్రీ ఎ. మాధవరావు: —ప్రయివేటు ఇండస్ట్రియలిస్టులు తయారు చేసేవరకైనా ప్రభుత్వం రన్ చేస్తే కాదా?

శ్రీ కె. బుచ్చిరాయుడు: —ట్రయినింగుఇచ్చి వారిని రోడ్లమీదకు వదిలివేయడమా?

శ్రీ డి. వెంకటేశం: —మంత్రిగారు సమాధానంలో కొన్ని పరిశ్రమలలో నష్టం వస్తుండడంవల్ల టెక్నికల్ పీపుల్‌ను రిట్రెంచి చేయడం జరిగిందన్నారు. 1958 సంవత్సరంనుంచి ఉద్యోగంలో ఉన్నవారిని రిట్రెంచి చేస్తే అసలు పర్మనెంటు అనేది ఎప్పటికిచేస్తారు? ఏడు సంవత్సరాలుగా ఉన్నవారిని తొలగించి బజారులో పడవేసిన తరువాత వారి భవిష్యత్తు ఏమిటి? మన ఇష్టమైనప్పుడు వేసుకుని తరువాత తరిమివేసామంటే వారిని లేబర్ మాదిరి అపాయింట్ చేయవలసింది. You should not have appointed them under service rules. Are the service rule₁ applied ? The question is once they are included in the list, automatically they come under the service rules after some time they automatically become permanent employees. Does the Government observe these formalities ?

శ్రీ జి. సి. వెంకన్న: —ఇది నష్టం వస్తే అమ్ముతున్నారనుకుంటున్నారు? నష్టం లాభం అనేది ప్రశ్నకాదు. It is to give training and also to encourage the private industrialists and serve the industrialists. That is the main objective whether we get loss ɔr gain. Certainly we will dispose of after sometime. That is the policy. వీటిలో లాభాలు వచ్చేవి ఉన్నాయి, నష్టాలు వచ్చేవి ఉన్నాయి. వారిని సాధ్యమైనంతవరకు అబ్‌సార్బ్ చేస్తున్నాము. సేల్ చేసేటప్పుడుకూడా వారి గురించి అబ్‌సార్బ్ చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ సి. సుబ్బారాయుడు: —రూరలు పైలట్ ప్రాజెక్టులలో పనిచేసే వారికంటె జూనియర్లు కంటిన్యూ అవుతున్నారు. సీనియర్లు ఎఫెక్టు అవుతున్నారని చెప్పాను. అప్పటిలో వారిని ఆప్షన్ అడుగలేదు. దీనిని ఎగ్జామిను చేస్తారా ?

శ్రీ జి. సి. వెంకన్న :—సుబ్బారాయుడుగారు చెప్పినది ఏమిటంటే సీనియర్ పీపుల్‌ను తీసివేసి క్రొత్తగా ప్రామోషను యిస్తున్నారు కొంత మందికి ..,....

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు :-అది కాదు. ప్రశ్న అర్థం చేసుకోవాలి. ఇప్పుడు ఈ పైలట్ ప్రాజెక్టు కట్టకముందు పైలటు ప్రాజెక్టులో పనిచేసేవారే కాకుండా జూనియర్స్‌గా ఉండేవారు ఇండస్ట్రీయలు డిపార్టుమెంటులలో పనిచేస్తూ వచ్చారు, కొందరిని యింకో సెక్షనుకి పంపించారు. వీరిని పైలటు ప్రాజెక్టు క్రింద పంపించారు. పంపించినప్పుడు ఆప్షన్ అడుగలేదు. పైలటు ప్రాజెక్టు సెంట్రలు వారు క్లోజు చేస్తున్నారు. జూనియర్సుగా ఉన్నవారు యితర సెక్షన్సుకి పంపించినటువంటివారు కంటిన్యూ అవుతున్నారు. సీనియర్సుగా ఉన్నవారు ఎనిమిది, పది సంవత్సరాలు సర్వీసు ఉన్నవారు నిరుద్యోగానికి గురి కావలసిన గతి ఎందుకు పట్టింది.

Mr. Deputy Speaker:—Why not you get it examined ? ఆ విధముగా చేయండి

శ్రీ జి. సి. వెంకన్న :—డిపార్టుమెంటు నుంచి ఇండస్ట్రీస్‌కి ట్రాన్స్‌ఫర్ చేసి ఉంటే సినియర్సుగా ఉంటే జూనియర్సు ఉంటే తీసివేసి సీనియర్సును అబ్సార్బ్ చేయడానికి ఆలోచన చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—పైలటు ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటులో సీనియర్సు ఎఫిషియెంటుగా ఉంటారని తీసుకు వచ్చారు. ఇప్పుడు ఏమి చేశారంటే....

Mr. Deputy Speaker:—He is not aware of the position. He will have to go through the file. If such instances are brought to his notice, he will take some action.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఆయనతో సింపతైజ్ చేస్తున్నాము తెలియని అమాయకులు కాబట్టి అడగడం మంచిది కాదేమో.

శ్రీ జి సి. వెంకన్న :—ప్రత్యేక కేసు ఫర్నిష్ చేస్తే దానిని పరిశీలన చేయిస్తాను.

Mr. Deputy Speaker:—Please bring to the Minister's notice some particular instances.

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు:—ఇదివరకు మంత్రిగారి దృష్టికి తెచ్చాము

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ప్రత్యేక కేసు తీసుకుపోతే యింట రెస్టెడా అంటారు. ఇండస్ట్రియల్ డిపార్టుమెంటులో ఇది ఏర్పడినప్పుడు సీని యర్ మోస్ట్ ఎఫిషియెంటుగా పని చేస్తారని పంపించారు. అక్కడ లీక్ పోయింది. క్వశ్చన్ లేదు, బజారులో పారేశారు. ఏమయినా సంవత్సరం సంవత్సరానికి టెంపరరీగా ఇప్పుడున్న గవర్నమెంటులాగే ఉద్యోగం యిస్తు న్నారు. బ్రతుకంతా టెంపొరరీ అయింది. ఆ విధమైన లిస్టు మా ముందు పెడతారా ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఇన్‌స్టెన్సెస్ యిస్తే పరిశీలన చేస్తారన్నారు

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—ఫలానా వెంకయ్య అంటె మీరు. యింటరెస్టెడా అంటారు. మాకు కమ్యూనిటీ మీద యింటరెస్టు కాని యుండి విద్యుద్వల్లు మీద కాదు.

Mr. Deputy Speaker : - I do not think on the Floor of the House he will be giving such explanation.

Sri Vavilala Gopalakrishnaiah :—Why are you defending him? Is the Minister so helpless that he has no information ?

Mr. Deputy Speaker :—He himself said that he will have to go through the case.

Sri Vavilala Gopalakrishnaiah :— We are not asking any instances.

Sri Challa Subarayudu :—We have already given representation.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :—పాలసీ క్వశ్చన్ అడుగుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, ఈ క్వశ్చను అంత కష్టమైనది కాదు. నేను చెబుతున్నది వారు అర్థం చేసుకోలేకుండా ఉన్నారు. డిపార్టుమెంటునుంచి తీసుకుని ఉంటే ఒకటి రెండు యియర్సు ఉన్నవారిని ట్రాన్స్‌ఫరు చేసి ఉంటే క్వశ్చన్ అడగలేదు. తీసుకోవాలి వారు అడగలేదు. ఊరికే ట్రాన్స్‌ఫర్ చేస్తే పోయారు. ఆ విధముగా ఏమయినా అన్యాయం జరిగితే దానిని పరిశీలన చేయిస్తాను.

## ANNUAL FINANCIAL STATEMENT ( BUDGET ) FOR 1969-70

### VOTING OF DEMANDS FOR GRANTS

### DEMAND No. I-LAND REVENUE—Rs. 3,86,21,000

శ్రీ జి. వి. అప్పారావు (జామి) :—అధ్యక్షా, మొన్న చర్చను ప్రారంభిస్తూ సీజనల్ కండిషన్సు గురించి రెండు మాటలు చెప్పడం జరిగింది. ఇప్పుడు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ గురించి కొంతవరకు కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకురావాలని ఆశపడుతున్నాను. నానాటికి తీసికట్టు నాగంభొట్లూ అన్నట్లు జిల్లా పరిపాలనా దక్షత మహోన్నత శిఖరాల నుంచి పూర్తిగా దిగజారిపోయింది.

మన ఆంధ్ర దేశంలోని పరిపాలనా దక్షతలో చట్ట సంరక్షణాలో ప్రభుత్వ ఆశయాలను అమలు పరచడంలో నీతి నిజాయతీలతో, ధర్మ బద్ధముగా న్యాయ సమ్మతంగా పరిపాలనను నిర్వహించేటటువంటి ఐ. ఏ. ఎస్. ఉద్యోగులు మన రాష్ట్రంలో కొంతమంది ఉన్నారు. కాని దురదృష్టవశాత్తు పొలిటికల్ డిగ్రీస్ వచ్చిన తరువాత యిది చాల వరకు పరిపాలన సాధ్యతను గుర్తించకుండా చాల వరకు దిగజారిపోయినటువంటి వ్యక్తులు కూడా లేకపోలేదు. అందుచేత జిల్లాలలో ప్రత్యేకించి కొన్ని జిల్లాలలో జిల్లా కలెక్టరు అఫీసు పొలిటికల్ ఆఫీసుగా తయారయిపోయాయి. తద్వారా సెక్రటేరియట్‌లో తహసీల్దార్లు చేసుకోవలసిన పని సెక్రటరీలు చేసుకోవలసిన గతి పట్టింది. చీటికి మాటికి ప్రజలు హైకోర్టుకి పోయేటటువంటి అవస్థ పట్టింది. అందుచేత ఈ సందర్భంలో నేను మంత్రి గారికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. పరిపాలనా యంత్రాంగాన్ని ప్రజానీకానికి సన్నిహితంగా అందుబాటులో ఉండాలనేటటువంటి కుతూహలం, ఆసక్తి ఎంతయినా రివిన్యూ శాఖామాత్యులకు ఉన్నదని చెప్పడంలో ఏమీ సంకోచం లేదు. అయితే వారికి ఆసక్తి ఉన్నంతమాత్రాన ప్రయోజనం లేదు. ఇప్పుడు రివిన్యూ ఉద్యోగులలో ఉన్నటువంటి ఆశయాన్ని కూడా కొంత వరకు మార్పు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. పట్టాల విభజన గురించి ఒక విషయం చెప్పాలి. పట్టాల విభజనలో చాలా అవకతవకలు జరిగాయి. వెనకటికి ఒక కవి ఒక మాట వ్రాశారు. పాపం. ఒక గుమాస్తా భార్యకు వ్రాసిన ఉత్తరాన్ని కలెక్టరుగారికి పోస్టు చేశాడట, కలెక్టరుగారికి వ్రాసిన కలవు చీటి భార్యకు పోస్టు చేశాడట, పొరపాటున. అలాగే పట్టాల విభజనలో కూడా మా గ్రామంలో చంద్రమ్మకు చెందినది చంద్రరావుకు యిచ్చారు. చంద్రరావు 500 రూపాయలు పట్టా చంద్రమ్మకు యిచ్చారు. 12 రూపాయలు బాకీ ఉన్నటువంటి వారికి 1200 రూపాయలకు వారంటు వచ్చింది. 1200 రూపాయలు బాకీ ఉన్న వారికి 12 రూపాయలకు వారంటు వచ్చింది. ఇలాంటివి రివిన్యూలో జరుగుతున్నది. ఇటువంటివి తమాషాలు ఎందుకు జరుగుతాయంటే రివిన్యూ అకౌంట్సు అన్ని కూడా చాలా తమాషాగా ఉంటాయి. షాహుకారు పద్దుల మాదిరి ఉంటాయి. మా ఊర్లో ఒక సారి ఒక షాహుకారుకి పద్దులు నిఖాదా చేసే సందర్భంలో నాకు కొంచెం సందేహం కలిగి పద్దు తీసుకురమ్మన్నాను. ఒక దగ్గర ఉంది. ఆషాఢ శు 5 శు. లసుకు పసుకు సేరుం బావు అని ఉంది. ఏమిటయ్యా యిది అంటే ఆషాఢ శుద్ధ పంచమి శుక్రవారం నాడు అచ్చి ద్వారా పసుపు సేరుం బావు అట దాని అర్థం. రివిన్యూ అంకౌంట్సు ఆ విధముగా ఉన్నందువల్ల తకరారులు జరుగుతున్నాయి. ఈ విషయాలు మంత్రిగారు గమనించి ఎవరి తాలూకు పట్టా వారికి వచ్చేటట్లు ఎవరి తాలూకు బాకీ వారు మాత్రమే చెల్లించుకునేటటువంటి తగినటువంటి అవకాశాన్ని కలుగచేయవలసినదిగా కోరుతున్నాను. జమీందారీ అబాలిషన్ తరువాత భూములలో సెటిల్మెంటు వ్యవహారాలలో జరిగినటువంటి అవకతవకలు చెప్పడానికి సైము కూడా యివ్వించవలసినదని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దానితో చాల అవకతవకలు జరుగుతున్నవి. సారవంతమైన పల్లపుభూములను హౌస్ సైట్స్ కోసము అక్వైర్ చేయకూడదని

సెంట్రల్ గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్సు వున్నప్పటికీ అక్వైర్ చేయడము జరుగుతున్నది. అక్వైర్ చేసినా ఆ పర్పస్ సర్వ్ కాకుండా వున్నది. హౌస్ సైట్స్ కోసము అక్వైర్ చేయడము అనుచితమని మనవిచేస్తున్నాను. ఎవరైన సామాన్య రైతు తన బిడ్డ వివాహముకొరకు ఒక ఎకరము అమ్ముకోదలచినప్పుడు ఇంకొకరు కొనుక్కొంటున్నప్పుడు మధ్యన ప్రభుత్వము కూర్చుంటున్నది. ఆ భూమి ఖరీదు 1000 రూ. లో అయితే ప్రభుత్వము 200 రూ. లు కాజేస్తున్నది. చిన్న రైతులు ఈ రకముగా అమ్ముకోవేటప్పుడు 5 వేల రూపాయలవరకు అనో, లేక 5 ఎకరాల భూమి వరకు అనో పెట్టి వాటికి స్టాంపు డ్యూటీ లేకుండా వుండే మార్గము ఆలోచించాలని మనవిచేస్తున్నాను. బ్యాంకుల జాతీయకరణ పెద్ద అచీవ్‌మెంటుగా, హిస్టారికల్ రీసెర్చిగా గొప్పలు చెప్పుకొంటున్నారు. ఒక విషయముకనుక ప్రభుత్వము చేయగలిగితే ప్రజానీకము దానిని హర్షిస్తారు. మన్నిస్తారు అని మనవిచేస్తున్నాను. ప్రతి 25 వేల జనాభా వుండే సెంటరులోను జనాభాకు అందుబాటులో బ్యాంకు వుండాలి. ప్రతి రైతుకు తనకు వున్న ఆస్థి విలువలో కనీసము 50 శాతము, లేక 80 శాతము వరకైనా అప్పుయిచ్చే అవకాశమును ఏర్పాటుచేయవలసినదిగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. రెమిషన్ వ్యవహారములో చాల అవకతవకలు జరుగుతున్నవి. వరదల వల్ల పంట పోయినది అంటే దానికి రెమిషన్ లేదు. వర్షాలు లేక కరువు కాటకాలు వచ్చినప్పుడు దానికి మాత్రము కొన్ని ప్రాంతాలలో రెమిషన్ వున్నది. కొన్ని ప్రాంతాలలో లేదు. తెగుళ్లు వచ్చి పైర్లు నాశనమైనప్పుడు రెమిషన్ లేకుండా పోతున్నది. ప్రత్యేకించి ఈ సందర్భాలలో తెలంగాణాలో వున్న పద్ధతులను ఆంధ్రకు వర్తింపచేయాలని మనవిచేస్తున్నాను.

రైతులకు విద్యాసౌకర్యము. ఈనాడున్న సిస్టమ్‌లో ఒక నూతన పంథాను ప్రవేశపెట్టి, స్కూలులో చదువు అక్కరలేకుండా ప్రైవేటుగా ఏ క్లాసుకు అయినాసరే అపియర్ అయి పరీక్షలు పాస్ అయ్యే అవకాశము కలుగచేయాలని మనవిచేస్తున్నాను. వారికి ఋణాల సంగతి మొన్ననే చెప్పాను. కాశీలో గోదానము చేసినట్లుగా వుంటుంది. గోదానము చేసిన ఫలితము ఒకరికి. కళేబరాన్ని ఈడ్చుకుపోయేది ఇంకొకరు కాకూడదు. ఈ నాడు రైతులకు గ్రాంట్సు ఇస్తున్నారు. పెద్ద మొత్తాలు గ్రాంట్సు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకొనే దానికంటె ఆ రైతులకు ఇచ్చిన ఋణాలను ఆ గ్రాంట్సులో నుంచి తగ్గించి ఇది ఒక ఐటమ్‌గా పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. రైతులకు యిచ్చే ఋణాలకు వడ్డీలు తీసుకొంటున్నారు. ఇది చాల దారుణమైన పని. రైతులపైన వారంటు, జప్తులు జరిపించడము అక్రమము. రైతులు డబ్బును చెల్లించేటప్పుడు వడ్డీని తొలగించవలసినదిగా మనవి చేస్తున్నాను. విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాలు వెనుకబడ్డ ప్రాంతాలు అని, నిత్యము కరువు కాటకాలకు గురి అవుతున్నవని సంవత్సరాల తరబడి మేము చేస్తున్న మా మొర అంతా అరణ్యరోదన అవుతున్నది. ప్రభుత్వానికి విన్పించడము లేదు. పెద్ద మనిషి తరహాగా మాట్లాడి ప్రభుత్వ దృష్టిని ఆకర్షింపచేసుకొనడము

కష్టమని ఋజువు అయినది. ఎంత కాలముగానో కరువు కాటకాలకు గురి అవుతున్న విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాలయందు ప్రత్యేక శ్రద్ధను, బాధ్యతను ప్రభుత్వము వహించి రాయలసీమతోపాటు మా ప్రాంతానికి కూడ ఒక డెవలప్‌మెంటు బోర్డును వేసి ఆ జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని కోరుచున్నాను. అబాలిషన్ ఆఫ్ రెవెన్యూ గురించి మనవి చేయాలి. సూక్ష్మముగా చెప్పాలంటే ప్రభుత్వానికి దేశములోనే కాదు, ప్రపంచములో ఎన్ని అప్పులున్నవో అన్ని పన్నులు రైతుమీద వున్నవి. ఇన్ని పన్నులు చెల్లించడము రైతుకు చాల కష్టమైన పని. ప్రభుత్వ నిఃర్ణయము మాని అట్లా వుంచండి. ఎబాలిషన్ ఆఫ్ లాండ్ రెవెన్యూ ప్రభుత్వ దృష్టిలోకి పోకుండా ఇంకా అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును ప్రవేశ పెట్టడము చాల దారుణము, దుర్భరము అని మనవి చేస్తున్నాను. ఈ అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సును ప్రభుత్వము ప్రయోగిస్తే రైతులకు తీరని అపకారము చేసిన వారవుతారు. నిజానికి రైతులు తమ ఇండ్ల దగ్గర రోజుకు 4, 5 గంటలో వుంటారు. మిగిలిన కాలమంతా పొలములో ఏదో వ్యవసాయపు పనులు చేసుకొంటూ వుంటాడు. అటువంటి రైతును షాహుకారు మాదిరి చిట్టాలు వ్రాసుకోవాలి అంటే అది సాధ్యమయ్యే పని కాదు. అటువంటి పద్ధతిని తీసుకొని రావద్దని మనవి చేస్తున్నాను.

విశాఖపట్టణము, శ్రీకాకుళము జిల్లాల మధ్యస్థముగా విజయనగరము జిల్లాను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వము ఎప్పటినుంచో ఆశ చూపింది. అసలు ప్రభుత్వ పాలసీయో, సిద్ధాంతమో, లక్షణమో చెప్పలేను కాని ఒక ప్రక్క చూపిస్తున్నారు. ఇంకొక ప్రక్క ఆ పని చేస్తారు. విజయనగరము జిల్లాను ఏర్పాటు చేస్తున్నామని చూపించారు. ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేశారు. ఈ రకముగా జరగడము చాల అసత్యమైన పని అని మనవి చేస్తున్నాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో పరిపాలనా సౌలభ్యము కోసము విశాఖ, శ్రీకాకుళము జిల్లాలుగా బైఫర్‌కేట్ చేసినప్పుడు ట్రైఫర్‌కేట్ చేయాలనే సూచన వచ్చినది. 3 జిల్లాలుగా ఏర్పాటు చేస్తే పరిపాలనా సౌలభ్యముగా వుంటుందని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడము జరిగింది. విజయనగరము జిల్లాను ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాని ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేస్తున్నారు. విజయనగరము జిల్లాను కూడ ఏర్పాటు చేసే విషయము గురించి చూడవలసినదిగా మనవి చేస్తున్నాను. అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్‌కోసము భద్రాచలం, నూగూరు తాలూకాలను తూర్పు గోదావరి జిల్లానుంచి విడదీసి ఖమ్మం జిల్లాలో చేర్చారు. ఆచార వ్యవహారాలలో గోదావరి జిల్లా అంటున్నారు. ఈ 2 తాలూకాలు త్రిశంకు స్వర్గములో వున్నవి. ఖమ్మం జిల్లాలో ఇతరత్రా వున్న సౌకర్యాలను ఈ 2 తాలూకాలకు కూడ కలుగచేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. శాంతయ్య (పాలేరు) :— అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. బంజరు భూములకు సంబంధించిన విషయములో చాల జాప్యము జరుగుతున్నది. ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ

తీసుకోనకపోవడము చాల విచారకరము. ఖమ్మం తాలూకాలో గత సంవత్సరము హరిజనులు శ్మశాన భూమికొరకు దరఖాస్తు పెట్టుకొన్నారు. అయితే ఆ భూమి ఒక రైతు స్వాధీనములో వున్నది. అక్కడ వున్న రైతులు హరిజనులమీద దండయాత్ర చేసి హరిజన కుటుంబాలను చాల హింస పెట్టారు. ఈ విషయాలు ప్రభుత్వమునకు తెలియవని కాదు. దీనిని పరిష్కరించడానికి అప్పటి రెవెన్యూ మంత్రి వి. బి. రాజుగారు అక్కడకు వచ్చి ఆ భూమిని— సర్వే నెం. 281. 8 ఎకరాలు — రైతు సాధీనమునుంచి తీసి హరిజనుల శ్మశాన భూమికి ఇస్తామని చెప్పారు. కాని వారు చెప్పి ఒక సంవత్సరం పైన నెల అయింది. ఇంతవరకు ఆ రయితులు స్వాదీనం లోంచి భూమి తీయలేదంటే మన రాష్ట్రంలో ఉన్న భూమిని పేదవారికి ఎట్లాగ పంపకం చేస్తారో తెలియదు. కనుక వారు స్వాదినం ఉనుకున్న బంచరాయి భూమిని విడదీసేవరకు పేదవారికి న్యాయంజరగదు. దానికి ప్రత్యేకంగా సిబ్బంది వేసి ప్రభుత్వ భూమిని విడదీసి స్వాదీనం చేసుకోండి. తరువాత న్యాయంగా భూమిలేని వారి స్తే బాగుంటుందని అందరూ చెబుతున్నా ప్రభుత్వం పెడచెవిని పెడుతున్నదంటే ప్రభుత్వం మీద ప్రజలకు ఎంత విశ్వాసం ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు. కాబట్టి ఇప్పటికయినా బంచరాయి భూములు పేదవారికి స్వాదీనంలో ఉన్నవారికి వెంటనే పట్టాలు చేయడానికి వెంటనే పూనుకోవాలి. రెవిన్యూమినిష్టరు గారయిన తిమ్మారెడ్డిగారు పేదల కష్టసుఖాలు ఎరిగినవారుకాబట్టి ఆలస్యంచేయకుండా ప్రభుత్వభూములు పేదవారికి స్వాదీనంచేయాలని మనవిచేస్తున్నాను. పర్వతా యీనామనేది వెట్టిచాకిరికి ఇచ్చినభూములు అమ్మడానికికాని కొనడానికిగాని అధికారంలేదని ప్రభుత్వంవారు ఒక ఆర్డరు జారీచేశారు. దానివలన వెట్టిచాకిరీ చేసుకునే హరిజనులు ఎవరికి అమ్ముడులేదు కాని దానిని అవసరంవచ్చి అమ్మచూపితే నీకు అమ్మడానికి అధికారంలేదు ఆ మా ఊరిలో ఉన్న సుమారు వందరూపాయలుంటే 20 రూపాయలిస్తామంటున్నారు. వారు సిజమేకాబోలునని ఇస్తే ఆ భూమిని ఆక్రమించుకుంటున్నారు. కాని ప్రభుత్వంవారు 66 లో ఒక చట్టంచేశారు ఈనాం భూములన్నీ పట్టాలు యీనాందారులకు చేయాలన్నారు. దానినిబట్టి యీనాదు స్వాదీనంలేని భూములు నిజంగా వారికి అమ్మే హక్కులేనందువలన వారు ఆ భూమిని మార్కెటు ధరకంటే తక్కువకు కొంటున్నారు. కాబట్టి ఒక విచారణ సంఘం వేసి మార్కెటు ధరకంటే తక్కువకు ఎవరైతే ఆ గ్రామంలో కొన్నారో తిరిగి పర్వతా యీనాం భూములు వెట్టిచాకిరిచేసేవారికి తిరిగి ఇప్పించాలనిలేకపోతే వారికి అన్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం భూమి అనాటి బంచరాయి పోరంబోకు భూములపై యీనాందారులుపోతే యీనాందారుడవు హక్కులేదన్నారు. యీనాదు పట్టాదారుడు ఆక్రమంగా ఉంటే ప్రభుత్వం ఊరుకుంటోంది. కాబట్టి ఇటువంటి అన్యాయాలు అరికట్టాలి.

ఇక ఒర్విసెస్ విషయంలో చాలమందిని వెనకకునెట్టి వారి జూనియర్సుకు అవకాశాలు వస్తున్నాయి. తరువాత రెవిన్యూబోర్డులో ఒకపైకు తిరిగి

కావాలంటే వారి సర్వీస్ అయిపోతేగాని ఆ ఫైలు తిరిగిరాదు. రెవిన్యూబోర్డులో జరిగే అవకతవకలు ప్రభుత్వం ఒక కంట్రోల్ పెట్టి ఏదయినా ఒక ఫైలు తిరిగి రావడానికి దానిపై చర్యతీసుకోవడానికి కొంత టైము ఫిక్స్ చేస్తే బాగుంటుంది. అంతేగాని రెవిన్యూబోర్డుకు పోయిందికదా వారేచూసుకుంటారని ప్రభుత్వం వూరుకుంటే అన్యాయాలు జరుగుతవి. కాబట్టి ఇటువంటి విషయాలలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. యీనాడు ఫారస్టు ఏరియాలో చెట్టుచేమలేనందువలన ఫారెస్టు అని ఆ భూమిని అక్కడ ఎన్నో సంవత్సరాలనుంచి పంటలు పండించుకునే జనానికి సంవత్సరానికి ఒక రూలు తెచ్చివారిని ఇబ్బందిపెడుతున్నారు. దేశానికి ఉపయోగంగా చెట్లు పెంచితే మంచిదేగాని ఏమిశ్రమ లేకుండా ప్రతిసంవత్సరం లక్షలు ఖర్చుచేసి చెట్లునాటుతారు మరుసటి సంవత్సరం అక్కడ ఏమీ ఉండవు. ఇందువలన ఇటు పేదప్రజలు భూమిదున్నుకునే అధికారంలేకుండా పంటపండించే అవకాశంల్లేకుండా పోతోంది అటు ప్రభుత్వము కూడా వృధాగా డబ్బు ఖర్చయినచోట్ల కూడా చెట్లు ఉండటంలేదు. చెట్టు పెంచే అవకాశాలు లేకపోతే ఫారెస్టు ఏరియాలో ఉండేభూములు పేదవారికి ఇవ్వాలి. తరువాత ఏజన్సీ ప్రాంతాలలో కొండలు పగులగొట్టి దున్నుకున్న తరువాత యీభూమి నీదికాదు ప్రభుత్వానిదని చెబుతూ కొండజాతి జనాన్ని తరుముతున్నారు ఇలాంటి అవకతవకలు లేకుండా చేస్తే పేదప్రజలు ప్రభుత్వాన్ని మరువరు. మనం గాంధి శతజయంతి ఉత్సవాల సందర్భంలోనయినా పేదప్రజలకు న్యాయంచేకూర్చాలి. హరిజనులకు ఇళ్లస్థలాలివ్వడం విషయంలో జాప్యం జరుగుతున్నది. గ్రామంలో ఎకరం 100 రూపాయలయితే హరిజనులకు భూమికావాలంటే వేలు చెబుతున్నారు. కనుక ప్రభుత్వ భూమి బంచరాయిగాని పోరంబోకుగాని పేదవారికిచ్చి ఇళ్ల సౌకర్యం కలుగజేయాలని కోరుతున్నాను. ప్రభుత్వభూములు ఇల్లస్థలాలని పేదవారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని కోరుతూ నాకు యీ అవకాశమిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తున్నాను.

శ్రీ కె గోవిందరావు :— అధ్యక్షా, యీ రెవిన్యూ డిమాండు చాల భారమయింది. తిమ్మారెడ్డిగారు యీ భారాన్ని తనపైన వేసుకున్నారు. మీగతా సమస్యలలోకి వెళ్ళేముందు వారి దృష్టికి ప్రధానమంత్రిగారు లక్నోలో ఒక సమావేశంలో యిచ్చిన ఉపన్యాసంలో చిన్న భాగం చదివి వినిపిస్తాను. "If there is any attempt at slowing down the changes the country would be face to face with a violent revolution. People are restive. They do not want to wait." ఇది వారి పార్టీనాయకులు ప్రధాన మంత్రిగారు చెప్పినవిషయం. శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రత్యేకంగా అర్థం చేసుకుని మనస్సుకు బాగా ఎక్కించుకోవాలని కోరుతున్నాను దీనికి కారణం తిమ్మారెడ్డిగారికి కొన్ని ప్రత్యేకమైన భావాలున్నాయి. వారు దాచుకోలేదు. బహిరంగంగా ప్రకటిస్తూ వచ్చారు. రైతులంటే ఎవరో భూస్వాములంటే ఎవరో కూలీలంటే ఎవరో వారిపట్ల ఎల్లా ఉండాలో అనేకసారులు పత్రికలలో వచ్చిన విషయం. ఏమయినా అవంతా మాకు అవసరం లేకపోయినా యీ విషయాన్ని అర్థం చేసుకొని యీనాడున్న వాస్తవిక పరిస్థితులకు; గ్రామీణ పరిస్థితులకు అనుగుణంగా

సంస్కరణలు తేవడానికి ప్రయత్నించకపోతే ప్రజలు ఊరుకునే స్థితిలో లేరని చెబుతున్నాను. మనది వ్యవసాయ దేశం. నిజమయిన వ్యవసాయ సంస్థలు అమలుచేయకుండా నిజమయిన ఫ్యూడల్ భూసంబంధాలు రద్దుచేయకుండా మన దేశంలో రోజూ పెరిగే నిరుద్యోగం, రోజూ పెరిగే భూదాహం దుర్భర దారిద్ర్యం మార్పు చెందాలంటే మన ఉత్పత్తి శక్తిలో మార్పువచ్చి ఉత్పత్తి పెంచడానికి అవసరమైన సంస్కరణలు తీసుకురాకపోతే ఉత్పత్తిలో మార్పు రాదు. మనదేశం స్వయం పోషకం కావడానికి ఎన్ని శతాబ్దాలు పడుతుందో తెలియదు. ఇటువంటి పరిస్థితులలో నేను మన మంత్రిగారిని కోరుతున్నటువంటిది ఏమిటంటె, ఇక్కడ మనము కూర్చుని ఏదోకూపస్తమండూకంలాగా ఇక్కడ ఆలోచనలు చేసుకొనేవిధానం మనం విడనాడి కొంచెముదయచేసి దృష్టిని ప్రసరింపచేసి మంత్రిగారు ఒకసారి ఇతర దేశాలకు వెళ్ళి అయినా సరే అక్కడ వెనుకబడినటువంటి దేశాలలో, ఆర్థిక విధానము కలిగినటువంటి దేశాలలో, వ్యవసాయక దేశాలలో ఆ feudal సంబంధాలు తెంచుకొని basic land reforms చేసిన తరువాత ఏ విధంగా త్వరితగతిని ఉత్పత్తి శక్తులు అభివృద్ధి అవుతున్నాయో ఒకసారి దయచేసి ఇతర దేశాలకు ముఖ్యంగా తూర్పు యూరప్ రాజ్యాలలో, socialist రాజ్యాలలో ఏ రకమైన మార్పులు జరుగుతున్నాయో దయచేసి ఒకసారి చూచి వస్తే చాలా బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఈ రోజున, అధ్యక్షా, మన మంత్రిగారు ఇచ్చినటువంటి noteలో వ్యవసాయ సంస్కరణలు అని మామూలు సాంప్రదాయ సిద్ధంగా మనకు ఉన్నటువంటి పాతపద్ధతులలోనే అది ఒక chapter పెట్టారు. అయితే అందులో వ్రాసింది చూస్తే, 1947లో చేసినటువంటి జమీందారీ రద్దు చట్టము అది ఇంకా పూర్తి కాలేదని, 1950లో తెలంగాణాలో ప్రజల యొక్క ప్రజ్వలమైన త్యాగాలు, పోరాటాలు ఫలితంగా వచ్చినటువంటి సంస్కరణలకు చేసినటువంటి చిన్న చిన్న సవరణలు, తరువాత ఇట్లాంటి చిన్న చిన్నవి ఎప్పుడో జరిగిపోయినటువంటి, ఇక్ష్వాకులనాటి చరిత్ర మనం స్మరించుకోవడం తప్ప, ఆంధ్ర దేశానికి అవసరమైన సమగ్రమైనటువంటి భూసంస్కరణలు త్వరగా తీసుకు వస్తాము అనేటటువంటి ఒక మాటకూడా ఇక్కడ కనపడదు. అంతేకాదు, Ceiling Act మనము చేశాముఅని చెప్పి అది ఎందుకు వదిలివేశారో నాకుతెలియదు. చిత్రంగా ఉంది. Ceiling Act లో మనకు ఎంతభూమి మిలింగిది, ఎంతభూమి మనం పంచిపెట్టాము. పేదవాళ్ళకు అనే విషయాలు ఒకమాట అయినా చెప్పారా అంటె, ఏమీ కన్పించదు. ఎందుకంటె అది చాలా చిక్కు సమస్య. ఈ ఆంధ్రదేశములో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటి అని ఒకసారి ఆలోచించినప్పుడు, అసలు 18 ఏళ్ళలోను, ఆంధ్రదేశంలోనేగాని, భారతదేశము మొత్తం మీద కూడా జరిగినటువంటిది ఏమిటి, మూడు పంచవర్ష ప్రణాళికల తరువాత వచ్చిన మార్పుఏమిటి అని ఒకసారి గమనించమని మనవి చేస్తున్నాను. New Agricultural strategy అని మనము పెట్టుకొన్నాము. దాని ప్రకారంగా ఉన్నటువంటి భూమిలో Ceiling Act తో మనకు మొత్తం భూ సంస్కరణలు పూర్తి అయిపోయినాయి, ఇక ఏ మాత్రం ఉత్పత్తి పెంచాలన్న కూడా, agricultural employmentఎక్కువ చేసి ఎరువులు ఎక్కువ చేసి కొత్త విత్తనాలు తీసుకువచ్చి

ఈ new agricultural practices ద్వారా ఉత్పత్తి పెంచాలేగాని అంతకంటె మనం ఏమీ చేయలేము అనే పద్ధతిలో చెప్పుతున్నారు. అధ్యక్షా! ఈనాడు దేశంలో 60 మిలియన్ల వ్యవసాయ కుటుంబాలు ఉంటె, అందులో 12½ ఎకరాలు లోపు ఉన్నటువంటి వ్యవసాయదార్లు 87 % ఉన్నారు. 12న్నర ఎకరాలకు మించినటువంటివారు 13 % ఉన్నారు. మనకు వచ్చినటువంటి లెక్కలన్నీ చూస్తే ఈ 13% మందికి మాత్రమే మన planning వలన లాభము వచ్చింది తప్ప క్రింద ఉన్నటువంటి తరగతిలో మన వ్యవసాయ కూలీలకు వాళ్ళకు కావలసిన సహాయం జరగలేదని తమ దృష్టికి తెస్తున్నాను. నేను అడుగుతున్నాను, నూటికి 87 మంది గ్రామంలో ఉత్పత్తిలోకి ఉత్సాహంతో, ఉత్తేజంతో ముందుకు రాకపోతే మనము నిజంగా ఉత్పత్తిని అభివృద్ధి చేయగలమా అని అడుగుతున్నాను. అందుకనే మనము ఎన్ని చెప్పినప్పటికినీ, ఎన్ని agricultural strategies పెట్టినప్పటికినీ మనము ఏ వంద కోట్లో, రెండు వందల కోట్లో పెట్టి మనం ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసిన దుస్థితిలో 20 ఏళ్ళ తరువాత మనంఉన్నాము అంటె, ఇదిచాలా విచారకరమైనటువంటివిషయం. ఇతర దేశాలలో, ఆ పద్ధతులు లేవు, మార్చుకొన్నారు, ఆ మార్చుకొనేటటువంటి స్వభావాన్ని మాత్రం మనం అలవరచుకోకపోతే మనం మాత్రం ఈ దేశాన్ని ఇంకా కొన్ని తరాలపాటు వెనుకకు త్రిప్పి ఉంచడానికి మాత్రం ప్రయత్నించడము అవుతుందని మనవి చేస్తున్నాను. తరువాత కొందరు మిత్రులు చెప్పినారు. ఇక్కడ Ceiling Act వచ్చిన తరువాత మేము చేయవలసిందేమీ లేదు. వ్యవసాయ సంస్కరణలు అన్నీ పూర్తి అయిపోతున్నాయి అంటున్నారు. అది వాస్తవమేనా అని నేను అడుగుతున్నాను. గుండె మీద చేయి వేసుకొని, ఇంతకుముందు ఉన్న Revenue మంత్రిగారి దగ్గర నుంచి ఇప్పటివరకు కూడా ఒకసారి జాగ్రత్తగా ఆలోచిస్తే, అందరికి తెలుసును. ఇందులో Ceiling Act వల్ల మనము ఏదైతే ఉద్దేశించామో అది జరగలేదు అనేది అందరికి తెలుసును. అందరు ఏ రకంగా stamp fees విషయంలో, అక్కడ stamps దొరకలేదు, దొరకకపోతే Orissa వెళ్లి అక్కడ నుంచి స్టాంపులు పట్టుకొని వచ్చి రాత్రికిరాత్రి Ordinance రావటం వలన వెంటనే విభజన చేసుకొని, పంపకం చేసుకొని, మార్పులన్నీ కూడా జరిగిపోయినాయి. నిజంగా feudal భూ సంబంధాలు లేవంటారా ఈ ఆంధ్రదేశంలో అని నేను అడుగుతున్నాను. ఈవేళ నా దగ్గర లెక్కలు ఉన్నాయి. అధ్యక్షా! 1955 లో ఆంధ్ర area లో 180.84 లక్షల ఎకరాలు భూమి మొత్తము ఉంటె, అందులో కౌలుకు ఇచ్చినటువంటిది, ప్రభుత్వ లెక్కల ప్రకారం, 15.51 లక్షలు ఎకరాలు భూమి ఉన్నది అంటె న్యాయంగా ప్రభుత్వ లెక్కల ప్రకారం ఉన్నదికాకుంటే ఇంకా అనేక రెట్లు ఉంటుంది అనేటటువంటిది మనకందరికి తెలిసిన విషయమే. అలాగే తెలంగాణా area లో చూస్తే 165.68 లక్షలు ఎకరాలు భూమిలోను కౌలుకు ఇవ్వబడినటువంటిది 27.65 లక్షలు ఎకరాలు భూమి. నేను అడుగుతున్నాను, ఇవి feudal భూసంబంధాలు కావా అని? స్వంత శ్రమతో చేసుకున్నటువంటిది అయితే, ఈ feudal సంబంధం పద్ధతి ఎందుకని ఇంకా మన ఆంధ్రప్రదేశములో ఉన్నదని నేను అడుగుతున్నాను. అదేవిధంగా

భూకేంద్రీకరణ గురించి ఆలోచించవలసివస్తే. మన Ceiling Act limit దాటిన తరువాత భూములు లేవంటారా? లేకపోతే ప్రభుత్వమిచ్చిన లెక్కల ప్రకారం మనకు ఉన్నటువంటి దానిని ఒకసారి గమనించవలసినదని కోరుతున్నాను. 1955 లో ఆంధ్రప్రదేశంలో మొత్తం 180.34 లక్షల ఎకరాలు భూమి ఉన్నదని చెప్పాను. అందులో 85 percent వ్యవసాయదారులకు 5 ఎకరాలలోపుభూమి ఉన్నది. వీరిచేతిలో ఉన్నటువంటి మొత్తం భూమి 40 percent, అంటె సుమారు 72.11 లక్షలు ఎకరాలు భూమి వీరిచేతులలో ఉన్నది. మిగిలినటువంటి 15 percent వ్యవసాయదారుల చేతులలో, అనగా 5 ఎకరాలుకుమించినటువంటి వారిచేతులలో ఉన్నటువంటిది మొత్తంభూమి 60 percent ఉన్నది. అంటే 15 percent మందిచేతులలో 60 percent భూమి ఉన్నది. అది 108.28 లక్షల ఎకరాలు. 20 ఎకరాలకు మించినటువంటివాళ్లు ఎంతమంది అంటె 1.55 percent వారిచేతులలో ఉన్నటువంటిభూమి 15.68 లక్షలు ఎకరాలు కాబట్టి ఇంక ఎక్కువవివరాలు నేనుఇవ్వదలచుకోలేదు. కాని నేను మనవిచేసేది ఏమిటంటే ఇప్పుడు భూకేంద్రీకరణ ఉన్నది. రోజు రోజుకు కొంతమంది పెద్దవాళ్ళు కనుకోగలుగుతారు. ఈ Ceiling Act ఉన్నప్పటికి. తప్పించుకున్నారు అనేసంగతి అందరికి తెలుసును. ఒకఎకరాభూమి మిగుల లేదు. అధ్యక్షా, ఒకవేళ లెక్కలలో ఎక్కడైనా వ్రాసుకొనినా. నిజంగా మాప్రాంతములో ఒకాయన 2000 ఎకరాలుభూమి లెక్కలలో ఇచ్చాడు, ఇస్తే అదికూడా Government వ్రాసుకొన్నారు. కాని దానిని పంచడానికోసం ఆహారకాటు కనీసం ఆ ఆలోచనకూడా కలగలేదంటే దీనినిబట్టి మన ప్రభుత్వముయొక్క భూస్వామ్యతత్వం ఉన్నటువంటి అచరణలో ఈభూస్వామ్యతత్వం నర నరానికి ఉండిపోయి మొత్తంపైన వారిచుట్టూ వున్నవాడు ఏమవుతారో అనేటటువంటి భయంకొద్ది వారు ఈరోజున ఈ భూసంస్కరణలు అమలు జరపడానికి ముందుకు రాలేదు, అనేటటువంటిది స్పష్టంగా కన్పడుతున్నది. ప్రధానమంత్రిగారు అక్నోసభలో చెప్పిన వాక్యాలు మళ్ళీ ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. అయ్యా ప్రజలు ఇక సహించడానికి పరిస్థితులు లేవని, ఎక్కువ కాలము ఆలస్యముచేస్తే చాలా విపరీతమైన పరిస్థితులు వస్తున్నాయి. ఒక మహావిప్లవాన్ని ఎదుర్కొనవలసిన పరిస్థితి వస్తుందని చెప్పారు. దానినే వారికి మనవిచేస్తున్నాను. పోనీ, పెద్దవిషయాలు చేయలేమంటున్నారు. కాని కనీసం బంజర్లుగురించి ఇంతకాలంనుంచి ఈతతంగము జరిగిదంటే ఏమనుకోవాలి. ఇది ప్రభుత్వముయొక్క చేతగానితనం అనుకోవాలో ఏమనుకోవాలో నాకు అర్థంకావడంలేదు. ఇప్పుడే కాంగ్రెసుమిత్రులు ఒకరు మాట్లాడారు, ఒక చిన్న 200 ఎకరాల భూమివుంటే, దానిని పేదవాడికి ఇవ్వండి అంటె, సంవత్సరాల కొలది జరిగేమాట అయితే దీనిఅర్థం ఏమిటి. అలాగే పేదవ్యవసాయకూలీలు petition పెట్టుకొంటె, అక్కడ ఉండేటటువంటి భూస్వాములచేతులలో ఉండే భూమిని మీరు తీసుకొని పేదవాళ్ళకు ఇవ్వడానికి ఎన్నిసంవత్సరాలు కావాలి అని అడుగుతున్నాను. ఒక time limit పెట్టండని Revenue మంత్రిగారికి మనవిచేస్తున్నాను. రెండునెలల time లోపల ఎక్కడెక్కడైతే ఈ

భూస్వాములచేతులలో ఈ బంజరుభూములు ఉన్నాయో, వాటిని ప్రకటించి తీసుకొని, section 7 ఇచ్చి, section 6 notice ఇచ్చి అని పేద వాళ్ళకు మేము ఇస్తాము అని ఒకహామీ అయినా ఇవ్వడానికి మీరు ఎందుకు ముందుకు రారు? ఆవిధంగా ఒక హామీఇవ్వండి. ఏదో staff వేస్తాను అంటే ఏమి ప్రయోజనము, staff ఏమిచేస్తుంది? కాబట్టి నిజంగా సరిఅయినటువంటి భూసంస్కరణలు చేయాలంటె అవకాశం లేకపోలేదు. Records of rights prepare చేయించండి. కొద్ది time పెట్టండి. Joint కుటుంబాలలో, వాళ్ళ తల్లులపేరట, కూతుళ్ళ పేరట, అందరిపేరట, వ్రాసినటువంటిభూమి ఆ గ్రామంలో అందరికి తెలుసునుకదా. కాబట్టి ఎవరెవరికి ఎంతభూమి ఉన్నదో సరిఅయిన లెక్కలు వేయడానికి ఒక tilme limit పెట్టండి. అది అయిపోగానే, మిగిలిన భూమి ఎంత అయితే ఉన్నదో, గ్రామ సభను అక్కడ ఏర్పాటు చేసి, ఆ గ్రామసభనే నిర్ణయించమనండి. అక్కడ భూస్వామి స్వంతశ్రమతో చేసిన భూమికి ఆ సీలింగ్ లిమిట్ పెట్టమనండి. మిగిలిన భూమి కోఆపరేటివ్‌గా పెట్టి, ప్రభుత్వం దానికి తగిన సహాయం చేయదలచుకొంటే, తప్పనిసరిగా ఉత్పత్తి శక్తిలో కొంత మార్పు వస్తుంది. మేము అందరికి భూమి వస్తుందని అనటంలేదు. ఫ్యూడల్ సంబంధములను రద్దుచేయటానికి మార్గం తప్పకుండా వుంది. అలా చేసినపుడు మనదేశం పురోగమిస్తుంది. ఎగ్రికల్చర్ ఇన్‌కమ్‌టాక్స్ గురించి మొన్న చర్చ వచ్చింది. చీఫ్ మినిస్టర్‌గారు "మన రాష్ట్రంలో ఇంతకుముందు ఎగ్రికల్చర్ ఇన్‌కమ్‌టాక్స్ పెడదాము అనుకొన్నాము. కాని ఆచరణలో సాధ్యం కాలేదు; దానివల్ల రైతులు దీనినుండి తప్పించుకొనటానికి అవకాశాలు వున్నవి; మన రెవిన్యూ పడిపోతుంది" అన్నారు. మీకు నిజంగా పెద్దవారిమీద గ్రేడెడ్ టాక్స్ వేసి, పేద రైతులకు రిలీఫ్ ఇవ్వదలచుకొంటే—ఇపుడు ఉన్న సెటప్‌తోనే, ఇపుడు ఉన్న లెక్కలతోనే అవకాశం ఉంది. ఈరోజున ఉన్న లెక్కలను ఆధారం చేసుకొని లాండ్ రెవిన్యూ సర్చార్జి వేసి, మూడు నాలుగు ఎకరాల లోపు ఉన్న పేదరైతులకు పూర్తిగా లాండ్ రెవిన్యూ తగ్గించి, మిగిలినవారిపై గ్రేడెడ్ టాక్స్ వేయండి. లాండ్ రెవిన్యూ సర్చార్జి రూపంలో వేస్తే మీకు కొత్త లెక్కలు అవసరం లేదని చెప్పాము. వి. బి. రాజుగారు రెవిన్యూమంత్రిగా ఉన్నప్పుడు—ఆలోచన చేస్తాము; చూస్తాము; అది ఆలోచించవలసినదే—అన్నారు. ఇపుడు ఆ మంత్రిగారు మారిపోయారు, కొత్తమంత్రి వచ్చారు. కనీసం గ్రేడెడ్ టాక్స్‌గురించి ఒక మాట అయినా యీ మంత్రిగారి ఆలోచనలో లేదు. మనం జాగ్రత్తగా రెండు కళ్లు తెరచుకొని ఆలోచించి ఇతర రాష్ట్రాలలో ఏమి జరుగుతున్నదో అర్థం చేసుకొని చూడాలి. బీహార్‌లో ఆలోచన చేస్తున్నారు. బెంగాల్‌లో ఇటీవల శాసనం చేశారు. రైతు బాంధవుడనని చెప్పుకొంటున్న తిమ్మారెడ్డిగారు ఆంధ్రదేశంలో యీ ఒక మంచి పని చేసి మంచిపేరు ఎందుకు తెచ్చుకోకూడదు అని అడుగుతున్నాను. ఎగ్రికల్చర్ ఇన్‌కమ్‌టాక్స్ పేరుపెట్టి యీ గ్రేడెడ్ టాక్స్ రద్దు చేయటానికి ప్రయత్నం చేయకండి. పది రూపాయలలోపు శిస్తు తీసివేసినామని మీరు చెప్పవచ్చును. అది ఎక్కడైనా అమలు జరుగుతున్నదా అని అడుగుతున్నాను. [illegible]

శుద్ధితో చేయాలి. నిజమైన పేదవారికి రిలీఫ్ ఇవ్వాలి. మేము గ్రామాలకు వెళ్ళి 10 రు. ల లోపు రిలీఫ్ ఎవరికైనా వచ్చిందా అని అడిగితే ఏ ఒక్కరికి రిలీఫ్ రాలేదని, దానికి జాయింట్ పట్టాల విభజన జరగాలని అంటున్నారు. జాయింట్ పట్టాల విభజన జరగకపోతే ఆ రిలీఫ్ రాదు అంటున్నారు. లేదా, జాయింట్ పట్టాలు ఉన్నటువంటి రైతులందరు కలసి మొత్తం ఒక పిటిషన్ పెట్టుకోవాలని అన్నారు. గ్రామంలో ఒక పిటిషన్ పెట్టుకోవాలంటే—కరణాలదగ్గరకు పోయి ఎన్ని బాధలు పడాలి ? మూడు ఎకరాల లోపు వున్న రైతాంగాన్ని ఎంగ్జంప్ట్ చేయమని కోరుతున్నాను. లాండ్ రెవిన్యూ ఎన్‌హాన్స్‌మెంట్ యాక్టు చేశాము. దానిలో కొన్ని కన్‌సెషన్స్ చేస్తున్నాము అన్నారు. ప్రికేరియస్ సోర్సెస్ క్రింద మూడు నాలుగు నెలలకంటె తక్కువ నీరు ఉంటూ వస్తున్నటువంటి చెరువుల క్రింద ఉన్న భూములకు కొంత రిలీఫ్ ఇస్తామన్నారు. ఏ కేటగిరీస్‌కు చెందినప్పటికీ, క్లాస్ 4 అయినా, 5 అయినా ఇస్తామని జీ. ఓ. పాస్ చేశారు. కాని అచరణలో కలెక్టర్స్ ఎక్కడా అమలు జరిపినట్లు లేదు. మా విశాఖపట్టణం జిల్లాలో అన్నింటి కన్నా వెనుకబడిన ప్రాంతాలైన నక్కపల్లి, పాయకరావుపేట ఫిర్కాలలో అటువంటి చెరువులు 20, 30 ఉన్నట్లు ఆ లిస్టు తీసుకువెళ్ళి రైతులు కలెక్టర్‌కు ఇచ్చారు. వాటిలో నీరు ఉండటంలేదని, మేము బాధపడుతున్నామని, ప్రతి సంవత్సరం కరువు వస్తున్నదని చెబితే—కలెక్టర్—మాకు ఏమీ అవకాశం లేదని, మేము చేయకలిగింది కాదని—చెప్పి ఊరుకొన్నారు. ఎస్టేట్స్‌గురించి 1947 లో మనం ఎస్టేట్స్ రద్దుచట్టం తెచ్చాము. ఏవైనా కోర్టులో ఉన్న విషయంగురించి కొంత అర్థం చేసుకొనవచ్చును. Pending determination of tenure by Government, some of the estates have not been taken over still, after 22 years. ఇది గవర్నమెంట్ యొక్క ఎఫిషియన్సీ అనుకోవాలో; ఏమి అనుకోవాలో తెలియటంలేదు. అనేకమైన చిక్కులు దీనిలో ఉన్నవి. చెరువులకు మరమతు వుండవు. వరవతి సౌకర్యం తెచ్చుకోవటం చాలా కష్టం. ఏజన్సీలలో ముఠాదారీ సిస్టమ్ రద్దు చేస్తామన్నారు. ఎప్పటినుండో చెబుతున్నారు. ఈ పాత పాట ఎంతకాలం వినాలో అర్థం కావటంలేదు. ఇపుడు ఏమి అంటున్నారు ? డ్రాఫ్ట్ తయారైంది, సెంట్రల్ గవర్నమెంటుకు పంపించామని అంటున్నారు. అది ఎప్పటికి వస్తుంది ? వచ్చాక, అది ఎపుడు అసెంబ్లీముందుకు వస్తుంది ? మనం చేసేవి వెంటనే ధైర్యంగా చేయాలి. ఏజన్సీ ప్రజలకు—వారి భూములు ప్లెయిన్స్ వారు తీసుకుపోతున్నారు అనే ఉద్దేశంతో 1917 లో ఒక చట్టం చేశారు. అది సరిగాలేదనే ఉద్దేశంతో 59 లో ఒక సవరణ తీసుకువచ్చారు. ఆ సవరణలో— బినామీ ట్రాన్స్ యాక్షన్స్ చేసినా, ఏజన్సీవారి భూములు తీసుకోటానికి వీలు లేదు అన్నారు. ఆ యాక్టు పాసై పది యేండ్లు అయినది. కాని ఇంతవరకు రూల్సుమాత్రం లేవు. చింతపల్లి తాలూకాలో ఒక గ్రామం వెళ్ళి అడిగితే "అయ్యా రూల్సు లేవండి; గవర్నమెంటు ఏమీ చేయుతేమని చెబుతున్నారు" అని అన్నారు. అసలు దీనికి సంబంధించిన ఫైల్స్ వచ్చేటట్లయితే, సబ్-కలెక్టర్ ఆఫీసులో ఫైల్సేయే పోతున్నవి. ఏజన్సీ రైతాంగానికి అవసరమైన సహాయ చర్యలు తీసుకోకపోతే లాభం లేదు. ఆ ప్రజలు చాలా బాధపడుతున్నారు. మనం

నవంబరులో ఎంత దిగుబడి జరుగుతుంది. ఆ పొలం రాబడి ఎంత అనే విషయాన్ని జాగ్రత్తగా పరిశీలనచేసి రెవెన్యూ అధికారులు లెక్కలు యివ్వనిచో రైతాంగం చేయని తప్పుకు శిక్ష అనుభవించే పరిస్థితులు ఏర్పడుతున్నవి, రైతాంగానికి చాల నష్టం అవుతుందని నేను తమకు విజ్ఞప్తి చేస్తున్నాను. రెమిషన్ యిచ్చే కాలంలో పొలానికిపోయి కాలుగణాలు పంట అని వేస్తారు; రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం 5 అణాలు, 6 అణాలు. 8 అణాలు పంట పండితే సగం పన్నుయివ్వాలి అని అంచలవారీగా లెక్కలు ఉన్నాయి. అర్ధరూపాయి పంట పండినవారికి మినహాయించి, అర్ధరూపాయి పంటపైన పండినవారికి వాటి వాటి కాటగరీస్‌ముట్టి పన్ను విధించడం న్యాయం అవుతుంది. ఆ న్యాయాన్ని దృష్టిలో ఉంచుకోవలసిందని, అది అచరించడానికి ప్రయత్నం చేయవలసిందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 10 రూపాయలలోపు వారికి పన్ను లేదు అని చెప్పడం ముదావహం. కాని ఆ ప్రక్కనే ఐక్కచిక్కి ఉన్న పేదవానియొక్క విపరీతమైన కష్టమైన చర్యలు కొన్ని ఉన్నాయి. ఈనాడు ఆంధ్రదేశంలో నాలుగు ఎకరాలు, అయిదు ఎకరాలు కలిగిన మధ్యరకం, సన్నకారు రైతులు యింట్లో భార్యాబిడ్డలదగ్గర ఉన్న పుస్తె పూస తాకట్టుపెట్టి వ్యవసాయాన్ని జరిపించి తరువాత అనావృష్టి కారణంగా వచ్చిన నష్టాన్ని తట్టుకోలేక ఎన్నోవేల కుటుంబాలు తమకు ఉన్న భూములు కొంప గోడు అప్పులపాలైపోయి ఏవిధంగాను దిక్కుతోచనటువంటి దుర్భర దారిద్ర్యంలో ఉన్నారు. అటువంటి పేద రైతాంగానికి, మధ్యరకం రైతాంగానికి సహాయంచేసి వారిని ఈ దేశంలో రైతులుగా నిలిచేటట్లు చేయాలి. వారు ఏవిధంగాను జీవించడానికి ఆస్కారంలేక తమ గౌరవమును యిమిడించుకోలేక అష్టకష్టాలకు లోను అయ్యారు. ఆ విషయంలో పేద రైతాంగానికి వారి కష్టాన్ని అనుసరించి సహాయం చేయవలసిన బాధ్యత రెవెన్యూ మంత్రిగారికి ఉన్నదని మనవిచేస్తున్నాను. మీరు చాల కృషి చేసి, రైతాంగంకోసం అశేష కృషి సలపవచ్చు కాని మీ క్రింద ఉన్నటువంటి తాసేదారులు ఎటువంటి కార్యరంగాన్ని చేపట్టినారు అనేది పరిశీలించాలని నా కోరిక. లేకపోతే మేముపోయి చూసివచ్చిన విషయాలు తమకు చెప్పినప్పుడు ఎందుకు తప్పు జరిగిందో, ఆ తప్పును దిద్దడానికి ప్రయత్నం చేయడం మరొక విషయం. ఇంకొక విషయం నేను విపులీకరించదలిచాను. గ్రామాధికారులు ఏమి చెపుతారో అక్కడ రెవెన్యూ ఇనస్పెక్టరు అదే చెపుతారు. రెవెన్యూ ఇనస్పెక్టరు ఏమి చెప్పారో పోయి ఎంక్వయిరీ చేయకుండా తాసిల్దారుగారు అదేమాట చెపుతారు. తాసిల్దారుగారు ఏమి చెపుతారో అర్. డి. ఒ. గారు అదే చెపుతారు. ఆర్. డి. ఒ. చెప్పినదే కలెక్టరు చెపుతారు. కలెక్టరు చెప్పినదే మనకు వేదాక్షరం. ఐ. సి. ఎస్. పాస్ అయినటువంటి చిన్నపిల్లవాడికి, లోకంలో ఉన్న కష్టసుఖాలు తెలియనటువంటి పరిస్థితులలో చాల విపరీతమైన అధికారాలు యిస్తున్నారు. వారు అనుభవరీత్యా కష్టాన్ని గ్రహించగలిగి చేస్తున్నారా? ఎన్ని విషయాలు కూలంకషంగాచూసి తమయొక్క క్రింది వర్గం, తాసేదార్లు న్యాయసమ్మతమైన నిర్ణయాన్ని తీసుకుంటున్నారా? ఏ రైతులయొక్క, ఏ ప్రజలయొక్క ప్రయోజనంకోసం ప్రభుత్వం తమ కార్య

కలాపాలు జరిపిస్తున్నారు, అక్కడ ఎట్లాంటి అవరోధం వచ్చినది, అది పరిపూర్ణంగా కూలంకషంగా చర్చించి గౌరవనీయ మంత్రివర్యులు న్యాయం కలుగ చేస్తారని నమ్ముతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు నా నమస్కారములు. జై హింద్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అధ్యక్షా, అసలు ఈ రెవెన్యూశాఖ విమర్శ అనేది దున్నపోతుమీద వర్షం పడినట్లుగా ఉంటుంది. అది సంతోషిస్తుందే తప్ప మార్చుకోడానికి ఏవిధమైన ప్రయత్నం చేయదనేదే మాకు ఉన్నటువంటి అనుభవం. ఈసారి కరువులో అప్లికేషను పెడితే మళ్ళీ కరువు వచ్చేవరకు అది మంజూరు అయితే గొప్ప విషయంగా భావించవలసివస్తున్నది. కరువుకూడ కనుపించనంతటి మైకం ఈ శాఖకు ఉంటుంది. ఇది ప్రజలను పీడించడానికి చాల బ్రహ్మాండంగా పని చేస్తుంది. ప్రజలకు సౌకర్యం కలుగజేయడానికి వచ్చేవరకు ఏ ఒక్క విషయంలోకూడ శ్రద్ధవహించదనే దానికి కావలసిన నిదర్శనలు యివ్వవచ్చు. భూసంస్కరణలు యిటువంటివి ఈ ప్రభుత్వం చేయదు. వాటిని గురించి చెప్పి ప్రయోజనం కనిపించదు గాని వీరు ప్రొద్దున లేచి అస్తమానం చెప్పేటటువంటి, వారి పరిధిలోకి వచ్చే కొన్ని చర్యలనైనా చేస్తారా అంటే అది కూడ లేదనేది కన్పిస్తున్నది. కరువు సమస్యమీద గత సంవత్సరం కరువుకు డబ్బు పంచవలెనని వీరు యిచ్చిన మంజూరీలు, జనానికి ఎప్పుడు అందినాయి అంటే జనవరిలో బావులు త్రవ్వుకోడానికి మంజూరు యివ్వమని డిసెంబరులో డబ్బు అలాట్ చేస్తే మార్చి వెళ్ళినాక పైరు కోసేముందు పంచినారు. ఎందుకంటె ఏమి పని ఉండదు. అది ఏదో ఖర్చు పెట్టుకోడానికి ఉపయోగపడుతుందనే పద్ధతిలో చేయడం జరిగింది. అదికూడా, అతను ఒక అప్లికేషన్ యిస్తే, దానిపై అతనికి ఒక వంద రూపాయిలు శాంక్షన్ అయితే, యాభై రూపాయిలు చేతికి రావడం దుర్లభం అవుతుంది. అట్లాగే, వరసగా నాలుగైదు సంవత్సరాలనుంచీ నల్గొండ జిల్లాలో కరువుతో బాధపడడం జరుగుతూవున్నదని నేను మంత్రిగారికి అప్లికేషన్ యిచ్చి రెండుమూడు మాసాలైనది. మంత్రిగారు దానిపైన విచారించారో, లేదోగాని. ఏదో నిన్న కాస్త వర్షంపడి, మంచినీరు త్రాగే పరిస్థితి ఏర్పడింది. మళ్ళీ ఎప్పుడో రెండు నెలలకు జవాబు వస్తుంది—వర్షం పడింది కాబట్టి, నీళ్లు వచ్చాయి, బాధ లేదు అని. ఈ పద్ధతిలో మన ప్రభుత్వం యీ కరువు సమస్యను పరిష్కరిస్తున్నది. అలాగే తుఫాను బాధితులకు చేసిన సహాయం గురించి, ఏవిధంగా చేసిందీ, వింటున్నాం. పత్రికలలో రోజూ చదువుతున్నాం. యాక్చువల్‌గా నష్టపడనివారికి చెందుతున్నట్లుగా రోజూ వార్తలు వస్తున్నవి. చూస్తూనేవున్నాం.

ఇకపోతే, శిస్తుల విషయం వచ్చినప్పుడు ప్రికేరియస్ సోర్సెస్ అని రెండు సంవత్సరాల క్రిందట అక్టు చేసినప్పుడు రెమిషన్ యిస్తామన్నారు. ప్రికేరియస్ సోర్సెస్‌గా ఆంధ్రప్రాంతలో అదేదో ఫోర్త్ క్లాస్ సోర్సెస్ అని ఆ సోర్సెస్‌కు యిచ్చామన్నారు. అస్తమానం తెలంగాణాను బాగు చేస్తాం అని చెప్పే మా బి. వి. రావుగారు రెండేళ్ళు అయినప్పటికి, దానిని తెలంగాణా ప్రాంతానికి

మాత్రం వర్తింపచేయలేదు. ఎందుకంటే నిజాం కాలంలో శిస్తులు అధికం అని, వీరి కాంగ్రెసే తీర్మానాలు చేసింది. శేషు గనుక ద్రాక్షాతాయుతమైన ప్రభుత్వం గనుక వస్తే శిస్తులు తగ్గిస్తామని, తగ్గించకపోతే అవతల, యీ రెండు పద్ధతులలో వున్న శిస్తు ఏకీకృతం చేస్తాం అన్నప్పుడు దానిని యిక్కడ పెంచడం జరిగింది. ఆ పెంచిన దానిలో రెమిషన్ యిస్తానని వాగ్దానాలు, హామీలు చట్టబద్ధంగా చేశారు. దానికి రెండేళ్ళు అయినప్పటికీ అతీగతీ లేదు. ఇప్రికేరియస్ సోర్సెస్ ఏమిటో యింతవరకూ నిర్ణయించలేదు. శిస్తు తగ్గించలేదు, చట్టబద్ధంగా శాసనసభ ద్వారా చేసిన దానినికూడా వీరు ఏవిధంగా అనులు జరపడంలో తప్పించుకుంటారో చెప్పడానికి యిదొక నిదర్శనంగా కన్పిస్తున్నది.

అట్లాగే బంజరుభూముల పంపకం విషయంకూడా వున్నది. మంత్రిగారు యీ డిమాండులో చెప్పారు—అన్నీ పరిష్కారమైనవి, ఏసుగంతా పోయి, తోక మాత్రం మిగిలింది అన్నట్లుగా చెప్పారు. ఈ స్టాటిస్టికల్ యాబ్‌స్ట్రాక్ట్ చూస్తే అసలు విషయం ఏమిటో కనిపిస్తుంది. కల్టివబుల్ వేస్ట్‌లాండ్ 62–63 లో 85 లక్షల 16 వేల ఎకరాలు వుంది. 67–68 లో 83 లక్షల 04 వేలు వున్నది. అంటే ఒక లక్షా చిల్లర ఎకరాలు పంచినట్లు కనిపిస్తుంది. కల్టివబుల్ వేస్ట్ వీరి లెక్కల ప్రకారమే 83 లక్షల 16 వేల ఎకరాలు వుంది. అంతా పంచకం అయిపోయింది. యింక తోక మాత్రమే మిగిలి వుంది అని చెప్పడంలో అర్థమేమిటని అడుగుతున్నాను. సేద్యయోగ్యమైన భూమి యింత వున్నప్పుడు, దీనిని గనుక సేద్యంలోనికి తీసుకువచ్చినట్లయితే సామాన్యజనం చాలా మంది బ్రతకడానికి అవకాశమేర్పడుతుంది అనే దృక్పథం కూడా యీ ప్రభుత్వానికి లేకుండా పోయింది. కొన్ని లక్షల మంది సామాన్య ప్రజానీకానికి బ్రతుకు తెరువు చూపించే యీ విషయంలో ప్రభుత్వం యీ విధంగా ప్రవర్తిస్తున్నది. ఎందుకని యీ విషయంలో జాప్యం జరుగుతున్నదో చెప్పవలసినదిగా నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఇంక, పట్టాలు యిచ్చిన భూముల విషయాన్ని గూర్చి కూడా నేను గత రెండు సంవత్సరాలలోను మూడు నాలుగు పార్లు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. ఇదే శాసన సభావేదికపై కొశ్చన్ రూపంలో కూడా తీసుకురావడం జరిగింది. మీరు ఎవరెవరికి పట్టాలు ఏ ఏ భూములకు సంబంధించి యిచ్చారో అవి ప్రకటించండి. దానివలన ఆ రైతులకు తెలుస్తుంది. నా సేద్యంలోవున్న భూమిని ఫలానా వారికి పట్టా యిచ్చారు అనే విషయం కూడా వారికి తెలుస్తుంది. లేకపోతే, జమాబంది అమలు అయిన తరువాత, అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కూడా పోయిన తరువాత యీ విషయం తెలుస్తున్నది. ఉదాహరణకు—చినకాపర్తిలో 65లో పట్టా యిస్తే, 67లో అతనికి తెలిసింది. ఈ విధంగా అతనిని బేదఖలు కమ్మన్నప్పుడు మాత్రం యీ విషయం తెలుస్తున్నది. అందువలన, కనీసం వాటిని ప్రకటించమని కోరినప్పటికీ, ప్రభుత్వం ఆ పని చేయడం లేదు. ఇక్కడ మంత్రిగారు యిచ్చే వాగ్దానాలకు అక్కడ ఏ విధమైన విలువవున్నదో దీనివలన అర్థం అవుతున్నది.

ఇకపోతే, శిస్తుల వసూళ్లు అనేది బహువిచిత్రంగా వుంటుంది. కోమటాయన ఖాతా అయినా, కాస్త బాగుంటుంది. చిట్టాలో బొన్నలకు యింత, పెనలకింత అని అయినా వుంటుంది. అంతకంటే అన్యాయం యిది. పట్వారీ కిస్తుబంద్ రాసుకుని కూర్చుంటాడు. ఆ కిస్తుబంద్, అది ఆఫీషియల్ కాదు. అనఫిషియల్ ది వేరే వుంటుంది. అది తీసుకొని, రైతులవద్ద నుంచి వసూలుచేస్తూ వుంటాడు. నేను మీకు రశీదులు కూడా కావాలంటే తెచ్చి చూపిస్తాను. ఫలానా బారనా కిస్తు బాపతు నాలుగు రూపాయల పదహారు పైసలు అని వ్రాసే పద్ధతి వుంది. కనీసం మీ అఫిషియల్ కిస్తుబంద్ — రైతుల నుంచి ఎంతయితే డిమాండ్ చేస్తారో — ఆ లిస్టు పబ్లిక్ స్థలంలో పెట్టించండి. అవిధంగా పెడితే, రైతు తనకు కిస్తులలో జరిగే అన్యాయం, అక్రమం తెలుసుకుంటాడు. ఆ విధంగా అతను పే చెయ్యడానికి అవకాశం వుంటుంది. కనీసం చట్టంలో చెప్పిన ఆరవ నంబరు నోటీసు కూడా యివ్వడం లేదు. మొదట నంబరు లేని వారు కూడా వున్నారు. ఈ రకంగా పరమ అరాచకమైన పద్ధతిలో యీ శిస్తు వసూళ్లు జరుగుతున్నవి. వేలకు వేలు, లక్షలకు లక్షలు కాజేస్తున్న ఉదాహరణలు ఎన్నో యిదివరకు ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం కూడా జరిగింది. అలాంటి వాటిని నివారించడానికి కూడా కనీసం, ప్రయత్నం కూడా వీరు చెయ్యలేదు. పోతే — ఇక్కడ కౌలుదారి చట్టములో 38-ఇ ని కొట్టేశారు, దానిపైనా ప్రభుత్వం ఆలోచిస్తుంది అన్నారు. వీరి ఆలోచన అయిదేళ్లు సాగవచ్చు. పదేళ్లు సాగవచ్చు. ఇప్పటికే ఆ భూముల నుంచి వారిని గెంటేసే పనులన్నీ జరిగాయి. ఇంక ఎక్కడయినా ఒకటి, అరా వుంటే అది కూడా వారికి దొరకకుండాపోయే ప్రమాదం వుంది. అందువల్ల వెంటనే తిరిగి 38-ఇ ని తీసుకురావాలని చెబుతున్నాను ప్రభుత్వం శిస్తు రద్దుచేస్తే, ఏడాదిలోపలనే తిరిగి చట్టం అయింది. అది కోర్టుకు పోకుండా కూడా అయింది. ప్రజల సౌకర్యం కొరకు అనేటప్పటికి యిన్నేళ్లు పడుతున్నది. కనీసం వెంటనే చట్టానికి అమెండుమెంటు రూపంలో నయినా తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

పోతే, సర్వే చార్జెస్ అనేది ఒక సమస్యగా యిందులో చూపించారు. తెలంగాణాలో బ్రహ్మాండంగా సర్వే చేయిస్తున్నాం అని చెబుతున్నారు. సర్వే ఎందుకు జరుగుతున్నదో ప్రభుత్వానికి తెలియదు; రైతాంగానికి కూడా యిప్పటి వరకూ తెలియలేదు. నైజాం కాలంలో సునావాణి పత్రం అని యిచ్చేవారు. ఇప్పుడు వారు ఏమిచేస్తున్నారో ఎందుకుచేస్తున్నారో ఏమి తెలియడంలేదు. ఇది చాలా ఆశ్చర్యకరంగావుంది. ఈ సర్వే వచ్చినప్పటి నుంచి పంచాయితీలు పెరిగాయి. అందువల్ల, వెంటనే రైతులకు వారి భూమి ఎంత సర్వే చేయబడింది; ఎట్లా చేయబడింది? అనే వివరాలన్నీ అందజేయాలి. అట్లాగే వారికి నోటీసు యివ్వడం. మొదలైన ఫార్మాలిటీస్ పూర్తిచేయకుండా, వారి నుండి సర్వే చార్జెస్ వసూలు చేయడం అపుజేయాలని చెబుతున్నాను. అంతవరకూ సర్వే చార్జెస్ కట్టడానికి రైతులు సిద్ధంగాలేరని మనవి చేస్తున్నాను.

తరువాత, మరొక ముఖ్యమైన విషయమున్నది. ప్రాజెక్టు క్రింద బంజరు భూములలో 300 నుండి 500 రూపాయల వరకు ధర నిర్ణయించాము. వాటిని వడిపేం నేళ్లలో వసూలు చేస్తామని చెబుతున్నారు. అధ్యక్షా, యీ ప్రభుత్వం విపరీతంగా డబ్బును దుర్వినియోగం చేస్తున్నది. దానికి ఎందుకు యివ్వాలనే కథతో ప్రభుత్వం వారి నుండి యీ విధంగా వసూలు చేయవలయునను కోనవలసివస్తున్నది. ఎందుకూ పనికిరాని భూమిని వ్యవసాయ యోగ్యం చేసేటప్పటికే రైతు ఎంతో ఖర్చు పెట్టవలసి రావడం, ఎన్నో వ్యయప్రయాసల కోర్చవలసిరావడం జరుగుతుంది. ప్రాజెక్టు క్రింద విధించే యీ ఆయకట్టు డెవలప్‌మెంట్ పన్ను అంతా కలిస్తే ఆతను ఆ భూమిని కొన్నంత ఖరీదు అవుతుంది. ఇప్పటికైనా నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద శేదఖల్లు జరిగినవి. వాటిని ఆపాలని గత సంవత్సరం రెండు మూడుసార్లు రిప్రజెంటేషన్ తీసుకురావడం జరిగింది. ఇంతవరకు అక్కడ పట్టాలు యివ్వలేదు. రైతాంగానికి ఆ ఛార్జస్ 300 నుంచి 500 వరకూ నిర్ణయించినది కాకుండా నామినల్ రేటు రెండువందలో ఎంతో పెట్టి తీసుకోవడం బాగుంటుంది. బెటర్మెంటు లెవీ ఎట్లాగూ వసూలౌతోంది కనుక రెండువందలో ఎంతో తీసుకొని యివ్వడం మంచిది. కృష్ణా బ్యారేజి క్రిందవున్న భూములకూ, సాగర్ వరియా రెప్టుకెనాల్ క్రింద వున్న భూములకూ ఒకే రేటు నిర్ణయించడంలో అర్థం లేదు. బండలు, రాళ్ళు యిలాంటివి త్రవ్వి ఒక్కొక్క ఎకరానికి మూడునాలుగు వేలైనా ఖర్చుపెట్టి చేసుకోవలసి వుంటుంది కనుక దానినీ, దీనినీ ఒకే పద్ధతిలో పోల్చడం సరికాదు. రేటులో వ్యత్యాసం తప్పనిసరిగా వుండి తీరాలి. దీనినైనా కనీసం పాటించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. బుచ్చిరామశేషయ్యశ్రేష్టి (జగ్గయ్యపేట) :—అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూశాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. జాయింటు పట్టాల విభజన విషయంలో 8 లక్షల పట్టాలు వుంటే 4 లక్షల 88వేలు పరిష్కారం చేశారని వారిచ్చిన లెక్కలను బట్టి తెలుస్తున్నది. ఈ పద్ధతిలో చేస్తే మిగిలిన 27 లక్షల ఎకరాల జాయింటుపట్టాలను విభజించడానికి, ఎన్ని ప్రణాళికలు మనం చూడవలసి వుంటుందో నాకు అర్థం కాకుండా వున్నది. అదే కాదు. ఇప్పుడు భూమి కేటాయింపులలో కృష్ణాబ్యారేజి క్రిందనూ, మరికొన్ని ప్రాజెక్టుల క్రిందనూ శాన్ తొలగించామన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వున్న శాన్ తగ్గించారో, వున్నదో స్పష్టంగా లేదు. దానిని గురించి కూడా మంత్రిగారు సెలవిస్తారని అభిప్రాయ పడుతున్నాను. జాయింటు పట్టాల విభజన కానందువల్ల మన ప్రభుత్వం వారు ప్రకటించిన పదిరూపాయలలోపు శిస్తువున్న వారికి మినహాయింపు అన్నది అసలు జరగడం లేదని చెప్పడంలో అసత్యంలేదని అభిప్రాయపడుతున్నాను. జాయింటు పట్టాలలో నాలుగుమందికి కలిపి 10 (1) లో వుంటే నాలుగుమందికి కూడా సమానంగా పది రూపాయలలోపు శిస్తు మినహాయింపు అనేది వర్తింపచేస్తే నలుగురూ పొందగలుగుతారు. ఎకరానికి పది రూపాయలపైన శిస్తు వుంటే కన్సెషను యివ్వరు. జాయింటు పట్టాల విభజన లేకపోయినందువల్ల పది రూపాయలలోపు శిస్తువారికి వారికిచ్చిన కన్సె

షను వర్తించడం లేదు. 10 (1) ప్రకారం చూస్తే అందులో మా తాతగారి పేరు వుంటుంది. ఇక్కడ నాకు అప్పురాని స్థితి వున్నది. ట్రాన్సఫర్సు కావడం లేదు. పాస్ బుక్స్ లేనందువల్ల రైతులకు ఎంత శిస్తు చెల్లించాలో కూడా అర్థం కాకుండా వుంది. నాలుగుమంది జాయింటుగా వున్నందువల్ల ఒక సంవత్సరం పది రూపాయలు వసూలుచేస్తే రెండవ సంవత్సరం 15 రూపాయలు అవుతోంది. మూడవ సంవత్సరం 12 రు.లు అవుతోంది. ఈ విధమైన అవకతవకలు జరుగుతున్నాయి కనుక జాయింటు పట్టాల విభజన అతిత్వరలోనే జరిపించాలని కోరుతున్నాను. ఒక్క విజయవాడ డివిజనులోనే నాలుగు తాలూకాలువుంటే ఒక పార్టీని ఏర్పాటు చేస్తే ఎట్లా అవుతుంది? ఆంధ్ర ప్రదేశ్‌లో యీ జాయింటు పట్టాల విభజన త్వరగా చేయకపోతే రైతాంగానికి తీరని నష్టం వాటిల్లుతుందని మనవిచేస్తున్నాను. పోరంబోకులు వున్నాయి. పంచాయతీలకు యిచ్చిందేమంటే—స్మశానాలు, రెవిన్యూ పోరంబోకులు, వాగు పోరంబోకులు, కొండలు, డొంకలు యిన్నీ గ్రామాధికారుల చేతిలో వున్నాయి. పంచాయితి ఏరియాలో వున్న పోరంబోకులో ఒక డొంకలో ఒక చింతచెట్టు ఎండిపోతే కొట్టి, వేలంపాట వేయించడానికి పంచాయతీలకు అధికారం లేకుండా వుంది. అసలు దాని రక్షణ, పోషణ పంచాయతీ చేయాలి, అధికారం మాత్రం గ్రామాధికారులకు వున్నది. ఆ పోరంబోకులన్నీ కూడా పంచాయతివారికి స్వాధీనం చేస్తే న్యాయం అవుతుందని మనవి చేస్తున్నాను. సిమెంటు, ఐరన్ ఓర్ తీసే ప్రాంతాలలో వారు గవర్నమెంటువారికి రాయలిటీ చెల్లిస్తున్నారు. గ్రామ పోరంబోకులలోనూ, సొంత పట్టాలలోనూ తీసుకున్నదానికి వచ్చే రాయలిటీ ఆ గ్రామ పంచాయతీలకే చెల్లించాలి కాని గవర్నమెంటే తీసుకొని, వారికి ముట్ట చెప్పక పోవడం న్యాయం కావని నేను అభిప్రాయపడుతున్నాను. జగ్గయ్యపేట ప్రాంతములో ఐరన్ ఓర్ వున్నది. సిమెంటు రాయి వున్నది. దాదాపు పది సంవత్సరాలనుంచి గవర్నమెంటువారికి విన్నవిస్తున్నా. ఇంతవరకూ ఆ పంచాయతీలకు ఒక్క పైస కూడా అడ్జస్టు చేయడంలేదు. ఈ డిమాండులో స్వాతంత్ర్య యోధులగురించి ఒక్కవిషయంకూడా ముచ్చటించనందుకు విచారపడుతున్నాను. 47 ఆగస్టు దరిమిలా సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జనకై వేలాదిమంది ఆస్థి పాస్తులు నష్టపరచుకొని—స్వతంత్ర్యం సంపాదించితే—వారికి 5 ఎకరాలభూమి పల్లం, 10 ఎకరాల మెట్టభూమి ఉచితంగా యిస్తామని ప్రభుత్వం వారు ప్రకటించారు. కాని, ఇంతవరకూ ఎన్నివేలమందికి పట్టాలు యిచ్చారో, యింకా ఎన్ని దరఖాస్తులు అపరిష్కృతంగా వున్నాయో మంత్రిగారు చెప్పకపోవడం విచారకరంగా వుంది. స్వాతంత్ర్యయోధులు తిండిలేక, చెట్లక్రింద పడుకొని విలపిస్తున్న విషయం మంత్రివర్యులకు వేరే చెప్పవలసిన అవసరం లేదు. మంత్రిగారు వెంటనే, యీ సంవత్సరం ఆఖరులోగా ఏయే ప్రాంతాలలో యీ దరఖాస్తులు అపరిష్కృతంగా వున్నాయోచూచి, భూములిచ్చి పరిష్కారం చేయాలని కోరుతున్నాను. భూమియివ్వడానికి వీలులేకపోతే వంశపారపర్యంగా వారికి పెన్షను —సొమ్మురూపంలో యివ్వవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మేనెలలో కనీవినీ ఎరుగనంతగా తుఫానువచ్చినందువల్ల గుంటూరు, కృష్ణా, గోదావరి, ఖమ్మం

జిల్లాలలో పశువులు నష్టపోవడమేగాక, వేలాది యిండ్లుకూడా నేలమట్టమై పోయినాయి. ప్రభుత్వంవారు కృష్ణాజిల్లాలో నష్టం 40 పర్సెంటు అని అంచనా వేశారు. అక్కడి అధికారులు మాత్రం 80 పర్సెంటు నష్టం అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారు పదిన్నరకోట్ల రూపాయలు విడుదల చేశారు. 15 కోట్లు వస్తుందని మంత్రి వర్గంవారు నిర్ణయించారు పదిన్నర కోట్లు విడుదల చేసినదికాక, కృష్ణా జిల్లాలో అధికారుల అంచనా ప్రకారం 80 పర్సెంటు అన్నప్పటికీ మూడు కోట్ల పది లక్షలు రావలసివుంటే ఒక కోటి 97 లక్షలు మాత్రమే విడుదల చేశారు. 84 లక్షల రూపాయలు తక్కావి లోన్సు కలిసివున్నది కాబట్టి యింకా కోటి పదమూడు లక్షల రూపాయలు గవర్నమెంటు లెక్కల ప్రకారమే, న్యాయంగా రావలసి యున్నది. స్కూలు బిల్డింగ్సు, పంచాయత్ రోడ్డులు, సమితి రోడ్లు లు. ప్రభుత్వం వారి రోడ్లు కూడా శిథిలావస్థచెంది, రాకపోకలకు యిబ్బందిగా వున్నది. ఇంకన్ను నేలమట్టమైన గ్రామాలలోవున్నవారికి పునరావాస సౌకర్యం కలిగించవలసి యున్నది. ప్రభుత్వం వారి అంచనా ప్రకారం అయినా, ఆ కోటి పదమూడు లక్షల రూపాయలూ వెంటనే విడుదల చేసి ప్రజానీకానికి సౌకర్యం కలుగజేయ వలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఈనాం గ్రామాలు వున్నాయి. సర్వేమాత్రం చేయించారుకాని, రైత్వారీ సర్వే చేయించి, రైతుకు ఇంత భూమి అని నిర్ణయించకపోవడం వల్ల రైతులకు ఎక్కడకు వెళ్ళినా అప్పు రాక ఎన్నో బాధలకు గురవుతున్నారు. కాబట్టి, వెంటనే రైత్వారీ సెటిల్మెంటు చేయించి యీనాం గ్రామ రైతులకు కూడా సదుపాయం కలిగించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారికి మనవిచేస్తున్నాను. నందిగామ తాలూకాలో దాదాపు ఏడు గ్రామాలలో ఇండ్లు నేలమట్టమైపోయాయి. మున్నేరు వైరా నదులకు మధ్య ఉన్న ఓటూరు, చింతలపాడు, కంచెల, కోటరావులపాడు, కమ్మవారిపాలెం, రుద్రవరం గ్రామాలు పూర్తిగా నష్టమైపోయాయి. వారికి మరొక ప్రాంతంలో పునరావాసం కల్పించడానికి మూడు లక్షలు కావాలని ప్రభుత్వ అధికారులు పంపినట్లు తెలుస్తున్నది. దానిని వెంటనే మంజూరు చేయించి వారికి పునరావాస సౌకర్యాలు కలిగించాలి. వారు వర్షాకాలంలో ఉండడానికి నీడలేక ఎన్నో ఇక్కట్లకు గురి అవుతున్నారు కనుక తప్పకుండా మన్నించి డబ్బును రిలీజ్ చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, There is a saying in English : "All that glitters is not gold". రివిన్యూ మంత్రిగారు వారి డిమాండుమీద ఇచ్చిన ఉపన్యాసం చూస్తే ఇంత చిన్న ఉపన్యాసానికి ఇంత డబ్బు ఎక్కువ అడగడం అన్యాయం అనిపిస్తున్నది. ఈ నాడు మన ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులలో నడుస్తున్నదో గమనించవలసి ఉన్నది. ఏదైనా అడ్డం వచ్చినప్పుడు దానిని తొలగించుకునిపోతే సరిపోతుంది. ఏదైనా అవసరం వస్తే ఒక కమిటీ వేస్తున్నారు అది ఒక రిపోర్టు ఇస్తుంది. దానిని మనం ఒక మూల పెడతాము, అంతటితో పని ఐపోతుంది. ఎవరైనా గాలాటా చేస్తే మరల ఆలోచిస్తున్నాం అంటారు. రివెన్యూ డిపార్టుమెంటులో విచిత్రం ఏమిటంటే ఇది ఒక పరమపద సోపాన పటం వంటిది. చిన్న పాములు, పెద్ద పాములు ఉంటాయి. పైకి

క్రిందకు వస్తూంటాము. అంతేకాని ఇదమిత్థమైన పరిస్థితి అంటూ కనపడదు రివెన్యూ డిపార్టుమెంటుది టాప్ హెవీ అడ్మినిస్ట్రేషను. నిన్న కాక మొన్న డి. ఎమ్. కె తమిళనాడులో అధికారంలోనికి వచ్చింది. వారు నూతనంగా కొన్ని పద్ధతులను ఆలోచిస్తున్నారు. వాటిని మనం కూడా ఆలోచిస్తే బాగుంటుంది. వారు జమాబందీని అబాలిష్ చేసి దానికి ప్రత్యామ్నాయంగా తహసిల్దారు ఎప్పటి కప్పుడు జమా బందీ చేసేట్లు అందుకు తగిన అధికారాలు కలెక్టరుకు ఇచ్చారు. నేను ఒకటి చెప్పదలచుకున్నాను. తహాసిల్దారు నుంచి కలెక్టరు వరకు మధ్య మనకు ఆర్. డి వో. సిరస్తాదారు, పి. ఏ., డి. ఆర్. వో ఉన్నారు. వీరందరు హంగామా కోసమో మంత్రిగారికి సంబంధించిన వారికి ప్రమోషన్ కోసమో ఉంటున్నారు తప్ప వీరందరికి పని లేదు. తహసిల్దారు ఉండగా ఆర్. డి. వో అవసరం లేదు. Let that post be abolished. You also abolish P. A' s post or D. R. O's post. Let there be only Tahsildar and Collector without any intermediary except the Shiristedar to deal with the situation and if you feel for any reason that the R. D. O. is required you please provide such post for one or two or three divisions more so in view of the fact that a new district is being carved out. ఈ దృష్టితో చూచినప్పుడు టాప్ హెవీ కానా కాదా అంటున్నాను. ఇటీవల జిల్లా డెవలప్ మెంటు బోర్డుల గురించి వస్తున్నది. వీటిని తీసివేయడం మంచిది. ఆ నెపంతో డి. ఆర్. వోను పెట్టారు. ఈ పోస్టు పెట్టినందువల్ల జరిగే పనులు లేవు కాని కమిటీ మీటింగులు మాత్రం ఉన్నాయి. ఈ బోర్డులను డి. ఆర్. వోలను కూడా అబాలిష్ చేయండి. తమిళనాడు ప్రభుత్వం బోర్డు ఆఫ్ రివెన్యూను అబాలిష్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మనం కూడా ఇదివరకు తీసుకున్నాం. తమరికి గుర్తు ఉండి ఉండవచ్చును. ప్రతిపక్ష నాయకులతో తర్జన భర్జనలు జరిగినప్పుడు ఎమ్. టి. రాజుగారు గట్టిగా దబాయించి ఇది ఉండాలన్నారు. It is a Government within the Government. Neither the Minister, nor, as a matter of fact, any body is entitled to question their competence much less their decisions. They can deal with the situation as they like. They are supreme masters. There is no control or any thing whatsoever. And above all the retiring persons will come as Board Members because they will be senior officers. What they do is this. On what a clerk would put a note, it would be passed of with a dhobi mark including the Board Members. I may be excused for making these remarks. If the hon. Minister hears me, if he sends for any of those files, he can see no where any independent note being put up by any Board member as such, much less the Secretary also. Therefore, why don't you reduce administrative top heavy expenditure to the minimum? I feel that the Board of Revenue is consuming money and vitals of the administration as such. No justice is capable of being meted to any member at any time—in a short nutshell. దీనిని పూర్తిగా ఆలోచిస్తారా లేక బుట్టదాఖలు అవుతుందా అని అడుగుతున్నాను. ప్రభుత్వంలో వేస్తున్న ఉత్తరువులు ప్రభుత్వంలో ఉన్న వారికైనా తెలుస్తున్నవా లేదా అని అడుగుతున్నాను. ఒక ఉదాహరణ చెబుతాను. ఎస్టేటు అబాలిషన్ ఆక్టు క్రింద

అడ్వాన్సు కాంపెన్సేషను కడుతున్నాను. నయాపైస బనా లేని శోత్రియం దారులకు అడ్వాన్సు కాంపెన్సేషను ఇస్తారు, 1962 ఇట్లా కడితే 1969 లో ఏదో పొరపాటున కట్టాము, తిన్నది కక్కవలసింది అంటున్నారు. This is the sorrowful state of affairs. What is the Board of Revenue doing ఇప్పుడు డబ్బు వాపసు కట్టవలసింది అన్నారు. I will give you an example. Here is a case. ఇటీవల నాకు కొన్ని అనుభవాలు వచ్చాయి. మన ప్రభుత్వ ఆఫీసర్ల దృష్టి మొగలు పాదుషాల మాదిరి ఉంది. Vithalapuram Inam Estate in Kanigiri taluk, Nellore district was notified and taken over on 1-10-51. Advance compensation of Rs. 2,1[illegible]1 was deposited on 21-8-52 and interim payments at the rate of Rs. 74 for fasli was also paid from 1361 Fasli to 1368 Fasli for 8 faslies. Settlement rates were introduced in the Estate on 1-7-1050. It is not only in this case. I have got a number of cases as an advocate and also as an M. L. A. There are several representations. I am extremely sorry to make this representation on the floor of the Assembly. For this Government is spending so many lakhs and lakhs of rupees for the maintenance of establishment of this Board of Revenue and other things. The refore this state of affairs must go under any cir cumstances. This is one aspect of it. I may put it in one term: This is the raj of clerks. I am not accusing clerks. What note they put up is the finality. ఎన్నో విధాలుగా డబ్బు వసూలు చేసే కేంద్రీకరించిన సంస్థ రివెన్యూ డిపార్టుమెంటు. అందులో అన్ని టాక్సులు ఉంటాయి. వసూలు చేసే అధినేతలు గ్రామ మునసబులు తెల్ల కాగితం మీద చేవ్రాలు పెట్టి ఇస్తారు. ఇటీవలనే ఒక విషయం నా దృష్టికి వచ్చింది. లోన్ కావాలంటే డబ్బు, కాగితం గ్రామ మునసబు తీసుకుని చేవ్రాలు తీసుకున్నాట్ట, డబ్బు ఆయన వద్దనే ఉండిపోయింది. మరల లోన్ కావాలంటే మొదటి దానిని చూపించాలి, లేకపోతే వీలులేదు అన్నారు. గ్రామ మునసబు చేవ్రాలు చూపిస్తే ఇది మాకు సంబంధించినది కాదు, గ్రామ మునసబు వద్దకు పోయి తీసుకో అంటున్నారు. దీనికి ప్రభుత్వ బాధ్యత లేదా? గ్రామ మునసబులు వారి ఏజెంట్లు కాదా, కాకపోయినప్పుడు అధికారాలు యివ్వాలి? మీరు ఏమి చేయగలుగుతున్నారు? దీనిగురించి ఏమీ చెప్పలేదు. పాస్ బుక్కు గురించి చెప్పారు. పాస్ బుక్కు యింట్రడ్యూస్ చేసిన తరువాత మళ్ళా పాస్ బుక్కు మారుస్తామని చెప్పారే, ఈ మార్పు ఎప్పుడు వచ్చేది? ఎప్పుడయినా వస్తుందా? దానిగురించి ఆలోచిస్తున్నారా అంటే అదికూడా లేదు. 3. ఈ రోజు వికేంద్రీకరణ అనండి ఏమనండి గ్రామ కరణంగాని గ్రామ మునసబుగాని ఊర్లలో ఉన్నారు. హెరిడిటరీ సిస్టం తీసివేశారు. మైసూరు ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు ఎందుకు బదిలీ పద్ధతి ప్రవేశపెట్టకూడదు? గ్రామాలలో రెండు పార్టీలున్నాయి. గ్రామ కరణంను మార్చడానికి మైసూరు పద్ధతిలో ఆలోచించి ఆయననుకూడా 3 సంవత్సరాలకు ఒకసారి మారుస్తూ ఉంటే మంచిది అనిపిస్తుంది. 4 వది. ఈ రోజు ప్రభుత్వం చేసేటటువంటి ఎనాక్ట్‌మెంట్స్ అన్నీకూడా ప్రజలకు వచ్చేసరికి అర్థంకాని పరిస్థితు

లున్నాయి. "The Andhra Pradesh (Telangana Area) Land Revenue Act provides for the conferment of the pattedar rights to Shikmidars subject to certain conditions. Since in many cases, Shikmidars have transferred the rights to others, the Act was amended during the year.. " అని ఇక్కడ వ్రాశారు. షిక్మీదారులు అనేటటువంటి దానిలో 12 సంవత్సరాలు ఎవరైనా భూమి సాగుబడి చేస్తుంటే షిక్మీదారు అయి పట్టాదారులలో చేరుతాడు. ఈ రోజు ప్రొటెక్టెడ్ టెనెన్సీ అక్టుక్రింద చూస్తే అతని అమ్మే అధికారం ఉంది. లాండ్ లార్డ్ అమ్మినప్పుడు మొట్టమొదట అప్షన్ టెనెంటుకు యివ్వాలి. నేను కొనుక్కుంటాను అని టెనెంటు చెబితే అతనికి అమ్మాలి. అట్లాకాని అమ్మకపోయే సందర్భంలో దానికి చట్టాలున్నాయి. ఇప్పుడు అడుగుతున్నాను. ఈ రెండు అక్టులు ఉన్నాయే దీనిలో 12 సంవత్సరాలు అయితే షిక్మీదారు అవుతాడు. అదిమాత్రం టెనెన్సీ అక్టుక్రింద 12 సంవత్సరాల లోపల ఉండాలి. అమ్ముకునే నోటీసుయిచ్చినా నాకు పనిలేదంటే What is the mutual conflict between the two? Have you ever applied your brains. They are so inconsistent and they are incapable of being interpreted in a proper way. ఇది దీనికి సంబంధించేనటువంటిది.

ఈ రెండింటికి కలిపి ఒకటే పెట్టాలి. టెనెన్సీ క్రింద అమలుజరిపేటప్పుడుకాని క్రేం చేసేటప్పుడుగాని హైదరాబాదుకు ఆంధ్రకు కలిపి చేస్తామన్నారు. దీనిలో రెండు విషయాలున్నాయి. మామూలుగా ఒక 10 ఎకరాలున్నవాడు, రెండవది యిన్‌వేలిడ్‌గా ఉండి సొంత సాగు చేసుకోలేని పరిస్థితులలో వారు ఏమి కావాలి? When there are widows and also some invalids, what is the attitude of the Government in regard to them? Why not they be permitted to resume cultivation when they want it? అనేటటువంటి పరిస్థితి ఆలోచిస్తారా? టెనెన్సీ అక్టు పెట్టినప్పుడు స్లాబ్ సిస్టంలో 10 ఎకరాలుకు యింత, 20 ఎకరాలకు యింత అనే ఆలోచనా పద్ధతిలో ఆలోచిస్తే బాగుంటుంది. అన్నింటికంటె ముఖ్యమైన విషయం చెప్పదలచుకున్నది ఏమిటంటే ఈ రోజు ఉండే రైతు లోకానికి సంబంధించి రైతుబాంధవులని రివిన్యూ మినిస్టరు గారు చెప్పుకున్నప్పటికి రైతులను దృష్టిలో పెట్టుకోవడంలేదు. ఆలోచన ఏమాత్రం లేదు. చిన్నరైతుగా ఉండేవారి విషయంలో ఎంతవరకు సమగ్రంగా రివిన్యూ డిపార్టుమెంటు అమలు జరపగలుగుతున్నది? To what extent are they in a position to extend their helping hand? Can anybody by any stretch of imagination say that they are in a position to extend their helping hand to the small farmers? They are not able to apply their minds to this. At any rate the top-heavy amounts should be reduced so that the measure may be useful for the public good.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా, రివిన్యూ డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. ముఖ్యంగా 1968 వ సంవత్సరం ఏప్రిల్ తరువాత మన రాష్ట్రం యొక్క ప్రకృతి పరిస్థితులు ఏమీ బాగుండలేదని ఈ రిపోర్టు స్పష్టంగా వివరిస్తున్నది. ఉదాహరణగా అనావృష్టి పరిస్థితులవల్ల సుమారు 20 కోట్లు రిలీఫ్ చేస్తే 17 కోట్లు ఖర్చుపెట్టబడ్డాయి.

తరువాత అక్టోబరులో సంభవించినటువంటి తుఫానువల్ల శ్రీకాకుళం జిల్లాలో రెండున్నర కోట్ల రూపాయలు దాదాపు ఖర్చుపెట్టబడినది. 1969 వ సంవత్సరం మేనెల కృష్ణా, గోదావరి, గుంటూరు, తూర్పు గోదావరి, ఖమ్మంజిల్లాలలో వచ్చినటువంటి తుఫాను కారణంగా 16 కోట్ల రూపాయలు వరకు రిలీజు చేయాలనుకోవడం 13 కోట్లు సుమారుగా రిలీజ్ చేయడం జరిగింది. మొత్తం మీద చూస్తే 1965 వ సంవత్సరం ఏప్రిల్ తరువాత నేటివరకు దాదాపు 37 కోట్ల రూపాయలు ప్రకృతి వైపరీత్యంవల్ల జరిగినదానికి సహాయ కార్యక్రమాలకు పెట్టించడం జరిగింది అని తెలుస్తున్నది. ఈ భాగం మన రాష్ట్ర ఆర్థిక వ్యవహారంలో తక్కువ ఏమీ కాదు. ఇంతటి ప్రకృతి వైపరీత్యం రాకుండా ఉంటే యిదేధనం గ్రామాలలో మామూలు పరిస్థితిలో వెచ్చిస్తే యింకా హెచ్చు అభివృద్ధికి తోడ్పడి ఉండేది అనుకోవడంలో ఏ మాత్రం అనుమానం ఏమీ లేదు. తుఫానువల్ల జరిగిన నష్టం చాలా విపరీతంగా ఉంది. ఈ మధ్య రివిన్యూ మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటు ద్వారా సుమారు 100 కోట్ల రూపాయల వరకు నష్టం సంభవించినదని అన్నారు. దానికి 15 కోట్ల రూపాయలు సహాయ కార్యక్రమాలకు వెచ్చించడం అది గొప్ప మొత్తం కాదు. తాత్కాలికంగా ఉండే కష్టాన్ని నివారించి కళ్లనీళ్ళు తుడవడం తప్ప అదనం కాదని స్పష్టం చేయదలచుకున్నాను. హెచ్చు భాగం తాత్కాలిక సహాయ కార్యక్రమాలకే ఉపయోగపడింది కాని, ఈ రాష్ట్రంలో ఎన్నో యిరిగేషను డామ్సు పాలిపోయాయి. అక్విడక్ట్సు పగిలి పోయాయి, పెద్దపెద్ద బ్రీచెస్ పడినవి, వాటిని తాత్కాలికంగా పూడిస్తే మళ్లా పెద్ద బ్రీచ్ క్రింద కన్వర్టు అవుతుంది. డెల్టా ఏరియాలో దీనికి పర్మనెంటు సొల్యూషన్ లేకపోతే హెచ్చు పంట పండించడానికి అనువుకాకుండా ఉంటుంది అందుచేత యింత సహాయకార్యక్రమాలకు అయిపోయింది అనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉందని అనుమానం కలుగుతుంది మన రైతులు అదనంగా పంటలు పండించాలనుకున్నప్పుడు, ఈ రాష్ట్రంలో పంటల పరిస్థితి మరింత బాగుచేయాలనుకున్నప్పుడు పర్మనెంటు సొల్యూషన్ కు అవసరమైన నిధులను పెంచాలని నేను మనవి చేస్తున్నాను. ఆర్ అండ్ బి. వర్క్సుకు గాని. ఇరిగేషను వర్క్సు డామేజెస్ కి గాని, మైనరు యిరిగేషను టాంకుల డామేజెస్ కి గాని, పాడైపోయిన రోడ్ వర్క్సుకు గాని అదనపు నిధులు కావాలి. కృష్ణాజిల్లాకు కేటాయించిన మొత్తము పరిమితముగా వుందని మనవిచేస్తున్నాను. 2 కోట్ల రూపాయలు అలాట్ చేస్తేనేగాని సాధారణ పరిస్థితి ఏర్పడే అవకాశము లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని 2 కోట్లు రూపాయలు అదనముగా కృష్ణాజిల్లాకు సహాయ కార్యక్రమాల క్రింద పంపించే ఏర్పాటుచేసి పెర్మనెంటు రిలీఫ్ ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. ఈనాడు జిల్లా పరిపాలన ద్వంద విధానముగా వున్నది. ఒక ప్రక్క కలెక్టరు, యింకొక ప్రక్క డి. ఆర్. ఓ. వీరిద్దరి పెంతున్ను, కార్యక్రమాలు ఏమిటో ఎవరికి తెలియదు. బహుశా జిల్లా అభివృద్ధి మండలి పేరుతో జిల్లా కలెక్టరుకు మరొక ఆఫీసరును సృష్టించినట్లు వున్నది. జిల్లా అభివృద్ధి మండలి వట్టి దండుగమారి వ్యవహారమని స్పష్టము చేయదలచుకొన్నాను. ఏదో ఒక సమితికి వెళ్ళడము,

అక్కడ జనరల్ బాడీకి సమావేశము చేయుడము, కొంతమంది జనాన్ని కలుసు కొన్నామని చెప్పడము వారి డిమాండ్సును పైకి గ్రాస్టికి తీసుకొనివస్తే అవి ఎప్పుడు ఆచరణలోకి వస్తాయొనా తెలియదు. అందుచేత వెంటనే జిల్లా అభివృద్ధి మండలిని రద్దుచేసి జిల్లా అడ్మినిస్ట్రేషను కలెక్టరు క్రిందనే వుండేటట్లు పునరుద్ధరిం చాలని, అనవసరపు ఖర్చును వెంటనే తగ్గించాలని మనవి చేస్తున్నాను. దీనివల్ల మరొక ప్రమాదము ఏర్పడినది.

శ్రీ సి. వి. కె. రావు:— జిల్లా డెవలప్‌మెంటు బోర్డులను రద్దు చేస్తున్నట్లు పత్రికలలో వచ్చినది కదా.

శ్రీ ఆర్. మహానంద :—ఇప్పుడు ఏ స్టేజిలో ఉన్నాయి. ఎప్పుడు లిక్విడేషన్ స్టేజికి వచ్చినాయి? ఎప్పుడు లిక్విడేటర్‌ను అపాయింట్ చేశారు. What process did he take?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ ఆర్. మహానంద :—లక్షలు, లక్షలు పెట్టుబడి పోతూ ఉంటే ఆ ఇన్ఫర్మేషన్ లేకపోతే యిక గవర్నమెంటును మనం తాకట్టు పెట్టి పంపించాల్సిన పరిస్థితులు ఏర్పడతాయేమో?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఏమీ అవసరం లేదు.

శ్రీ ఎ. మాధవరావు :—జాయింట్ స్టాక్ కంపెనీస్‌లో మనం ఇన్‌వెస్ట్ చేసేటప్పుడు యిది మనకు నష్టం లేకుండా ఉండేదానికి ముందుగానే ఆలోచిస్తున్నారా? ఎందువల్ల ఈ నష్టం వస్తున్నదని ఎవరైనా దీనిని గురించి పర్యావలోకనం చేశారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దీనిలో మూడు ఉన్నాయి. గ్లాస్ ఫాక్టరీ కొన్నాళ్ళు బాగానే పని చేసింది. తరువాత యిబ్బంది వచ్చినది. పెట్టేటప్పుడు బాగానే పని చేస్తాయనే ఆలోచించి పెట్టుబడి పెడుతూ ఉంటారు. కొన్ని యిబ్బందులు వస్తూ ఉంటాయి. కొన్ని బాడ్ మానేజిమెంటు ఉంటుంది. రకరకాలైనటువంటివి ఉంటాయి. టాక్ గ్లాస్ ఫాక్టరీ పోయినప్పటికి A.P.I.D.C. తరఫున ఒకటి పెడుతున్నాము. మూడు కోట్ల ప్రాజెక్ట్. బహుశః కొద్ది రోజులలోనే అది వస్తుంది.

### SHOE MANUFACTURING UNIT

484—

*428 (1818) Q.—Sri P. O. Satyanarayana Raju :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether there are proposals to start Shoe manufacturing unit under the Public Sector in our State as in Madras and Uttar Pradesh ;

(b) if so, the place at which it is likely to be located ; and

(c) the total outlay of the scheme?

Sri K. Brahmananda Reddy — a) No, Sir

(b) and (c) Do not arise

శ్రీ [illegible] :—ఇప్పుడు [illegible] స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు ఆర్డర్సు [illegible] సందర్భంలో, [illegible] మనకు లెదర్ [illegible] ఫాక్టరీస్‌కు పని కల్పించేందుకుగాను [illegible]

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—[illegible] రెండు వున్నాయి. ఒకటి విజయవాడలోను, మరొకటి ముషీరాబాద్‌లోను. వాటిని [illegible] చేయవలసిన అవసరమున్నది. అంతేగాక యిప్పుడు [illegible] చెప్పినట్లుగా, లెదర్ ఇండస్ట్రీకి సంబంధించి,—[illegible] సమయంలో, యింకొంచెం ఎక్కువ శ్రద్ధ వహించి ఏవయినా [illegible] అయినా పెట్టడానికి అవకాశం వుందా? అనేది ఆలోచించాలని అనుకుంటున్నాం.

### New lines of business Nizam Sugar Factory

485—

*285 (7129) Q.—Sarvasri R. Mahananda and P. Venkata Reddy (Kanigiri) :—Will hon. the Chief Minister be pleased to state:

What are the new lines of business taken up by the Nizam Sugar Factory Ltd., in 1966-67?

Sri K. Brahmananda Reddy :— 1. A Poultry Farm was started initially with 2820 birds.

2. An Agency Division was set up for the Distribution of Pharmaceutical Drugs, Chemicals, Fertilizers etc. on commission basis.

3. Orders were placed for the Rice Mill plant and Cattle Feed Plant.

4. Steps were taken to commence business in the new lines of Aerated water and Fruit canning.

### Manukota-Illendu Road

486—

*467 (2117) Q.—Sri C. Janga Reddy (Parkal) :—Will hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether there are any proposals to lay a P. W. D road from Manukota, (Mahbubabad) Warangal district to Illendu, Khammam district; and

(b) if so, the particulars thereof?

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao) :— (a) and (b) The road is formed in two reaches—one from mile 0/0 to 10/0 in Warangal district and the other from 10/0 to 21/4 in Khammam district.

The road in Warangal district was formed with a width of 2 ' and 12' metalling. The construction, including minor and medium cross drainage works, was completed in 1959. But two major unbridged crossings at miles 5/7 and 8/1 on Munair and Aligeru Rivers have not been taken up. During the years 1959-69, a sum of Rs. 14,116 was incurred for repairs on this road. There may not be through traffic during rainy season because of the unbridged crossings at Miles 5/7 and 8/1.

The road portion in Khammam district was completed in 1961. The construction of cross drainage works was completed in 1965. The present condition of the road is satisfactory. An amount of Rs. 2 17 lakhs was spent for repairs and renewals of metal surface from 1961-65 to 7/69 on this road.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—అన్‌ఫినిష్డ్ బ్రిడ్జెస్ కొన్ని వున్నాయి. అవి కంప్లీట్ చేస్తారా ?

శ్రీ జె. వి. నరసింగరావు :— చేయాలనే ప్రయత్నం చేస్తున్నాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు అయిదు లక్షల గ్రాంటు కొరకు వ్రాశాము. టి ఆర్. సి. ఫండ్సు నుంచి ఏమైనా వీలువుంటుందేమోనని, జిల్లా పరిషత్తుకు ఒక పదహారు లక్షలు గనుక వుంటే యీ రెండు బ్రిడ్జెస్ అవుతాయని వారికి కూడా తెలిపాము. కాని, వారు కూడా ప్రోగ్రాంలో చేర్చలేదు.

### MANGALAGIRI-TULLUR ROAD

487—

* 887 (1593) Q.—Sarvasri Y. Venkat Rao and M. Ch. Nagaiah (Prathipadu):—Will the hon. Deputy Chief Minister be pleased to state :

(a) whether the road from Mangalagiri to Tullur in Guntur District is under the control of Roads and Buildings Department ;

(b) when it was taken over by the Roads and Buildings Department ;

(c) what is the condition of the road from Velagapudi to Tullur ; and

(d) whether there is any proposal to repair the road, if so, the estimated expenditure for the same?

(Sri J. V. Narasinga Rao) :—(a) Yes, Sir.

(b) In July/August, 1944.

(c) It is a low lying earthen road and recent Cyclone caused an obstruction to the traffic in the above portion due to inundation of water.

(d) There are no proposals for major repair of the road. However, restoration work has been taken up under cyclone damage work.

శ్రీ వై. వెంకట్రావు :— [illegible] వర్షాలవలన పడిపోయింది అంటున్నారు. అది కరెక్టు, ప్రపంచలోనే చాలా

అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. ఇది చాలా ముఖ్యమైనటువంటిది. రైతులు అరటి తోటలు వేసుకున్నారు. ఎప్పుడూ రోడ్డుపై బెజవాడ రావలసి వుంటుంది మార్కెట్ కు సంబంధించి, ఆ రోడ్డును ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నారు. సాధ్యమైనంత త్వరగా తీసుకొని, చేయవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ) కె. వి. నరసింగరావు :—సాధ్యమైనంతవరకు చేయించే ప్రయత్నం చేస్తాం.

CYCLONE HAVOC IN SRIKAKULAM DISTRICT

488

* 871 (1429) :— Sarvasri S. Jagarnadham (Narasannapet), K. Krishnamurthi (Harischandrapuram), N. Ramulu, (Tekkali), P. Gunnaiah (Kothur) and Dhanenkula Narasimham (Udayagiri). Will the Hon. Minister for Revenue be pleased to state :

(a) whether it has come to the notice of the Government that taluks of Itchapuram, Sompeta and the coastal area of Tekkali taluk in Srikakulam district have been worst hit by cyclone on 27-10-1968;

(b) if so, what is the estimated loss, and

(c) what relief measure have been taken by the Government so far?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) : (a) :—

Yes Sir.

(b) The total loss sustained on accouut of Cyclone is estimated by Collector, Srikakulam as Rs. 30 crores.

(c) Various relief measures like grant of loans under distress taccavi, gratuitous relief for rebuilding damaged houses, free distribution of rice, cash grants for fishermen, supply of blankets to the poor w.re undertaken. The Government sanctioned certain amounts for repairs of roads under Roads and Buildings Department, Minor Irrigation Sources and under Public Works Department and for repairs of roads, Minor Irrigation sources and School buildings under Panchayat Raj Department. True supply of medicines and disinfectants were also effected.

CENTRAL TEAM TO STUDY CYCLONE HAVOC

489—

* 416 (1784) Sri Agarala Eswara Reddy (Tirupathi) :—Will the hon. Minister for Reven e be pleased to state ;—

(a) whether the Central team visited the State and studied the damage caused by the recent cyclone to Ichapuram, Sompeta and Tekkali taluks in S ikakulam District ;

(b) if so, what are the fact findings of the team and the assistance given by the Centre ?

Sri P. Thimma Reddy :—Yes Sir.

(b) :--A copy of the report of the Central Team is placed on the Table of the House. The Government of India have decided to adopt the following amounts as ceilings of expenditure during 1968-69 for the purpose of Central Assistance.

| | Relief items | (Rs. in lakhs) |
|---|---|---|
| (i) | Free supply of food grains | 8.00 |
| (ii) | Free Supply of blankets | 1.00 |
| (iii) | House Building grants | 30.00 |
| (iv) | Subsidy to fishermen | 6.00 |
| (v) | Subsidy towards the cost of transport of cocoanut seedlings | 4.00 |
| (vi) | Medical and Public Health measures | 1.00 |
| (vii) | Employment schemes (earth work portion Irrigation works etc.) | 35.00 |
| | | 80.0 |
| **Loan Items** | | |
| | Loans for coconut plantations and cashewnut growers | 65.00 |
| **Repairs Items** | | |
| | Repair of roads, irrigation works and buildings, (other than for earthwork, which has been included under employment schemes above) | 35·00 |
| | | 180.00 |

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

ANSWER TO STARRED QUESTION 1731 CLAUSE (b)[* 489]

No. 8 (10)-P/67 (Vol. II-CO)

GOVERNMENT OF INDIA

MINISTER OF FINANCE (DEPARTMENT OF EXPEDITURE)

PLAN FINANCE I BRANH

From

Shri S. D. Srivastava,

Deputy Secretary to the Governmnt of India.

To

The Secretary to the Government of Andhra Pradesh,
Revenue Department, Hyderabad.

Sub: Cyclone relief expenditure during 1968–69
Central assistance towards.

Sir,

I am directed to forward a copy of the report of the Central Team of Officers which visited the Cyclone affected areas of Srikakulam District from the 14th December, 1968 to assess the situation and the requirement of funds in that connection and to

say that on the basis of the recommendations of the team, the Government of India have decided to adopt the following amounts as the ceiling of expenditure during 1968-69 for purposes of Central assistance.

| | | |
|---|---|---|
| *Relief items:* | | *(Rs. in lakhs)* |
| i) | Free supply of food grains | 3.00 |
| ii) | Free supply of blankets | 1 00 |
| iii) | House building grants | 16 00 |
| iv) | Subsidy to fishermen | 6.00 |
| v) | Subsidy towards the cost of transport of coconut seedlings | 4 00 |
| vi) | Medical and Public health measures | 1 00 |
| vii) | Employment scheme (earthwork portion of roads. irrigation works, etc.) | 85.00 |
| | Total relief items. | 80.00 |
| *Loan items:* | | |
| | Loans for coconut Plantations and cashewnut growers | 65.00 |
| *Repairs items* | | |
| | Repair of roads, irrigation works and buildings (other than for earthwork, which has been included under employment schemes above. | 35.00 |
| | *Grand Total* | 180.00 |

2. The expenditure on relief items together with the expenditure on drought relief items, for which ceilings have already been fixed and communicated separately will be entitled to Central assistance in accordance with pattern prescribed in paragraph 4 of this Ministry's letter No. 8(1)P/65, dated the 21st September, 1966.

3. The expenditure on loans items and repair items is not normally entitled to Central assistance under the pattern. However, the Government of India would be prepared to provide, as a special case, loan assistance during the current financial year only towards the actual expenditure incurred on these items subject to the ceilings prescribed above. if the ways and means position of the State Government justified such assistance.

4. The team has recommended that a sum of Rs. 20 lakhs will be required for providing loans for paddy cultivation from out of the short term loans for seeds and fertiliser administered by the Union Department of Agriculture, who may be approached by the State Government direct in the matter. A copy of the report is being forwarded to that department.

5. The question of release of assistance, subject to the ceilings indicated above, will be considered in the light of the progress of expenditure which may kindly be reported at regular intervals.

6. The receipt of this letter may kindly be acknowledged.

Yours faithfully,

(Sd. D. Srivastava)
Dy. Secretary to Government of India.

Report of the Central Team of Officers on cyclone damage in Andhra Pradesh in October and November, 1968.

In the third week of November 1968, the Government of A. P. reported that a servere cyclonic storm had passed over parts of Srikakulam district and on the 5th of November there was a cyclone which affected parts of the coastal areas in Krishna district also. In accordance with the State Government's request, a team constising of Shri S Dutt, Joint Secretary, Ministry of Finance, Shri M.A.Rahman, Member Central Water and Power Commission and Shri N.A Naidu, Crop Production Specialist, Regional Extension Unit, Hyderabad, Ministry of Food and Agriculture, visited the State from the 12th to the 14th December, 1968.

2. The team visited affected areas of the three coastal taluks of Srikakulam district (Ichapuram, Sompeta and Tekkali) and was accompanied by the Member Board of Revenue in charge of relief, Collector of the district and other concerned officials of the State Government. Over the three days, the team covered about 500 kilo meters by road and availed themselves of an opportunity of detailed discussions with local M.L.As, Panchayat authorities, officials and others on the 14th December, 1968, the members of the team called on thr State Revenue Minister and had further discussions with the State Government officials.

3. Heavy rains followed by severe gales hit the coastal taluks of Ichapuram, Sompeta and Tekkali of Srikakulam district from 26-10-1968 to 29-10-1968. During these three days, the rainfall recorded in Ichapuram taluk was 581 m.m. against normal rainfall of 206 m.m. for the whole month. The corresponding figures for Sompeta are 374 m.m. and 195.6 m.m. and those for Tekkali 371 m.m. and 191.5 m.m. respectively. As a result, communications were badly cut off, roads, bridges irrigation works and houses were badly damaged and severe damage was caused to Coconut and Cashewnut gardens. Due to water logging, paddy crops in some parts of the area were also badly affected. On the 5th November, 1968, there were torrential rains in parts of Bandar Divi, Gudivada, Vijayawada and Gannavaram taluks of Krishna district. The rainfall recorded at 8.30 A.M. on 6-11-1968 at Machilipatnam for the proceeding 24 hours was as high as 424.7 m.m. According to the State Government, the total population affected by the cyclone in the two districts comes to about 33 lakhs.

4. The cyclones caused the following types of damage:

(a) Loss of Human lives:—Nine human lives are reported to have been lost in Srikakulam district and two in Krishna district.

(b) Loss of cattle and livestock :—1279 heads of cattle were lost in Srikakulam district and 6 in Krishna district. In addition, sheep and goats numbering 705 in the former district and 142 in the latter died.

(c) Damage to house :—The total number of dwelling houses either partially or wholly damaged by the cyclones was stated to be over 33,000 in Srikakulam district and over 3,000 in Krishna district. 76 School buildings and 71 other public buildings including Government property are also reported to have been damaged.

(d) Damage to irrigation works :—Two National Highways (NH 5 and NH 9) have been damaged at various places by the Cyclonic floods. 21 State highways and a large number of Panchayati Raj roads have also been damaged in parts.

(e) Damage to irrigation works :—Extensive damage to irrigation works also occurred.

(f) Damage to electric poles and lines :—61 Electric poles fell and electricity lines to a length of 3 Kms. were badly damaged by the cyclones.

(g) Damage to Coconut plantations :—The most severe damage caused by the cyclone is to Coconut plants. The team saw, a very large number of uprooted trees broken or bent trunks, twisted crowns and other forms of severe damage to coconut plants. According to the statistics furnished by the local officials, nearly 60 percent of the old trees have been uprooted. Even in the cases of the trees which are still standing a large number have badly bent or twisted crowns with result that they are not likely to beat nuts for the next 2-3 years. Coconut plantations over an area of obout 18,000 acres have been badly affected in this way.

(h) Damage to cashewnut trees :—Cashewnut trees over an area of about 1,000 acres were badly damaged.

(i) Damage to other crops :—Due to submergence by water, paddy crops in 1 86 lakh acres in Krishna district and about 33,000 acres in Srikakulam district are reported to have been damaged. Some loss to dry crops like Jowar, Tobacco etc., is also reported.

(j) Loss of boats and fishing gear :—Since a substantial portion of the affected area lies on the coast, there are a number of villages inhabited by fishermen. They were reported to have lost most of their boats and fishing gear.

5. Requirment of funds :—The requirement of funds as worked out by the State Government were as follows :

Relief Items : (Rs. in lakhs)

| | |
|---|---|
| i) Free supply of food grains | 5 |
| ii) House building grants | 30 |
| iii) Free supply of [illegible] | 1 |

| | | |
|---|---|---|
| iv) | Cash grants to fishermen | 10 |
| v) | Subsidy for coconut seedlings | 4 |
| vi) | Subsidy for paddy seeds | 4 |
| vii) | Subsidy for reclamation of sand cast lands. | 0.80 |
| viii) | Subsidy for the purchase of cattle | 3 |
| ix) | Medical and public health measures | 2 |
| | | 39.80 |

Loan Items :

| | | |
|---|---|---|
| i) | Loans for clearance of coconut plantations and replantations | 78 |
| ii) | Loans for paddy cultivation | 50 |
| iii) | Loans for reclamation of sandcast lands | 0.80 |
| iv) | Loans for purchase of cattle | 6 |
| v) | Loans for cashew cultivation | 8 |
| | | 142.80 |

Repair Items

| | | |
|---|---|---|
| i) | Repairs to Roads other than National Highways | 92 |
| ii) | Repairs to irrigation works | 144 |
| iii) | Repairs for buildings | 9 |
| | Grand total | 147.00 |

6. In the course of discussions, both State Government officials as well as non-officials stressed on the need for providing employment opprtunities to the large number of labourers who have lost their avenues of employment due to the damage to the coconut plantations. The non official public workers urged that as the replanted trees will start yielding fruit only after 7 years. some schmes which would provide employment to the displaced labourers on account of the damage to the coconut plantations for the next 7 years are absolutely necessary. For this purpose, they pressed that various irrigation, flood control and drainage schemes for the affected areas should be sanctioned as long term measures. The State Government officials pressed that repairs to the damaged roads, Irrigation works etc., should be treated as employment schemes and therefore, considered as relief items. After detailed discussions, the team came to the conclusion that the long term schemes of employment should appropriately be treated as plan items and considered by the State Government for inclusion in their Annual Plans. So far as the repair items are concerned, the earthwork portion of the same to the extent of likely expenditure during the current financial year may be treated as employment schemes and included as a relief item.

7. In the light of the team's assesment of the situation and their discussions with the State Government officials, the team would recommend the following ceilings of expenditure:

| | | (Rs. in lakhs) |
|---|---|---|
| **Relief Items:** | | |
| i) | Free supply of foodgrains | 3 |
| ii) | Free Supply of blankets | 1 |
| iii) | House Building grants | 30 |
| iv) | Subsidy to fishermen | 6 |
| v) | Subsidy towards the cost of transport of coconut seedlings. | 4 |
| vi) | Medical and Public Health Measures | 1 |
| vii) | Employment Schemes (earthwork portion or roads, irrigation works, etc.) | 35 |
| | | 80 |
| **Loans Items:** | | |
| i) | Loans for coconut plantations and cashewnut growers | 65 |
| ii) | Loans for paddy cultivation | 50 |
| | | 115 |
| **Repairs Items:** | | |
| | Repair portion of roads, irrigation works and buildings (other than earthwork) | 35 |
| | Grand total | 230 |

Out of the above, the requirements of loans for paddy cultivation amounting to Rs. 50 lakhs would be short term loans for seeds and fertilizers for which the State Government should approach the Ministry of Food & Agriculture.

(శ్రీ) యస్. జగన్నాథం :— ఈ సెంట్రల్ టీమ్ ఆఫ్ ఆఫీసర్లు మొత్తం రిలీఫ్ మెంబర్స్‌కు సంబంధించి ఎస్టిమేషన్ 4.40 లక్షల [illegible] వున్నారు. ఆ ప్రకారంగా కాకుండా, రూ. 2.80 లక్షలు మాత్రమే వచ్చినది. ఈ మొత్తం — రూ. 4.40 లక్షలు వస్తుందనే ప్రభుత్వం [illegible] స్కీమ్స్ వున్నారో అన్ని సెలక్ట్ చేయమని కలెక్టర్లకు [illegible] వున్నారు. ఎస్టిమేట్స్ అన్నీ తయారయ్యాయి. కాని, రిలీఫ్‌కు మొత్తం 2.80 లక్షలు మాత్రమే [illegible] [illegible]యాయి. అందుచేత, [illegible] పనులను పూర్తి చేయిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వారు యిచ్చినటువంటిది అది. ఏమైనా పనులకు సంబంధించి సుద్దులో కొరటలు వుంటే—చెరువులుగాని, కాల్వలుగాని, తూములుగాని, కొంత కట్ట, కొంత విడిచి పెడితే అది ప్రభుత్వానికి, ప్రజలకు కూడా నష్టం. వాటిని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ యస్. జగన్నాథం :—ఈ సైక్లోన్ రిలీఫ్ మెజర్స్ క్రిందనే సోంపేట—యిచ్ఛాపురం తాలూకాలు గంటాధించి, సునామసిగడ, వేగావతి స్కీము తప్పకుండా టేకప్ చేస్తామన్నారు దానికి ఎస్టిమేషన్స్ తయారు చేయమన్నారు—సిటల్ రావుగారు. ఎస్టిమేట్స్ తయారయ్యాయి. కాని దానికి వచ్చిన డబ్బు యింకొకదానికి ఖర్చు పెట్టేశారు. ఇప్పుడు ఆ స్కీమును టేకప్ చేయడానికి డబ్బు లేదంటున్నారు. అందుచేత, సైక్లోన్ రిలీఫ్ క్రింద కాకపోయినప్పటికీ, ఏదో ఒక పద్ధతిలో దీనిని పూర్తి చేయడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఈ డబ్బును కొన్ని పనులకు మాత్రమే ఉపయోగించడానికి వీలువుంటుంది. అక్కడ వున్న అన్ని పనులకూ ఉపయోగించడానికి వీలులేదు. కాని, సైక్లోన్ వలన దెబ్బతిని, యింకా పని పూర్తి కావలసి వుంటే—దయచేసి గౌరవసభ్యులు నాకు ఆ వివరాలు పంపిస్తే చేయగలిగిన సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తాను.

ఒక గౌరవసభ్యుడు :—శ్రీకాకుళం జిల్లాలో తుఫాను ప్రాంతాలకు స్పెసిఫిక్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఎంత సహాయం చేసినది? కేంద్ర ప్రభుత్వం ఎంత సహాయం చేసినది? ఈ సైక్లోన్ రిలీఫ్ క్రింద జరిగిన ఖర్చులో ఏమైనా దుర్వినియోగం జరిగినదని శ్రీకాకుళం జిల్లా నుంచి ఎవరయినా పెటిషన్స్‌గాని, మహజరులుగాని పంపించారా; పంపితే వాటిపై ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నది. జిల్లా పరిషత్తులో కూడా దుర్వినియోగం జరిగిందని ఒక రిజల్యూషన్ పాస్ చేసి ప్రభుత్వానికి పంపించారు. సైక్లోన్ ప్రాంతాన్ని తప్పించి యితర ప్రాంతాలకు ఖర్చు పెట్టారని తెలుస్తున్నది. ఈ విషయమై మంత్రిగారు ఏమైనా తెలియచేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—పెట్టిన ఖర్చు వివరాలు కొంతవరకు యిక్కడ ప్రెజెంట్ చేయడం జరిగింది. ఏ వయినా పొరపాట్లు జరిగివుంటే—యింత పెద్ద ఎత్తున, స్వల్పకాలంలో, అవసరమైనంత స్టాఫ్ లేకుండా—అవసరమైనంత చెకింగ్ వుండడానికి అవకాశం లేదు—యింత పెద్ద ఎత్తున కార్యక్రమం చేసినప్పుడు యిక్కడా అక్కడా కొంచెం పొరపాట్లు జరిగి వుండవచ్చు, ఆ పొరపాటు ఏమిటో విపులంగా చెబితే తగు చర్య తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్. రాములు :—ఇప్పుడు 2 లక్షల 80 వేల రూపాయలు తుఫాను రిలీఫ్ క్రింద గ్రాంట్ చేయబడినది. ఏ విధంగా ఖర్చు పెట్టబడుతున్నదో తెలియ చేశారుగాని, ఇప్పుడు ఎంత మొత్తం ఖర్చుపెట్టారో, యింకా ఎంత మొత్తం మిగిలివున్నదో చెప్పలేదు. ఈ సొమ్ము దుర్వినియోగమైనదని శ్రీకాకుళం జిల్లా పరిషత్తు ఏకగ్రీవంగా ఒక తీర్మానం పాస్‌చేసి—ఆ ప్రాంతంలో ఖర్చుపెట్టకుండా

కలెక్టరుగారు తుఫానుకు గురిగాని ప్రాంతంలో ఖర్చుపెట్టారని — ఒక తీర్మానం పాస్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— తుఫానులేని ప్రాంతంలో ఖర్చుపెడితేకూడా అది మిగతా ప్రాంతాలలో, అవసరమున్న వారికి సహాయం పడినట్లుగా అవుతుంది. కాని వుద్దేశ్యపూర్వకంగా — (ఇంటెన్షన్) ఇప్పుడు ఆనరబుల్ మెంబరు కోరినది — తుఫాను బయటివున్న ప్రాంతాలగురించి, అక్కడ చేయడంకూడా చాలా అవసరం. అదికూడా జరిగితే బాగుంటుందనే ఆలోచన వున్నది. అన్నిపనులూ చేయడం న్యాయం అనే ఆలోచన ప్రభుత్వానికి వున్నది. ఈ డబ్బుకు సంబంధించి — ఏదియినా, పొరపాటుగా, తప్పుగా ఖర్చుపెట్టివుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. ఆదేశనలో రెండు మూడు మాసాలు బోర్డు మెంబర్ పోవడంకూడా జరిగింది. అక్కడక్కడ వచ్చిన కంప్లెయింట్సును విచారించడం జరిగింది. అయితే మనం తీవ్రంగా యోచించవలసిన తప్పులేమీ జరగలేదని నా వుద్దేశం. ఇంకా ఏవయినా వున్నట్లయితే, విచారించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— ఫ్లడ్ రిలీఫ్ క్రింద గవర్నమెంటు యిచ్చిన మొత్తాల గురించి ఆర్డర్సు యిచ్చారు. జిల్లా కలెక్టరులు ప్రజలనుంచీ, పంచాయతీలనుంచీ విరాళాలు వసూలు చేశారు. ఫ్లడ్ ఏరియాను వదిలిపెట్టి యితర చోట్ల ఖర్చుచేయడం చాలా తప్పు. దానిమీద ఎంక్వయిరీ చేయించి ఆ డబ్బు వాపసు చేయిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— విరాళాలు వసూలు చేయడమనేది ఒకచోట జరిగినట్లు వున్నది. అట్లా వసూలు చేయకూడదని — ఆ విషయంలో — ఆర్డర్సు పంపడం జరిగింది. ఏదైనా ప్రభుత్వ నోటీసుకువస్తే విచారించుతాము, పొరపాటువుంటే సవరించుతాము.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు :— విరాళాలు వసూలైతే సరిచేస్తాము అంటున్నారు. ఎక్కడికక్కడ ఐచ్ఛికంగా వారంతటవారే దాతలువచ్చి యిచ్చిన చోట ప్రభుత్వం స్వీకరించదా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— చాలామంది చాలా దూరప్రాంతాలనుండి — కలకత్తానుండికూడా కొన్ని ఇన్‌స్టిట్యూషన్సు సహాయం చేశారు, ప్రత్యేకంగా గుంటూరు జిల్లాలో ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతుంది.

శ్రీ కె. గున్నయ్య :— శ్రీకాకుళం జిల్లాలో తుఫానువల్ల ఎఫెక్టు అయిన ప్రాంతాలకు రెండుకోట్ల రూపాయలు యిచ్చారని కాగితాలు మంత్రిగారు చెప్పారు. పాతపట్టణం తాలూకాలో తుఫానువల్ల ఆరు గ్రామాలు నాశనం అయిపోయింది. దానివిషయంలో ఏలాంటి సహాయంకూడా చేయలేదు. ప్రభుత్వానికి రెండు మూడు దఫాలు రిప్రజెంటు చేశాము. ఆ ఆరు గ్రామాలకుకూడా యీ సహాయం యిప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—గౌరవ సభ్యులు సమయానికి చెప్పుకుంటారు అనుకుంటాను. చెప్పివుంటే, దానినిగురించికూడా శ్రద్ధ చేసి వుంటారు అనుకుంటాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—రాములుగారు అడిగిన ప్రశ్నమీద మంత్రిగారు తుఫానుకు గురైన గ్రామాలకు కాకుండా వేరే గ్రామాలకుకూడా ఆ డబ్బు ఖర్చుపెట్టవచ్చునని సెలవిచ్చారు. ఆ విధంగా చేయడం సబబేనా—ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేస్తారా ? 2 కోట్ల 80 లక్షలలో ఎంత ఖర్చు అయిందంటే ఇంతవరకూ చెప్పలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఖర్చు అవుతోంది. అంతా అయినతరువాత లెక్క తెలుసు వస్తుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఫిగర్ అడిగితే చెప్పకపోతే ఎట్లా ? ఇంతవరకూ ఎంత ఖర్చు అయింది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సప్లయి ఆఫ్ ఫుడ్ గ్రెయిన్సుకు 8 లక్షలు యిచ్చాము. మూడు లక్షలూ ఖర్చయింది. బ్లాంకెట్స్ ఉచిత సప్లయికి లక్ష యిచ్చాము, అది ఖర్చు చేయబడింది గ్రాట్యుటస్ రిలీఫ్‌కు 80 లక్షలు యిచ్చాము—ఇంకా 4 లక్షలు మిగిలినట్లు వున్నది. అంటే రెండుకోట్ల చిల్లర ఖర్చు అయిందన్నమాట.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఫ్లడ్ రిలీఫ్ విషయంలోగాని, డ్రౌట్ రిలీఫ్‌లోగాని, శ్రీకాకుళం సైక్లోను రిలీఫ్‌లోగాని అడ్మినిస్ట్రేషను చాలా చక్కగా చేసిందని నేను మొట్టమొదట అభినందిస్తున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం :—వారు చెప్పింది మేము ఛాలెంజ్ చేస్తున్నాం. సక్రమంగా చేసింది అంటున్నారు. కంప్లయింట్సు వున్నాయి. కొంతమంది ఆఫీసర్సుమీద. పత్రికలలోకూడ పెట్టివున్నారు. సక్రమంగా జరగలేదని ఛాలెంజి చేస్తున్నాను. వారు చెప్పింది చాలా అబద్ధం. జిల్లాపరిషత్తులో మేము తీర్మానంపెట్టి పంపించాము. కలెక్టరును వెంటనే ట్రాన్స్‌ఫరు చేయమని చెప్పాము కాని ఇంతవరకూ చేయలేదు. ఎంక్వయిరీ చేయించండి, మేము ఋజువు చేయడానికి సిద్ధంగావున్నాం. మేము ఛాలెంజి చేస్తున్నాము.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కలెక్టరుకైన సైక్లోను రాకముందే పెట్టవచ్చు పెట్టారు.

శ్రీ ఎస్. జగన్నాథం :—దైవికృత్యం అట్లా అనుకుంటే అనుకోవచ్చు కాని సైక్లోను రాకముందే ఎట్లా పెడతారు ?

మిస్టర్ స్పీకర్ :—క్రిందటిసారి సభలందరు పేపరులో అక్కడవున్న కలెక్టరు శాస్త్రిగారు తుఫానుబాధ పడుతుంటే ఎక్కడో డిన్నరు పార్టీకి వెళ్ళారని....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—No, No నన్ను చెప్పనీయండి. లీడర్ ఆఫ్ ది అపొజిషను—లచ్చన్నగారు ఏమి చెప్పారంటే ఇదివరకు తుఫాను వచ్చిన మూడు రోజుల వరకూ కలెక్టరుగారు పోనందుకు ఆక్షేపించారు తప్ప పని మొదలుపెట్టినతరువాత చాలా బాగా చేశారని యిక్కడ చేసిన స్టేటుమెంటు వుంది. కావాలంటే రికార్డు తీసి చూపించవచ్చు. ఫస్ట్ కంప్లయింటు ఏమంటే—సైక్లోను వచ్చినప్పుడు మూడు రోజులవరకూ కలెక్టరు ఆ ప్రాంతం వెళ్ళలేదు అని. అది ఆయన ఛార్జి. అంతేతప్ప—కలెక్టరు మూడు రోజులకు వెళ్లాడా ఒక రోజుకు వెళ్ళాడా అనేది వేరు విషయం. వెళ్ళిన తరువాత చాలా చక్కగా, చురుకుగా కార్యక్రమం సాగించారని లచ్చన్నగారి స్టేటుమెంటు వుంది. కావాలంటే రికార్డు తీయించండి, చూపిస్తాను. ఈ డ్రౌట్ రిలీఫ్‌లోగాని, శ్రీకాకుళం సైక్లోను రిలీఫ్‌లోగాని లేకపోతే మొన్న ఫ్లడ్ రిలీఫ్‌గాని—మనమంతా అనుకుంటున్నాను, కేంద్రప్రభుత్వం ఉదారంగా 85 కోట్ల రూపాయల సహాయం చేసింది. అడ్మినిస్ట్రేషను అంతా మూవ్ అయి తహశీల్దారునుంచి, క్రిందివారినుంచి, కలెక్టరుదగ్గరనుంచి, సాంఘికపీయర్లు దగ్గరనుంచి అంతా మూవ్ అయి ఇమ్మీడియెట్‌గా రిలీఫ్ అందచేయడం చాలా ముఖ్యమైన విషయం. మొత్తంపైన చాలా బాగా జరిగిందని నేను అభినందిస్తున్నాను. మరీ అభినందిస్తున్నాను. ఎక్కడైనా ఒకటి, ఒకా—మంత్రిగారు చెప్పినట్లు పొరపాటు చేసివుంటే చేసి వుండవచ్చు. అటువంటి కంప్లయింటువుంటే మనం స్పెసిఫిక్‌గా విచారణ చేస్తాము. ఈ డబ్బు సంపాదించి అనేక కార్యక్రమాలు చేసుకోవడం ముఖ్యమయిన విషయంకాని వారి ప్రాంతానికి వచ్చినప్పుడు వేగావతి ప్రాజెక్టు కావాలంటున్నారు. అది ఎఫెక్టెడ్ ఏరియా, అది కాదు అనేది వేరు విషయం. జిల్లాకు, ప్రజలకు ఉపయోగపడే పనులు చాలా చక్కగా చేశామని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం :—లచ్చన్నగారి స్టేటుమెంటు వున్నది. కొంత ఆలస్యమైతే అయిందికాని తరువాత చేసినపని సక్రమంగా చేశారు అంటున్నారు. లచ్చన్నగారు చెప్పేసరికి—వారు తిరిగారు, చేస్తే చేయవచ్చు. కొంతకాలం పోయినతరువాత ఎంత అక్రమంగా జరిగిందో కూడా మేము చెప్పాము. వారి నోటీసుకు తెచ్చాము. కంప్లయింట్సుకూడా చేశాము. షార్టు నోటీసు ప్రశ్నలు కూడా యిచ్చాను. దానికి ఇంతవరకు జవాబు రాలేదు. ఇచ్చిన కంప్లయింట్సు ఎంక్వయిరీ చేయడానికి ఒక కమిటీ వేయమని చెప్పాము, వేశారా ?

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, నా ప్రశ్నకు సమాధానం రాలేదు. తుఫానుకు గురైనచోట ఖర్చు చేయడానికి వచ్చిన డబ్బు తుఫానుకు గురికాని గ్రామాలలో ఖర్చు చేశారా ? అట్లా చేయవచ్చా, చేయకూడదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—దానికి సెపరేటు క్వశ్చను వేయాలి. తుఫానువల్ల డైరెక్టుగానూ, ఇండైరెక్టుగానూ ఎఫెక్టు అయిన ప్రాంతాలలో కూడా ఖర్చు చేస్తారు.

శ్రీ డి. వెంకటేశం :—కమిషనుకోసం ఇచ్చిన డబ్బు తుఫానుకోసం ఖర్చు చేసినది ఎంత చక్కగా ఖర్చుపెట్టారో ముఖ్యమంత్రిగారు చెప్పారు,

కరువు రిలీఫ్ కోసం యిచ్చినడబ్బు కరువులేనిచోట, ప్రాజెక్టు ఏరియాలోవున్న వీరఘట్టం ఫిర్కాలో 6 ఫర్లాంగుల రోడ్డుకు 88 వేల రూపాయలు—కరువు లేనిచోట ఖర్చు చేశారు. సైక్లోనులో కొబ్బరితోటలు నష్టమైతే టాక్సు ఫోస్టు ఛార్జస్ క్రింద నాలుగు లక్షల రూపాయలు ఖర్చు చేయాలంటే కొబ్బరి మొక్కలు తెప్పించి వేయకుండా, జీడి తోటలకు లోన్సు యివ్వడంకోసం రెండు లక్షలు ఖర్చు చేశారు. అది గవర్నమెంటు అనుమతించడం లేదు కూడా. ఈ విధంగా ఎంతో దుర్వినియోగం జరిగింది.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అవి డిటెయిల్స్. ప్రత్యేక ప్రశ్న వేస్తే చెప్పుతాను

శ్రీ మహమ్మద్ రజాబాలీ (ఖమ్మం) :— ఈ డిస్ట్రిబ్యూషన్‌లో జరిగిన అక్రమాలు ఏవీ లేవంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :—పోర్తిగా లేవనికాదు. అక్కడక్కడ జరిగివుండ వచ్చును. జనరల్‌గా బాగా ఉందని చెప్పారు.

శ్రీ మహమ్మద్ రజాబాలీ :— కొన్నిచోట్ల ఖర్చుచేయకూడదని చెప్పినా జిల్లాకలెక్టర్లు ఆపుచేయకుండా ఖర్చుచేసిన ఘటనలున్నాయి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ ఘటనలు ఏమిటో చెబితే నిజమో అబద్ధమో తెలుసుకుని సభకు తెలియచేస్తాను.

శ్రీ మహమ్మద్ రజాబాలీ :—పల్లిపాడులో ఒక చెరువు అనాదినుంచి తెగి వుంటే స్పష్టంగా దానిక్రింద ఖర్చుచేయకూడదని ఉన్నప్పటికి గ్రూప్ పాలిటిక్స్ కోసం ఖర్చుచేశారు ఖమ్మంజిల్లాలో.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇది ఖమ్మంగురించి కాదు. శ్రీకాకుళంగురించి.

శ్రీ మహమ్మద్ రజాబాలీ :—మొత్తం తుఫానుగురించి నేను చెబుతున్నాను.

శ్రీ ఎస్ జగన్నాథం :—ఒక కమిటీని వేయండి అక్రమాలు విచారించ డానికి.

మిస్టర్ స్పీకర్ :—జనరల్‌గా బాగా జరిగింది. అక్కడక్కడ పొరపాట్లు ఉండవచ్చును. వారు చెప్పేది అది.

శ్రీ ఎస్. జగన్నాథం :—ఒకటి రెండు ఐతే పొరపాట్లు కావచ్చును. సగం డబ్బు దుర్వినియోగం ఐనది. కమిటీ వేసి ఇన్‌క్వయిరీ చేస్తే మేము ఋజువుచేస్తాం. కమిటీ వేయమనండి.

మిస్టర్ స్పీకర్ :—కొంతమంది మహానుభావులు అన్నిచోట్ల ఉంటారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—కమిటీ వేసే ప్రశ్నయే ఎరైజ్ కాదు. స్పెసిఫిక్‌గా ఎక్కడైనా ఏమైనా ఉంటే మంత్రిగారికి ఇస్తే ఇన్‌క్వయిరీ చేయిస్తారు.

శ్రీ ఎస్. జగన్నాథం :—ఒకటి రెండు ఐతే ఇవ్వగలము. సగానికిపైగా ఉంటే—

శ్రీ టి. పురుషోత్తమరావు :— నేను అడిగిన ప్రశ్నకు మంత్రిగారు పరోక్షంగా [illegible] అన్నారు. ప్రత్యక్షంగా ఎన్ని గ్రామాలు, పరోక్షంగా ఎన్ని గ్రామాలు ?

మిస్టర్ స్పీకర్ :— పరోక్షంగా ఎఫెక్టు అయినవాటికి—

శ్రీ టి. పురుషోత్తమరావు :— వాటికి డెఫినిషన్ ఏమి చెప్పారు ? పరోక్షంగా ఎఫెక్టు కావడం అంటే ఏమిటి ? ఆ లిస్టు ఇవ్వగలరా ?

శ్రీ సి. వి. కె. రావు :— అర్థం చెప్పకూడదనికోట అర్థం చేస్తే పరోక్షంగా ఎఫెక్టు అయినవన్న మాట.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఏ ప్రాంతానికి ఎఫెక్టు అవదనే విషయం తేల్చేది రెవెన్యూ అధికారులు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— డైరక్టు, ఇన్ డైరక్టుగురించి నేనుఅడిగాను

## CYCLONE AFFECTED DISTRICTS

490—

* 1463 Q.— Sarvasri P. O. Satyanarayana Raju, P. Gunnaiah, Y. Chennaiah, R. Satyanarayan Raju, P. Seshavatharam and Ch. Panduranga Rao: —Will the hon. Minister for Revenue be pleased to state ;

(a) the districts that were affected by the recent Cyclone in the Andhra Pradesh;

(b) the total loss of human lives and property ;

(c) whether any Central assistance was sought for taking up relief measures; and

(d) if so, the amount sanctioned by the Centre ?

Sri P. Thimma Reddy :—(a) The districts that were affected by recent cyclone in Andhra Pradesh are Guntur, Krishna, West Godavari and Khammam

(b) About 80) human lives have been lost and the total loss of property is estimated at about Rs. 100 crores.

(c) Yes, Sir.

(d) The Central Government approved a Ceiling of expenditure of Rs 16-63 crores by way of grant and loans.

శ్రీ ప్రగడ కోటయ్య :— కేంద్ర ప్రభుత్వం [illegible] జిల్లాల మధ్య ఏ విధంగా పంపకం చేస్తారు ? [illegible] గుంటూరు జిల్లాలో శ్రీకాకుళంజిల్లాలో [illegible] చెప్పినదానికి నేను [illegible]

కృత్యులైనారని చెప్పవచ్చును. అయినప్పటికి చిన్న లోపాలు లేవనడానికి వీలు లేదు. అక్కడక్కడ డిప్యూటీ తహసిల్దారులను సస్పెండ కూడా చేశారు. ఇన్ని కోట్లు పంపకం చేసినప్పుడు కొద్ది లోపాలున్నా నేను రివెన్యూ అధికారులను అభినందిస్తున్నాను. ఇచ్చిన గ్రాంట్లు ఖర్చు కావడంలేదు. ప్రధానంగా అర్టిసాన్సుకు పంపకం చేయవలసింది పంపకం చేయలేదు. ఆ విషయంలో రివెన్యూ మంత్రి గారు ఏమి చెబుతారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—డబ్బు వచ్చింది కాబట్టి వెంటవెంటనే ఖర్చుపెట్టాలంటే కాదు. ఉదాహరణకు ఖమ్మంమెట్ జిల్లాలో చెరువులు ఎన్నో తెగిపోయాయి. సాధ్యమైనచోట రింగ్ బండ్స్ వేశారు. బ్రీచెస్ క్లోజ్ చేయాలంటే కొంచెం నిదానించి చేయవలసి ఉంటుంది. సమ్మర్ వచ్చిన తరువాత చేస్తాం. రోడ్లు మొదలైన పనులకు లేబరు కావలసి ఉంటుంది. నిన్ననే సభ్యులు మనవి చేస్తూవచ్చారు. కాకట్ల కాటూకాలో బకింగ్‌హాం కెనాల్‌కు రిపేర్లు చేయడానికి మనుష్యులచేత చేయించడానికి చాలా ఖర్చు అవుతుంది కాబట్టి డ్రెడ్జర్సు తెప్పించి చేయించాలనే విషయం ఉంది. ఇవన్నీ టెక్నికల్ విషయాలు. పది కోట్లు ఖర్చుచేసాం, స్టేట్ కాలెన్సు అని చెప్పడం యుక్తమా, కొంచెం వ్యవధి తీసుకునిఅయినా సక్రమంగా ఖర్చు చేసామనిపించుకోవడమా అనేది ప్రశ్న. we are going to see that money is properly spent-not only spent, but the required relief is properly given to the people and the locality.

శ్రీ ప్రగడ కోటయ్య :—రిలీఫ్ వర్క్సు విషయంకాదు నేను చెప్పేది. కాటికి ఆలస్యం కావచ్చు. ఎన్నో గ్రామాలలో ఇండ్లు పోయాయి. అర్టిసాన్స్ నష్టపోయారు. వారికి సహాయం ఇస్తామని చెప్పారు. ఈరోజువరకు ప్రారంభం చేయలేదు. కాష్ రిలీఫ్ ఇవ్వవలసినచోట ఆలస్యం ఎందుకు జరుగుతోందని నేను అడిగాను.

Sri P. Thimma Reddy :—We should have been very thankful to the hon. members if they had been bringing to our notice cases from time to time whereever any delays are caused. రెండు లక్షలు పైగా ఇండ్లు పడిపోయాయని లెక్క. ఆరు కోట్లు ఇండ్లకే ఇచ్చారు. ఇంకా మిగిలి ఉంటే ఉండవచ్చును. ఫిషర్‌మెన్‌కు ఇచ్చాము. గొర్రెలు గొడ్లు పోయిన వారికి ఇచ్చాము. చేనేత పారిశ్రామికులకు కూడా ఇవ్వాలని చెప్పాము. ఇవ్వారో లేదో వివరాలు కోటయ్యగారు చెబితే కనుక్కుంటాను. It does not take half an hour. I can put a trunk call and before we leave the place I can inform the Collectors as to why it should not be done and how it should be done. This is a programme where every thinking man and every legislator should co-operate with the Collectors and see that proper relief—timely relief and good relief is given to the people.

శ్రీ వి. బి. ఎస్. [illegible] :—[illegible] కేటాయించిన 15 కోట్లలో [illegible] [illegible] ఈరోజువరకు [illegible] పడిపోయిన [illegible] [illegible] గొర్రెలు గొడ్లు పోయినవారికి గ్రామాలలో [illegible] ఇవ్వ

దానికి లేదు అన్నారు. కోడి పెట్టలు పెట్టుకుని జీవించేవారికి ఇవ్వలేదు. వారికి కూడా కాంపెన్సేషను ఇవ్వలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— డా. చలపతిరావుగారిని గురించి చెప్పనక్కరలేదు. వారు, చిట్టిగారు వీధి వీధి తిరిగి ఇండ్లు పడిపోయిన వారికి సహాయం అందచేశారు. అక్కడక్కడ నలుగురితో పాటు తన ఇల్లు కలుపుకుని చెప్పుకునే వారుండవచ్చు. అప్పుడు ఉద్యోగులు హెసిటేట్ చేయడం జరుగుతూంటుంది. విజయవాడ పట్టణంలో ఏ ఇల్లు ఏ నీడకు సంబంధంలేని పశువులు చాలా ఉంటాయి. విజయవాడలో త్రోవలో చచ్చిపోతే వాటి అడిగేవారు చాలామంది ఉన్నారు. విజయవాడలో చచ్చిపోయే పశువులకు క్లెయిం జాగ్రత్తగా చూడాలి. పశువులు చచ్చిపోవడంవల్ల అంతా నష్టం జరిగి దివాళాతీసే పరిస్థితులలో చేసే సహాయం ఇది అని మనవిచేస్తున్నాను. డాక్టరుగారు ఇక్కడ ఏమిచెప్పినా అక్కడ కలెక్టరుగారితో ప్రత్యేక సంబంధం కలిగి సహాయానికి తోడ్పడ్డారు. ఇంకా ఏమైనా ఉంటే కలెక్టరుతో చెప్పుకుని చేయించవచ్చును. అవసరమైతే నాకు చెప్పవచ్చును.

శ్రీ బి. వెంకటరెడ్డి (పరచూరు) :— సైక్లోన్ చాలా హావక్ క్రియేటు చేసినది గుంటూరు జిల్లాలో, కృష్ణా జిల్లాలలో. ఏ పరిమాణ బాగుచేసినారో, ఎంత శీఘ్రమైన రిలీఫ్ యిచ్చినారో, ఎన్ని లాప్స్ అయినవో చర్చించడానికి అర్ధగంట చర్చకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను. Out of Rs. 15.6 crores, how much amount was released so far especially to Guntur, if you can say.

మిస్టర్ స్పీకర్ :— మొన్ననే రూలు 74 క్రింద యిచ్చిన మోషనుకు జవాబు యిచ్చారనుకుంటాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అవునండి. వారంరోజులు టైము యిస్తే ఏ స్థితిలో ఉందో ఎంత రిలీఫ్ యిచ్చారో — Latest position, upto date, I am prepared to place a statement on the Table of the House.

శ్రీ సి. వి. కె. రావు :— తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు 50 కోట్ల రూపాయలకు పైగా నష్టం వచ్చిందని చెప్పినట్లు జ్ఞాపకం. ఇప్పటికి రిలీఫ్ మెజర్సు ఏమిచేశారో మెన్షన్ చేయడంలేదు. 800 మంది చనిపోయారన్నారు. సరిగా 800 మందే చనిపోయారా? వారికి నష్టపరిహారం ఏమి యిచ్చారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— చచ్చిపోయినవారిలో వారు లేరు.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సాపురం) :— పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపు రెండు మాసాల క్రితం లోన్లకు శాంక్షను చేయించారు. శాంక్షను చేసిన డబ్బు యింతవరకు రైతులకు అందలేదు. దానికి కారణం మేము కనుక్కుంటే జమాబందీ అవుతోంది అని సమాధానం చెప్పారు. రైతులకు లోన్లు అందలేదు. నాలుగు రోజుల క్రితం నరసాపురం రైతులనుంచి టెలిగ్రాము వచ్చింది. క్రింది అధికారులకు ఆదేశాలిచ్చి తొందరగా కొంత సమయం లోన్లు వెంటనే యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ప్రత్యేకమైన సిట్యుయేషన్. కొల్లేరులో రెండవ పంట సాగవుతోంది. పంటపోయింది. నేను ఆ జిల్లాకు పోయాను. నేను పశ్చిమ గోదావరిలో విచారిస్తే ఈ డబ్బులు యిప్పుడే యిస్తే ఖర్చు అవుతుంది. సెకండ్ క్రాప్ అప్పుడు మళ్ళా వ్యవసాయానికి యిబ్బంది పడతారు. కొంచెం డిలేడ్‌గా నవంబరు డిసెంబరులో అప్పులు యిస్తే బాగుంటుందని ఉద్యోగులు చెప్పారు, ఆ ఆలోచన సబబుగా కనిపించింది. కొల్లేరు సబ్మెర్షన్ కాకుండా ఏ ప్రాంతంలో ఏ విధముగా చేస్తే బాగుంటుందో ఆ విధముగా చేస్తే బాగుంటుందని ఆ విధముగా యివ్వాలని కలెక్టర్సుకు చెప్పాను. I think, Sir, it is being carried out.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇప్పుడు ఆర్టిసాన్సుకి డబ్బు రాలేదు. చేనేతవారికి నూలు యిచ్చారు. రైతాంగానికి కొంత యిచ్చారు. ఆర్టిసాన్సుకి అప్పు యిస్తామంటున్నారు అందలేదు. మొన్న కాల్ అటెన్షన్ యిచ్చాము, దానికి రెలెయిఫ్స్ రాలేదు. దీనికి గంటన్నర చర్చకు అవకాశం యివ్వాలి. ఈలోగా మెటీరియల్ తెప్పించుకుని సెంట్రల్ గవర్నమెంటు ఏమి యిచ్చిందో రాష్ట్రప్రభుత్వం ఏమి యిచ్చిందో వివరాలు చెప్పండి. దీర్ఘ చర్చకు అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :—I will consider about it.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆర్టిసాన్సుకి కూడా సహాయం చేయాలని ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంతవరకు ఏమీ యివ్వలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నాకు అక్కరకు చెప్పిన గోపాలకృష్ణయ్యగారు, వెంకటరెడ్డిగారు గుంటూరు జిల్లాకు ఏమి చేయాలో, కృష్ణాజిల్లాకు సంబంధించి డాక్టరుగారు భాస్కరరావుగారు ఏమి కోరుతున్నారో, పశ్చిమగోదావరినుంచి ఫలానా ఫలానా విషయాలలో ఫోగట్టా కావాలని యివ్వాలో రేపో ప్రాస్తే సమాచారం సేకరిస్తాను. I will ask the Collectors to provide all the details in about a week's time. After that, I will be able to give all the members of the House whatever good work we have done.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇంతవరకు జరిగినటువంటి దాని మీద రిపోర్టు ఒకటి యివ్వమనండి. తర్వాయిన పాయింట్సు చెబుతాము.

Sri P. Thimma Reddy :—That is agreed. I will give a full report about all the relief work that has been done.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అప్పుడు తమరు రెండు గంటల చర్చకు అవకాశం యిస్తే బాగుంటుంది.

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం (తెనాలి) :—పైర్లకు నష్టం జరిగింది అన్నారు. గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో మాత్రమే కాకుండా తూర్పు గోదావరిలో కూడా పెసలు క్రాప్ దెబ్బ తిన్నది. దానికి ఎంత రిలీఫ్ మంజూరు చేశారు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కరువు వచ్చినా, తుఫాను వచ్చినా, ఫ్లడ్ వచ్చినా ఏదో నన్నుకూడా కలుపుకోమని చెబుతూ ఉంటారు. అందువల్ల వారు చెప్పినది నా నోటీసుకి రాలేదు.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా మంత్రిగారు చెప్పడంలో ప్రముఖంగా వస్తే మమ్ములను కూడా కలుపుకోవాలంటారనడం పొరపాటు.

శ్రీ పి. తిమ్మారెడ్డి : — నెల్లూరు దానిలో ఉంది.

శ్రీ ఆర్. మహానంద :—నెల్లూరు జిల్లా విషయం చెప్పలేము. మే 29వ తేదీన కలెక్టరుగారిని అడిగినప్పుడు ఏమీ లేదన్నారు. 31వ తారీఖున 22 లక్షల రూపాయలు నష్టం జరిగిందని, 15 నుంచి 21 వరకు 818 మిలీమీటర్లు వర్షం పడిందని 707 ఇళ్లు పడిపోయాయని, కేటిల్ 1960 పోయాయని గొర్రెలు 14 వేలు పోయినవనీ యిస్తే దాని విషయమే లేకుండా పోయింది. గుంటూరు జిల్లాలో యిచ్చే ఏ సహాయానికైనా పట్టి పోయలేరా ? ఆ విషయం విచారిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా. నెల్లూరు జిల్లా— మరిచిపోలాము, మహానందగారు యిక్కడ ఉన్నంతవరకు ? The Nellore District Collector sanctioned an amount of Rs. 98,500 monetary relief at the rate of Rs 50 to 1970 families affected by cyclone. Rs. 1 lakh was kept at the disposal of the District Vaterinary Officer, Kandukur Block for supply of sheep to those who have lost their entire flock of sheep. An allotment of Rs. 1 lakh was sanctioned for repair of irrigation sources. మేము మరిచిపోలేదు.

శ్రీ వై. వెంకటరావు :—నీలాయపాలెం అనే గ్రామంలో 600 మంది మనుష్యులుంటే 300 మంది చని పోయారు. అది ఏనాడి కాలనీ. దానికి రిలీఫ్ ఏ విధముగా యిచ్చారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కుటుంబాలకు హతశేషులకు కొంత కాంపెన్సేషన్ యిచ్చినట్లు జ్ఞాపకం. కనుక్కుని వివరాలు తెలుపుతాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి) :—రైతులకు లోన్లు యిచ్చే సందర్భాలలో తాలూకా ఆఫీసుకి త్రిప్పకుండా గ్రామాలకు ముఖ్యంగా అప్పులు యిస్తున్నప్పుడు గ్రామాలకు అధికారులు వెళ్లి డిస్ట్రిబ్యూట్ చేసేటట్లు చూస్తే బాగుంటుంది. అది ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది గౌరవ సభ్యులకు విదితం. నేను గుడివాడకు పోయినప్పుడు స్థానికంగా రామనాథంగారు, శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు వచ్చారు. లోన్లు యివ్వడంలో ఉండే యిబ్బందులను గురించి కలెక్టరులో, ఆర్ డి ఓ. తో చర్చించడం జరిగింది దానిని కేవలముగా చేస్తే బాగుంటుందని I have suggested that the village leaders also must be combined in the system of giving loans and fixing loans. అందువల్ల గ్రామాలలో కూడా ఇది చెప్పించాలని అడిగి ఉంటాను.

శ్రీ కె. రామనాథం :—ఇప్పటికీ తాలూకా ఆఫీసు చుట్టూ త్రిప్పుతున్నారు. గ్రామాలకు వెళ్లి యిస్తే బాగుంటుంది. ఆ విధముగా చేస్తారా?

(No answer)

శ్రీ ఆర్. బచ్చిరామ శేషయ్య శ్రేష్టి (జగ్గయ్యపేట) :—ఏ జిల్లాలో ఎంత సొమ్ము కేటాయించినదీ వివరించ లేదు. పశువులు, గొర్రెలు వేలాది సంఖ్యలో పశువుల నష్టం సంభవించింది. అటువంటి సందర్భంలో శాస్త్రీలు యిస్తాం అన్నారు. ఇవ్వలేదు. తుఫానువల్ల మునేరు—వైరా పొంగి నందిగామ తాలూకాలో అనేక గ్రామాలు నేలమట్టం అయినవి. పునరావాస సౌకర్యం కలిగించడానికి సొమ్ము యిస్తామన్నారు. మెట్టప్రాంతంలో వారికి భూములు సేకరణ చేస్తామన్నారు. ఆ వివరాలు తెలవిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ వివరాలన్నీ కలెక్టర్లకు తెలుసును. వారు చూసి సహాయం చేస్తున్నారు. గొర్రెలు యివ్వాలంటే కనపడిన గొర్రెను కొనడానికి వీలు లేదు. అది బ్రతుకుతుందా బ్రతకదా అని మంచి చెడ్డలు చూడాలి.

మిస్టర్ స్పీకర్ :—ఆ విషయం ఆయనకు తెలియదు.

శ్రీ పి. గున్నయ్య :—15 కోట్లు తుఫాను బాధితులకు యిచ్చినట్లు చెప్పినారు. ఆ డబ్బులో ప్రభుత్వం ఉచితంగా ఎంత సహాయం చేసినది సెంట్రలు గవర్నమెంటు ఎంత సహాయం చేసినది? మన ప్రభుత్వం ఎంత సహాయం చేసినది? తెలవిస్తారా?

Sri P. Thimma Reddy :—I have promised to place a statement on the Table of the House, Sir.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—అధ్యక్షా, వరద విషయంలో నాకు చాలా అనుభవం ఉంది.

మిస్టర్ స్పీకర్ :—మీకు అనుభవం లేనిది ఏమిటో చెప్పండి.

శ్రీ కె. మునుస్వామి :—జన నష్టం కావడానికి కారణం గుడిసెలలో ఉన్నవారు ఉన్నట్టుండి వరద వచ్చినప్పుడు తట్టుకోలేకపోతున్నారు. అటువంటి పరిస్థితులలో నీటి మట్టానికి ఎత్తుగా అక్కడ ఉన్నటువంటి వారందరు ఉండడానికి కాల్పు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ లోనుంచి కట్టిస్తే దే విల్ హేవ్ సం ప్రొటెక్షన్, బ్రతకడానికి అవకాశం ఉంటుంది. ఆ విధముగా చేస్తారా?

Sri P. Thimma Reddy :—We shall think of it in better days, Sir.

శ్రీ ఎం. సి.హెచ్. నాగయ్య :—పశువులు గొర్రెలు చనిపోవడం వల్ల నష్టం వచ్చిన సందర్భంలో వంద గొర్రెలు చనిపోతే రెండుమూడు మంచి గొర్రెలు ఒక పోతును యిస్తామని జిల్లాకలెక్టరు చెబుతూ వచ్చారు. ప్రభుత్వమే ఒక విధానం వారికి ఆదేశిస్తుందా లేక కలెక్టరు తమ ఉద్దేశ్యం ప్రకారం చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, ఆ జరిగిన నష్టమును పూర్తిగా మానవులకు సాధ్యమయ్యే పని కాదు. 100 కోట్లకు ఎస్టిమేట్ వేశారు. 100 కోట్లు కావచ్చు. 200 కోట్లు కావచ్చు. కేంద్రప్రభుత్వ సహాయము తీసుకొని, మన డబ్బు కలిపి కొంత మేరకి యివ్వగలుగుతాము కాని వారి నష్టము అంతా తీర్చే పరిస్థితిలో ప్రభుత్వము లేదని మనవిచేస్తున్నాము.

CONSTITUTION OF NEW PANCHAYATS

491—

* 88 (208) Q. Sri P. Gunnayya : —Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that directions have been issued during 1964 to the Collectors to constitute, some new Panchayats in the State ;

(b) if so, whether orders have been issued again to drop the constitution of the new Panchayats ;

(c) the number of Panchayats newly separated in East Godavari District ;

(d) if so, whether on the same basis, the new Panchayats will be constituted as proposed ; and

(e) if so, when the same will be taken up ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy ).— (a) & (b) Yes, Sir.

(c) Under orders issued in 1963, 159 Gram Panchayats were newly constituted in the year 1964, but the constitution of all these new Gram Panchayats wery cancelled subsequently in March, 1964.

(d) & (e) Declaration of villages under the Andhra Pradesh Gram Panchayats Act, 1964 will be taken up now in accordance with the rules issued in G. O. Ms. No. 864, Planning and Panchayati Raj (Election -II.) Dated 10-7-69.

శ్రీ డి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, కొత్త పంచాయతీలను ఏర్పరచడములో ని రూల్సును, డైరెక్షన్సు ప్రభుత్వము యిచ్చినదో దానిని టేబుల్ పైన పెట్టిస్తారా?

శ్రీ టి. రామస్వామి :—టేబుల్ పైన పెట్టుమని చెప్పడము జరిగింది. పెట్టారేమో, పెట్టకపోతే లేదో. ఎల్లుండో పెట్టిస్తాము.

శ్రీ యస్. పి. నాగిరెడ్డి (మైదుకూరు) :—అధ్యక్షా, పంచాయతీ రాజ్ కమిటీవారు చేసిన సూచనలను ప్రభుత్వము అమలుపరుస్తున్నదా? లేక నిరాకరిస్తున్నదా? జిల్లా డెవలప్ మెంటు బోర్డులు వచ్చినవి కాబట్టి పంచాయతీ రాజ్ వ్యవస్థను తీసివేస్తారనే అపోహాలు వస్తున్నవి. పంచాయతీ రాజ్ వ్యవస్థ పక్రమముగా గౌరవ సూచనగా చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—పంచాయతీరాజ్ వ్యవస్థను తీసివేయాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు. యింకా బాధ్యతలను యిస్తున్నది. ఇప్పుడింకా వాటికి డబ్బును యిస్తున్నాము.

### FARMER'S FORUM

492—

* 67 (7828) Q.—Sri Agarala Easwara Reddy :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state:

(a) whether peasants were sent this year abroad on behalf of Farmer's Forum ;

(b) if so, their names ; and

(c) the countries to which they were sent?

Sri T. Ramaswamy :—

(a) No Sir,

(b) and (c) Do not arise.

### POPULARISATION OF SANSKRIT

498—

* 1313 Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether there are instructions from the Union Ministry for Education to popularise Sanskrit in our State ;

(b) if so, how much grant was given to this State in 1967–68 and 1968–69 for this purpose ;

(c) what are the steps taken to popularise this in our State ;

(d) what is the proposed amount in the Fourth Five-Year Plan by the Central Government ; and

(e) whether the State Government is also spending amount from State Funds ?

The Minister for Education (Sri P. V. Narasimha Rao) :—(a) The Government of India under the scheme of Propagation and Development of Sanskrit invites proposals from the State Governments for sanction of grants.

| | |
|---|---|
| (b) Towards pay and allowances of a Science teacher in the Veda & Sanskrit High School, Nellore under the Scheme of Modernisation of Sanskrit Pathasalas. | Rs. 2,710 (1967–68)<br>Rs. 2,710 (1968–69) |
| Towards disburement of scholarships to students studying Sanskrit in the High and Higher Secondary Schools in the State. | Rs. 26,640 (1967–68)<br>Rs. 26,640 (1968–69) |

In addition to the above, the Government of India's grant of Rs. 11,000 sanctioned earlier for the development of Sanskrit was utilised during 1968–69.

(c) To popularise Sanskrit, the State Government are paying teaching grants to Original Schools and Colleges and also scholarships to the students studying in the Oriental Colleges @ Rs. 60 per mensum. There is one Deputy Director of Public Instruction (Oriental Studies) and one Inspector of Oriental Schools to look after the development of Sanskrit in the State.

(d) The Government of India have not furnished the final allocations made in the new 4th Five Year Plan 1969-74.

(e) Yes, Sir.

Rs. 10,22,900 towards teaching grants to oriental colleges.

Rs. 8,00,000 towards teaching grants to oriental schools and Pathasalas.

(శ్రీ) ఆర్. మహానంద :—అధ్యక్షా, నెల్లూరులో ఒక స్కూలు వుందని అన్నారు. మిగతా చోట్లకూడ యిలాంటి స్కూల్సు ఓపెన్ చేయడానికి ప్రభుత్వము ప్రయత్నము చేస్తున్నదా? ప్రైవేటుగా ఎవరైనా ప్రయత్నము చేస్తే గవర్నమెంటు ముందుకు వచ్చి గ్రాంట్సు యిచ్చి సహాయాలు కలుగచేస్తారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—చేస్తాము. డబ్బు వున్నంతలో రెండు ప్రయత్నాలు చేయాలని వున్నది.

(శ్రీ) టి. పాపారావు (నగరికటకం) :—అధ్యక్షా, ఈ ఓరియంటల్ స్కూల్సు, కాలేజీలు అభివృద్ధి కావడానికి ప్రభుత్వము ప్రోత్సాహము యిస్తున్నదని చెప్పారు. (శ్రీ)కాకుళం జిల్లావారు ఆ జిల్లాకు 3 స్కూల్సు కావాలని కోరడము జరిగింది. అది ప్లేస్టేజిలో వున్నది? ప్రభుత్వమువారు దానిని అంగీకరించారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—వేరే ప్రశ్న వేయాలి. అనేక జిల్లాల నుంచి అనేక ప్రపోజల్సు వచ్చినవి.

(శ్రీ) టి. వి. యస్. చలపతిరావు :—అధ్యక్షా, ఓరియంటల్ స్కూల్సులో సంస్కృతము చదువుకొనేవారికి స్కాలర్‌షిప్స్ యిస్తున్నామని అన్నారు అది చదువుకొని పాస్ అయినవారి ప్రాస్పెక్ట్స్ కలిపిస్తారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—సంస్కృతం డిగ్రీ బి. ఏ., యమ్. ఏ. లతో ఈక్వలెంట్‌గా ట్రీట్ చేశాను. ఓరియంటల్ స్కూల్సులో పాస్ అయినవారికి కాలేజీలలో అడ్మిషను యిస్తున్నారు. మోడరన్ రేషను స్కీము ద్వారా మరింత సులభమైనది. వారికి ఎంప్లాయిమెంటు అపర్చ్యూనిటీస్ వున్నవి.

(శ్రీ) ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, నూతనముగా ఏర్పాటు చేయబడే జూనియర్ కాలేజీలలో సంస్కృత పండితులను నియమించే యోచన ఏమైనా వున్నదా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—సబ్జెక్టు వైజ్ వుంటారు. ఆ గ్రూపులో సంస్కృతము వుంటే తప్పకుండా వుంటారు [illegible]

(శ్రీ) టి. వి. యస్. చలపతిరావు :—[illegible] సమానమైన అర్హతలు కలవారికి ఉద్యోగాలు యిస్తున్నా[illegible] యమ్. ఏ. కి సమానమైనది శిరోమణి. యమ్. ఏ. ప్రివిలేజెస్ [illegible] శిరోమణి పాస్ అయినవారికి యిస్తున్నారా? లేకపోతే [illegible] యిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—జీతభత్యాలయిటేవల చాల వరకు మెరుగు పరిచాము. యింకా డిస్పారిటీ వున్న మాట వాస్తవమే. దాన్ని గురించి ఆలోచిస్తాము.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, నెల్లూరులో వున్న ఓరియంటల్ కాలేజీకి యివ్వవలసిన టీచింగ్ గ్రాంటు ప్రభుత్వము యివ్వలేదు. వారు పదే పదే రిప్రజెంటు చేశారు. ఎప్పుడు యిస్తారు ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఇదివరకే చెప్పాము. ఇండివిడ్యువల్ కేసెస్ వేరే అడిగితే చెబుతాను. This is a general matter.

శ్రీ వి. వి. కె. రావు :—అధ్యక్షా, మనకు 20 మంది మంత్రులున్నారు కదా, వీరిలో ముచ్చటగా ఏ ఒక్క మంత్రికి అయినా సంస్కృతము వచ్చునా ?

మిస్టర్ స్పీకర్ :—మీకు వచ్చినంత వారికి రాదేమో.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, యివ్వవలసిన డబ్బు యివ్వడములేదు. అడ్మినిస్ట్రేటివ్ లాప్సెస్ చాల జరుగుతున్నవి డైరెక్టరేట్‌లో చాల శెఖార్జీ కన్పిస్తున్నది. మంత్రిగారు గ్రాంట్సు యిస్తున్నామంటున్నారు. యిచ్చిన డబ్బు వారికి చేరదు. అది ఏమిటో పరిశీలిస్తారా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—చూస్తున్నాము. We are trying to tighten.

### SELECTION GRADES TO TEACHERS

494—

*975 (6535-M) Q.—Sri D. Venkatesam (Kuppam):— Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the Government implemented the Government Order sanctioning selection grade to Secondary Grade teachers working in Secondary Schools ;

(b) if so, the district-wise No. of secondary grade teachers benefited by the Government Order ;

(c) if not, why the Government Order has not been implemented so far ; and

(d) whether the Government is going to implement the same as an incentive to the secondary grade teachers ?

Sri P. V. Narasimha Rao :— (a) Yes, Sir. The said Government order applies only to the Secondary Grade Teachers working in the Government institutions.

(b) District wise No. is given below:

| | | |
|---|---|---|
| 1. | Hyderabad-District .. | 12 |
| 2. | Nalgonda .. | 83 |
| 3. | Mahaboobnagar .. | 64 |
| 4. | Medak .. | 30 |
| 5. | Warangal .. | 44 |
| 6. | Karimnagar .. | 40 |

| | | |
|---|---|---|
| 7. | Nizamabad .. | 17 |
| 8. | Chittoor .. | 1 |
| 9. | Khammam .. | 14 |
| 10. | Hyderabad City .. | 34 |
| 11. | Adilabad .. | 24 |
| 12. | Srikakulam .. | 2 |
| 13. | Krishna .. | 4 |
| 14. | Cuddapah | Nil |
| 15. | Anantapur | Nil |
| 16. | Kurnool | Nil |
| 17. | Nellore | Nil |
| 18. | Visakhapatnam | Nil |
| 19. | Guntur | Nil |
| 20. | West Godavari | Nil |
| 21. | East Godavri | Nil |

(c) Does not arise.

(d) Does not arise.

Sri D. Venkatesham :—When did the Government pass order ? Why was there slackness in selecting teachers, because specially in Chittoor there was only one selection grade teacher ? May I also know the reason under what circumstances the selection was conducted ?

Sri P. V. Narasimha Rao :—Orders have been given from time to time. The first order was issued in 1966; then in 1967 and then in 1968. The latest is that total number of selection grade posts should be limited to 25% of the total number of posts including the number of teachers promoted to selection grade in the previous years. This is more or less a phased programme which has to be completed on 1-4-1970. So, the orders are given from time to time.

### E. O. TO PEDDACHERUKURU VILLAGE TEMPLES

499

* 164 (2072) Q.–Sri A. Madhava Rao :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether it is a fact that Executive Officer was appointed in 1963 for Ramamandiram and Chandramowleswaraswamy temple of Pedacherukur Village, Nellore Taluq, replacing the then Managing Trustees ;

(b) whether it is also a fact that even after the appointment of Executive Officer, the same Managing Trustee is still (i) collecting makthas from temple lands, (ii) has not paid till today land revenue dues to the Government for all these years, (iii) has not effected payment of salaries to the Archakas with the result that Nitya Naivedya Deeparadhana is not being done regulary, (iv) that he has not handed over the temple records, accounts, articles and also lands and he is misappropriating the income of the temple, although he was removed ;

(c) whether any representation was submitted to the hon. Minister in December, 1968, by Archakas and trustees narrating various irregularities ; and

(d) if so, the action taken by the Government thereon ?

The Minister for Endowments (Sri R. Ramalinga Raju) :—
(a) Yes, Sir.

(b) Yes Sir. Though the Ex. Trustee in office did not pay salaries to the Archakas, the Archakas are performing Nitya Naivedya Deeparadhana regularly in the temple.

(c) No Sir.

(d) Does not arise.

ఎ. ఔనండి. బి. అవునండి. అర్చకులకు మాజీట్రస్టీ తనహయాములలో జీతనాలు చెల్లించనప్పటికి అర్చకులు నిత్యనైవేద్య దీపారాధనలు నిర్వహిస్తున్నారు.

సి. లేదండి. డి. ఉద్భవించదు.

(శ్రీ) ఎ. మాధవరావు :—యీ దేవాలయానికి 20 ఎకరాల మాగాణి వుంది. 15 సంవత్సరాలనుంచి ఆ ట్రస్టీ తింటూండగా మక్తాలు కూడ సరిగా వసూలు కావడంలేదు. శిస్తుకూడ సరిగా కట్టడంలేదు. కొత్త ట్రస్టీని అపాయింటు చేయడంలో స్టే యిచ్చి మళ్ళి రెండుసంవత్సరాలు ఆయనను కంటిన్యూ చేసేట్లున్నారు. అప్పుడయినా వసూలు అవుతున్నాయా ?

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—స్టేస్ అన్నీ వెకేట్ చేశారు. తగిన చర్యలుతీసుకుని డిప్యూటి కమిషనరుదగ్గర సర్టిఫికేటుకోసముంది. తగినచర్యలు తీసుకోబడుతున్నాయి.

(శ్రీ) ఎ. మాధవరావు :—భూములు ఇప్పటికయినా స్వాధీనంచేసుకున్నారా? లేకపోతే ఎప్పటికి జరుగుతుంది.

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—స్వాధీనం చేసుకొనడానికి ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేశారు.

(శ్రీ) ఎ. మాధవరావు :—ఇప్పటికి రెండు సంవత్సరాలనుంచి ఆ భూమిని స్వాధీనం చేసుకోలేదు. నాకు తెలుసు.

(శ్రీ) ఆర్. రామలింగరాజు :—స్వాధీనం చేసుకొనడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారు.

NOTICE BY ASSISTANT COMMISSIONER, TWIN CITIES

* 44 (6940) Q.—Sri Badrivishal Pitti (Maharajgunj) :—Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the Assistant Commissioner of Endowments Department of the twin cities has issued a circular No· A/145/ACH/68 dated 21-3-1968, directing that lectures of Sri P. Narayana Chetty be arranged and he should be paid at the rate of Rs. 51 per lecture;

(b) whether same Assistant Commissioner issued orders in the same manner previously ; and

(c) if so, the rules according to which this circular has been issued by the said Officer ?

Sri R. Ramalinga Raju :—(a) The circular referred to was issued by the Assistant Commissioner Endowments Department, Hyderabad District (Rural), and not by the Assistant Commissioner, Endowments Department (Twin Cities). The number of the circular was A1/45/ACR/68 and not 4/145/68.

(b) No, Sir,

The above circular was issued in persuance of the instructions issued by the former Commissioner, Endowments Department to all Excutive Authorities of religious institutions of Telangana region with an annual income of more than Rs. 3000 to utilise the services of Sri P. Narayana Chetty, at their discretion, and arrange lectures in Bhagavadgita in the religious institutions concerned. These instructions are in accordance with the provisions of section 67(1)(i) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institution and Endowments Act, 1966.

(ఎ) అసిస్టెంటు కమీషనరు ఎండోమెంట్సు జంటనగరాల చేత కాదు. ఆ నంబరు 145 కాదు 45 మాత్రమే.

(బి) లేదండి.

(సి) పైన చెప్పిన సర్క్యులరు పూర్వపు కమీషనరుగారు చెప్పిన ప్రకారం తెలంగాణ ప్రాంతాలలో ఉన్న గ్రామాలు పాలక వర్గాలకు జారీచేయ బడినది. దేవాలయముల పాలుసరి ఆదాయము మేరకు వచ్చినది ఆదాయ పాలక వర్గాధికారులకు జారీచేయబడినది. శ్రీ నారాయణశెట్టిగారి సేవను ఉపయోగించుకుని భగవద్గీత ఉపన్యాసాలు తమ ఇష్టానుసారం ఏర్పాటు చేయుకోవ టానికి ఆదేశించారు. యీ ఉత్తరవు దేవాదాయ ధర్మాదాయ చట్టములు 1966 లోని 67 వ సెక్షను 1. 1i అనుగుణంగా ఇవ్వబడింది.

श्री बदरीविशाल पित्ती :—अध्यक्ष महोदय। यह सी के संबन्ध में असिस्टेंट कमीशनर इनडोमेंट ट्विन सिटीज का एक हुँ, यह २७-५-६७ का एक नोटिफिकेशन है। बी के जवाब में मंत्रीजी ने कह दिया "नेहू"। यह गलत है। मैं कहूंगा "सही"। दूसरी चीज यह कि इस तरह का आदेश देने से उन लोगों को कष्ट हो रहा है। उन का आशय भंग होने के बावजूद सरकार आदेश निकालती हैं तो उनको कष्ट पहुंचता है। मैं चाहूंगा कि मंत्री इस सदन में ऐसा आश्वासन दें कि आइंदा ऐसे सर्क्युलर नहीं निकाले जाएंगे ताकि उन लोगों को परेशानी न हो।

శ్రీ ఆర్. రామలింగరాజు:— [illegible] కాని....

श्री बदरीविशाल पित्ती :—यह ठीक बात नहीं कि [illegible] नहीं हुआ है और जितना [illegible] हुआ है उतना ही जवाब दे रहा हूँ.........

श्री पी. वी. जि. नरसिंहाराव :—अर्थम नही होना ही नहीं बल्कि अर्थम होने का भी इमकान है !

श्री बदरीविशाल पित्ती :—इस लिए आप मदद कीजिए।

శ్రీ ఆర్. రామలింగరాజు :— యీ విధంగా ఇచ్చినవన్నీ రద్దుచేస్తూ ఆర్డర్సు ఇచ్చామండి. ఎక్కడా అమలు చేయవద్దని ఇచ్చాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కమిషనరుగా వెళ్ళినవారికి యీ 51 రూపాయలు కమిషనాండి? అసలు యీనర్ట్యర్లను ఇచ్చారా? ఎందుకు ఇచ్చారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :— లోగడ కమిషనరుగారిచ్చారని మనవి చేశానండి. కాని యీ విధంగా ఇచ్చినవి అమలు చేయడానికి వీలులేకని ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సంతోషం. ఎందుకిచ్చారు ఆయనెవరు ఈయనెవరు అసలు బాదరాయణ సంబంధమేమిటి? ఇది పాలసీ ప్రశ్న. యీ 51 రూపాయలిచ్చే పద్ధతి ఎందుకు వచ్చింది? ఆ అసిస్టెంటు కమిషనరుపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఆర్. రామలింగరాజు :—కమిషనరు ఆర్డరు ప్రకారం అసిస్టెంటు కమిషనరు అమలు చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కమిషనరు ఆర్డర్సు ప్రకారం అసిస్టెంటు కమిషనరు ఇచ్చారన్నారు. కమిషనరు నారాయణచెట్టిగారుండగా మేము రాబోతున్నామని ఆయన ఆర్డరు ఇచ్చారు.

శ్రీ ఆర్. రామలింగరాజు :—అప్పుడున్న కమిషనరుగారి ఆర్డర్సుకు అనుగుణంగా అసిస్టెంటు కమిషనరుగారు వారికి ఆ ఉత్తర్వులిచ్చారు. అది ఉచితం కాదని భావించి ప్రభుత్వం యీ రకమయినవన్నీ కూడ అమలు చేయవద్దని ఉత్తర్వులిచ్చారు.

NUMBERING MACHINES

504—

* 232 (5778) Q.—Sarvasri T. Purushothama Rao and D. Satyanarayana (Chovella) :—Will the hon. Minister for Power be pleased to state:

(a) the number of numbering machines obtained for the Government Press during 1961 to be used in the Elections;

(b) the number of them lost and those remaining at present;

(c) the branch-wise number of machines lost;

(d) the value of those which were lost;

(e) whether the said amount has been recovered from any body; and

(f) If not, the resons therefore ?

The Minister for Power (Sri V. Krishnamurthi Naidu) :-Clauses (a) to (f) :-

During 1961 and 1962 altogether 616 numbering Machines were issued to the Foreman, Machine Section. Of these 580 were returned. It was found subsequently that out of the numbering machines returned 22 were not in good condition The total number of machines lost was put at 58, the value of which was estimated at Rs, 3,697-50. Steps have been taken to order recovery for the loss of machines from the Foreman at Rs. 75/- per mensem. An amount of Rs. 1125-/ has been recovered till the end of July, 1969.

శ్రీ టి. పురుషోత్తమరావు :— వాటి వాల్యూ ఎంత ? అవి పాడయి పోయినవి కాబట్టి ఆ లాస్ ఎంత ? వాటికి కారణాలు ఏమిటి ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— అవి కండిషనులో లేవు. అందుచేత యూజ్ చేయడం లేదు. మిగతావి మిస్ అయినవి. పోయినట్లు లెక్క వేసి బాధ్యులయిన వారిదగ్గర లెక్కకట్టి రికవరు చేస్తున్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ప్రశ్నఅడిగితే ఇన్ ఫర్మేషను సరిగా తెలుసుకు రాకుండా వస్తే ఎలాగ ?

మిస్టర్ స్పీకర్ :— కొంత కాలం యూజ్ చేసిన తరువాత చెడిపోవచ్చు.

శ్రీ టి. పురుషోత్తమరావు :— దానికి కారణాలు వారు రిపోర్టు [illegible] చెపుతున్నారు.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :— నెగ్లిజన్సువలన చెడిపోలేదు. యూజ్ చేసినందువలన చెడిపోయాయంటున్నారు.

శ్రీ కె. గోవిందరావు :— కొన్నప్పుడు ప్రాపరు కండిషనులో వుండి ఇక్కడకు వచ్చిన తరువాత పాడయిపోయినాయా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— కొన్నవి ఉన్నవి మొత్తం 616. అంతకుముందు పాతవి కొన్నిఉన్నాయి. 616 లో చెడిపోయినవి 22 ఉంటాయి. పాతవే చెడిపోయిఉంటాయి. పోయినవి మాత్రం రికవరి చేస్తున్నారు. కొంత రికవరి అయింది.

శ్రీ కె. గోవిందరావు :— పాతవి ఎన్ని కొత్తవి ఎన్ని చెప్పగలరా ?

మిస్టర్ స్పీకర్ :— ఫుల్ ఇన్ఫర్మేషను ఉంటే చెప్పండి.

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— నాదగ్గర ఆ ఇన్ఫర్మేషను లేదండి.

శ్రీ సి. వి. కె. రావు :— అన్నీ ఒకేసారి పాడయిపోయినాయా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— [illegible] 616. 1961 ముందు 25 వున్నాయి. మిగతావి [illegible] కొత్తవి [illegible] ఆ కొత్తవి పాతవి

కలిసి వుపయోగించారు. అందులో ఫోర్‌మన్ మోసం చేసినందువలన మిస్ అయినాయి. వాటిమీద రికవరు చేస్తున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఇది ఎవరివల్ల పోయింది. అతని మీద ఏమి చర్య తీసుకొన్నారు ?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—58 పోయిన వాటికి Formen దగ్గర recover చేస్తున్నాము. 53 Foremen వల్లనే పోయింది. He is responsible, and the money is being recovered from that man.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అతనిమీద ఏమి action తీసుకొన్నారు. అది recover చేయడానికి, అతనిని suspension చేసినారా లేక dismiss చేసినారా అనే విషయం కాదు.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—Departmental action తీసుకున్నారు. Recover చేయడానికే మిగతా ఏమి action తీసుకొన్నది. ఆ విషయము దగ్గర లేదండి. వారు అడిగిన ప్రశ్నకు ఏమంటే, వారు ఎన్ని ఒప్పుకొంటారు, వాటిలో ఎన్ని ఉన్నాయి, వాటిపైన ఏమి action తీసుకొన్నారు అంటె, recover చేసినంతవరకు నాదగ్గర information ఉన్నదండి.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అతనిమీద ఏమి action తీసుకొన్నారని.

మిస్టర్ స్పీకర్ :—Foreman, అతనిమీద action తీసుకొనినది వాని information లేదంటున్నారు. Now please try to collect full imformation and furnish to the House.

Sri V. Krishnamurti Nayudu .—I am giving imformation about the amount recovered.

మిస్టర్ స్పీకర్ :—కొత్తవి ఎన్ని, పాతవి ఎన్ని అదంతా full information ఇవ్వండి.

### Social Welfare Hostels

505—

* 813 (3009) Q.—Sri K. Munuswamy :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) the number of Social Welfare Hostels at Sathyavedu taluk Chittoor district and at Sullurpet taluk, Nellore district ;

(b) whether the Government will give recognition to new hospels in the said taluks as there are less in number comparing to other places ;

(c) if so, conditions for the same ; and

(d) if not, the reasons therefor ?

The Minister for Social Welfare (Sri D. Perumallu) ;—(a) (1 Satyavedu Taluk of Chittoor District :

2 Government Hostels.

1 Subsidised Hostel.

(ii) Sullurpeta Taluk of Nellore District.

1. Government Hostels.
2. Subsidised Hostels.

(b) There is ban for recognition of hostels with boarding grants. However Residential Scholarships hostels can be recognised if applications are filed.

(c) Important conditions are,

i. The hostel should have at least ten boarders.

ii. The Secretary should be a man of means and capable of running it.

iii. There should be Educational facilities at the place of the hostel.

(d) Does not arise.

శ్రీ కె. మునుస్వామి :—అధ్యక్షా, సత్యవేడు తాలూకాలో, సూళ్లూరుపేట తాలూకాలో hostels తక్కువ అనేది మంత్రిగారు ఒప్పుకొన్నారు. ఇప్పుడు నాగలాపురం తాలూకాలో చాలా కాలంగా అక్కడవున్న ప్రజలు building ఇచ్చారు. తరువాత కాస్త డబ్బు కూడా contribute చేయడానికి సిద్ధంగా ఉన్నారు. Application పెడితే, ban ఉంది, recognition ఇవ్వం అని అంటున్నారు. సత్యవేడు, సూళ్లూరుపేట తాలూకాలు చాలా backward areas. కనుక ఆ rule relax చేసి వాటికి recognition ఇచ్చే ఆలోచన చేస్తారా.

శ్రీ డి. పెరుమాళ్లు :—ప్రస్తుతం ప్రభుత్వానికి ధనాభావంవల్ల కొత్త hostels open చేయడానికి అవకాశం లేకుండా ఉన్నది. అయినప్పటికీ, residential scholarship తో hostels అవసరమైనచోట open చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీ జి. శివయ్య :—సత్యవేడు తాలూకా ప్రాంతం వారు మద్రాసు నుంచి, ఇక్కడ తెలంగాణా, ఆంధ్ర రెండూ కలిసినచోటు అని మిమ్ములను చూచి ఆశపడి 1-4-60 వ తారీఖున ఆంధ్రప్రదేశ్ లో వచ్చి చేరినారు. చేరినప్పుడు, నోటిమాటలతో చాలా సౌకర్యాలు చేయిస్తాము అని యిక్కడి ప్రభుత్వము, ప్రభుత్వ నాయకులు చెప్పడంవల్ల ఆశపడివచ్చి మీలో చేరినారు. చాలా వెనుకబడిన ప్రాంతము, వాళ్ళు ఏమీ చేయలేమో, మనవాళ్ళతో చేరితే అభివృద్ధి చెందుతామేమో, బాగుపడతామేమో అని వచ్చాము. ఈ Social Welfare Department వాళ్ళు కనీసం ఈ hostels అయినా ఎక్కువగా పెట్టాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఆ వెనుకబడిన ప్రాంతాలను ప్రత్యేకమైన శ్రద్ధ చూపించబడుతూ వున్నది. ఇదివరకు 10 లక్షల రూపాయలు special గా Electricity కోసం ఇచ్చినాము. చాలా శ్రద్ధతో చూస్తున్నాము. వారు కలిసినందుకు చాలా బాగా ఉన్నారు. సంతోషంగా ఉన్నారు.

శ్రీ జి. శివయ్య :—10 లక్షలు token grant గా ఇచ్చారు. అది పోయింది. ఇప్పుడు ఏమైనా సహాయం చేస్తారా అంటే, ఎక్కడో ఇచ్చినామని చెప్పితే ఎట్లా ?

BAPATLA TRACTOR WORKSHOP

507—

* 772 (6797) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Marketing be pleased to state :

(a) whether there is any practice of verification of stocks every year in the Stores of Tractor Workshop at Bapatla, Guntur district ;

(b) if so, was the verification made in May, 1954 ;

(c) is so, what is the estimated cost of the deficit stock arrived by the Director of Agriculture finally in April, 1966 ; and

(d) whether it has been realised ?

The Minister for Marketing (Sri Ramachandra Rao Kalyani) :-

(a) Yes, Sir.

(b) The physical verification of stocks was started in 1954 but could not be completed before transfer of the then Stores superintendent to Madras State.

(c) In the audit, the deficit was noticed as Rs. 38,805.28.

(d) Responsibility was fixed on the then stores Superintendent only for Rs. 2,905-03 and the Director of Agriculture, Madras was requested to recover the amount.

శ్రీ ఆర్. మహానంద :— ఆ verification ఇప్పుడు ప్రతి సంవత్సరము conduct చేస్తున్నారా అండి. ఇప్పుడు ఏదో conduct చేయలేదన్నారు. ఇప్పుడైనా ప్రతిసంవత్సరం verification conduct చేస్తున్నారా ? Conduct చేస్తే, ఏవైనా ఇలాంటి defaults బయటపడినాయా ? ఇవి conduct చేసింది complete అయిందా ?

శ్రీ రామచంద్రరావు కల్యాణి:— ఈ నెల మేము complete చేస్తున్నాం.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

510—A :

* 1724-D. Sri A. Madhava Rao :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government is awere that in D.K.W. Government Women's College at Nellore for P. U. C. and other College course there is heavy rush for admission which cannot be met unless some more sections are opened and so, whether the Govt. will increase the section for this year.

(b) whether the Government intend to open Home Science Course in D. K. W. (Govt. Womens) College, Nellore in view of the spacious buildings available ; and

(c) if so, will it be done in this year?

(a) The Minister for Education (Sri P. V. Narasimha Rao) :— Orders were issued by the Director of Public Instruction on 8-8-69

that an additional section in P. U. C. Science is necessary. Affiliation has been granted by the Sri Venkateshwara University. The Principal was also permitted to extend the time limit for the receipt of applications to P. U. C, from 31st July 1969 to 15th August 1969 since the S. S. L. C. results were reported to have been published late. As regards increase of sections to the other courses in the college, there are no proposals, from the Principal of the D. K. W. College for Women, Nellore.

(b) No, Sir;

(c) Does not arise.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు రాష్ట్రంలో నుండేటువంటి colleges అన్నిటిలోకి కూడా అది పెద్ద building. అటువంటప్పుడు ఈ Home Science పెడితే ఏమి ఇబ్బంది? రెండవది ఇప్పుడు sections పెట్టాలి. మిగతా వాటికి courses కు staff మీరు ఇవ్వడంలేదు. కాబట్టి వారు పెట్టలేదు. తమరు ఆ building గనుక చూచినట్లయితే, బహుశా ఆంధ్రప్రదేశ్ లో ఏ building కూడా అంత వుండదు. అది దుర్వినియోగము అవుతున్నది. దానిని సద్వినియోగము చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. వి. నరసింహారావు :—Building దుర్వినియోగము ఏమవుతున్నదండి?

శ్రీ ఎ. మాధవరావు :—లేకపోతే ఇప్పుడు వుంటేది మూడు sections అండి. Building పెద్దది. Home Science అనేది పెట్టడంలో ఇబ్బంది ఏమున్నది?

శ్రీ పి. వి. నరసింహారావు :—సంపూర్ణంగా వినియోగము కావటం లేదనండి. ఇప్పుడు courses start చేయడానికి accommodation అక్కడ ఉన్నది, బాగానే వున్నది. కాని, మరి financial position, వాటికి కావలసిన డబ్బు అదంతా చూడాలి కదా! ఈ సంవత్సరం అయితే అది సాధ్యపడదు. We will see later on, Sir. Science Section ఒకటి అదనంగా open చేశారు. మరి ఇంకా అక్కడ అవసరం ఉన్నదని proposal [illegible].

శ్రీ ఎ. మాధవరావు :—Financial position అంటున్నారు. Public donations మీద Home Science open చేసేటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా?

Sri P. V. Narasimharao :—If there is a proposal I shall certainly consider, Sir. I shall be very happy to consider.

**SELECTION GRADE POSTS**

S. No. 510-B

S. N. Q. No. 1722-J :—Sri A. Madhava Rao :—Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether it is a fact that Government have constituted Selection Grade in every category at the rate of one post out of seven; if so, whether the Rules have been finalised (a copy of the Rules may be placed on the Table of the House);

(b) whether the Government are aware that by application of this yard-stick, most of the categories have not been covered due to the fact that the total number of posts in those categories are less than seven by just one or two;

(c) whether the Government consider to create one Selection Grade for such categories where the number of posts are 4 and more but less than 7; since the Government have in principle agreed to give Selection Grade to such of the employees who have reached maximum in such of the categories where the number of posts are less than seven; and if not, the reasons therefor; and

(d) what is the purpose of creating Selection Grade?

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy):—(a) Yes, Sir. The Government have constituted selection grades for the XX Classifications of the revised scales order in G. O. Ms. No. 173 Finance (PC) dated 13-6-1969. Necessary detailed rules are in the process of finalisation.

(b) It has been decided that where the total number of posts is less than 7, one person out of those who have reached the maximum of the grade will be appointed to the selection grade on grounds of merit and ability.

(c) Normally no selection grade post is admissible where the total number of posts is less than 7. However, in order to mitigate the hardship atleast in respect of those who have reached the maximum, one selection grade post would be allowed. It is therefore, not considered desirable to allow selection grades for fractions of 7.

(d) The purpose of selection grade is to afford incentives to really good workers.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు 20 posts గనుక వున్నట్లయితే. రెండే వస్తాయి selection grade posts. 21 posts వున్నట్లయితే 3 వస్తాయి. అటువంటి సందర్భంలో whether the Government consider creating selection grade posts where the number is more than half of 7 to provide incentive and to promote efficiency. At least the Government will get this examined and give favourable orders.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి :—We have gone thoroughly into the matter. ఇటో Rules frame చేస్తున్నాము. ఏదైనా hardship ఉంటే, మళ్ళీ examine చేయించమంటే చేయిస్తాము. కాని ఇప్పుడు 7 కంటే తక్కువ ఉన్నవాళ్ళకు యిప్పటికి ఒకే దానిమీద maximum reach అయిన వాళ్ళలో ఒకరికి ఇవ్వాలి on merit అన్నారు. దానిని examine చేయడం ఏమీలేదండి. It has been already thoroughly examined.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఇప్పుడు stagnation ఎక్కువగా వున్నది. కనీసం stagnation avoid చేయడానికైనా 7 అనేది ఒక yard stick కాకుండా, 50 percent కంటే పైన వుంటే, అనగా 4 వున్నప్పుడు. ఒక post ఇచ్చేదానికి వీలు అవుతుందా ? ఆదైనా sympathetic గా Government consider చేస్తుందా ?

Sri K. Vijayabhaskara Reddy: —It is not possible to consider this aspect. We have fixed certain percentage in every category. ఈ పోస్టులకు కూడా పెర్సెంటేజ్ వారికి ఎట్లాఉంటే-మాక్సిమమ్ రీచ్ అయిన వారిలో అన్ మెంట్ ఎవరికైనా ఒకరికి ఇవ్వండి అని చెప్పాము —We will try to solve all this problems Sir.

శ్రీ కె. ప్రభాకర రావు (నాంపల్లి) :—Health Department లో selection grade Health Inspectors అని ఒక కేటగిరి ఉంది. అది ఒక కేటగిరి. Selection grade posts create చేసినందర్భములో అది all ready selection grade కనుక ఇంకా లో ఇవ్వటానికి వీలులేదని గవర్నమెంటు వారు మెమో ఇచ్చారు. అది సరిఅయినది కాదు. Selection grade అన్నది ఒక కేటగిరి. ఆ కేటగిరిలో కూడ selection grade ఇవ్వాలి. దానిని గురించి Finance Department వారు పునరాలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి: —ఏదైనా వారికి ఇన్ సెంటివ్ కావాలి. Particular scale reach అయినతర్వాత చాలా కాలము అదే స్కేలులో ఉంటే ఇన్ సెంటివ్ వుండదు అనే ఉద్దేశ్యముతో చేశాము. కొన్ని departments లో ఇంతకుముందే selction grade ఉన్నవి. కొన్నిటిలో లేకపోయినందువల్ల చే ఇపుడు చేశాము. Selection grade కు మళ్ళీ selection grade అంటే అది proper గా ఉండదు.

Sri K. Prabhaker Rao:—The Minister has not properly understood my question. Collector, Bill-Collector—లాగా వాటికి ఆ confusion వచ్చింది. మళ్ళీ selection grade ఇవ్వటము వదులని-confusion ఉంటే —Selection grade Health Inspector అనే పేరు మార్చి ఇంకో పేరు పెట్టండి.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—ఇంతకుముందు కొన్ని కేటగిరీస్ లో selection grade ఉన్నవి. కొన్నిటిలో లేవు. వందపైన ఉన్న స్కేలులన్నీ 20 కేటగిరిస్ క్రింద తెచ్చాము. ఒక కేటగిరిలో particular scale reach అయిన తర్వాత ఇన్ సెంటివ్ లేకపోతే చాలాకాలము స్టాగ్ నెట్ అవుతుంది అనే ఉద్దేశ్యంతో, వారికి ఇన్ సెంటివ్ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇదిచేయటం జరిగింది. ఆవిధంగా ఇక్కడ ఇదివరకే selection grade తీసుకుంటారు. సెలక్షన్ గ్రేడ్ లో మళ్ళీ సెలక్షన్ గ్రేడ్ అన్నది మేము ఆలోచించటం లేదు. I will look into that. Our policy is clear. I hope this has already been examined. If not I will get it examined. The existing selection grades are carried in to new selection grade and the rules which are under finalisation will take place. మేము కేటగిరీ కింద తీసుకొని దీనిని మర్జ్ చేశాము.

శ్రీ సి. వి. కె. రావు:—ఇపుడు [illegible] selection grade ఇవ్వటానికి [illegible] Maximum of the revised scales [illegible]

చేత less than seven ఉన్నప్పుడు—more than half ఉన్నప్పుడు ఒకటిక్రింద లెక్క పెడతాము కదా, less than seven, more than half అంటే—4, 4 కు పైన ఒక selection grade చేయటం మంచిది. సావకాశంగా మళ్ళీ ఆలోచించండి. మీ staff కే అన్యాయం చేయకండి.

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—అన్యాయంచేయాలనే ఉద్దేశ్యం ఉంటే 15 per cent selection grade ఎందుకు ఇస్తామండి? వారికి న్యాయం చేయాలనే చేశాము ఎంతవరకు పోగలిగితే అంతవరకు ప్రభుత్వం పోతుంది. 7 కంటె తక్కువ ఉన్నవారికి కూడ maximum reach అయినవారికి ఇవ్వమన్నాము, అంతకుమించి ప్రస్తుత పరిస్థితులలో ఆలోచించే విషయంలేదు.

శ్రీ ఆర్. మహానంద :—In principle Government ఒప్పుకొన్నది ఇలాంటివి ఇన్‌సెంటివ్స్ క్రియేట్ చేస్తే కాని బాగావని జరగదు అనేది ఒప్పుకొన్నారు. అయితే 7 కులోపలఉండి, సగానికి ఎక్కువ ఉన్నటువంటి దానిలోనే కాస్త వెనక్కుపోతున్నారు. దీనివల్ల fiancial గా కూడ ఎక్కువ కమిట్‌మెంటు ఉండదు. ఎట్లాగు రెండుమూడు సంవత్సరాలు జరిగితే వారి increments వస్తున్నవి కాబట్టి—యీ పరిస్థితులదృష్ట్యా దానిని ఎక్కువచేయటానికి ప్రయత్నంచేస్తారా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—7 కంటెతక్కువ ఉండే కేటగిరి చాలా అరుదుగా ఉంటుంది. దానికి ఎందుకు ఇంత ఆలోచన చేస్తున్నారు? 7 కంటె తక్కువ ఉన్నవారిలో కూడ ఒకరికి maximum reach అయినవారికి ఇవ్వమని చెప్పాము. It is not a very peculiar problem and the incent'ves are also provided for those who are less than seven.

శ్రీ కె. సుమస్వామి :—హరిజనులకు ఇందులో రిజర్వేషన్ ఇచ్చి selection grade ఇవ్వటంలో ప్రాధాన్యత ఇస్తారా?

Sri K. Vijayabaskara Reddy :–Reservations on these lines are only at the time of the recruitment. That is why it does not apply to that.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆ ఓ. ఓ. కాపీ ఇస్తారేమో అనుకొన్నాను. ఇవ్వలేదు. జీతాలు ఒకసారి ఇచ్చినతర్వాత దానిని మార్చే పద్ధతి మంచిదికాదు. ఎవరికైనా ఉద్యోగంఇస్తే—కాంట్రాక్ట్ వ్రాశారు. అతడి జీతానికి ఇబ్బందిలేకుండా ఎన్నోమార్పులు చేయవచ్చునని వ్రాశారు. కాని గ్రేడ్ మార్పుచేస్తున్నప్పుడు జీతంలో ప్రారంభదశ మారుస్తున్నారు. దీనిలో చాలా మార్చారు. ఎందుకుమార్చారు? వారి జీతానికి నష్టం లేకుండా వచ్చే ప్రమోషన్స్ అన్నీ అతనికి ఇచ్చేటట్లు చేస్తేబాగుంటుంది. అట్లా ఆలోచిస్తారా?

శ్రీ కె. విజయభాస్కర రెడ్డి :—ఇంతకుముందు దీనిలో వందల గ్రేడ్స్ ఉండటం, దీనిమీద చాలా రిప్రజెంటేషన్స్ రావటంవల్ల తక్కువ స్కేల్సులన్నీ కేటగిరీస్ చేసి చెప్పాము. వారుచెప్పిన విషయాలు ఆలోచిస్తాము. అయితే అన్ని విషయాలు ఆలోచించిచేయటం జరిగింది.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### AID TO DAIRY FARMS

495—

* 1659 Q.—Sri Dhanenkula Narasimham :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the Government would render any aid to the private parties intending to establish dairy farms;

(b) if so, whether any such aid has been sanctioned to such private persons during 1968-69; and

(c) if so, to whom ?

A :—

(a) No, Sir.

(b) & (c) Do not arise.

### AMENDMENT TO MUNICIPAL CORPORATION ACT

496—

*829 (2107) Q.— Sri P. O. Satyanarayana Raju :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether there are proposals before the Government to amend Municipal Corporation Act to incorporate the provision of supersession of the Corporation ;

(b) if so, when ?

A :—

(a) Yes, Sir.

(b) This amendment will be taken up along with certain other amendments to the Hyderabad Municipal Corporation Act considered necessary and the matter is being examined.

### *INCOME OF VIJAYANAGARAM MUNICIPALITY*

497—

* 786 (1917-A) Q.— Sri G. Sivaiah :— Will the hon. Minister for Municipal Administration be pleased to state :

whether it is not a fact that the income of the Vijayanagaram Municipality is more than 19 lakhs per annum from the last three years and if so, the reasons for not upgrading it as a *First Grade* Municipality ?

A :—

The annual income of Vizianagaram Municipality for the last three years is as follows :

| | | |
|---|---|---|
| 1965-66 | .. | Rs. 15,77,226. |
| 1966-67 | .. | Rs. 18,41,679. |
| 1967-68 | .. | Rs. 17,80,515. |

The question of upgrading Vizianagaram Municipality which is already a First grade Municipality as a Special Grade Municipality is under consideration of Government.

## SALES TAX ON READY MADE GARMENTS

498—

*413 (1750) Q.— Sri T. G. L. Thimmaiah :— Will the hon. Minister for Finance be pleased to state :

(a) whether there is sales tax on ready made garments for all varieties of Handspun and Hand-woven, wollen, silk and cotton cloths sold by certified centres of All India Khadi and Village Industries Commission, according to A. P. G. S. T, Act, 1957 ;

(b) if so, what is the amount secured during the financial years from April, 1965 to March, 1968 ;

(c) whether the Government is aware that there is no such sales tax on such ready made Khadi garments in other States like Madras, Mysore and Maharastra; and

(b) as the revenue derived from this is very small will the Government consider exemption of sales tax on Khadi garments ?

A :—

(a) Ready made garments of all varieties whether of handspun, or handwoven woollen, silk and cotton cloth and sold by certified centres of All India Khadi and village Industries Commission or by others are liable to tax under the A. P. G. S. T. Act at each point of sale at the rate of 3 paise in the rupee; (2 paise upto 31-8-1966) ;

| | | |
|---|---|---|
| (b) 1965-66 | .. | Rs. 5641.46 |
| 1966-67 | .. | Rs. 6204.04 |
| 1967-68 | .. | Rs. 14778.36 |

(c) Ready made garments made from khadi are exempt from sales tax in the States of Maharastra, Madras and Mysore subject to certain conditions.

(d) The Sub-Committee of the Sales Tax Advisory Committee has recommended that the sales of ready made garments effected by dealers dealing exclusively in khadi may be exempted from sales Tax. The recommendation of the Sub-Committee has been proposed to be placed before the Sales Tax Advisory Committee at its next meeting and after obtaining the recommendation of the Advisory Committee, a decision will be taken by the Government.

## VARADARAJASWAMI TEMPLE, KURMOI

561—

*200 Q.— Sri T. C. Rajan :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether the Government is aware that the Old Varadarajaswami temble, at Kurmoi village, Palmaner taluk, Chittoor district is now in a bad condition without pujas ;

(b) whether the Common Good Fund Committee of the Hindu Religious and Charitable Endowments Department gave some financial aid for the renovation of the above temple ;

(c) if so, when ; and

(d) the property owned by the same temple ?

A :-

(a) It is not a fact that the temple is in a bad condition without puja. The temple was repaired in 1958 and a new idol was also installed in the place of the old one the right hand of which was broken and since then regular puja is going on in the temple

(b) No, Sir (c) Does not arise.

(d) The temple owns Ac. 0 17 cents of wet land and Ac 1 65 cents of dryland.

### T. B. HOSPITAL AT UDAYAGIRI HILL

502

* 854 (2280) Q.—Sri Dhanenkula Narasimham : Will the hon. Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that Udayagiri Hill area in Nellore district is suitable for the establishment of a T. B. Hospital,

(b) if so, whether any proposal is under consideration of the Government to establish a T. B. Hospital there; and

(c) if not, whether it will be considered?

A: –

(a) Yes, Sir.

(b) No, Sir.

(c) Opening of a T. B. Hospital at Udayagiri does not merit consideration.

### POWER SHORTAGE

50 –

* 532 Q.—Sri Agarala Easwara Reddy.—Will the hon. Minister for Power be pleased to state:

(a) whether it is a fact that the Andhra Pradesh State will be short of power in the summer of 1970; and

(b) if so, what are the steps that the A P.S E. Board is taking to overcome the impending power shortage?

A:—

The matter relates to the Andhra Pradesh State Electricity Board.

(a) Yes, Sir.

(b) Although the Andhra Pradesh State Electricity Board has taken up Ramagundam, B. Station, Kothagudem, III stage and Lower Sileru for execution, they are likely to be commissioned only by September 1970, July 1972 and March 1974 respectively. The Board has therefore reached an agreement with the Mysore State Electricity Board for supply of Sharavathy power at Hampi to the extent of 50 M. W. from December 1969 onwards. The Madras State Electricity Board has also agreed to supply 50 to 100 M. W. of power to this State. The State Government are also under correspondence with the Centre for getting a share in the supply of power from the Central Projects at Neyveli and Kalpakkam in Tamil Nadu to meet the power needs of this State.

### PROSECUTIONS UNDER UNTOUCHABILITY ACT

506—

* 1448 Q.—Sarvasri Dhanenkula Narasimham, and P. Ganeiah :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) the number of prosecutions launched during 1967-68 under the Eradication of Untouchability Act; and

(b) the number of cases proved among them?

A:—

(a) One

(b) The case is under trial

### CERAMIC VESSELS

508—

* 474 (2169) Q.—Sri Dhanekula Narasimham :—Will the hon. Minister for Small Scale Industries be pleased to state:

(a) whether there is any scope for the manufacture of Ceramic vessels in Dwaraka Tirumala in West Godavari district; and

(b) if so, whether any persons volunteered to establish the said industries?

A:—

(a) Yes, Sir.

(b) No, Sir.

### CHINTAL CHEROO TANK

509—

* 404 (1688) Q.—Sri P. Pitchiah :—Will the hon. Minister to Minor Irrigation be pleased to state:

(a) whether it is a fact that the supply of water to Chinta-Cheroo tank which supplies water for cultivation of 250 acres in Pall vancha village, Kothagudem, Khammam district was stopped;

(b) if so, the reasons for the same and the steps being taken by the Government for supplying water to the said tank, and

(c) whether the Government will consider to supply water to the above tank from the canal which supplies water from Kinnerasani project to the Power House from the place from where water is being supplied to the fertilizer factory?

A:—

(a) A small feeder channel feeding Chintal Cheroo was intercepted and blocked by the new railway line only to the extent of 60 acres of the catchment area of the channel. This will affect the supplies to the tank only to a small extent.

(b) It is proposed to cut the dividing ridge between the tank and the channel and lead the channel across the ridge into a stream leading to the tank.

(c) Kinnerasani project was constructed exclusively for the use of the Kothagudem Thermal scheme and it is not possible to divert any supplies for irrigation purposes.

### CHIRALA-KOTHAPATNAM PORTS

510—

* 500 (2435) Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Fisheries and ports be pleased to state:

(a) whether Chirala and Kothapatnam Ports in Guntur district have been included in the programme for the development of Minor Ports; and

(b) if so, the amount proposed to be spent on these ports in the Fourth Plan period; and

(c) the work done so far in this regard?

A:—

(a) No, Sir,

(b) and (c) Do not arise.

## POINT OF INFORMATION

### re: THE ANDHRA PRADESH ESSENTIAL SERVICES MAINTENANCE ORDINANCE, 1969 (ORDINANCE NO. 4 OF 1969)

Mr. Speaker:—The above ordinance was promulgated by the Governor of Andhra Pradesh under the powers vested in him viz., clause (1) of Article 213 of the constitution of India on 1-6-69 as in his opinion circumstances existed on the day for doing so. The ordinance which under the Constitution has the same force and effect as an Act of the Legislature of the State, shall cease to operate either on the expiration of six weeks from the reassembly of the State Legislature or by a resolution of the House disapproving the said Ordinance by the Legislature within the period of six weeks, with reference to the particular case. Since the Government have not so far come forward with the Government Bill seeking to replace the Ordinance which expires on 26-9-69 though the Assembly is sitting from 14th of last month, it has to be presumed that Government are not interested in getting the Ordinance replaced. However, since there is still time till 26th of this month, the Government may come forward with a Bill if they choose to do so. As such, the Member's right to move a resolution to disapprove the Ordinance cannot be curtailed.

Hence, if the Member Sri Vavilala Gopolakrishnayya who has given notice of the resolution, wants to pursue the same, he can do so. So far as the allotment of time is concerned, if Sri Vavilala Gopalakrishnayya wants to purse the case, I have no objection. But the only question is, because Government are not interested, it may be infructuous.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ రిజల్యూషన్ మూవ్ చేస్తున్నాను.

Mr. Speaker:—Your question to move the resolution is not disposed. It is agreed to.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— అది వారం లోపల రిజల్యూషన్ రావాలి.

Mr. Speaker:—I will fix the time and all that in consultation with the leader of the House and also the leaders of opposition.

(Pause)

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker :—The adjournment motions given notice of by Sarvasri T. Purushotham Rao, Badri Vishal Pitti, K. Achutha Reddy M. M. Hashim and T. Anjaiah regarding the incident that took place on 29th August 1969 in Patherghatti will be taken on 11-6-1969 because Sri T. Purushotham Rao who has gone to Warangal has phoned to me that his mother has passed away yesterday or so and he requested that it will be taken up day after tomorrow. If all of you agree I will take it up day after tomorrow. I will ask the Minister for Information to make a statement. Some of you raised an objection saying that it is not proper for the Government to make use of the Public Relations and Information Department for their party ends. The Minister was not present yesterday. We will see what he has got to say.

****

Mr. Speaker : - It may be an important subject. But all the same, let us first hear the Minister. Yesterday he raised this issue.

Sri P. Govardhana Reddy (Munugode) :—I want one clarification before the Minister gives his reply. I want to get....

Mr. Speaker :—You want me to allow a discussion on this matter. Then in that case, if I allow one Member, number of other members get up and I have to allow everybody.

Sri P. Govardhana Reddy :—I want to know what has happened ? Later on the Minister can given his reply.

Mr. Speaker :—Today Mr. Badri Vishal Pitti has read out something else. Everything is there in the Press –'In 'The Hindu'.

Sri P. Govardhana Reddy :—I will report to you Sir within one minute.

Mr. Speaker : –No. I am sorry.

శ్రీ కె. అచ్చన్న (కోరంపేట) :—వారు ఏమి సమస్య తెచ్చారో మాకు అర్థం కాలేదు. వారు రిప్లయి ఇచ్చే ముందు మేము హాలో కావడానికి.......

మిస్టర్ స్పీకర్ :—నిన్న వారు ఆ విషయం రెయిజ్ చేసినప్పుడు మీరు హౌస్‌లో లేరు అందుకని తెలియదేమో.

**** Expunged as ordered by the Chair.

Mr. Speaker :—Sri Badri Vishal Pittimay please pass it on.

(Sri Badri Vishal Pitti passed the news-paper 'The Hindu' to Sri G. Latchanna).

***

Mr. Speaker :—You may say that he does not deserve to be here in this place. Everybody is here by virtue of his own merit.

Sri P Narasinga Rao :—In what way his remarks are relevent ? It is irrelevent because on the issue of Mr. Thimma Reddy Mr. Vamana Rao was appointed as the Director of Information and he is abusing his powers.

శ్రీ టి. పురుషోత్తమరావు :—బద్రివిశాల్ పిట్టీగారు తమ అనుమతితో ఆల్ ఇండియా ప్రెస్ కౌన్సిల్ యొక్క రిజల్యూషన్ చదివారు. దానియొక్క రిలవెన్స్ మంత్రిగారు మాట్లాడినదానికి ఏవిధంగా యున్నది ?

శ్రీ ఎమ్. మాణిక్రరావు (కాండూరు) :— మొన్న కమిటి రూమ్‌లో మీటింగ్ జరిగింది. అది పేపరులో వచ్చినది. ముఖ్యంగా నేను అడిగే క్లారిఫికేషన్ ఏమంటే— అసెంబ్లి ప్రిమిసెస్‌లో ఏ మీటింగు జరిగితే గవర్నమెంటుకు సంబంధించిన స్టాండింగ్ కమిటి వేరే కమిటీలు ఉంటే మీ పర్మిషన్ ద్వారా జరిపించుకోవాలి. అది పద్ధతి. కాని మొన్న ఆ మీటింగ్ జరిగింది. అది మీ పర్మిషన్‌తో జరిగిందా ? మీ పర్మిషన్ లేకుండా కమిటి రూమ్‌లో మీటింగులు జరిపించుకోవలెనా ? నాకు ఆ క్లారిఫికేషన్ కావాలి. వాళ్లు మీ పర్మిషన్ తీసుకొన్నారా ?

శ్రీ టి. పురుషోత్తమరావు :—రెవెన్యూమంత్రిగారు మాట్లాడిన పద్ధతిపైన మీరు ఆలోచించవలసిన అవసరం ఉన్నది.

Mr. Speaker :—My information is (Secretary tells me) that some Congress Legislators from Telangana have asked for permission to hold a meeting in the Committee Room and it was allowed.

Sri M. Manik Rao :—It is not for all Telangana Congress Legislators. That is only for a few people and for a group meeting. So, can we have a group meeting there Sir ? I want clarification whether you have given the permission.

Mr. Speaker :—I do not know why all of you are making so much about this thing. If the House feels that no portion of the Assembly premises or the Assembly building shoul be used for any political party purposes even for the Legislators I am not going to give permission at all hereafter.

శ్రీ జి. లచ్చన్న :— తెలంగాణా కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు అడిగితే అప్పుడు యిస్తాము' అంటే మిగతా వారికి యివ్వము అనేగదా.

***Expunged as ordered by the Chair.

Sri M. Manik Rao :—Have you given permission for this meeting, Sir? Particularly I am asking.

Mr. Speaker : – If you object that no portion of the building should be used for party purposes, I will see that no permission is given.

Sri M. Manika Rao :—They have used it, Sir.

శ్రీ సి.వి. కె. రావు :—ఈ ప్రశ్నించే గౌరవసభ్యులు ఏ పార్టీకి చెందిన వారో ఏ పార్టీకి చెందినవారికి యిస్తే వారు అభ్యంతరం చెబుతున్నారో నాకు అర్థంకావడం లేదు.

Mr. Speaker :—I will get the matter clarified.

శ్రీ కె. అచ్యుతరెడ్డి (కోడంగల్) :—ఎవరు పర్మిషన్ కొరకు అప్లయ్ చేశారు? ఎవరు యిచ్చారు?

Mr. Speaker : All the information will be furnished to you in five minutes. I have asked the Secretary to get the file.

శ్రీ జి. అచ్చన్న :—అధ్యక్షా, లెజిస్లేటర్స్—ఏ పార్టీవారు అయినప్పటికి, వారు ముందుగా పర్మిషన్ అడిగి తీసుకున్నప్పుడు దానికి అబ్జెక్షన్ వుండకూడదేమో నని నా మనవి. నేనిది ఎందుకు మనవిచేశానంటే— 'తెలంగాణా కాంగ్రెసు ఎం.ఎల్.ఏస్ ఎప్పుడు అడిగినా యిస్తూ వుంటాము' అని అంటే, మిగతావారికి యివ్వము అనే అర్థం వస్తుందనే ప్రమాదం గురించి నేను చెప్పాను తప్ప, లెజిస్లేటర్స్—నాన్-లెజిస్లేటర్స్ కాదు—ఏ పార్టీకి చెందినవారయినప్పటికి, సమావేశం జరుపుకొనడానికి పర్మిషన్ అడిగినప్పుడు, సమావేశం జరుపుకొనడానికి అవకాశం వుంటడమే న్యాయమని నా మనవి.

మిస్టర్ స్పీకర్ :—ఉండటం న్యాయమే ...ఇదివరకు యితర పార్టీవారికి కూడా యిచ్చినామని చెబుతున్నారు. I have asked them to get the file. కేవలం వీరికే గాకుండా, మొన్న చీఫ్‌విఫ్‌గారు పర్మిషన్ కొరకు అప్లయ్ చేశారట; వారికి యిచ్చారట—రెండవది, యిదివరకు కూడా యిదేవిధంగా యితరపార్టీలవారికి కూడా యిచ్చామని అంటున్నారు—I have asked him to collect all the full particulars. Only for legislators not for outsiders.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, నేను లెజిస్లేటర్స్‌కుగాని, పార్టీస్‌కుగాని యివ్వవద్దని చెప్పడం లేదు. కాంగ్రెసుపార్టీలోని ఒక గ్రూపు,—ఒక ప్రాంతం లోని ఒక గ్రూపు మీటింగు జరగడంమాత్రం శావ్యం కాదు; ఒక గ్రూపుమీటింగు జరుపుకొనడానికి అసెంబ్లీలో అవకాశం లేదు...

మిస్టర్ స్పీకర్ :—గోవర్ధనరెడ్డిగారూ, మీ గ్రూపులోకూడా, యింకా కొంతమంది ఏదయినా గ్రూపు వుంటే-ముగ్గురు, నలుగురు వుంటే వారు అడిగితే వారికికూడా పర్మిషన్ యిస్తాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, తమరు యింతకు ముందు చెప్పినట్టు అది క్లారిఫై అయినదిగాని, ఆ హక్కు పోవడానికి వీలులేదు. అసెంబ్లీ మెంబర్సు ఏ గదుల్లో వున్నప్పటికి, వారికి మీటింగు జరిపే హక్కు సామాన్యంగా వున్నది. పర్మిషన్ కూడా కాదు, యిన్‌ఫార్మ్ చేస్తే చాలు. మీ పర్మిషన్ కూడా కాదు; జస్ట్ ఇన్‌ఫార్మ్ చేయాలి. అది ఒక్కటేతప్ప—పర్మిషన్... యివన్నీ అంటే మేము చాలా చిక్కుల్లో పడతాం. ఒకవేళ సెక్యూరిటీ, యితర అరేంజ్‌మెంట్స్ కావలసిన అవసరం వుంటే... పర్మిషన్ కాదు, ఎవరయితే ప్రెసైడింగ్‌గా వుంటారో వారికి ఇన్‌ఫార్మ్ చేస్తే చాలునని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. వాసుదేవరావు (మహబూబ్‌నగర్):—అధ్యక్షా, 7—9—69 వ తేదీన హిందూ దినపత్రికలో తెలంగాణా ప్రాంతానికి చెందిన కొందరు శాసనసభ్యుల సమావేశ నిర్ణయాలపై విడుదలచేసిన ప్రకటన, దురదృష్టవశాత్తు, మిస్‌లీడ్ చేసేవిధంగా ప్రచురించబడింది. యదార్థం ఏమిటంటే—ఆరవ తేదీన మేమంతా యిక్కడ సమావేశమైనామండి; సమావేశం ముగిసిన తరువాత, నేనూ గౌరవసభ్యులు పి. నరసారెడ్డిగారూ కమిటీ హాలుకు బయటనే వున్నటువంటి పత్రికా విలేఖరులకు, ఆ సమావేశంయొక్క నిర్ణయాలన్నింటినీకూడా డిక్టేట్ చేసినామండి; అప్పుడు సాయంత్రం సుమారు ఆరు గంటల సమయం అయివుంటుంది. అక్కడ కౌన్సిల్ సమావేశం జరుగుతూవున్నందున, యితర్రా, మొత్తం పత్రికావిలేఖరులు అందరూ లేనికారణంగా ఆ సమావేశ నిర్ణయాలను టైపు చేయించి, నేను నా డ్రైవర్‌కు యిచ్చి, వారికి అందచేయమని చెప్పినానండి. సమాచార శాఖ డైరెక్టొరేట్‌కుగాని, డైరెక్టరుకుగాని యీ నోటుతో ఏవిధమైన సంబంధమూ లేదండి. అదేగాక, యదార్థానికి అధ్యక్షా, సమాచార శాఖ డైరెక్టర్‌గారి పేరు—చిన్న సభలో ప్రస్తావనకు తీసుకురావడం, నాకు చాలా బాధగా అనిపించిందండి. ఆయన చాలా పేరుగన్న అర్హతలు; నీతి నిజాయితీగలిగిన, సమర్థవంతంగా పనిచేస్తున్నటువంటి వున్నత శ్రేణికి చెందిన ఆఫీసర్ ఇక్కడ. అందుకని, వ్యక్తిగతంగా వారిని అట్లా అపాదించడం అంతా భావ్యంగాదు. ఎప్పుడైనాసరే, పార్టీ సమావేశాలకు సంబంధించిన సమాచారాలను ప్రభుత్వ సమాచారశాఖ ద్వారా వినియోగించుకోవాలనేది ప్రభుత్వం యొక్క వుద్దేశం కాదండి. అట్లా యీ కేసులో కూడా జరగలేదని నేను వినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—అధ్యక్షా, వాసుదేవరావుగారు చేసిన స్టేట్‌మెంట్ వాస్తవానికి దూరంగా వున్నది. అసలు నిజమైన విషయమేమిటంటే—యిక్కడ మీటింగు జరిగేటప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటు ఆఫీసియల్స్ యిక్కడికి పిలువబడినారు. వారు యిక్కడ కూర్చున్నారు. పాంప్లెట్ తయారు చేశారు. ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటుకు పోయిన తరువాత, దానిని సైక్లోస్టయిల్ చేయించినారు. దానితరువాత, ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటు వెహికల్స్—ఎప్పుడూ రెగ్యులర్‌గా పోయేటువంటి...వాటి ద్వారా తీసుకుపోయి యిచ్చినారు. తరువాత, అసిస్టెంటు డైరెక్టరు ఒకతను...

మిస్టర్ స్పీకర్:—మీరు కూడా వున్నారా, అప్పుడు?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—నేను ప్రూవ్ చేస్తాను అధ్యక్షా. ఒకవేళ అదే నిజమైతే వాసుదేవరావుగారు రిజైన్ చేయడానికి ప్రిపేర్ కావాలి. హి మస్ట్ రిజైన్. ఎందుకంటే—యూ నో ప్రెస్ ను, ఏ పార్టీకు అయితే డైరెక్ట్ ఇన్ఫర్మేషన్ రావాలో, ఏ హౌస్ అయితే శాసనాలు చేస్తుందో ఆ హౌస్ ను మిస్‌లీడ్ చేయడానికి మంత్రిగారు సాహసిస్తే. అది చాలా విచారకరమైన విషయం. అది చాలా తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ఒకవేళ నేను చెప్పింది నిజమైతే వాసుదేవరావుగారు మాత్రం రాజీనామా చేయాలి. ఇది ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటులో సైక్లోస్టైల్ చేయించారు. ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు తరఫున అది పంపబడింది. ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు అసిస్టెంటు డైరెక్టర్ టెలిఫోన్ చేసి, ప్రతి ప్రెస్‌కు చెప్పినారు. ఇవాళ ప్రెస్ వారిని అడిగి చూడడానికి కూడా మేము సిద్ధంగా వున్నాం. ఇది నిజమో కాదో నిర్ణయించడానికి ఒక సబ్-కమిటిని కాన్‌స్టిట్యూట్ చేసి ఆలోచింపజేయవలసియున్నది.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అధ్యక్షా. గౌరవసభ్యులు గోవర్ధనరెడ్డిగారు చెప్పినంత పెద్ద గొంతుతో నేను చెప్పలేనుగాని, వారు చెప్పినదానిలో ఏ ఒక్కటీ యదార్థం కాదు. ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటువారు యిక్కడికి రావడంగాని, లేక ఇన్ఫర్మేషన్ డైరెక్టర్ ఎవరికో ఫోన్ చేయడంగాని....యిదంతా కొద్దిగా ప్రొవోక్ చేసినట్లుగా వుంటుందని వారు అనుకున్నారేమోగాని.... మొగుణ్ణి కొట్టి మొర పెట్టుకున్నట్లుగా వుంటుందేగాని యిందులో ఏమీ యదార్థం లేదు.

Sri P. Govardhana Reddy :—Are you prepared for an enquiry? I am asking. Why have you not taken action against 'THE HINDU', for misleading the public?

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్) :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ చేశారు. 'హిందూ' వంటి రెస్పాన్సిబుల్ పేపర్‌లో వచ్చిన ఐటమ్ ను గురించి నిన్నటి రోజున యీ హౌస్‌లో రెయిజ్ చేయడం జరిగింది. తమరు కూడా వున్నారు— ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటు గవర్నమెంటు హాండౌట్స్, గవర్నమెంటు ఫంక్షన్స్ ఏమైనావుంటే యివ్వవచ్చునుగాని, పార్టీవి గాని, ఫాక్షన్స్‌విగాని........

Mr. Speaker :—Has it appeared in any other paper ?

Sri P. Narasinga Rao :—I have seen only HINDU. So far as my knowledge goes, it appeared only in HINDU, Sir.

Mr. Speaker :—As against what has appeared in the Press, you made it as the basis for your statement yesterday. I do not know whether you have any other information. Whatever it may be naturally you are also relying upon the information furnished to you by some others. Whether those others were present there actually at the meeting, it is not known. As regards the news item which has appeared in THE HINDU of yesterday, the Minister has made a statement that all that is not correct, and that none of the Information Department people were present at the time and no hand-out was

given to the Director of Information and Public Relations Department. All that he says is not correct. Now should we believe the statement of the Minister or not?

Sri P. Govardhan Reddy :—Why not we constitute an Enquiry Committee for misleading this House? ..

Mr. Speaker :—Sri Goverdhan Reddy, please hear me. Bear with me for a minute. At that rate every day some item or the other appears in the papers and on the strength of that you make a statement and the Minister denies. So enquiry has got to be ordered. Why not I believe the statement of the Minister? I am prepared to believe the statement of every Member of this House. I do not think a Member will go to the extent of making a false statement on this Floor of the House. I have got complete regard for the word of a Member. Why should we deny the statement that he makes on the Floor of the House? If enquiries have got to be ordered at that rate I have got to order an enquiry every day. Now I think in ANDHRA BHOOMI on the first day it appeared that some of you staged a walk out because I refused to give permission for discussion regarding Telangana issue, without a notice of motion being given. Then they said 25 members walked out. Is it a fact? About 14 or 15 members staged a walk out. On the strength of that can I take action against that paper? What I say is sometimes incorrect news item appear. They do not do it intentionally. I am not attributing any motives to the Press also. Sometimes mistakes do creep in. Let us not take serious notice of all these things. Mistakes do creep in. I do not think they are doing it intentionally. All the other papers stated that only 14 or 15 Members staged a walk out. These things are common.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, మీరు చెప్పినదానిలో రెండు విషయాలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకటి. మంత్రిగారిచ్చిన స్టేటుమెంటు నమ్మాలా, లేదా అనేది. అయినప్పుడు గౌరవ సభ్యుడు కూడా ఒక స్టేటుమెంటు యిస్తుంటే-మరి దానిని నమ్మాలా, దీనిని నమ్మాలా అనేది వస్తున్నది.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఏదైనా స్వయంగా చూచివుంటే, దానిని గురించి చెబితే నేను తప్పకుండా నమ్ముతాను. అంతేగాని, గోవర్ధనరెడ్డిగారు స్వయంగా చూచిన విషయాన్ని గురించి చెప్పడం లేదు. వారికి యింకెవరో చెబితే వారు దానిని ఆధారం చేసుకొని చెబుతున్నారు. స్వయంగా నేను చూచాను, నాకు తెలుసును అని చెప్పినప్పుడు నేను నమ్మడానికి సిద్ధంగా వున్నాను. కాని పేపర్లో వచ్చినదానినో, యింకెవరో చెప్పిన దానిని ఆధారం చేసుకొనో చెప్పినది మాత్రం కాదు. ఇప్పుడు గోవర్ధనరెడ్డిగారు అసత్యం చెప్పారని నేను చెప్పడం లేదు. కాని వారికి చెప్పిన వారు ఎంత వరకు సరిగా చెప్పారో.... I am not disbelieving the statement of Sri Goverdhan Reddy.

శ్రీ టి. పురుషోత్తమరావు :—గోవర్ధనరెడ్డిగారు చెప్పిన విషయం మీకు వారు పూర్తిగా చెప్పి. ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి అవకాశమిస్తే, ఆయన వివరాలన్నీ చెబితే తెలుస్తుంది. 80 మంది వాకౌట్ అయ్యారా, 10 మంది వాకౌట్ అయ్యారా అనేది ఎగ్జాక్టు మేటర్‌గా తీసుకోడానికి స్కోప్ వుంటే వస్తుంది,

"This meeting's resolutions were released in a hand-out distributed to the Press late in the evening through the State Information Department." ఇక్కడ క్లియరుగా వున్నప్పుడు ఎంక్వైరీ మేట్‌గా అని అనుకోడానికి అవకాశం లేదు కదా?

Mr. Speaker :—The News item is very clear. But the question is whether it is a correct statement.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—దాని కోసం ఎంక్వయిరీ పెట్టించమని కోరుతున్నాను కదా, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ :—ఇటువంటి దానికి ఎంక్వైరీ అంటే ఇక ప్రతి రోజూ, ప్రతి దాని మీద ఎంక్వయిరీలే అవుతాయి. There won't be any end for this enquiry.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, ఇప్పుడు మీరు అన్న విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వున్నది. కాని, ప్రత్యేకంగా ఇప్పుడు హిందూ కరెస్పాండెంటు అయిన వామనరావుగారి గురించి అప్పుడు తిమ్మారెడ్డి గారికి జరిగిన సంగతి అంతా మీకు తెలుసు, వారి వాదన వల్ల - ఆ తరువాత వారిని డైరెక్టరుగా అపాయింటు చేసిన విషయం తమకు తెలుసు.

Mr. Speaker:—Sri Purushotham Rao, please don't take it in any other spirit. The Minister has stated that it is not his intention even in future to make use of the Information Department for his party purpose. Secondly, he says he has not done it. నేను చేయలేదు, ఇకమీదట చేయదలచుకోలేదని క్లియరుగా చెప్పారువారు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—తమరు కూడా మంత్రుల మాటల మీద న్యాయాన్యాయాలు విచారణ చేయడానికి..........

Mr. Speaker:—I do not make a distinction between the Minister or a Member. I am prepared to believe the Member. ఎవరైనా వారే, స్వయంగా చూచానని చెబితే ఇమ్మీడియేట్‌గా నేను ఎంక్వయిరీకి ఆర్డరు వేస్తాను. Immediately I will order an enquiry if one Member says "I was present when this was given to the Director of Information and Public Relations." I am prepared to accept that statement.

श्री बद्री विशाल पित्ती :—मंत्री महोदय का एक वक्तव्य है और सदस्य का एक वक्तव्य है। अगर मंत्री को डायरी में लिखा नहीं है तो उन को इस सुझाव का स्वागत करना चाहिए।

శ్రీ కె. లచ్చన్న :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు పబ్లిక్ రిలేషన్స్ డిపార్టుమెంటును పార్టీ పర్పస్‌కు ఉపయోగం చేసే ఉద్దేశం లేదని, ఎప్పుడూ అట్లా చేయడం లేదని అన్నారు. కాని, ఒక సందేహం వస్తోంది. పబ్లిక్ రిలేషన్సు డిపార్టుమెంటు గవర్నమెంటు కార్యక్రమాలు పబ్లిసైజ్ చేసేటప్పుడు గవర్నమెంటు నడుపుతున్న పార్టీ ప్రచారం అందులో ఇమిడివున్నదంటారా, లేదంటారా?

మిస్టర్ స్పీకర్ :—మీరు ఫరవాలేదు, చేయవచ్చు అంటే ....

శ్రీ జి. లచ్చన్న :—పార్టీ సంగతి చెప్పకూడదు, గవర్నమెంటు సంగతి చెప్పాలి. గవర్నమెంటు నడిపించే పార్టీ ప్రచారం........

శ్రీ టి. పురుషోత్తమరావు:—అధ్యక్షా, అధ్యక్షా, ... ...

Mr Speaker :—No further discussion, please. I am sorry, I am not allowing any further discussion.

(Sri Purushotham Rao stood up saying : Speaker Sir)

Mr. Speaker :—No, please. I am sorry. I am not allowing any further discussion.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్షా, ఇన్‌ఫర్మేషను డిపార్టుమెంటు ద్వారా వచ్చిందన్న హాండవుట్—అది మంత్రిగారు వైర్‌లెస్‌తో యిచ్చింది అయినా తప్పించుకోవద్దు. కనీసం ఆ హాండవుట్ అయినా క్లియరుగా చదివితే అర్థం అవుతుంది కదా.

Mr. Speaker: If I had been in his position and if it was a correct statement, I would have straightaway admitted and said 'I am sorry, I have committed a mistake.' అందులో కొంపలు మునిగిపోయిందేమీ లేదు. even if such a thing had happened. ఒప్పుకున్నప్పటికీ తప్పేమీ లేదు. కొంపలు మునిగిపోయేదేమీ లేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అధ్యక్షా, తమరు చెప్పినట్లు అందులో యదార్థముంటే వారు ఒప్పుకోవడంలో యిబ్బంది లేదు. కాని, ఇది టోటల్లీ ఇన్‌కరెక్ట్.

శ్రీ ఎం. మాణిక్ రావు :—అధ్యక్షా, ఆరోజు నైటు వరకూ మీటింగులు జరిగాయి. ఇన్‌ఫర్మేషను డిపార్టుమెంటులో కొంత మంది కూర్చున్నారు. అక్కడ నుంచి టెలిఫోనులు వస్తున్నాయి ఎప్పుడు పంపిస్తున్నారు, ఎప్పుడు పంపిస్తున్నారు అని. మంత్రిగారు మాములో కూర్చొని ఫోనులో చెబుతున్నారు. 15 నిమిషాలలో వస్తోంది, 15 నిమిషాలలో పంపిస్తున్నాము అని. అక్కడ టైపిస్టులు కూర్చుని వున్నారు. తరువాత, అది ఇక్కడకు వచ్చింది. అది వచ్చాక, ఇక్కడ ప్రిపేర్ చేసి పంపితే, అది ఇన్ఫర్మేషన్ డిపార్టుమెంటులో టైప్ అయి—లేట్ నైట్‌లో అందరికీ పంపించారు. ఇంకొకటి ఏమిటంటే—

Mr. Speaker:—All this information was furnished by whom?

Sri M. Manik Rao :—I have got my people there and I have got the information.

Mr. Speaker :—Your own agents furnished this information.

Sri M. Manik Rao :—They have got to prove it. It will produce a copy which they have given to the Press, Sir. They have typed in their own office and you can verify from those copies. You only

appoint a Committee to verify it, Sir. You can order for an enquiry. అక్కడ క్లైమ్ అయుండా లేదా అనేది ఆ కాపీ. యీ కాపీ చూడండి, తెలుస్తుంది.

శ్రీ ఎ. వాసుదేవరావు:—నేను ఇంతకు ముందు చెప్పాను మేము మీటింగు అయి వెలుపలకు వెళ్ళగానే పత్రికా విలేఖరులు కొందరుండి వున్నారు; దేశాయిగారు, ఇంకొకరు, యింకొకరు— వారి పేర్లు తెలియవు—వున్నారు. నిన్న గౌరవ సభ్యులు తెచ్చిన విషయానికి సంబంధించి అందులో యదార్థమేమీ లేదు. నేను ఇంతకు ముందు మనవి చేశాను. ప్రభుత్వ ఉద్దేశం ఏ మాత్రం కూడా— పార్టీ అవసరాలకు సమాచార శాఖను ఉపయోగించదలచిన అవసరం లేదు.

Sri V. B. Raju:—Sir, a report from a responsible paper. THE HINDU has been taken as evidence by the Hon. Member and a complaint has been made. The Minister flatly denies it. The Hon. Member has actually a right if the Minister is misleading to bring a privilege motion and it will go to Privileges Committee. That will be the proper procedure.

Mr. Speaker:—So. Mr. Raju is not interested in closing this chapter.

Sri C. V. K. Rao:—Not only this chapter, but any chapter in future.

(Laughter).

శ్రీ కె. అప్పన్న:—రాజుగారు తనకు తోచిన న్యాయం చెప్పకపోతే అన్యాయం గా. మరి, తమరు అట్లా అంటే భావ్యమా? వారికి తోచిన న్యాయం వారు చెప్పారు, సభ్యుడుగా.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం. It is a very serious matter where the House was misguided by the Hon. Minister. ఇందులో ప్రివిలేజి ఇస్యూ ఇన్వాల్వ్ అయి ఉన్నది. లేబర్ మంత్రి గారికి—

Mr. Speaker:—You are at liberty to give a notice of Privilege, Please send your notice. I will consider about it.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:— నేను తప్పకుండా చేస్తాను. కాని, అంతకుముందు, నాకు రెండు నిమిషాలు యివ్వండి.

Mr. Speaker:— Please send the notice, I will consider about it.

(Sri Govardhan Reddy stood up to say something)

Mr. Speaker:—Kindly resume your seat. It is enough. I am not allowing any discussion.

Sri V. B. Raju:—Sir, yesterday with your permission I submitted to the House and the Hon. Minister for Labour that he should deeply ponder over and consider the resignation to his office bearership in Trade Union since he happened to be the Minister for Labour. It will be embarassing to him, Sir. I do not want to take the names and actually make a big issue here. In the afternoon by chance a newspaper organisation has seen me and complained to me that the Hon. Minister....

श्री बद्री विशाल पित्ती : कौनसा समाचार पत्र है नाम बताइए ।

Sri V. B Raju :— Let me complete, Sir. They complained to me that this Hon'ble Minister happened to be the President of the Worker's Union there and recently this Minister who happened to be the President has given a threat to the management that unless certain things are done, he would not take it happily. I have just quoted what exactly has been quoted to me. I should place before this House as a representative of this House that the Government and Ministers are expected to hold the balance and they must actually keep up their independence, fairness and impartiality. It will not be proper for the Minister to continue as a President of the Union. If any thing happens, it would be embarrassing to the Government as the Minister happened to be the President of the Union. I am only putting it in the interest of the . I am not attaching any motives. Even now the Hon'ble Minister can withdraw his Office bearership. Otherwise, it will become a big issue.

Mr Speaker :-Whenever a matter arises the concerned Minister will not be present. Yesterday, Mr. Vasudeva Rao was not present and today Mr. Sanjeeva Reddy was not present. Any how, I will ask him to consider about it.

Now, the privilege motion ..

* * *

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :— తెలంగాణా ఉద్యమం మొదలైనప్పటినుంచి విద్యార్థులు ఏ విధమైన అక్రమం చేయలేదు. ఎవరో కొంతమంది ఎజిటేషను పేరుమీదుగా అక్కడక్కడ కొన్ని పనులు చేశారు. వాటితో మాకు ఏ విధమైన సంబంధం లేదు. జిల్లాలలో రోడ్లపై ప్రజలు, విద్యార్థులు తిరగరాదని వీలులేకుండా పెట్టున్నది. పోలీసులు విపరీతంగా దెబ్బలు కొట్టడం, ప్రజలను అక్రమంగా తీసుకుపోవడం వంటివి జరుగుతున్నాయి. దీనిని అడ్జర్న్‌మెంటు మోషనుక్రింద తీసుకోవాలని కోరుతున్నాము. ఇందులో ఎవరికి నిద్ర లేదు. ముఖ్యంగా తెలంగాణా వ్యక్తి హోం మంత్రి అయినప్పటినుంచి

మిస్టర్ స్పీకర్ :— ఇది అడ్జర్న్‌మెంటు క్రిందకు రాదు. It must relate to specific matter of recent occurence. ప్రజలకు విద్యార్థులకు శాంతి భద్రతలు లేక ఇబ్బందిగా ఉంటున్నది అంటున్నారు కనుక రూలు 74 క్రింద నోటీసు ఇవ్వండి.

శ్రీ వి. నిరంజనరావు :— మొన్న విమ్మకూరులో జరిగిన సంఘటన గురించి రూలు 74 క్రింద ఇచ్చాను. మంత్రిగారు సరిగానే సమాధానం చెప్పారు. కాని కొన్ని పత్రికలలో వారు హామీలను ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. దానిని వివరణ చేస్తూ పత్రికలో వేయడం అవసరం.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ (భోనగిరి) :— ఇరవై రోజుల పూర్వమే ఇన్‌ఫర్మేషను ఇస్తామని అన్నారు. 40 రోజులక్రితం జైలులో ఉండగా ప్రశ్నలు పంపాను. గత 8 మాసాలుగా జరిగిన సంఘటనలు సంబంధించి పంపాను. వాటి గురించి ఇంతవరకు ఏమీ రాలేదు.

*** Expunged as ordered by the chair.

Mr. Speaker :—I am instructing the Office to send you the information before tomorrow morning.

శ్రీ బి. నిరంజనరావు :— నేను చెప్పిన విషయం పత్రికలలో వేయడం అవసరం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— హరిజనులు కారని వేస్తే సరిపోతుంది

శ్రీ కె. అచ్చన్న :— లేకపోతే దురభిప్రాయం కలిగే అవకాశం ఉంది.

Mr. Speaker :—Whatever the Press says, you do not take it that every thing is correct. In regard to that, whatever information that has come in the Press (Hindu) is not correct.

శ్రీ కె. వెంకటరావు :— నేను దేవాంగులని చెప్పాను. వారు హరిజనులని వేశారు. తరువాత కరెక్ట్ చేశారు.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

*re* : Need for sanctioning sufficient loans to the ryots affected by the cyclone with regard to the Dalwa crop.

శ్రీ సై. వెంకటరావు :— ప్రభుత్వం లోన్సు ఇస్తున్న పద్ధతి చాలా అధ్వాన్నంగా ఉంది. గ్రామాలలో రైతులందరు దాళవా వేసారు. దాళవా వేయకముందు అధికోత్పత్తి కావాలని వెంబడిపడి దాళవా వేయించారు. తుఫానువల్ల దాళవా అంతా పోయింది. వ్యవసాయ మంత్రిగా ఉంటూవచ్చిన తిమ్మారెడ్డిగారు, రెవిన్యూ మంత్రిగా ఉండిన పి. వి. రాజుగారు వచ్చి చూచి వెళ్ళారు. ఆ సరుకును ఫుడ్ కార్పొరేషన్‌చేత కొనిపించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. సైనికులను కూడా తీసుకు వచ్చారు. కాని ఫుడ్ కార్పొరేషన్ వారు చాలా తక్కువగా కొన్నారు. రైతులకు ఎకరానికి నాలుగైదు వందలు ఖర్చు ఐనది. సకాలంలో లోన్సు రాలేదు. ఫుడ్ కార్పొరేషన్ కొనకపోయినా సకాలంలో లోన్సు అయినా ఇస్తారని అనిపించారు. లోన్సు ఇవ్వకపోగా చిన్న రైతులకు, అంటే ఐదెకరాలలోవున్న రైతులకు ఎకరానికి రు. 100 ఇస్తామని చెప్పారు. కాని తెనాలి తాలూకాను తీసుకుంటే ఇంతవరకు 8 మందికి మాత్రమే రైతులకు ఇచ్చారు. ఇది చాలా మీగర్ అలాట్‌మెంటని తమకు మనవి చేస్తున్నాను. ఈ లోన్సు ఇచ్చే విధానం కూడా సరిగా లేదు. రెండెకరాల రైతు అప్లైను చేసుకుంటే మూడు నాలుగురోజులు తిరిగి పత్రాలు కాయవలసి వస్తున్నది. రు. కొన్నిటికి రాసినవాటికి రు. 30–40 ఖర్చు చేయవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని ఒక గ్రామం నుంచి వంద రెండు వందలు అప్లికేషన్సు ఉంటే కలిపి తీసుకుని అయినా పంపి రైతులకు లోన్సు అక్కడికక్కడే ఇచ్చేటట్లు చేస్తే బాగుంటుంది. చిన్న చిన్న రైతులకు బెనిఫిట్ రావాలని ఇస్తున్నారు. 200 కు 100 లోను పెట్టుకుంటే 30–40 రూపాయలు ఖర్చు పెట్టవలసిన దౌర్భాగ్యపు స్థితి తప్పించాలి. అదనపు సిబ్బందిని వేసి త్వరితగతిని యిప్పించాలి. తల తాకట్టు పెట్టుకుని పెళ్ళాల మెడలో పుస్తెలమ్ముకొని

వాట్లు చేసుకునే దౌర్భాగ్య స్థితిలో రైతులు పడ్డారు. అప్పటికైనా రి. మ్యా మంత్రిగారు సాధ్యమైనంత త్వరలో లోన్సు అందచేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. సిహెచ్. నాగయ్య :—అధ్యక్షా! లోను విషయాలలో రైతులకు అందచేస్తున్న విషయాలలో కూడా సరియైన అవసరమైనవాటిని అందటం లేదు. దాళవా పంట అందచేసే రైతాంగాన్ని వారి అవసరాలను గురించి అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని సరియైన రకంగా రైతులు పెంచడానికిగాని తొలకర్లకు ముందుగా చేయడానికి ఉపయోగించే విధముగా [illegible] మంత్రిగారు రైతులను గుర్తించుకుని ఏదయినా అవకాశాన్ని కలుగచేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా! కాళ్ళకూరి నారాయణరావుగారు చింతామణి అనే నాటకం వ్రాశారు. అందులో చింతామణి బిల్వమంగళుని అడుగుతుంది. అన్నింటికంటె సులభమైనది ఏమిటి అని. అన్యులకు సలహా చెప్పడం అన్నింటికంటె సులభమని బిల్వమంగళుడు చెబుతాడు. తుఫాను వచ్చిన తరువాత మంత్రులు ఆయా ప్రాంతాలకు వచ్చి అట్లాంటి సలహాలు చెప్పారు. చెప్పిన ఫలితంగా ఏమి జరిగిందంటే ఆగస్టు 3వ తారీఖున, 4వ తారీఖున తిమ్మారెడ్డిగారిని కలుసుకున్నాము వారు కలెక్టరుకి పొజిషన్ ఉంటే చాలు లోన్సు యిచ్చేయండి అని చెప్పామన్నారు. చాలా ఆశపడ్డాము. మంత్రిగారు యిట్లా చెప్పారుకాని జరిగినది ఏమిటంటె నేను కూడా దరఖాస్తు పెట్టాను. 25 సంతకాలు తీసుకున్నారు ఆ లోను దరఖాస్తు మీద. దాళవా నేను ఎంతో నష్టపడి ఉన్నప్పుడు జూను 14వ తారీఖున వ్యవసాయమంత్రిగారు సమావేశం పిలిచి యిబ్బందులు చెప్పమంటే చెప్పినాము. అగ్రికల్చరు మినిస్టరుగా మీరు హైదరాబాదు పోగానే ఆర్డర్సు పంపించుతాము, యింటెన్సివ్ మెన్యూరింగ్ స్కీము క్రింద లోను యిదివరకు 750 రూపాయలు యిస్తున్నాము, యిప్పుడు 1500 రూపాయలు యిస్తాము, మీరు ప్రయివేటు డీలరు దగ్గర కొన్నప్పటికి క్యాష్ యిస్తామని చెప్పినారు కాని 10-7-69న యింకొక [illegible] ఒక సర్క్యులర్ పోయింది. ఆ సర్క్యులర్ ప్రకారంగా ఎప్పుడో యిచ్చినటువంటి ఆర్డరు ప్రకారమే 750 రూపాయలు యివ్వడం జరిగింది. [illegible] యిచ్చే లోన్సు ఎకరానికి వంద రూపాయలు చొప్పున [illegible] రూపాయలకు మించి యివ్వడంలేదు వారు కూడా ఎకరానికి 150 రూపాయలు ఇస్తామని చెప్పినారు. కనీసం ఎకరానికి (5) రూపాయలు [illegible] ఆ ధాన్యం అమ్ముడుకాక ఈ రోజు కూడా రైతుల వద్ద, [illegible] జిల్లాలో 80 వేల టన్నుల ధాన్యం ఉండిపోయింది. నష్టపడి ఉన్నప్పుడు [illegible] యిచ్చే లోన్సు కనీసం ఎకరానికి 150 రూపాయలు చొప్పున [illegible] 10 ఎకరాల వరకు పెట్టి 10 ఎకరాలకు మించినవారికి కనీసంగా 1500 యివ్వాలి. తాలూకాఆఫీసు చుట్టూ త్రిప్పకుండా సమితి [illegible] లోన్సు డిస్బర్స్ చేసే విధానం అవలంబిస్తే బాగుంటుంది. 1968 సంవత్సరం 6 తారీఖున

ఏడో తారీఖున జరిగిన ఫ్లడ్ రిలీఫ్ అట్లా చేసినప్పుడు రివిన్యూ లోన్సు అట్లా చేయడంలో యిబ్బంది ఏమిటి? మంత్రి తిమ్మారెడ్డిగారు మంత్రి తిమ్మరుసు కృష్ణదేవరాయలును ఎదిరించి చేసినట్లు పనులు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ తిమ్మారెడ్డి :—అధ్యక్షా! సంతోషం. నిరంజనరావుగారి భావలో పాలిసీ వచ్చింది, నిన్నటికి ఈ పొద్దిటికి. దీనిలో Sir, I will read a statement. In G. O. M. S. 630, Revenue dated 2-7-1969, sanction has been accorded to incur an expenditure of Rs. 2 crores towards the grant of loans on the cyclone and flood affected areas as detailed below :

Loans to farmers for reclamation of sand cast lands :

Guntur : Rs. 15 lakhs
Krishna : 4 lakhs
West Godavary : Rs 2 lakhs; and
Khammam Rs. 4 lakhs

Loans for relief of distressed for purchase of seeds, fertilizers, etc. and for cultivation expenses :

Guntur : Rs. 45 lakhs
West Godavary : Rs. 30 lakhs; and
Krishna : 80 lakhs, and
Khammam : Rs. 20 lakhs

Altogether Rs. 175 lakhs and total is Rs. 200 lakhs. The Central Government adopted a ceiling of Rs. 450 lakhs as expenditure towards the loan items. The Central Government have since released Rs 75 lakhs towards the short term loans to agriculturists in the flood affected areas. The Food and Agriculture Departments are taking action to sanction Rs. 75 lakhs towards the loan towards short term loans for purchase and distribution of seeds in the flood affected areas. Action to sanction another Rs. 50 lakhs towards loans to farmers in the needy districts is being taken; and it is proposed to place this amount with the Board of Revenue to meet the requirnments of the needy districts. So far, the following amounts have been spent by the Collectors of Guntur, Krishna, West Godavary and Khammam in respect of loans to the farmers. Guntur Rs. 60 lakhs. All the Rs. 60 lakhs has been distributed. Krishna Rs. 84 lakhs. So far only 24 lakhs have been distributed and in West Godavary out of Rs. 32 lakhs only Rs 67 thousands have been distributed. In Khammam loans of Rs. 26.5 lakhs have been distributed. ఖర్చు పెట్టకుండా ఉండడానికి కొద్ది కారణాలున్నాయి. ఇది ప్రధానంగా కొల్లేటి ఏరియాకు సంబంధించినది కాబట్టి అప్పులు ఆలస్యంగా యిస్తే సెకండ్ క్రాప్‌లో ఉపయోగించేదానికి అవకాశం ఉందని నిర్ణయించడం జరిగింది. రెండవది బహుశా స్టాఫ్‌కి సంబంధించి ఏదయినా యిబ్బంది ఉండవచ్చు. దానికి స్టాఫ్ కూడా శాంక్షన్ చేశాము.

Necessary staff consisting of Tahsildars, Deputy Tahsildars, Revenue Inspectors, U. D. Clerks, Typists and Peons, to attend to these Cyclone works including distribution of loans have been sanctioned to all the four districts and they are working at the respective Stations. No specific instance regarding difficulty in the release of loans for want of funds was brought to the notice of the Government. If any specific instance is brought to the notice of the Government, necessary action will be taken.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— మంత్రిగారు చెప్పినది వాస్తవం అని నాకు [illegible] తుఫాను విషయంలో జాప్యానికి కారణాలు సరియైనవి కావు. ఋణాలు [illegible] చేయాలంటే లోను ధనానికి అప్లికేషన్లు వచ్చినవి. [illegible] గురించి చెప్పినట్లు [illegible], కేవలం [illegible] ఆఫీసు చుట్టూ [illegible] ఆఫీసు చుట్టూ తిరిగి, తిరిగి, తిరిగి [illegible] అయిపోయే పరిస్థితులు వచ్చాయి. త్వరగా ఇచ్చేటట్లు ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. వెంకటరావు :— అలాట్మెంటు తక్కువ. ఇచ్చినదానికి కూడా తాలూకా ఆఫీసు చుట్టూ త్రిప్పడం జరుగుతున్నది. ఇదివరకు [illegible] సందర్భంలో రామనాథంగారు సూచించినట్లు కేంపులో వెళ్ళి గ్రామాలలోనే ఎందుకు డిస్ట్రిబ్యూటు చేయకూడదు ? ఆ విషయం ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:— అధ్యక్షా! రామనాథంగారితో గుడివాడలో కూర్చున్నప్పుడు చర్చచేసి సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రయివేటు ప్రాపర్టీ మేనేజిమెంటు అయితే ఈ ప్రొద్దున అర్జన్సు చేస్తే [illegible] అవుతుంది. నేను ఆ దినం మనవి చేసినప్పుడు జిల్లా శాసనసభ్యుల సమక్షంలో ఆఫీసర్లకు చెప్పాను. అయ్యా! ఇప్పుడు క్లార్క్సుకి పని లేకుండా ఉంది. [illegible] క్లార్క్ స్టాఫ్ ను ఈ పనికి పెడితే బాగుంటుంది. తరువాత రైతులకు ఇచ్చే అప్పులు మునిగిపోవడం కనిపించదు. ఆస్తి ఉంది. భూమి సంగతి గ్రామాధికారికి తెలుసును. దానిని [illegible] చేసుకుని అప్పులు ఇస్తే మునగవు అని చెప్పడం జరిగింది. ఆ [illegible] డిపార్టుమెంటులో లోన్సు ఇచ్చినప్పుడు [illegible] 10 లక్షలు 15 లక్షలు ఇవ్వడం జరిగింది. తక్కావి 25 వేల రూపాయలు ఇచ్చేసరికి [illegible] కనిపిస్తున్నాడు. సులభతరం చేయండి అని పై అధికారులకు [illegible] చెప్పడం జరిగింది. ప్రభుత్వం రూలు లేకుండా సెక్యూరిటీ లేకుండా [illegible] లేకుండా ఇష్యూ కాకుండా ఏ పని చేయడానికి [illegible] ఉండే అంతలున్నాయి. అందువల్ల నిదానంగా పని జరుగుతుంది. [illegible] కదా సత్యాలు [illegible] డిమాండు మీద చర్య తీసుకున్నారు. [illegible] అప్పులు [illegible] భూమి మీద [illegible] వెంటనే [illegible] అవసరానికి [illegible] ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. ఈ విషయంలో లోన్సు ఇచ్చే

డీసిలో ఉండే ఇబ్బందులను రిమూవ్ చేయడం కష్టం. ఖమ్మం సభ్యులు మనవి చేసినది ఇంకా డబ్బు ఇవ్వడానికి. We can give some more money. We shall try to provide as much as possible.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గుంటూరు పెద్ద జిల్లా కూడాను. దానికి 4 లక్షలు యిస్తే దేనికి వస్తుంది?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—4 లక్షలు కాదు, 40 లక్షలు. వారు సరిగా వినలేదు కాబోలు. Loan to farmers for reclamation of sand-cast lands is Rs. 4 lakhs Loans for relief of distress, purchase of seed and fertilizers is Rs. 45.0 lakhs. యిచ్చాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—లాండు రిక్లమేషనుకు 4 లక్షలు చాలదు. 10, 15 లక్షలు యిస్తే వత్తిడి దానిమీద పడుతుంది. తక్కిన వాటికి తగ్గుతుంది. అది ఆలోచిస్తారా?

శ్రీ బి. నిరంజనరావు:—అధ్యక్షా, షాహుకారు దగ్గర పెద్ద మొత్తములో డబ్బు తెచ్చుకొన్నప్పుడు ప్రామిసరీ నోటుపైన ఒక సంతకముతో సరిపోతుంది. కాని ఈ లోన్ అప్లికేషన్ను 80 సంవత్సరాలనాడు డ్రాఫ్టు చేయబడినవి. వీటి తగ్గడానికి వీలుగా సింప్లిపై చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—అట్లాగేనండి.

శ్రీ జి. వెంకటరెడ్డి:—అధ్యక్షా, అందరి రైతులకు అప్పులు యివ్వాలని గవర్నమెంటు పాలసీ. 5 ఎకరాల లోపు వున్నవారికే అప్పులు యిస్తున్నారు. 5 ఎకరాలు పైన వున్నవారికి అప్పులు యివ్వడము లేదు. 1500 రూపాయల వరకు లిమిట్ పెట్టారు. అందరికి అప్పు యిచ్చే పద్ధతి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—చూడాలి.

re:—Delay in the execution of the Nagarjunasagar Right canal resulting in difficulty in getting water to Darsi and Podili taluks.

శ్రీ ఆర్. మహానంద:—అధ్యక్షా, ఈ విషయములో ఏ దైవా మంత్రిగారి దృష్టికి తీసుకొని రావాలంటే చాలా విచారముగా వున్నది. నీటిపారుదల మంత్రి గారు గాని, ముఖ్యమంత్రిగారు గాని అక్కడకుపోయి 1972 లో దర్శి తాలూకాకు నీరు యిస్తామని అనేకసార్లు చెప్పారు. జరిగే పని చాల మందకొడిగా వున్నది. పెదకొట్లపాలెం డీప్ కట్ 122 మైళ్లు, దీనికి 124 లక్షలు ఎస్టిమేషను అయితే గతములో గవర్నమెంటువారు 2 లక్షలు ఖర్చు పెట్టారు. కంట్రాక్టు యిచ్చిన తరువాత ఒక చిల్లిగవ్వ ఖర్చు పెట్టారు. అది 30 మాసాలలో చేయవలసిన పని. 4 వేల మంది ప్రతిరోజూ పనిచేస్తేనే [illegible] 30 మాసాలలో కాదని నిర్ణయించారు. యిప్పుడు 800 మంది [illegible] అది కూడ తెలంగాణా

నుంచి జీవను తీసుకొనివస్తే త్వరగా పని కావాలని దానికి ఒప్పుకొన్నాము. ఈ రేటులో పనిచేసినట్లయితే 72 నాటికి దర్శి కాలువకు నీరు యివ్వడానికి అవకాశము వుంటుందా? దీనిక్రింద పుస్తకము మీద అక్విడెక్ట్స్ కట్టాలి. తీగలేరు, దువ్వలేరు అనేచోట్ల అక్విడెక్ట్స్ కట్టాలి. వాటికి దాదాపు 8½, 90 లక్షల వరకు ఎస్టిమేషన్స్ వేసి వున్నారు. వాటికి 2 సంవత్సరాలనుంచి టెండర్లు పిలుస్తున్నారు. 2, 3 నెలలకు పత్రికలలో ప్రకటించేదానికి వేలు వేలు డబ్బు దండుగ చేస్తున్నారు. ఈ నాటికి టెండర్లు డిసైడ్ చేసిన పాపాన పోలేదు. వాటి మీద దమ్మిడీకూడ ఖర్చు పెట్టలేదు. దర్శి సబ్ ఛానల్‌కి గాని ఒంగోలు సబ్ ఛానల్‌కి గాని కొంచెము ఖర్చు పెట్టకుండా వేస్టుగా ఉద్యోగులను అక్కడ పెట్టడం జరుగుతోంది. ఏ విధంగా 74 నాటికి నీరు యివ్వగలరో అర్థము కాకుండా వున్నది. ఒంగోలు, సింగరాయకొండ [illegible] 100 జీపులు కొనడానికి పెర్మిషను యివ్వబడినట్లు ఒక ప్రశ్నకు జవాబు కూడ చెప్పారు. లక్ష రూపాయలు జీప్స్, యితర ఎస్టాబ్లిష్‌మెంట్సుపైన ఖర్చు పెడుతూ, ఫీల్డ్ పైన జరుగవలసిన పని యింత మందకొడిగా జరగడము ఎక్కడి న్యాయము అని అడుగుతున్నాను. గుంటూరు జిల్లాకు నాగార్జునసాగర్‌కి ముందు సిద్ధేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదిక. కర్నూలు నెల్లూరు జిల్లా బాధ [illegible] కష్టపడేది ఒకరు. లాభపడేది యింకొకరు అనే రకముగా కన్పిస్తున్నది. పోయిన సంవత్సరము 6 కోట్లు యిస్తే ఈ సంవత్సరము 8½ కోట్లు యిచ్చాము అంటున్నారు. గుంటూరు జిల్లా వరకు 6 లక్షల ఎకరాలవరకు పాగు అయినది. యింకా [illegible] లక్షల ఎకరాలు పాగు అవుతుందంటున్నారు. దర్శి తాలూకా [illegible] తాలూకా పూర్వము జమీందారుల క్రింద వున్న ప్రాంతము వెనుకబడిన ప్రాంతము. 22, 28 అంగుళాల వర్షపాతము వుండే ప్రాంతాలలో [illegible] పని చేస్తున్నారు. 2 లక్షలు ఖర్చుపెట్టి అక్కడక్కడ కొంత త్రవ్వారు. [illegible] ఆ ప్రాంతములో కుక్క కుంటలు అంటారు. అటు పాగు [illegible] నష్టపరిచారు, 3, 4 అడుగుల లోతు కాలువ త్రవ్వితే ఆ విధంగా [illegible] అవుతుంది. 1972 లో నీరు దర్శి తాలూకాకు యిచ్చేటట్టు మాటను నిలబెట్టుకోదలచినట్లయితే ఎక్కువ మొత్తాలను కేటాయించి పని పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాము. అక్కడి నుంచి రెండు డివిజన్లను [illegible] నందిగామకు ట్రాన్స్‌ఫర్ చేశారు. 73 నాటికి నీరు యిస్తామంటున్నారు. మనుష్యులను ప్రక్క ప్రాంతాలకు పంపిస్తున్నారు. మొత్తాలు తక్కువగా కేటాయిస్తున్నారు. ఆ ప్రాంతాలను ఫామిన్ ఏరియా క్రింద [illegible] కేటాయింపులు ఎక్కువగా చేయకపోతే 73 నాటికి కాదు కదా [illegible] నాటికి కూడ యిస్తారో లేదో అని అనుమానము నాకు వున్నది. [illegible] దానికి అయినా ఎక్కువ కేటాయింపులు చేసి పని పూర్తి చేయాలని కోరుచున్నాను.

The Minister for Irrigation (Sri S. Siddha Reddy):—Sir, the Nagarjunasagar Right Canal which is under construction contempla-

tes supply of water to Darsi Taluk of Nellore district. The total ayacut expected to be benefited by Nagarjunasagar waters in Darsi Taluk is about 1,16,681 acres which lies in blocks 11 and 16 to 22 of Nagarjunasagar Right Canal. Out of 1,16,6·1 acres, an extent of 1650.40 acres pertaining to Vemparala and Mylavaram villages in block 11 has been receiving water even from August 1968. For other villages of Darsi Taluk in blocks 10 to 21 and part of 22 water is expected to be supplied by July 1972 depending upon the availability of funds during the Fourth Five Year Plan period.

Podili taluk can be covered only during the Second Phase of the Nagarjunasagar Right Canal which will depend on the allocation of the waters of the Krishna.

According to the programme, an additional irrigation potential of 1,10,000 acres under the Nagarjunasagar Left Canal and 9.,000 acres under the Right Canal is to be created during the current year. The budget provision of Rs. 9.0 crores for the current year (1969–70) for N. S. Canals has been apportioned between the two units (Rs. 3.50 crores for Right Canal and Rs. 5.50 crores for Left Canal) keeping in view the balance work to be executed and the irrigation potential to be created in each of the two units. The staff that will have to be maintained in each of the units would depend upon the amoun of work programmed in the two units. As the work load in the left Canals during the current year is more, some of the divisions of the N. S. Right Canal have been diverted to Left Canal Unit. Closure of Divisions in the Right Canal Unit does not, however, result in abandoning the works, as the works so far being attended to in the defunct divisions, will be contained by the other existing divisions.

1972 నాటికి నీరు యివ్వాలనే కార్యక్రమము ప్రకారముగా పని జరుగుతున్నది. గౌరవ సభ్యులు ఆందోళన పడవలసిన పనిలేదు యింకా 3 సం. లు వున్నది. ఈ సంవత్సరము లెఫ్ట్ కెనాలుకు 5½ కోట్లు, రైట్ కెనాలుకు 3½ కోట్లు కేటాయించిన మొత్తము ఆ ప్రాంతములో ఖర్చుపెట్టవలసి వున్నది. ఎక్కడ ఎక్కువ డబ్బు ఖర్చు చేయవలసి వుంటుందో అక్కడ ఎక్కువ స్టాఫ్ వుండవలసి వుంటుంది. కాబట్టి అక్కడకు మార్పుడము జరిగింది. అందువల్ల సభ్యులు ఆందోళన చెందవలసిన పనిలేదు. అనుకొన్న ప్రకారము 72 నాటికి దర్శి తాలూకాకు నీరు తప్పకుండా వస్తుందని మనవి చేస్తున్నాను.

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1669-70.

### Voting of demands for grants.

### Demand No. I-Land Revenue—Rs. 3,3.,21,000.

(శ్రీ) బి. ఉ. సుబ్బరామరెడ్డి (కాళహస్తి) :— అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రతిపాదించిన డిమాండు మీద రెండు రోజులుగా చాలామంది చెప్పారు. రయితులు దేశానికి చాలా ముఖ్యమయినవారు. రయితుల పయిన ప్రభుత్వం ఆధారపడి ఉంది. ప్రభుత్వం రయితులకు సరయిన సహాయం చేయుటం లేదు. ఇప్పుడు కరువు కాటకాలకు 17 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు. ఇది ఎట్లా

ఉండంచే తలిదండ్రులు [illegible] వారి అన్నం పెట్టకుండా [illegible] పోయిన తరువాత గొడ్డులు దానం చేసినట్లుంది [illegible] పరిస్థితులు [illegible] రైతులకు సహాయం చేయాలి. కొన్ని గ్రామాలలో [illegible] బావులు లేవు ప్రతి గ్రామంలో మంచినీటి బావులుండాలి. [illegible] 20–20 వేల జనాభా వస్తూంటారు [illegible] బాధపడుతున్నారు. త్వరగా అక్కడ పని ప్రారంభించాలి రయితులకు [illegible] వేస్తున్నారు ఎక్కడయినా చిన్నచిన్న చెరువులు [illegible] బెటర్‌మెంట్ టాక్స్ వేస్తున్నారు. ఎడిషనల్ వాటర్ [illegible] వేస్తున్నారు. రయితులు [illegible] బెటర్‌మెంటు టాక్స్ [illegible] వాటర్ [illegible] మెంటు కట్టాలి. ఇన్ని కష్టాలుంటే [illegible] ప్రభుత్వం [illegible] గమనించాలి. పండిలేదు కరువు అని చెబుతుంటే రయితులకు నోటీసు ఇచ్చి మీరు పన్ను ఇవ్వాలి [illegible] కేసులు పెడతాను అంటున్నారు. [illegible] కొన్ని పెండింగులో ఉన్నవి అవి విచారించి [illegible] చేయవలెనని కోరుతున్నాను. చెరువులు మూడు నాలుగు సంవత్సరముల [illegible] మెయిన్‌టెయిన్ చేయాలి 10–20 సంవత్సరములయినా మట్టి [illegible] ప్రభుత్వం శిస్తు అయినా తొలగించి చెరువులు బాగుచేయుంచినప్పుడు శిస్తులు వసూలు చేయాలని కోరుతున్నాను. మా తాలూకాలో జమీందారులున్నప్పుడు వారు చేయలేదు. తరువాత ప్రభుత్వం వచ్చినా చేయడంలేదు కాబట్టి [illegible] చెరువుల కట్టలు మరమ్మత్తు చేసి [illegible] శిస్తు అయినా మాఫీ చేయాలని కోరుతున్నాను. కలక్షనులు ఫిబ్రవరి మార్చిలలో పెడుతున్నారు. అప్పుడు కరువు కాలాలయినవి. కాబట్టి ఆ టైము పోస్టుపోను చేసి మార్చి, ఏప్రిల్ మే, జూన్ లలో పెడితే బాగుంటుంది. అప్పుడు పోస్ట్పోను చేసిన. అప్పుడయితే బాగుంటుంది. రెమిషను ఆపేది ప్రభుత్వమిచ్చినా అక్కడుంటే కరణాలు ఇవ్వడంలేదు. వారు చిత్రగుప్తులుగా తయారయినారు [illegible] తయారయినారు. వారు రయితులను పిప్పి చేస్తున్నారు రయితులు అమాయకులు. వారికి రెమిషను విషయం తెలియదు. కరణం [illegible] కార్యం మెడలో [illegible] అయినదానికే [illegible] అమాయకులయిన రయితులను బాధ పెట్టడం అన్యాయం. న్యాయంగా [illegible] శిస్తులు వసూలు చేయాలని మనవి చేస్తున్నాను. దానికి రయితుకు పాస్ బుక్ [illegible] వారికున్న భూమి విస్తీర్ణాన్ని, ప[illegible] వగైరాలు [illegible] ప్రతి సంవత్సరము ఎంత శిస్తు కట్టాలో వారికి తెలుస్తుంది. [illegible] బాధపడి కట్టడం [illegible] రయితులు [illegible] ద్వారా నీరు పంపు చేసుకుంటుంచే దానికి [illegible] శిస్తు [illegible] చేస్తున్నారు. ప్రభుత్వం నీరు సప్లయి చేసేంతవరకు వారికి [illegible] శిస్తు [illegible] మనవి చేస్తున్నాను. [illegible] అన్ని [illegible] దాఖలు పెడితే [illegible] నెంబరు [illegible] ఫుంది. కాబట్టి [illegible] రయితులకు పాస్ బుక్ [illegible] 1,000 రూపాయలు [illegible] 50 [illegible] ఇవ్వవచ్చును [illegible]

పెడితే ఆయనకు అవసరం వచ్చినప్పుడు తీసుకుంటాడు. మధ్యలో ఎవరిదగ్గరకో పోయి ఆశ్రయించే పనిపోతుంది. చిన్న చిన్న వ్యాపారస్థులకు బ్యాంకులో లోన్సు యిచ్చే పద్ధతుంది. కాని రయితులకు అటువంటి సౌకర్యాలు లేవు. కనుక ప్రభుత్వం వారికి కూడ అటువంటి సౌకర్యం కలిగించాలి. ఎనయిన్ మెంటు సర్వే అన్నారు. సర్వే ఎక్కడనుంచి వచ్చిందో దేవునికే ఎరుక. ప్రభుత్వం రయితుకే 10 ఏకరాలుంటె వారికేమీ ఇవ్వరు. కొలతలో 12 ఎకరాలుంటే ఆ రెండెకరాలు తీసెయ్యాలంటారు. ఆ రెండెకరాలు ఇంకొకరికి పట్టా ఇస్తారు. అనాదిగా అనుభవించే వారికి లేదు కాని కొత్తగా వచ్చిన వారు ఆ రెండెకరాలు రావాలవడం జరుగుతోంది. యీ విధంగా కోర్టులకు పోయి నష్టపోతున్నారు. కాబట్టి సర్వే సెటిల్ మెంటును సక్రమంగా పరిశీలించాలని కోరుతున్నాను. తరువాత డ్రాటు కండిషన్సు అన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక చోట డ్రాటు వుంది. కాబట్టి మంత్రి గారు పరమనెంటుగా డ్రాటుకు ఏమిచేయాలనేది ఆలోచించి చిత్తూరు జిల్లాకు ఏదయిన పరమనెంటు సోర్సు కాలువల ద్వారా అయినా చేయాలని మనవిచేస్తున్నాను. బావులలో నీరు లేనందువలన పంటలకు నష్టం వస్తున్నది. కాబట్టి వెంటనే ప్లాను వేసి చిత్తూరుజిల్లాకు వాటర్ సోర్సస్ పరమనెంటుగా చేయాలని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(తె) కె. రామనాథం :—అధ్యక్షా లాండు రెవిన్యూ డిమాండు దానికి కావలసిన శాఖలకు ఖర్చుచేయడమే కాని లాండు రెవిన్యూలో రయితుల విషయం గమనించలేక ప్రభుత్వానికి ఈ పద్దును అడిగే అధికారంలేదు. మనది వ్యవసాయ [illegible]ం. ఎక్కువ మంది భూమిమీద ఆధారపడి ఉన్నారు. ఇది తెలిసికూడ [illegible]లకు ఇవ్వవలసిన ప్రాధాన్యతగాని రయితులకు సహాయపడే కార్యక్రమం [illegible] పూర్తిగా వాటిని అమలు చేయడానికి మనం చేసే ప్రయత్నాలు గాని ఏమీ చేయడంలేదని చెప్పకతప్పదు. మన రెవిన్యూ మంత్రి గారు బడ్జటు ప్రసంగంలో వారి డిమాండు మీద ఎత్తుకొనడమే 68—69 లో జరిగిన వార్షాభావ పరిస్థితులు తరువాతున్న సైక్లోను విషయం గూర్చి ప్రస్తావించారు. దానిలో ప్రభుత్వంవారు కాల మొత్తాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ఇప్పటికే 17 కోట్ల 75 లక్షల రూపాయలు 15-7-69 కు రిలీజుచేశామని ఆ తరువాత మూడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి అధికారమిచ్చామని అదే విధంగా 69 సైక్లోన్ తరువాత వారు కావాలన్న మొత్తం 15 కోట్ల 60 లక్షలని అందులో 18 కోట్లు ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. అయితే సైక్లోనులో ఎఫెక్టు అయిన రయితులుగాని ఇతర ప్రజానీకంగాని మిగతా మొత్తాన్ని వద్దంటున్నారా. సంవత్సరాల తరబడి జరిగిన నష్టాన్ని ప్రజలకు తీర్చడంకోసం ఇస్తామన్న డబ్బును ఖర్చుచేయకుండా ఏదో లోపమయిందని ఇంతవరకు 17 కోట్లు ఇచ్చాం 16 కోట్లు యిచ్చాం, అని మిగతా మొత్తాలు ఇస్తామని చెప్పడంతప్ప [illegible] సమయంలో రయితులకు కావలసిన రిలీఫ్ అందడంలేదనే విషయం [illegible] గమనించవలసి ఉంటుందని చెబుతున్నాను.

(Mr. Deputy Speaker in the chair).

ఈరోజు రైతులుగాని, ఇతర ప్రజలుగాని effect అయి దానిలో నుండి బయట పడడం ఎట్లాగు అని తంటాలు పడుతున్న రోజులలో ప్రభుత్వమువారు ఇచ్చినటు వంటి ఉప్పు ఖర్చు కావడం లేదు అని చెప్పడం నిజంగా హాస్యాస్పదంగా వున్నది. ఈరోజున మంత్రిగారు, ఇంకా Revenue officers కూడా అదేవిధంగా చెప్పుతున్నారు. రైతులకు ఇవ్వడానికి మాదగ్గర కావలసిన మొత్తము వున్నది, కాని రైతులు ముందుకువచ్చి తీసుకోవడము లేదని చెప్పడం చాలా హాస్యాస్పద మని చెప్పక తప్పదు. ఈ వేళ అందరికి తెలిసిన విషయమే. గ్రామాలలో రైతులు, ఇతర ప్రజలు ఋణముతో మునిగి వున్నారు అనే విషయము మనకు తెలుసు. ఇదివరకు ఎకరాకు 500, 600 రూపాయలు ఖర్చు చేసి, మొత్తం పంట అంతా నష్టపోయి ఈ cyclone వల్ల నష్టపోయాము. మాకు relief ఇవ్వండి అని కేంద్రప్రభుత్వాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని అభ్యర్థించడం ఇతరంగా ఊరికే ఇచ్చేటటువంటి సహాయం కాకుండా, loans మాకు ఇచ్చినట్లయితే, మాకు సహాయం చేసినట్లు అవుతుందని అనేకమంది రైతులు ముందుకు వస్తూ వుంటే, మేము 2 కోట్లు రూపాయలు జిల్లాలకు ఇస్తున్నాము కాని రైతులు ముందుకు రావడంలేదు 20 లక్షలు మాత్రం తీసుకొన్నారు. కృష్ణా జిల్లాకు 85 లక్షలు కేటాయిస్తాము అనడం ఏమిటో తెలియడంలేదు. ప్రభుత్వం తప్పకుండా గమనించవలసిన విషయం ఏమిటంటే, అన్ని లక్షల రూపాయలు మీరు ఇస్తామంటె కూడా రైతు ముందుకు రావడం లేదంటే, రైతుకు అవసరంలేదనే విషయం కాకుండా ఈ అధికారులు పెట్టేటటువంటి కష్టాలవల్ల, మీరు అనుసరించేటటువంటి procedural matter చాలా difficult కావడంవల్ల రైతులు ఈ సహాయాన్ని ఉపయోగించుకోలేక పోతున్నారు గాని నిజంగా సహాయం అవసరంలేదని కాదు. ఆ విధంగా మీరు అనుకోనేటట్లయితే చాలా పొరపాటు పడినవారవుతారు. రైతులు ఈ రోజున మన Reserve Bank ఇచ్చిన లెక్కలను బట్టి కానివ్వండి, మన statistics ప్రకారమేగాని, పూర్తిగా ఋణగ్రస్తులు అయి వున్నారని, వారు private పెట్టుబడుదారుల చేతులలో నలిగిపోతున్నారనే విషయం కూడా మనకు తెలుసు. 5 రూపాయలు, 6 రూపాయలు వడ్డీపైన తెచ్చుకు చేటటునంటి రైతు ప్రభుత్వము వారు తక్కువ వడ్డీతో అప్పులిస్తాము అనేటట్లయితే ముందుకు ఎందుకురారు. ఎందుకు తీసుకోరు అనే విషయాన్ని గమనించకుండా రైతులు ముందుకు రావడంలేదు, తీసుకోవడం లేదు అని అదే మాట తిరిగి తిరిగి చెప్పుతున్నారు. ఈ ప్రభుత్వము అధికారులను సరియైన దారిలో పెట్టవలసిన అవసరం వున్నది. ప్రభుత్వము ఈ [illegible] నిర్మూలించకపోతే, ప్రతి విషయములో మామూలు అనే పద్ధతి అమలుజరుగపోతే, రైతులు ముందుకు రావడంగాని, మీరు ఇచ్చినప్పటికి వారికి అందుబాటులో కావడంగాని ఏమి జరగదు అనే విషయం గమనించాలి. ఈ relief విషయంలో ఇదివరకే పదేపదే చెప్పడం జరిగింది. రైతులకు loans ఇస్తున్నామని అన్నారు. కాని వారిని అనేక certificates తీసుకురమ్మని, [illegible] ఈరోజు రమ్మని త్రిప్పేటట్లయితే ఏ రైతు కూడా మీరు ఇచ్చేటటువంటి డబ్బుకోసం,

అటను పదేటటువంటి శ్రమ, అయ్యేటటువంటి ఖర్చును గనుక లెక్క తీసుకొనే టట్లయితే, ఎవరు కూడా మీ తాలూకా ఆఫీసు చుట్టు తిరగడం జరగదు. దాని వల్ల మీరు వారికి సహాయం చేయకపోగా, కష్టపెట్టినవారవుతారు. ప్రభుత్వము ప్రతిసారి కూడా ఏదో ఒక రకంగా వారిని సంతృప్తికరంగా మాటలు చెప్పడం, తరువాత వాటిని అమలుజరపకుండా పోవడం అనేది పరిపాటి అయిపోయింది. ఈ cyclone విషయంలో అధికారులు, మంత్రులు అందరూ కూడా వచ్చి, ఆ తడిచిపోయిన ధాన్యాన్ని రైతులకు వెసులుబాటు కలిగించడం కోసం, specification కు లోబడి వుండకపోయినా కొంటామని పదేపదే చెప్పడం జరిగింది. కాని ఈ రోజున రైతులు దానిని సిద్ధపరచి, దానికి వందల రూపాయలు ఖర్చుపెట్టి బయటికి చేరవేసిన తరువాత, ఇది ధాన్యంగా పనికి రాదు. ఇది కొనుక్కోడానికి F. C. I. ముందుకురావడంలేదు. Millers కు మేము అధికారాలు ఇవ్వడం లేదు అని చెప్పడంలో రైతుకు ఈ ప్రభుత్వము మాటలు చెప్పి మోసము చేస్తున్నదనే గాని నిజంగా వారికి కావలసినటువంటి సహాయాన్ని అందచేయడానికి ఇప్పుడు ముందుకు రావడం లేదు అనేటటువంటి విషయాన్ని కూడా ఈ ప్రభుత్వము మరొకసారి గమనించాలని, ఈ పద్ధతి శాశ్వతంగా కొనసాగదని, రైతులను గనుక ఈ విధంగా రెచ్చగొట్టేటట్లయితే దాని పరిణామాన్ని మీరు ఎదుర్కోవలసి యుంటుందనే విషయాన్ని ప్రభుత్వము గమనించాలని చెప్పుతున్నాను.

జిల్లా పరిపాలన విషయంలో, కొత్తకొత్త జిల్లాలు, కొత్తకొత్త తాలూకాలు ఏర్పరుస్తున్నామని వ్రాసినారు. కొత్త జిల్లాలు, కొత్త తాలూకాలు ఈ రోజునే ఏర్పరచవలసిన అవసరం ఏమిటని నేనడుగుతున్నాను. ఇన్ని సంవత్సరాలుగా లేనటువంటి విషయం ఇప్పుడు కోట్లకొలది ఖర్చుపెట్టి మళ్ళీ యింకొక జిల్లాను, ఇంకొక తాలూకాను ఏర్పరచవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఎవరినో సంతృప్తిపరచడం కోసం రాష్ట్రములో లేదు పున్నటువంటి పరిస్థితులలో కొత్త జిల్లాలు గాని, కొత్త తాలూకాలను గాని పెట్టేటట్లయితే, నిజంగా మనం భరించలేనటువంటి భారము అవుతుంది అనేటటువంటి విషయాన్ని ఆలోచించకుండా చేయడం అనేది సరిఅయినది కాదని, ఈ ప్రయత్నాన్ని వదలివేయవలెనని ఈ ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుకొంటున్నాను. గ్రామాధికారుల విషయంలో, వారికి hereditary rights వారికి ప్రతిరోజు చేసేటటువంటి పనులు మాత్రం ఎక్కువ చేస్తున్నామేగాని వారికి ఇవ్వవలసిన remuneration మాత్రము మనం పూర్తిగా ఆలోచించడం లేదు. ఈవేళ కరణాలకు, పూర్వం ఊరికి రివిన్యూ లెక్కలు వ్రాసేటటువంటి కరణాలకు, ఈవేళ 10, 15 రకాలు లెక్కలు మనం అప్పచెప్పి వాటన్నింటిని కూడా ఈ సంవత్సరంలోపలే పూర్తిచేయాలి, రాత్రి పగలు మీరు కష్టపడాలి అని చెప్పుతున్నామేగాని అదనంగా గిట్టుబాటు అయ్యేటటువంటి జీతము ఇస్తున్నామా? వాళ్లు Trade Union లో మాదిరిగా ఉద్యోగులలాగా కోరడంలేదు కాబట్టి వాళ్లను మనము పూర్తిగా గమనించవలసినటువంటి విషయంకూడా ప్రభుత్వము గమనించక తప్పదు. ఇవాళ అందరికీ వారిని మెచ్చుకుంటున్నాము.గాని, వారికి

కావలసిన D. A. లు T.A. లు ఇవ్వడంలేదు. వారు [illegible] ఉంటున్నారని చెప్పి వారిమీద [illegible] action తీసుకోవడము, అంతేగాని, వారికి [illegible] T. A. [illegible] మీరు [illegible] అంటున్నారు. [illegible] తెలియదు. ప్రస్తుతము, కరణాలు వాళ్లను కొంత వెసులుబాటు [illegible] పద్ధతిగా ఈ రోజున మనం జరిపిస్తున్నటువంటి survey అంతటికి కూడా. కరణాలకు survey [illegible], కరణాలతోనే సర్వే చేయించి ప్రతి సర్వే నంబరుకు ఒక రూపాయి అనో, 2 రూపాయలనో వారికి [illegible] చేసి, ఆ survey కు మనకు అయ్యేటటువంటి ఖర్చును ఆ కరణాలకు remuneration గా ఇస్తే, నిజంగా మనం గ్రామాధికారులకు సహాయం చేసే వారము అవుతాము అనే విషయం ప్రభుత్వము గమనించాలని కోరుతున్నాను. వారికి promotions విషయంలో కూడా, ఇదివరకు వారికి ఉన్నటువంటి hereditary rights పోయినాయి గనుక, ఈ రోజున అర్హులైన కరణాలు, వాళ్లు ఎవరైనా ఉంటేటట్లయితే, వారిని L.D.Cs. గాని, U.D.Cs. గానో promotions ఇచ్చేటటువంటి విషయం కూడా మీరు ఆలోచించడం సబబుగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

తరువాత రైతుకు ఇచ్చేటటువంటి pass books గురించి ఈ House లో పదేపదే చెప్పడం జరిగింది. కాని ఇదివరకు ఆ విషయంలో మీరు ఏ మాత్రం శ్రద్ధ తీసుకోలేదు. ఈ pass boooks తయారు చేయడంలో కూడా ఒక సర్వే నంబరుకు ఇంత అని ఒక చిన్న మొత్తాన్ని వసూలు చేసినట్లయితే, అది ఒకే సారిగా ఇస్తారు గనుక రైతులుగాని, ఇతరులుగాని దానికి ఏ మాత్రం బాధపడరు. ఆ విధంగా ఒక చిన్న మొత్తాన్ని వసూలుచేసి తొందరగా ఈ pass books కరణాలకు ఇప్పించి తొందరగా ఈ pass books రైతులకు వచ్చేటట్లు చేయడం చాలా అవసరమైన విషయమని మరొకసారి ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రైతుకు ఈ pass books గనుక ఉండేటట్లయితే, ఈ రోజున అప్పులు ఇచ్చేటటువంటి విషయంలో రైతులను ఇంత శ్రమపెట్టవలసిన అవసరం వుండదు. అది రైతుకుగాని, ప్రభుత్వానికిగాని చాలా వెసులుబాటుగా ఉంటుంది. కనుక ఈ pass books ఇచ్చే విషయంలో ప్రభుత్వము తొందరగా ఒక నిర్ణయము తీసుకోవలెనని మనవిచేస్తున్నాను.

తరువాత Estates రద్దు విషయంలో, చాలా estates రద్దు చేశాము అవి, ఇంక 97 estates రద్దు విషయంలో జాగు జరుగుతుందని ప్రభుత్వం వారు చెప్పారు. ఆ estates కూడా రద్దు చేసివేసి [illegible] [illegible] [illegible] రైతు, ప్రభుత్వము మధ్య ఇంకొక దళారి లేకుండా చేయడం [illegible] తొందరగా చేయడం చాలా అవసరమని మరొకసారి ప్రభుత్వంవారికి విన్నవిస్తున్నాను. అదేవిధంగా estates రద్దు సమయంలో కొన్ని clarifications చేయక పోవడంవలన ఇప్పటికికూడా, తరతరాలుగా భూములో అనుభవిస్తున్నటువంటి రైతులుకూడా కోర్టు decisions వలన వాళ్లు ఆ భూములను కోల్పోవడం

జరిగింది. కనుక ఇనాము రద్దు పట్టాన్ని తిరిగి పునర్విచారణచేసి అట్లా నష్టం కలిగిన రైతులకు తిరిగి పట్టాలు వచ్చేటటువంటి ఏర్పాటుచేయాలని కూడా కోరుకొంటున్నాను. ఇక spliting of joint pattas విషయంలో ప్రభుత్వం వారు ఇచ్చిన లెక్కల ప్రకారం 80 లక్షలు joint పట్టాలు ఉన్నాయి. అందులో ఇప్పటివరకు 4 లక్షలు, 82 వేలు పట్టాలు మాత్రం dispose of చేయగలిగామని వారు చెప్పారు. ఈ విధంగా గనుక మనము joint pattas ను split చేసుకొంటూపోయినట్లయితే 10 సంవత్సరాలవరకు పడుతుంది. ఆ విధంగా అయితే దానివలన మనము కోరుకొన్నటువంటి ఫలితము రాదనే విషయం ప్రభుత్వము గమనించాలని కోరుతున్నాను. ఎంత ఖర్చు అయినప్పటికీకూడా, ఈ splitting up of joint pattas కు కావలసిన staff వేసి వెంటనే అది జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. 80 లక్షల sub-divisions కు 6 లక్షలు sub-divisions మాత్రమే జరిగినాయని ప్రభుత్వంవారు చెప్పారు. ఈ విధంగా చేయాలన్నట్లయితే, ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో ప్రభుత్వం గమనించి, దానికి కావలసిన staff వెంటనే వేసి ఈ కార్యక్రమం అంతాకూడా తొందరగా జరిగేటట్లు ప్రభుత్వము శ్రద్ధ తీసుకోవలెనని కోరుతూ, ఈ సమయం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవుతీసుకొంటున్నాను.

(శ్రీ) ఎం. వెంకటనారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, Revenue Minister గారు ప్రవేశపెట్టినటువంటి ఈ Demand ను నేను బలపరుస్తున్నాను. కొన్ని జిల్లాలకు అతివృష్టి, కొన్ని జిల్లాలకు అనావృష్టి జరుగుతున్నది. గత 2, 3 సంవత్సరాలనుంచి మా జిల్లాకుమాత్రం అతివృష్టి, అనావృష్టి, క్రిందటి సంవత్సరము, ఈ సంవత్సరము కూడా జరిగింది. ప్రభుత్వంవారు చెప్పిన లెక్కల ప్రకారమే, పోయిన సంవత్సరం విపరీతమైన అనావృష్టి సంభవించగా, దాదాపు 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినట్లుగా ప్రభుత్వముయొక్క నివేదికద్వారా తెలుస్తున్నది. అది పూర్తిగా ఫలితానికి రాకపూర్వమే, మళ్ళీ పోయినటువంటి మే నెలలోను, జులై నెలలోను మళ్ళీ బ్రహ్మాండమైనటువంటి, చరిత్రలో కని, విని ఎరుగనటువంటి తుఫాను, వరద నష్టాలు సంభవించినాయి. దీనివలన దాదాపు నూరుకోట్ల రూపాయలు నష్టము వచ్చినట్లుగా ప్రభుత్వ అంచనాలుబట్టి తెలుస్తున్నది. కాని అధికారులయొక్క అంచనాల ప్రకారం ఇంకా 150 కోట్లు వరకు ఉంటుందని, ఇంకా కొన్నివేల ప్రాణ నష్టం ఉంటుందని తెలుస్తున్నది. కాని ప్రభుత్వము మా జిల్లాకు సంబంధించినటువంటి లెక్కల ప్రకారం 60 లక్షల వరకు కేటాయించారు అని తెలుస్తున్నది. Loans కు అయితేనేమి, gratuties కు అయితేనేమి, ఇంకా అనేకరకాల సహాయ కార్యక్రమాలకు 60 లక్షలు కేటాయించారు అయితే దాదాపుగా 80 లక్షలు loans కు కేటాయించినటువంటి ఆ ధనాన్ని, ఈ రోజువరకు కూడా, అంటె మేము ఇక్కడికి వచ్చేవరకు, అంటె 20 రోజులక్రితంవరకు, అది release చేశారో లేదో తెలియదు కాని మేము వచ్చేవరకు 20 లక్షలు రూపాయలుమాత్రం ఇంతవరకు release కానేలేదని తెలుస్తుంది అది చాలా అన్యాయము. మళ్ళీ నాట్లు వేసుకోవాలన్నా, పంటకు

ఊడ్చుకోవాలన్నా రైతులకు లోన్సు వెంటనే రిలీజ్ చేయకపోతే చాలా నష్టము కలుగుతుంది. ఇప్పటివరకు అది రిలీజ్ కాకపోతే వెంటనే విడుదలచేసే మార్గం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. బంజరు భూముల విషయంలో అనేకమైన సూచనలు వచ్చాయి. మా జిల్లాకు సంబంధించినంతవరకు ఏలూరు పట్టణానికి పదిమైళ్ళ దూరంలో పెదవేగి గ్రామం ఉంది. దానిదగ్గర 2 వేల పైచిల్లర ఎకరాలు బంజరుభూమి ఉన్నట్లు తెలుస్తున్నది. ఆ భూమి యీ మధ్య రాజకీయ బాధితులకు లాండ్ లెస్ పూర్ కు ఎలాట్ చేయటానికి సిద్ధపడితే పట్టాలు ఇవ్వటానికి సిద్ధపడితే అది ఫారెస్టు భూమి అని ఫారెస్టు డిపార్టుమెంటువారు అడ్డం వచ్చినట్లు తెలుస్తున్నది. ఫారెస్టు డిపార్టుమెంటువారు అయినదానికి కానిదానికి కూడ ఫారెస్టు భూమి అంటున్నారు కనీసం అందులో పెద్ద చెట్లు అయినా ఉండాలి, దట్టమైన అడవి అయినా ఉండాలి. లేదా ఒక పులిపిల్ల అయినా ఉండాలి, అపుడే అది ఫారెస్టు భూమి అనిపించుకొంటుంది. కాని అక్కడ ఒక మొక్కలేదు; మోడులేదు అది చదునైన భూమిగా ఉన్నప్పటికి, అది అడవిభూమి అని బంజరుభూముల క్రింద పేదలకు రాజకీయబాధితులకు ఇవ్వటానికి వీలులేదని ఫారెస్టు డిపార్టుమెంటువారు అడ్డు చెబుతున్నారు. కాబట్టి ఫారెస్టు డిపార్టుమెంటువారు. రెవిన్యూ డిపార్టుమెంటు వారు కలిసి కూర్చుని ఆలోచించి ఇట్లాంటి విషయాలు వెంటనే పరిష్కారం చేయకపోతే యీ బంజరు భూముల సమస్య భూమి ఆకాశం ఉన్నంతవరకు ఉంటుంది. ప్రభుత్వం ఆగస్టు 15, 67 నుండి 69 మే నెలాఖరువరకు 8,48,000 దరఖాస్తులు పరిష్కరించబడాయని 4 లక్షల ఎకరాలకుపైన భూమి కేటాయించబడిందని వ్రాశారు. అది చాలదు. ఇంకా కొన్నిలక్షల ఎకరాల భూమి ఉంది దానిని పంచటానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. దేశాన్ని రాష్ట్రాన్ని పీడించే సమస్య ఏజన్సీ ప్రాంతం సమస్య. ఆ ఏజన్సీ ప్రాంతంలో కొన్ని లక్షల ఎకరాల భూమి ఉంది. అక్కడ ఏ విధంగా భూమి ఆక్రమణ చేద్దామని అనేకమంది అనేకరకాలైన ప్లాన్స్ వేస్తున్నారు. అదే యీనాడు నక్సలైట్స్ సమస్య. గిరిజనుల సమస్య. ఏజన్సీప్రాంతంలో యీనాడు సృష్టించబడిన అనేకసమస్యలకు కారణం భూదాహం. దానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం ఏజన్సీ ప్రాంతంలో 168.84 చదరపు కిలోమీటర్స్ ప్రాంతంలో కొలతపని పూర్తి అయింది అన్నారు. అయితే ఎంతభూమి ఉంటే యీ 168 చదరపు కిలోమీటర్స్ అయినదో అర్థం కావటంలేదు. దీనివల్ల చాలా ప్రమాదం జరగటానికి సావకాశం ఉన్నది ఈ ఏజన్సీప్రాంతంలో వెంటనేపని తొందరగా చురుకుగా చేస్తుందని ఆశిస్తున్నాను. పూర్వం ఊడ్చిన తర్వాత పంట చేతికి వస్తుందనే నమ్మకం ఉండేది. ఈనాడు ఊడ్చిన తర్వాత మొదటి పంటగాని రెండవపంటగాని—చేతికి వస్తుందనే నమ్మకంలేని యీ రోజుల్లో ప్రభుత్వం వెంటనే పంటల భీమా పథకాన్ని అమలుజరపాలని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ప్రతి సంవత్సరం అతివృష్టి, అనావృష్టి వస్తున్నటువంటి యీ రోజుల్లో పంటలకు భీమా పథకం పెట్టకపోతే రైతులకు అన్యాయం చేసినవారము అవుతాము. కాబట్టి వెంటనే పంటలకు భీమా పథకం

ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను. సైక్లోన్ వల్ల కేవలం సైక్లోన్ వచ్చిన ప్రాంతం నష్టపడటమే కాదు; పరోక్షంగా నష్టపడిన పట్టణ ప్రాంతాలుకూడ ఉన్నవి. 64 లో వచ్చిన తమ్మిలేరు వరదవల్ల ఏలూరు పట్టణంలో రోడ్స్, గవర్నమెంటు బిల్డింగ్స్, ప్రయివేటు బిల్డింగ్స్ చాలా నష్టపడినవి. ఈరోజువరకు ఆ రోడ్స్ మరమ్మతు చేయటానికి సావకాశం కలగటంలేదు. ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని నష్టపడిన రోడ్స్‌కు బిల్డింగ్స్‌కు ఇపుడు కేటాయించిన సైక్లోన్ రిలీఫ్ ఫండ్స్ నుండి డ్రాట్ రిలీఫ్ ఫండ్స్‌నుండి కొంతడబ్బు కేటాయించటానికి కావలసిన ఆర్డర్స్‌ను ప్రభుత్వం వెంటనే జారీ చేయాలని కోరుతున్నాను. మునిసిపాలిటీ వారిని అడిగితే రోడ్స్‌కొరకు మాకు ఫండ్స్ లేవని అంటున్నారు. మునిసిపాలిటీకి వచ్చే ఆదాయం సరిపోవటంలేదు. అక్కడ జరగవలసిన పనులన్నీ స్తంభించి పోతున్నవి. ఈ సైక్లోన్‌వల్ల రోడ్స్ పూర్తిగా చెడిపోయాయి. డ్రాట్ రిలీఫ్ ఫండ్స్‌నుండి ఫ్లడ్ రిలీఫ్ ఫండ్స్‌ను ది కొంత అయినా యీ పట్టణప్రాంతానికి కేటాయించాలని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను. జైహింద్.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :—అధ్యక్షా, మనకు స్వతంత్రం వచ్చి 22 సంవత్సరములు అయినవి. మూడు పంచవర్ష ప్రణాళికలుగడిచిపోయాయి. అయినప్పటికీ సామాన్య ప్రజల, పేదరైతుల, వ్యవసాయ కార్మికుల జీవితం బాగుపడలేదని తెలియజేస్తున్నాను. దున్నేవానికే భూమి అని చెప్పే నినాదం వట్టి బూటకంగా తయారైంది. భూసంస్కరణలు అన్నది వట్టి బూటకం అయినది. ఉన్నవారివద్దనుండి ఒక సెంటు భూమి పోలేదు. లేనివారికి భూమి ఇంతవరకు పంచలేదు. ఇప్పటికైనా నిజమైన భూసంస్కరణలు తీసుకువచ్చి సోషలిస్టు సమాజ నిర్మాణానికి ముందుకు పోతారని ఆశిస్తున్నాను. ఆ ఆశ నిరాశ చేస్తే దానియొక్క ఫలితాలు ప్రభుత్వంలో ఉన్నవారు అనుభవించక తప్పదు. అనేక సంవత్సరాలుగా కౌలుదారీ చట్టాన్ని తీసుకురావటానికి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నవి. ఇంకా అది చట్టంరూపం రాకుండా సెలక్ట్ కమిటీ దశలోనే ఉంటూవస్తున్నది, ఇపుడు అది ఏ దశలో ఉన్నాదో చెప్పాలి. కౌలు దారి రక్షణ పేరుతో యీ ప్రభుత్వం కౌలుదార్లను బక్షణ చేసిందని చెప్పవలసి ఉన్నది. ఈ కౌలుదారి చట్టం ఎప్పుడు చేస్తారు? తెలంగాణాలో ఉన్నటువంటి ప్రొటెక్టెడ్ టెనన్సీ అందరికి అమలుజరపటానికి తక్షణమే చర్యలు అమలుజరప లేకపోయినందుకు నేను గర్హిస్తున్నాను. బంజరు భూముల సమస్యను గురించి మంత్రిగారు చెప్పారు. అది చాలా జటిలమైన సమస్య. కర్నూలులో ఆంధ్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక సంవత్సరం లోపల యీ బంజరు భూములకు పట్టాలు ఇస్తాము; పంచి ఇస్తాము అని చెప్పినమాట ఇప్పటికి నెరవేర లేదు. కొద్ది భూములుమాత్రం పంచి ఇవ్వటం జరిగింది. ఇంకా ఎక్కువ భాగం పంచవలసి ఉన్నది. భూములు గలవారు బంజరు భూములను ఆక్రమించు కొని ఉన్న సందర్భంలో వారిని ఆ భూమినుండి తొలగించి పేదలకు భూమి ఇవ్వటానికి ఇప్పటివరకు యీ ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. రెవిన్యూ డిపార్ట్ మెంట్ చాలా ప్రధానమైన డిపార్టుమెంట్. జిల్లాలలో కలెక్టర్‌తో దెవలప్

మెంట్ బోర్డ్స్ రావటంవల్ల రెవిన్యూ డిపార్టుమెంట్ చాలా ప్రాధాన్యత కలిగినటువంటిది అయింది. కాబట్టి మంచి కలెక్టర్స్‌ను జిల్లాలలో వేసి పని సక్రమంగా చేయటానికి ప్రయత్నం చేయాలి. మన ప్రభుత్వ విధానాలు అమలుజరపటానికి బంజరు భూములు పేదలకు పంచిపెట్టటానికి మంచివారిని కలెక్టర్స్‌గా వేయవలసి ఉన్నది. నెల్లూరు జిల్లాలో శంకర్ అనే కలెక్టర్ పేదవారికి బంజరు భూములు ఇచ్చే విషయంలో చాలా సేవచేశారు. ఆయన కలెక్టర్‌గా ఉండి రెండు మూడు సంవత్సరాలు కాకముందే ఆయనను కలెక్టర్ నుండి మార్చటంవల్ల అక్కడ ఉన్న వ్యవసాయ కార్మికులు పేదరైతులు యీ ప్రభుత్వాన్ని గర్హిస్తున్నారు. ఆ కలెక్టర్ ఏ తప్పు చేసినందువల్ల ఇంతత్వరగా మార్చవలసివచ్చిందో అర్థంకావటంలేదు. ఇది భూస్వాముల ప్రభుత్వము కనుక, భూస్వాముల వత్తిడికి లొంగిపోయి యీ ప్రభుత్వం వారిని మార్చారని అనుకోవలసివస్తున్నది. ప్రభుత్వం అనుకొన్న పాలసీలు ఇంప్లిమెంట్ చేయటానికి అటువంటి మనుష్యులను తయారుచేసి కలెక్టర్స్‌గా వేయాలని కోరుకున్నాను. భూమి ఇచ్చే విషయంలో అనేకచోట్ల దొంగపట్టాలు ఇస్తున్నారు. భూమి ఉన్నవారు ఇతరుల పేరుతో తీసుకొంటున్నారు. అటువంటివి వెంటనే కేన్సిల్ చేయాలి. భూస్వాముల చేతిలో ఉన్న భూమినుండి భూస్వాములను తొలగించి వెంటనే ఆ భూమి పేద ప్రజలకు పంచాలి బంజరు భూముల పంపకం విషయంలో ప్రొసీజర్ చాలా దీర్ఘంగా ఉంది. ఎ-వన్ నోటీసు అని తయారుచేయటం, ఎ-మెమోరాండం తయారుచేయటం, దీనికి ఇన్ని రోజులని ఎలా చేయటం జరుగుతున్నది. ఆ ప్రొసీజర్‌ను తగ్గించి రాజకీయ బాధితులకు త్వరగా భూములు ఇవ్వటానికి ఏ విధంగా పద్ధతి అవలంబిస్తున్నారో ఆ విధమైన పద్ధతి ఇక్కడకూడ అవలంబిస్తే తొందరగా బంజరుభూముల పంపకం జరగటానికి వీలవుతుంది. మొబైల్ యూనిట్‌గా ఎసైనింగ్ అథారిటి స్టాఫ్ అంతా గ్రామగ్రామానికి వెళ్ళి అక్కడికక్కడే ఫైనల్ చేసి రావడానికి ప్రయత్నం చేసినట్లయితే అతి త్వరగా బంజరు భూముల పంపకం అవుతుంది. బంజరు భూములు అని పేరు ఉన్నప్పటికి యిందులో పోరంబోకులు, పుంతలు, గుంట, అనేకమైన వాగులు, చెరువులు, ఫారెస్ట్‌లు మొదలైనవన్నీ ఉన్నాయి. ఫారెస్టు అని పేరు ఉన్నా అందులో చెట్టు లేకపోయినా, అది యివ్వడానికి వీలయినప్పుడు ప్రభుత్వం మాకు ఫారెస్టు ఏరియా తక్కువ, యివ్వడానికి వీలులేదనే పంతుపట్టు మానుకోవాలి అవన్నీ బంజరుభూములక్రింద పంచాలి. తెలంగాణాలో గైరాన్ అని బంచరాయి భూములు అని ఉన్నాయి. 5 పర్సంట్ గైరాన్ ఉండాలి అనే పద్ధతి మానుకోవాలి. ఈ మినహాయింపులు లేకుండా పంచిపెట్టినట్లయితే పేదలకు యీ భూములు లభించేదానికి వీలు అవుతుంది. ప్రాజెక్టులక్రింద వచ్చినది రూ. 300, 500 లు వరకు మార్కెట్ వాల్యూ వసూలుచేయాలి అంటున్నారు. ఉచితంగా వాల్యూ లేకుండా పట్టాలకు ఇచ్చేటటువంటి విధానాన్ని ప్రభుత్వం అవలంబించాలి. రూ. 300, 500 లు మార్కెట్ వాల్యూకు బంజరుభూములు పేదలకు అమ్ముకొనే విధానం మంచిది కాదు. దానిని విరమించుకోవాలని నేను కోరుతున్నాను.

పదేపదే చెప్పే మాటలు కొన్ని ముఖ్యమైనవి ఉన్నాయి. రెవెన్యూబోర్డు అబాలిష్ చేయాలి. ఇది పెద్ద గుదిబండగా ఉన్నదని చెపుతున్నాను. ఎందువల్ల అది చేయలేకపోతున్నారో అర్థంకావడంలేదు. అదే విధంగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు ఉన్నాయి. కలెక్టరు తాలూకా ఆఫీసులకు మధ్యలో రెవెన్యూడివిజన్ ఆఫీసులను తీసివేస్తే బాగా ఉంటాయని సలహాలు యివ్వడంకూడ జరుగుతున్నది. దానికి యింతవరకు ప్రయత్నం జరగలేదు. ఇంక జిల్లాలయొక్క రీఆర్గనైజేషన్. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ తీసుకున్నట్లయితే అనేక తాలూకాలు కొన్ని పెద్దవి, చిన్నవి రకరకాలు ఉన్నాయి. అవన్నీ రీ ఆర్గనైజ్ చేయవలసిన పని ఉన్నది. ఒంగోలు కొత్త జిల్లా వస్తుందని అంటున్నారు. అది ఎప్పుడు వస్తుందో ఏమో స్పష్టంగా తెలియచేయవలసిన పని ఉన్నది. అది చేయడం మంచిదే. అతి త్వరగా తాలూకాల రీఆర్గనైజేషన్ చేయవలసియున్నది. గిరిజనులు అడవులలో పోడు కల్టివేషన్ చేస్తుంటారు. వారిని అడవులనుంచి తొలగించే విషయంలో ప్రభుత్వం చాల నిర్దాక్షిణ్యంగా ప్రయత్నంచేస్తున్నది. వారికి భూమిమీద ప్రధానమైనహక్కు లేకుండాపోవడం, వాళ్ళను దోపిడిచేయడం ఇటువంటి విధానాలవల్లనే అనేకమంది గిరిజనులు ఉన్నటువంటివారు, ఈవిధంగా నక్సలైట్స్అని చెప్పి తిరుగుబాటుకావడము జరుగుతున్నది. గిరిజనులకొరకు చేయబడినటువంటి 1917 రెగ్యులేషన్స్అంతా అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైనది ఈ గిరిజన భూములన్నీ ఇతరులు తీసుకోవడం జరుగుతున్నది. అవన్నీ ప్రభుత్వం తీసుకొని వెంటనే ఆ గిరిజనులకు దక్కేటట్లు చేయాలి. డి. సి. లాండ్స్ అని హరిజనుల క్రింద ఉన్నటువంటి భూములు కూడ కొన్ని అక్కడక్కడ దర్యాప్తు చేయించి, చాల భూములు బినామి క్రింద యితరుల క్రింద ఉన్నాయి; అవికూడ రిజ్యూమ్ చేసివారికి యివ్వాలి. డి. సి. లాండ్స్ కూడ కొన్ని వేల ఎకరాలు పట్టాలకు యివ్వబడకుండా అట్లాగే ఉన్నాయి. వాటిని వెంటనే సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు యిచ్చి పంచిపెట్టండి. హరిజనులకు గాని, గిరిజనులకు గాని సి. టి. సెటిలర్స్ లాండ్స్ కొన్ని ఉన్నాయి, డి. సి. లాండ్స్ కొన్ని ఉన్నాయి. అతి త్వరగా జరగడానికి అది కొంత మెషినరీగా ఉపయోగించుకొని, వారికి అదనంగా స్టాఫ్ యిచ్చి చేయండి. ప్రత్యేక మైన స్టాఫ్ కూడ మీరు ఈ అసైన్‌మెంట్ విషయంలో యిచ్చినట్లయితే బాగా ఉంటుందని కోరుతున్నాను. 8 (2) డి సెక్షన్ ఉన్నది. ఎస్టేట్ అబాలిషన్‌లో పదేపదే వస్తున్నది. ప్రతి మినిస్ట్రీకూడ దీనిమీద అమెండ్‌మెంట్ చేస్తాము ఈనాములు గాని, ఖండ్రికలు గాని యిబ్బందులు లేకుండా తీరుస్తాము. ఒక బిల్లు తయారుగా ఉన్నది. వస్తున్నదని చెపుతున్నారు. సెక్షన్ 8 (2) డి. సి. సవరించి ఈనాం గ్రామాలకు గర్భ ఖండ్రికలు, రైత్వారీ గ్రామాలకు ఉన్న ఖండ్రికలకు యిది అవలంబించేటట్లు చేయకపోతే చాల నష్టం కలుగుతుంది. అక్కడ ఉన్నటువంటి పేద రైతులంతా యిబ్బంది పడతారు. కొన్ని గ్రామాలు ఉన్నాయి. సూర్యాపేట తాలుకాలో ముక్తాముడు అనే గ్రామం ఉన్నది. అక్కడ ఉన్నటువంటి గ్రేజింగు పోరంబోకులు గాని, చెరువులు గాని ఆల్ కమ్యూనల్ లాండ్స్. అక్కడ ఉన్నటువంటి శ్రోత్రియందారు. ఈనాందారు నాది ఈ పొలం అని వారిని ఎక్కడ చేరనీయడం లేదు. అది చాల

ప్రధానమైన సమస్య ఈనాం ఎబాలిషన్ యాక్టు 1956 క్రింద యిది రాదు కాబట్టి నావి అని చెపుతున్నారు. ఇది చాల జటిలమైన సమస్య. దీనిని వెంటనే పరిష్కరించాలి.

శ్రీ జి. వెంకటరెడ్డి :—అధ్యక్షా, ప్రభుత్వరంగాలలో రెవెన్యూ విభాగం చాల ముఖ్యమైనదనే విషయం మనకందరకు తెలుసు. పరిపాలనకు సంబంధించి నంతవరకు, రెవెన్యూ డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకు మనం ముఖ్యంగా క్రింది నుంచి పై లెవల్ వరకు ఏ విధంగా ఉండాలి అనే విషయాలు ఆలోచించుకొని సక్రమమైన పద్ధతిలో చేయవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వ స్థాయిలో తాలూకా స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి లేకపోతే మధ్య స్థాయి అని ఏ విధంగా ఉన్నాయో అదే విధంగా రెవెన్యూ డిపార్టుమెంటులో అనేక టైయర్స్ ఉన్నాయి ఈ టైయర్ సిస్టమ్ పోకపోతే మనం రెవెన్యూ పరిపాలన సక్రమంగా చేయలేము అనే అభిప్రాయము నాకు కలుగుతోంది. డిప్యూటీ తాసిల్దారు, తాసిల్దారు, ఆర్. డి. ఓ. కలెక్టరు, రెవెన్యూ బోర్డు, రెవెన్యూ బోర్డు నుంచి సెక్రటేరియట్ యిన్ని విధాలుగా ప్రభుత్వం ఉండేటట్లయితే చాల కష్టమైపోతుందని మనవిచేస్తున్నాను. అది కష్టం కాకుండా ఉండా అని నేను ఒక సూచన చేస్తున్నాను. డివల్యూషన్ ఆఫ్ పవర్స్ చాల ఇంపార్టెంట్. కలెక్టర్స్‌కు ఈ పవర్స్, దీని మీద అప్పిలెట్ జూరిస్‌డిక్షన్ లేదు. వన్ అప్పిలెట్ జూరిస్‌డిక్షన్ ఉండవలసింది కొంతవరకు కలెక్టరుకు సర్వాధికారాలు యిస్తున్నాము. ఆర్. డి. ఓ. కు అధికారాలు యిస్తున్నాము. రెవెన్యూ బోర్డ్‌లో ఫైనల్ కావాలి, ఫైనల్ అయిన తరువాత డైరక్టుగా మనం కోర్టుకు పోవడానికి అవకాశం కలిగించే పద్ధతి ఆ డివల్యూషన్ ఆఫ్ పవర్ అనేది మనం క్రియేట్ చేయకపోతే రెడ్ టేపిజమ్ ఎక్కువ అయిపోయి చాల కష్టాలకు గురి కావలసివస్తుందని మనవిచేస్తున్నాను. ఈ మధ్య జిల్లా డెవలప్ మెంట్ బోర్డు ఎక్కువ క్రిటిసిజమ్‌కు గురి అవుతున్నది. మంత్రిగారికికూడ దీని విషయంలో ఖచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయని అనుకుంటాను నాకుఉన్న అభిప్రాయాలు ఖచ్చితంగా చెప్పదలచుకొన్నాను. ఏ సిద్ధాంతాలతో, ఏ ఆశయాలతో జిల్లా డెవలప్ మెంటు బోర్డు పెట్టినారో అది చాల ముఖ్యం. పరిపాలన వికేంద్రీకరణ జరగాలి. అని గాంధిగారి దగ్గరనుంచి, కాంగ్రెస్ పరిపాలన వచ్చిన దగ్గర నుంచి కోరుకొంటున్నాము. వికేంద్రీకరణ కావాలని అనుకుంటున్నాము. అదే డివల్యూషన్ ఆఫ్ పవర్ అని చెపుతున్నాను. రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్స్ ఉన్నది అనుకోండి, అతనికి ఆ పవర్ అంతవరకే యిస్తున్నారు. అట్లాగే పంచాయితీరాజ్ కమీషనర్ ఉన్నారు. ఆ పవర్ అక్కడే యిస్తున్నారు. డైరక్టరు ఆఫ్ అగ్రికల్చర్ ఉన్నది, అది అక్కడ కలెక్టరుకే సంక్రమింప చేస్తున్నారు. ఈ విధంగా అన్నిరకాలైన పవర్స్‌ను డివల్యూట్ చేసి వ్యవహారం చేసేటట్లయితే కొంతవరకు దేశానికి మంచి కలుగుతుందనే అభిప్రాయం ఉన్నది. కాని ఆ సిస్టమ్ ఏ రకంగా ఉండాలి అనే దానిలో ఒక అభిప్రాయం ఉన్నది. పంచాయితీ సంస్థల యొక్క అధికారాలన్నీ పోయినాయి; ఈ జిల్లా డెవలప్ మెంటు బోర్డు పెట్టినందు వల్ల అని ఒక విధమైన క్రిటిసిజమ్ వస్తున్నది. పంచాయితీరాజ్ చట్టంలో వాళ్ళ

యొక్క అధికారాలు తీసివేసినట్లుగా ఎక్కడైనా ఉన్నదా? వాళ్లకు ఉన్న పవర్స్ అన్నీ తీసివేసినటువంటి పద్ధతి ఎక్కడైనా చూపించగలిగితే పంచాయితీ రాజ్ సంస్థల యొక్క అధికారాలన్నీ పోయినాయని మనం చెప్పుకోడానికి అవకాశం కలుగుతుంది. గాని చట్ట రూపేణ రూల్స్ ప్రకారం వచ్చె అధికారాలు ఎవరూ తీసి వేయకుండానే మనం పంచాయితీరాజ్ యొక్క అధికారాలు తీసివేసినట్లుగా మాట్లాడడం అంత సబబు కాదని మనవి చేస్తున్నాను. ప్రజాప్రతినిధులకు అందరికీ కూడా అవకాశాలు కలుగజేసి, వారికి కూడా ప్రాతినిధ్యం కలగజేసి, జిల్లా డెవలప్ మెంట్ బోర్డ్సు ఎంతో ఉపయోగకరంగా పని చేయడానికి అవకాశాలు కల్పించాలిగాని, ఏదో ఏర్పాటు చేశాము, అంతా పోయింది, ఏమీ ఉపయోగపడలేదు అనే పద్ధతిలో మాట్లాడడం ధర్మం కాదని మనవిచేస్తున్నాను. నాకు ఉన్న అభిప్రాయ మేమిటంటే — మా జిల్లాలో చూస్తే. జిల్లా డెవలప్ మెంట్ బోర్డు వచ్చిన తరువాతనే సక్రమమైన అభివృద్ధి జరిగిందనేది నిర్వివాదమైన అంశమని మనవిచేస్తున్నాను. బాగా జరిగింది. అన్ని కార్యక్రమాలు — ఎలక్ట్రిసిటీ కానివ్వండి, అగ్రికల్చర్ తీసుకోండి, వెటరినరీ తీసుకోండి, అన్ని డిపార్టుమెంట్సుకు సంబంధించి గణనీయమైన కృషి జరిగిందనేది నిర్వివాదాంశమని నేను మనవిచేస్తున్నాను.

ఇంక, రెవిన్యూ బోర్డు విషయం వుంది, మిత్రులందరూ చెప్పారు. అసలు ఎందుకు పెట్టుకోవాలి రెవిన్యూ బోర్డు? నేను యిదే ప్రశ్నిస్తున్నాను. నిన్న మిత్రులు కూడా చెప్పారు ఒక విషయం. గవర్నమెంటు కంటే ఎక్కువ అథారిటీ, సుప్రీం అథారిటీ యీ రెవిన్యూ బోర్డుకు వున్నది, ఆ విధంగా ఎందుకు వుండాలి? అందువల్ల నేను మనవిచేసేదేమంటే — రెవిన్యూ బోర్డును వెంటనే అయితే యిది చాలా క్లిష్ట సమస్య; మామూలు విషయం కాదు; ఎలా రద్దు చేయాలి? అని అనుకున్నప్పుడు, యీ పవర్స్ ఎక్కడికక్కడ కట్ చేసుకుంటూ వచ్చినట్లయితే కొంతవరకైనా, క్రమేణా యీ రెవిన్యూ బోర్డు ఆవశ్యకతను పోగొట్టడానికి అవకాశమేర్పడుతుందని మనవిచేస్తున్నాను.

ఇంక, దురదృష్టవశాత్తు ఆంధ్ర దేశం యీ మధ్య ఎటువంటి పరిస్థితిలో వున్నదో మనకు అందరకూ తెలుసు. 68 నవంబర్ లో శ్రీకాకుళంలో సైక్లోన్ రావడం, తిరిగి 69 లో కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాలలో సైక్లోన్ రావడం. అంతకుముందు డ్రాట్ కండిషన్స్ ప్రివెయిల్ కావడం ఇటువంటి దుర్భరమైన పరిస్థితులను ఆంధ్ర దేశం ఎదుర్కొనవలసిరావడం అందరికీ తెలిసిన విషయమే. ఆంధ్రదేశానికి యీ పరిస్థితులవల్ల తీవ్రమైన నష్టం కలిగింది. అయితే, నేను ఒక విషయాన్ని మాత్రం యీ సందర్భంలో చెప్పదలచుకున్నాను. ఇదివరకు రెవిన్యూ డిపార్టుమెంటుకు ఎంత చెడ్డపేరు వుండేదో, అదంతా యీ సైక్లోన్ వచ్చిన తరువాత ..., కొంతవరకు ప్రజాప్రతినిధులకంటె పంచాయితీ అధ్యక్షులకంటె ముందువెళ్ళి సక్రమమైన పద్ధతిలో యీ డిపార్టుమెంటువారు పనులు చేశారు అది నిర్వివాదాంశం. వారు సక్రమమైన పద్ధతిలో పని చేయబట్టే ప్రజలకు కొంతవరకైనా రిలీఫ్ దొరికింది. దాదాపు మూడు, నాలుగు

మాసాలు సైక్లోన్ వచ్చి వున్నాం. ఆ సమయంలో వారు సక్రమంగా పని చేశారనేది మనం గమనించవలసివున్నదని మనవి చేస్తున్నాను.

తరువాత, రెవిన్యూ సెటిల్మెంటు విషయమున్నది. ఎప్పుడో, 1908 లోనో 1918 లోనో, 1934 లోనో యీ సెటిల్మెంటు జరిగింది. ఇది చేయడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని పోయినతడవ రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. కానివ్వండి, నాలుగు సంవత్సరాలు, కాకపోతే పది సంవత్సరాలు పట్టనివ్వండి, ఇప్పటికయినా స్టార్టుచేసి యీ రెవిన్యూ సెటిల్మెంట్ గనుక చెయ్యకపోతే చాలా కష్టమవుతుందని మనవి చేస్తున్నాను.

ఇంక, లాండ్ రిఫార్మ్స్ విషయమున్నది, అపోజిషన్ పార్టీస్ మాట్లాడుతూ వుంటాయి. నేను అడిగేదేమంటే — యీ సీలింగ్ పెట్టిన తరువాత ఎంత భూమిని ప్రభుత్వం తీసుకున్నది, ఎంత వందికి పంచినది? ఈ భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత వారికి డబ్బు యిచ్చారా? డబ్బుకూడా యివ్వడం లేదనే ఇన్ఫర్మేషన్ మాకు వస్తున్నది. అందుచేత యీ విషయంలో శ్రద్ధ తీసుకుని, యీ విధంగా వచ్చిన భూమిని పేదలకు పంచిపెట్టడం జరగకపోతే చాలా కష్టం అయిపోతుందని మనవి చేస్తున్నాను.

తరువాత, కౌలుదారీ చట్టం వున్నది. తెలంగాణా కౌలుదారీ చట్టం బాగున్నదని చెప్పారు. తెలంగాణా కౌలుదారీ చట్టంలోనున్న కొన్ని విప్లవాత్మకమైన విషయాలను తీసుకుని ఆంధ్రలో కూడా కౌలుదారీ చట్టాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నించవలసిందిగా మనవి చేస్తున్నాను. తరువాత, ఉమ్మడి పట్టాల విభజన అంటున్నారు. ఎందువలన దీనిని గురించి అడగడం జరుగుతూవున్నదంటే జాయింట్ పట్టాలు వుంటే అప్పు రావడంలేదని యీ విధంగా అడగడం జరుగుతున్నది తప్ప, వేరే యిబ్బంది ఏమీ నాకు కనిపించడంలేదు. ఆ యిబ్బందిని గనుక తొలిగిస్తే ఉమ్మడిపట్టాల విభజనగురించి జాగ్రత్త పడవలసినఅవసరంలేదు. ఇన్ని లక్షలు ఖర్చు పెట్టవలసిన అవసరంలేదు. స్టాఫ్‌ను ఇంక్రీజ్ చేయవలసిన అవసరం లేదు. అందువల్ల, యీ విషయంలో ప్రభుత్వం కొంచెం ఆలోచించాలని నేను కోరుతున్నాను.

ఏది ఏమైనప్పటికి, తిమ్మారెడ్డిగారు రెవిన్యూమంత్రి అయినారు. రైతులు రైతు పద్ధతులు తెలుసుకొని వ్యవహరించేవారు రెవిన్యూ మంత్రిగా రావడం చాలా అదృష్టమని భావిస్తున్నాను. ఈ సమస్యలను వారు వెంటనే దృష్టిలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను. బంజరు భూముల సమస్యను వెంటనే, అసెంబ్లీ సెషన్ కాగానే వారు టూర్ వేసుకుని, ప్రతి జిల్లా కలెక్టరుకి డైరెక్షన్స్ పంపించి, ఎన్ని అప్లికేషన్స్ పెండింగుగా వున్నవో, ఎంత భూమి అవైలబుల్‌గా వున్నదో తెలుసుకుని యీ సమస్యను వెంటనే పరిష్కరించడానికి పూనుకోవాలని కోరుతున్నాను. ఇందాక వేమయ్యగారు చెప్పారు—యీ కార్యక్రమంగురించి 1964 నుంచీ చెబుతున్నామని, అప్పటినుండి యిది

వున్నదని, అందువలన, తిమ్మారెడ్డిగారి టైములో యీ బంజరుభూముల సమస్య పరిష్కారమైందనుకునే పద్ధతిలో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ఈ సమయం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, రెవిన్యూ డిపార్టుమెంటుకు ముఖ్యమైన ఆదాయం భూమిశిస్తు, నీటితీరువ వీటి ద్వారా లభిస్తున్నది. ఈ భూమి శిస్తు విధానం చాలా లోపభూయిష్టంగా వున్నదని. కుంటకు. సెంటుకు, ఎకరానికి, యాభై ఎకరాలున్న వారిపైన ఒకేవిధమైన పద్ధతిలో శిస్తువిధించడం జరుగుతున్నదని, యీ శిస్తు విధానాన్ని మార్చాలని జాతీయ ఉద్యమం రోజులనుంచీ కూడా ఆందోళనచేస్తూ వచ్చాము బ్రిటిష్ ప్రభుత్వంతో, కాని, స్వాతంత్ర్యం వచ్చినతరువాతకూడా, అవే పద్ధతులు అట్లానే కొనసాగిస్తూ వుండడమేగాక, శిస్తులు విపరీతంగా పెంచడం జరిగింది. అయ్యా, పేదరైతులపై యీ శిస్తు భారం ఎక్కువ అయింది, తగ్గించమని బలమైన ఆందోళన వచ్చిన తరువాత, పదిరూపాయిలు శిస్తు చెల్లించవలసినవారు చెల్లించనక్కరలేదని, ఏదో కంటితుడుపుగా ఒక చిన్న సదుపాయం ఒకటి వచ్చింది. ఆ ఆందోళన ఫలితంగా. కాని, నేను అడుగుతున్నాను—యీ రెండేళ్ళకాలంలో యీ పదిరూపాయల శిస్తు మినహాయింపు పొందిన రైతులసంఖ్య ఎంత? ఎంతమంది యీ మినహాయింపుక్రిందకు వచ్చారు? చట్టాలు చేసినప్పటికి, వాటిని అమలు జరపడంలో యీ ప్రభుత్వం ఎంతవరకు శ్రద్ధ తీసుకున్నది? రెవిన్యూ డిపార్టుమెంటు ఎంతవరకు దీనిని అమలుజరపడానికి ప్రయత్నించినది? ఇది ఎక్కడయినా అమలు జరిగినదా? అంటే—ఎక్కడయినా ప్రజలలో చైతన్యం వున్నచోట కొద్దిగా యిది అమలు జరిగిందితప్ప. ఎక్కడా యిది సక్రమంగా అమలుజరగలేదని నేను అనుకుంటున్నాను. పదిరూపాయిల శిస్తు మినహాయింపు ఎవరెవరికి వర్తిస్తుందో వారి పేర్లతో ఆ వివరాలలిస్టు తయారుచేసి, బహిరంగస్థలములో అతికించి, వారికి నోటీసులు యివ్వాలని రూల్సులో స్పష్టంగా వున్నప్పటికి అనేక కారణాలు చెప్పి, జాయింట్‌పట్టాలు వుంటే యివ్వడానికి వీలులేదని కొందరిని బుకాయించి, కొందరిని వారే దరఖాస్తులు పెట్టుకుంటేతప్ప యివ్వడానికి వీలులేదని అమాయకమైన రైతులకు ఏమీ తెలియజేయకుండా, యీ మినహాయింపును వారు పొందకుండా అక్కడ గ్రామాధికారులు చేస్తున్నారు. అమాయకులైన రైతులకు యీ విషయాలేమీ తెలియకపోవడంవలన వారిని యీ విధంగా మోసం చేస్తున్నారు. వారికి చెందవలసిన మినహాయింపు పొందకుండా చేస్తున్నారు. వారు దరఖాస్తు పెట్టుకుందామన్నా వారికి సర్వే నెంబర్లు తెలియవు. తాము జాయింట్ పట్టాదార్ల సంతకాలు చేయించి దరఖాస్తులు పంపుకునే యోగ్యత లేదు. ఇటువంటి అమాయకమైన రైతులను మీరు దరఖాస్తులు పెట్టుకుంటేతప్ప మినహాయింపు యివ్వడం జరగదని, జాయింట్ పట్టాలువుంటే వర్తించదని వివిధ కారణాలుచెప్పి, బుకాయించి వారికి యీ పదిరూపాయిల శిస్తు మినహాయింపు వర్తించకుండా గ్రామాలలో చేస్తున్నారు.

ప్రభుత్వం చేసిన చట్టాన్ని గ్రామాధికార్లు, తాలూకాలోని పై అధికార్లు బాహాటంగా ఉల్లంఘిస్తున్నారు. దానిని సక్రమంగా అమలు జరిపించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోవడంలేదు. ఈ చిన్న సదుపాయాన్నికూడా అమలు జరపలేని అశక్తతతో, అసమర్థతతో యీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పడానికి నేను చాలా విచారిస్తున్నాను. అంతేకాదు. వాగు ద్వారాగాని, వాలాలద్వారాగాని, ఊటకాల్వలద్వారాగాని పెట్టుకుంటే, నీటి తీరువ మినహా యిస్తున్నాం. చెల్లించవలసిన అవసరంలేదు అని నోటీసులు కరణాలు తయారు చేసి, తహసిల్దారుద్వారా యివ్వవలసిన అవసరమున్నది. కాని, అట్లా యివ్వడం లేదు. నీటి తీరువ వారినుండి వసూలు చేస్తున్నారు. ఈ విషయం మంత్రి గారికి తెలియదా? అంతేకాదు, ఎక్కడయినా బంజరు భూములలో పేద వాడెవరయినా సాగుచేస్తూవుంటే, ఆ కరణానికి ఆక్షేపణ అని తోస్తే చాలు ఎవరూ సాగు చేయగూడదు. నూటికి యాభై రూపాయలు పెనాల్టీ వేసి, వారిని ఎవిక్ట్ చేస్తున్నారు. ఎక్కడా తలదాచుకోవడానికి స్థలంలేక రోడ్డు పక్కన ఎక్కడయినా ఒక పేదవాడు గుడిసె వేసుకుంటే అక్కడనుంచి వారిని తొలగిస్తున్న సంఘటనలు అనేకం వున్నాయి. ఇంక, యీ బంజరుభూముల పంపకం ఏ విధంగా వున్నది? ఈ బంజరుభూములు ఎవరికి దొరుకుతున్నవి? భూమిలేనివారికే వెడుతున్నాయా? ఒక పెద్ద భూస్వామి భార్య పేరుతోనో ఒక పెద్దధనిక రైతు తమ్ముని పేరుతోనో, లేక జీతగాని పేరుతోనో యిచ్చిన సంఘటనలు అనేకం వున్నాయి. పేదవారికి, ఎక్కడయినా కాస్త చైతన్యంవుంటే, దాని కొరకు పోరాడితే వారికి కొద్దిగా దొరుకుతున్నాయిగాని. వాస్తవంగా యీ బంజరుభూములన్నీ ధనిక రైతులకు వెడుతున్నాయి. పెద్ద భూస్వాముల భూములప్రక్కన బంజరుభూమిని సాగుచేసుకునే ధైర్యం, దమ్ములూ ఎవరికీ లేవు. ఒకవేళ, ఎక్కడయినా అటువంటి ప్రయత్నం గనుక జరిగితే వెంటనే అక్కడ శాంతిభద్రతలకు భంగం కలుగుతుంది. అక్కడ వెంటనే పెద్ద క్రిమినల్ కేసులు వస్తాయి పేదవారిపైన. ఈ బంజరుభూముల సాగు అనేది అలజడులకు కారణమైనది గ్రామసీమలలో. కర్నూలు కాపిటల్‌గా వుండగా చేసిన సదుపాయం అయినప్పటికి, యిది యింతవరకూ పరిష్కారం కాలేదు. ఈనాటికీ ధనిక రైతుల చేతుల్లోనే వున్నది. నేను మంత్రిగారిని మీ ద్వారా అడుగు తున్నాను. 1952 నుండి 69 వరకు బంజరుభూములలో ఎవరెవరికి పట్టాలు యిచ్చారో ఒక లిస్టు తయారుచేసి యివ్వమనండి. అదేమీ కష్టమైనపని కాదు. వెంటనే తయారుచేయవచ్చును. ఒక్కొక్క గ్రామంలో రెండు మూడు వందల ఎకరాలవరకు యిచ్చినవి వుంటాయి. అవి ఎవరెవరికి యివ్వబడినవో లిస్టు తయారుచేయండి. అందులో 90 వంతులు ధనికరైతులకే అవి వెళ్ళివుంటాయి తప్ప పేదవారికి వెళ్ళివుండవని నేను గట్టిగా చెబుతున్నాను. దీనికి కావలసిన రుజువులు చేస్తున్నాను. మంత్రిగారు ఒక హుకుం జారీచేసి ప్రతి గ్రామంలోనూ 1969-70 సంవత్సరం వరకూ సాగుకు యిచ్చిన బంజరుభూముల లిస్టు, పట్టాదారుల లిస్టు తయారు చేయించాలని చెబుతున్నాను. ఒక కుటుంబం

లోనే వంద ఎకరాలు వుంటే తమ్ముని పేరనో, భార్య పేరనో, జీతగాని పేరనో దూరపు బంధువు పేరనో పెట్టుతున్నారు. ప్రభుత్వంవారుచేసిన సదుపాయం ప్రజలకు దక్కకుండా రెవిన్యూ డిపార్టుమెంటువారు చేస్తున్నారని చెబుతున్నాను. శిస్తులు అనేకం పెంచారు. ఆ పెరిగిన మోతాదులలోనే వసూలు చేస్తారా? రైతుకు తన భూమికి ఎంత పన్ను చెల్లించాలో తెలియదు. ఎంతో ఆందోళన చేస్తే పాస్‌బుక్కులు ప్రవేశపెడతాము అన్నారు. పాస్‌బుక్కులు ఎంతమందికి యిచ్చారు? కొన్ని లక్షలో, వేలో ఖర్చుచేసి బుక్కులు అచ్చువేయించారు కాని ఒక్క రైతుకైనా కరణాలు ఆ పుస్తకాలు యిచ్చారా? వాంని అడిగితే మాకు బోలెడు పని వుంది, మాకు యిచ్చేజీతం తిండికే చాలదు, మీకు యీ పాస్ బుక్కులు వ్రాసియిస్తూ కూర్చుంటే మా పని అయినట్లే అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం అయినా, ఆ పాస్‌బుక్కులు కంపల్సరిగా యిచ్చితీరాలని, యిప్పించగలరా? అమలులో పెట్టలేని రూల్సు చేయడం కేవలం మాకు చూపెట్టడానికేనా? ఈనాడు పాస్‌బుక్ ఎగిరిపోయింది. భూమిశిస్తు విధానం రైతుకు తెలియనే తెలియదు. తెలియని రైతు అడిగినంత యిచ్చుకోనే దుస్థితి లోనే వున్నాడు. రెండు రశీదు లివ్వాలి. 18 వ సం. అచ్చురశీదు యివ్వడం లేదు. క్రిందటి సంవత్సరం అనావృష్టి ఏర్పడినందువల్ల పేదసాదలకు, కూలీలకు పనులు కల్పించడానికి 20 కోట్ల రూపాయలు ఖర్చుచేశామని చెప్పారు; మంత్రి గారు. ఆ 20 కోట్ల రూపాయలు పంచాయితీ సమితులకు అప్పచెప్పారు. పంచాయతీ బోర్డులకు వద్దు, ప్రభుత్వ డిపార్టుమెంటుద్వారానే ఆ పనులు చేయిస్తే మిరిస్ప్ 20 కోట్లలో పది, పదిహేనుకోట్లయినా పేదవారికి దక్కుతుంది అని ఆనాడు చెబితే విన్నారా? వినలేదు. పంచాయితీలే ఆ పనులు చేయాలని నిబంధనలు పెట్టి యూనిటుకు 20-25 రు.లు యిస్తే, పది పన్నెండు రూపాయల తోనే పనులు చేయించి అత్యధికభాగం కొల్లగొట్టారు. యాక్చువల్‌గా వారికి అందినవి 8 లేక 10 కోట్ల రూపాయలు మాత్రమే. చేసినపనికూడా దండుగ అయింది. వేసిన మట్టిరోడ్లు నామరూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. ఆ 20 కోట్ల రూపాయలలో ఎక్కువభాగం మట్టిరోడ్లకు ఖర్చుచేశారు. ఒక చిన్న ప్రాజెక్టుకోసమైనా, చెరువులకోసమైనా ఖర్చుపెట్టలేదు. పనికిమాలిన మట్టి రోడ్లకు ఖర్చుపెట్టారు. వర్షాలు వచ్చినప్పుడు ఆ మట్టిరోడ్లు కొట్టుకుపోయాయి. ఫారెస్టు బంజరుభూములున్నాయి. సిద్ధాంతరీత్యా కొన్ని ఎకరాలభూమి అడవులుగా వుండాలి, లేకపోతే వర్షాలు రావు అనే థీరీ వుంది. అడవిభూములని పేరు తప్ప యాక్చువల్‌గా అడవులులేని భూములున్నాయి. అడవులకు కావలసిన భూములు వుంచుకొని, మిగతా భూములు పేదలకు సాగుకు యిస్తే బంగారు పంటలు పండుతాయి. ఒక్క పత్తికొండ తాలూకాలోనే యిట్లా 85 వేల ఎకరాలభూమి వున్నది. అందులో పదివేల ఎకరాలు తీసి ఫారెస్టు డిపార్టుమెంటుకు అప్పచెప్పి అడవులను పెంచమని చెప్పండి. మిగిలినభూమి పేదలకు యిస్తే మంచి పంటలు పండుతాయి, ఆకలితో శ్రమిక అసాధ్యం ఏర్పడు తుంది. ఆచరణలో లేని భాదస్థపు థీరీ ఒకటి పెట్టుకొని చెట్లు, చేమలు లేని ప్రాంతాన్ని కూడా అడవి అంటున్నారు. మాప్‌లో అడవి

అని వున్నంత మాత్రాన అడవి కాదు. ఎంత అడవి పెంచడానికి అవకాశం వుంటుందో ఆ మేరకు వుంచుకొని, మిగతా భూమిని పేదలకు సాగుకు యిస్తే బాగుంటుంది. ఈ విధంగా ఒక ఆచరణయుక్తమైన పాలసీ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం. మానిక్ రావు :— అధ్యక్షా, ఇప్పుడే మాకు ఒక విషయం తెలిసింది. మల్లికార్జున్, పుల్లారెడ్డి అనే ఇద్దరు స్టూడెంటు లీడర్సును ఒక గంట క్రితం అరెస్టు చేశారు. ఇట్లా మళ్లా అరెస్టులు చేసి వాతావరణం చెడపాలని యీ ప్రభుత్వం చేస్తోంది. మొన్ననే ముఖ్యమంత్రిగారు మేము యింక అరెస్టు చేయడం లేదు, రీజినల్ కమిటీ రికమెండేషన్స్‌ను ఆలోచించి అన్ని కేసులూ తీసేశాము, ఇంక అరెస్టు కారు అని అనౌన్సు చేశారు. ముఖ్యమంత్రిగారు—ఈ సభలో ఇట్లా ప్రకటించి మూడు రోజులుకూడా కాకుండానే యీ వేళ మల్లికార్జున్‌ను, పుల్లారెడ్డి గారినీ అరెస్టు చేశారు. ఇట్లాచేసి వాతావరణం చెడగొట్టడం జరుగుతోంది, దీనికి బాధ్యత ప్రభుత్వంమీదనే వున్నది. ఇప్పుడు ఏ కారణంవల్ల వీరిద్దరినీ అరెస్టు చేశారో ప్రభుత్వం నుంచి ఎవరైనా జవాబు చెప్పాలని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :- You can raise this issue when the Home Minister or the Chief Minister is here.

Sri G. R. jaram :—You may call them. They will never be in the House.

Mr. Deputy Speaker ;—When they are in the House you may raise it.

Sri G. Rajaram :—The Chief Minister will never be in the House. Please call them.

Mr. Deputy Speaker :—I shall find out.

Sri G. Rajaram :—Pleose send for them.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—మీకు ఇన్‌ఫరమేషను కావాలి. కాబట్టి హోం మినిష్టరు అయినా, ముఖ్యమంత్రిగారైనా వున్నప్పుడు మీరు అడిగితే చెబుతారు.

Sri M. Manik Rao :—They hove purposely done it.

Sri G. Rajaram :—Please send for them.

శ్రీ టి. పురుషోత్తమరావు ;—అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం. దీని రియాక్షను చాలా పెద్దగా వుంటుంది. నిన్నగాక మొన్న అందరినీ రిలీజు చేశామనిచెప్పి, యీ వేళ యీవిధంగా జరుగుతూవుంటే—అధ్యక్షులవారు దీనిని చాలా సీరియస్ యిస్యూగా తీసికొని వెంటనే వారిని పిలిపించాలి రిలీజు చేయమని కూడా వారికి ఇన్‌స్ట్రక్షన్సు యివ్వాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—I shall find out. If they are there, I shall send for them.

శ్రీ జె. వి. నరసింగరావు :—నేను సర్వజ్ఞుడను కాను. నేను ఇక్కడే వున్నాను, మీరు చూస్తూనే వున్నారు.

(Interruptions)

శ్రీ టి. పురుషోత్తమరావు:—జె. వి. నరసింగరావుగారూ వారంతా ఒక పథకంతో చేసినదే యిది.

Mr, Deputy Speaker ;—If the Home Minister is here I shall send for him.

Sri M. Manik Rao:—We want information in the House. If these people recognise us as people's representatives, they must come out and give the information. The Deputy Chief Minister can get the information within 10 minutes. It was all pre planned and they have purposely arrested them. We are prepared for the arrest of thousands of people. If Government want to do things like this they will have to face the music.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—పేపర్లలో చదివాము ముఖ్యమంత్రి గారి స్టేటుమెంటును విన్నాము. డిప్యూటీ ముఖ్యమంత్రి తెలంగాణా వ్యవహారాలను ప్రత్యేకంగా చూడగలరని ముఖ్యమంత్రిగారు చెప్పారు. డిప్యూటీ ముఖ్యమంత్రిగారు ఇక్కడ వున్నప్పుడు, హోం మంత్రిగారున్నా లేకపోయినా, ఇది తెలంగాణాకు సంబంధించిన విషయం కనుక ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంది, రేపు వైసు ఛాన్సెలరుగారు సభకు పిలిచారు కాలేజీలను గురించి చర్చించడానికి. ఎవరిని పిలుస్తారో ఏమో తెలియదు. ఇంతవరకు అంతా శాంతియుతంగానే జరుగుతోంది. ఎక్కడా హింసాయుతంగా జరిగినట్లు పత్రికలలో కూడా రాలేదు. అటువంటప్పుడు విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పరిస్థితులను ఎగ్రవేట్ చేయడం సరియైన విధానం కాదు. సెక్షను 151 క్రింద శాసనసభ్యులను సత్యాగ్రహులను కూడా అరెస్టు చేసారు. తరువాత ఛార్జిషీటు లేకుండా వదలివేయడం జరిగింది. ఇది ఒక ట్రాక్టిస్ స్పీకరుగారు శ్రద్ధ వహించి సమస్యా పరిష్కారానికి తోడ్పడాలని ప్రయత్నం చేస్తున్న సమయంలో ఈ రకంగా పోలీసులు ప్రభుత్వం వ్యవహరిస్తే దీని పరిణామాలకు వారే బాధ్యులని చెప్పాలి. ఇప్పుడైనా ఈ సంగతి తెలుసుకొని వారిని తక్షణమే విడుదల చేయాలని కోరుతున్నాము. In the best interests of all I am appealing.

శ్రీ జె. వి. నరసింగరావు :—నాకు ఈ విషయాలు ఇప్పుడు తెలియవు అన్నాను కాని ఇక ముందు తెలుసుకోను అనలేదు.

(Interruption by Sri G. Rajaram)

Mr. Deputy Speaker :—He will get the information and give you.

Sri G. Rajaram :—What time?

Sri P. Govardhan Reddy : -He will get the information in 5 minutes if he phones to the Police Official.......

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :-డిప్యూటీ ముఖ్యమంత్రిగారు తెలంగాణా విషయాలు చూస్తారని ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసారు. తెలంగాణాలో శాంతి పరిస్థితులు ఏర్పడుతున్న ఈ సమయంలో విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం విచారకరమైన విషయం. డిప్యూటీ ముఖ్యమంత్రిగారు తనకు తెలియకుండా అరెస్టు జరిగిందని చెప్పడం సిగ్గులేని విషయం. ఆయనకు సిగ్గులేదని నేను అనడంలేదు. ఆయన బాధ్యత వహించి తెలంగాణాకు న్యాయం జరిగేటట్లు చూడవలసి ఉంది

Mr. Deputy Speaker :—Let us give them some time.

Sri S. Jaipal Reddy ;—He has used unparliamentary language "not having shame" etc. Are you going to allow it ?

Sri Konda Lakshman Bapuji :—From when has Mr. Jaip Reddy become a Minister ? He is speaking from the seat occupied by Ministers ... ..

Mr. Deputy Speaker :—He can speak from any seat.

Sri Konda Lakshman Bapuji :—Your observation, I am afraid, is against the best traditions. Members cannot speak from a seat not allotted to them......

Sri C. V. K. Rao :—For the information of Sri Konda Lakshman Babuji they can sit anywhere.

Sri M. Manik Rao :—When is the Deputy Chief Minister getting the information ?

Mr. Deputy Speaker :—He will get it in about 10 or 15 minutes.

శ్రీమతి సుమిత్రాదేవి (మేడ్చల్) :—ఇప్పుడు మాణిక్ రావుగారు విద్యార్థి నాయకుల అరెస్టు గురించి తమ ముందు పెట్టారు. శాంతియుత వాతావరణం కావాలని పెద్దలు కోరుకునేటప్పుడు ఇటువంటివి జరుగకూడదు. మొన్ననే విద్యామంత్రిగారు చెప్పినది తమరు విని ఉంటారు. ఈ బండికి బ్రేకులు లేవు, స్టీరింగ్ ఎవరి చేతులలో ఉన్నదో తెలియదు అన్నారు. అటువంటి అశాంతి వాతావరణం ఏర్పడితే స్టీరింగులేని బండి ఎక్కడకు పోయి గుద్దుకుంటుందో తెలియదు శ్రద్ధ తీసుకొని ఎట్లా జరిగిందో కనీసం పరిశీలిస్తే బాగుంటుంది. డిప్యూటీ ముఖ్యమంత్రి గారికి అధికారాలు ఏమి ఉన్నాయి ! వారిమీద పడితే ఆయన కూడా హైకోర్టుకు వెళ్ళిపోయారు. వారికి ఏమి అధికారాలున్నాయో మనకు తెలుసును. ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఈ విషయం తెలియచేస్తే బాగుంటుంది.

శ్రీ ఎస్. జగన్నాథం :—అధ్యక్షా, మొన్నమొన్నటి వరకు శ్రీ తిమ్మారెడ్డిగారు వ్యవసాయ శాఖా మంత్రిగా ఉంటూ ఎక్కడ ఏ మహా సభలకు హాజరైనా అక్కడ శాసన సభలోను కూడా రైతు అంటే ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులకు సరియైన గౌరవం సంఘంలో ఇవ్వాలని పదేపదే చెబుతూ

వచ్చారు. ఇప్పుడు రివెన్యూ మంత్రిగా వచ్చారు కనుక పూర్వం చెప్పిన మాటలను ఆయన అమలులో పెట్టడానికి ప్రయత్నం చెస్తారో లేక వ్యవసాయ మంత్రిగా అప్పుడు మాట్లాడాను, ఇప్పుడు రివెన్యూ మంత్రిగా ఉన్నాను కనుక ఇవన్నీ కాళోజి వెంకట రత్నంగారు చూసుకుంటారు, నాకు సంబంధం లేదు అంటారో సమాధానం చెప్పాలని కోరుతున్నాను. వెనుకటికి ఒక ఐ. సి. ఎస్. ఆఫీసరుగా ఉంటూ ఒక ఆర్డరు పాస్ చేసాడట. తరువాత దానిపై అప్పీలు పోయేసరికి అయనే కలెక్టరుగా ఉండి ఆ ఆర్డరుకు వ్యతిరేకంగా మరొక ఆర్డరు వేసాడట. ఇదేమిటంటె అప్పుడు సబ్ కలెక్టరుగా పాస్ చేసాను, ఇప్పుడు అప్పీలులో కలెక్టరుగా రద్దు చేయవలసి వచ్చింది అన్నాడట. ఆ పద్ధతిలో కాకుండా రివెన్యూ మినిస్టరుగారు రైతుల కష్టసుఖాలు దృష్టిలో ఉంచుకొని సానుభూతితో వ్యవహరించాలని మనవిచేస్తున్నాను. రివెన్యూ మంత్రిగారికి నాలుగు విషయాలు సజెస్టు చేస్తున్నాను. ఈ నాలుగూ అబాలిష్ చేయాలని కోరుతున్నాను.

Abolition of Land Revenue

Abolition of Revenue Board

Abolition of Jama Bandi

Abolition of writing of confidentials by the Collectors అసలు ఈ నాలుగూ దృష్టిలో ఉంచుకుని అబాలిష్ చేయాలని తిమ్మారెడ్డిగారిని కోరుతున్నాను. ఎందుకు అబాలిష్ చేయాలో సభ్యులంతా కూడా చెప్పినారు, రివెన్యూబోర్డు గురించి చెప్పారు. క్రొత్తది కాదు. కాంపోజిట్ స్టేట్‌లో రివెన్యూబోర్డు రద్దు చేస్తామని చెప్పినారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత కూడా అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్స్ కమిటీలో మెంబరుగా ఉన్నప్పుడు రివెన్యూబోర్డు రద్దు చేస్తే మంచిది అన్న పెద్దలే మంత్రులు అయిన తరువాత దాని అవసరం ఎంతయినా ఉందని అనడం వింటున్నాము. అదే తిమ్మారెడ్డిగారు కౌన్సిలుతో సమాధానం చెబుతూ రివెన్యూబోర్డు సర్వీసు చేస్తున్నది, ఉండి తీరాలి, ఎంతో సహాయకారిగా ఉంది. రివెన్యూబోర్డును రద్దు చేసే పరిస్థితి రాలేదని రివెన్యూ మంత్రిగారు చెప్పారు. సభ్యులంతా రివెన్యూ బోర్డు అబాలిష్ చేయాలని చెప్పారు. నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. లాండ్ రివెన్యూను గురించి, అధ్యక్షా, యిది యిప్పటి సమస్య కాదు. స్వతంత్ర పార్టీ లాండ్ రివెన్యూ అబాలిష్ చేయాలని చెప్పిన పరిస్థితి కాదు. పూర్వం కాంగ్రెసువారు కూడా పార్టీ మీటింగ్సులో చెప్పుకుంటూ వస్తున్నారు. లాండ్ రివెన్యూ అబాలిష్ చెస్తామని కామరాజ్‌గారు కూడా చెప్పారు. దాని గురించి శ్రద్ధ తీసుకోలేదు. తప్పకుండా లాండ్ రివెన్యూ అబాలిష్ చేయాలి. ఎందుకంటే పూర్వం దేశంలో ఎటువంటి టాక్సు లేనప్పుడు లాండ్ రివెన్యూ ఒకటి ఉండేది. ఈ దేశంలో విపరీతమైన టాక్సెస్ అన్ని రంగాలలోనూ వే చేస్తున్నారు, కొన్ని రంగాలలో కొందరు పే చేస్తున్నారు. రైతు లాండ్ రివెన్యూ కాకుండా ప్రతి రంగంలోనూ టాక్స్ పే చేస్తున్నాడు. కనుక లాండ్ రివెన్యూ అబాలిష్

చేయాలని కోరుతున్నాను. దానివల్ల 20 కోట్ల రూపాయలు వస్తుందంటున్నారు. కలెక్ట్ చేయడానికి నిబ్బందికి........

శ్రీ జి. వెంకటరెడ్డి :—లాండ్ రివెన్యూ ఒరిస్సాలో అబాలిష్ చేసి మళ్లీ పెట్టాలని అనుకుంటున్నారు.

శ్రీ ఎస్. జగన్నాథం :—ఒరిస్సాలో లాండ్ రివెన్యూ అబాలిష్ చేశారు. లాండ్ రివెన్యూ కలెక్టు చేయడానికి ఉద్యోగుల జీతాల క్రింద 50 % పోతున్నది. ఇంక మిగిలేది10 కోట్లు. ప్రొహిబిషన్ రద్దుచేస్తున్నారుకనుక లాండ్ రెవిన్యూ తప్పకుండా రద్దుచేయాలనికోరుతున్నాను. జమాబంది. మదరాసులో అబాలిష్ చేశారు, ఆంధ్రప్రదేశ్ లో ఎందువల్ల రద్దుచేయరో అర్థం కావడం లేదు. పూర్వం బ్రిటిష్ వారు జమాబంది పెట్టారు. స్వతంత్రం వచ్చి 22 సంవత్సరాలు అయినప్పటికి జమాబంది ఆఫీసర్లు మామూలు పుచ్చుకుంటున్నారు. అన్యధా యింకా ఏవో పుచ్చుకుంటున్నారు. కంప్లయింట్సు ఉన్నప్పటికి ప్రభుత్వం ఏమీ చేయలేక పోతున్నదంటే ఏమనాలో అర్థం కాలేదు. ...ధ్యమైనంతవరకు అబాలిష్ చేస్తామంటున్నారు. వేగంగా చేయాలి. కాన్ఫిడెన్షియల్ రిపోర్ట్సు మీద అప్పర్ డివిజన్ క్లార్క్సు డిప్యూటి తహసీల్దార్లుగా ప్రమోషన్ కావడం ఆధారపడి ఉంది. బ్రిటిష్ వారు ఉన్నప్పుడు జాతి మత విచక్షణ లేకుండా ఉన్నది ఉన్నట్లు వ్రాసిపోయేవారు. స్వతంత్రం వచ్చిన తరువాత కమ్యూనల్ గా పోతున్నది వ్యవహారం. కలెక్టరు ఎవరైనా తన జాతివారు తప్పుచేసినా చక్కగా పని చేశాడు హి డిజర్వ్సు ప్రమోషన్ అని వ్రాసుకుంటున్నాడు. న్యాయంగా ఎక్స్పీరియన్స్ ఉన్నప్పటికి ప్రమోషన్ లేకుండా పోతున్నది. తిమ్మారెడ్డిగారికి వేరుగా చెప్పవలసిన పనిలేదు. అసెంబ్లీలో దానిగురించి అనేకసార్లు ప్రశ్నల రూపంగా వచ్చింది. సమాధానం చెప్పినారు. ప్రయత్నం చేస్తానన్నారు. అమలు జరగలేదు. దానిని తప్పకుండా అబాలిష్ చేయాలని తిమ్మారెడ్డిగారిని కోరుతున్నాను. జిల్లాల పరిస్థితులు సీజనల్ కండిషన్సు గురించి పేజెస్నర మంత్రి గారు వ్రాసినారు. సీజనల్ కండిషన్సు గురించి ప్రశ్నకూడా వచ్చింది. సరియైన సమాధానం మంత్రిగారినుండి పొందలేకపోయామని మనవిచేసుకుంటున్నాను. శ్రీ వి. బి. రాజుగారు మంత్రిగా ఉన్నప్పుడు వారి దృష్టికి తీసుకువచ్చాను. అసెంబ్లీలో కంప్లయింటు రుజువుచేస్తాము అంటే సరియైన న్యాయం చేకూరుస్తామని సమాధానం రాలేదు. బ్రహ్మానందరెడ్డిగారు సక్రమంగా పనులు జరుగుతున్నాయి అని అచ్చన్నగారు శాస్త్రిగారు కంప్లయింటు యిచ్చినప్పుడు ఆలస్యంగా వెళ్ళినా సక్రమంగా పనిచేశారన్నారని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అది సరియైన సమాధానంకాదు. నేను చెప్పాను. [illegible] 148 అంశాలు యిచ్చారు. అది సక్రమంగా జరగలేదు. అది కరెక్టుగా [illegible] కమిటీ వేయండి మేము రుజువుచేస్తామని [illegible] రాజుగారిని అడిగాము. కాని కమిటీ వేయలేదు. తప్పుచేశారని అంటే తప్పు చేయలేదు అంటున్నారు. తప్పు చేయకపోతే కమిటీ ఎందుకు వేయరు? 148 అంశాలు సక్రమంగా జరు[illegible]

కాలేదని ఛాలెంజ్ చేస్తున్నాము. ఒకరోడ్ ఈనాడు సరియైన ఎస్టిమేట్స్ వేస్తే 10 వేల రూపాయలు కానిది డ్రాట్ రిలీఫ్ వర్క్సుక్రింద 4 ఫర్లాంగులకు 20 వేల రూపాయలు ఖర్చు అవుతుందని ఎస్టిమేటు చేసినారు. రోడ్డు వేయించినట్లు రాయించి బిల్లులు వేసుకునే పరిస్థితి దృష్టికి తీసుకువచ్చాము. దానిని విచారణ చేశారా? స్పెసిఫిక్ కేసెస్ చెప్పమంటే 1-2 ఉంటే చెప్పగలుగుతాము. కాని మొత్తం డబ్బు దుర్వినియోగం చేశారు. 40 % కరెక్టుగా ఖర్చుచేసి ఉండవచ్చు గాని మిగతాది ఖర్చు కాలేదు. ఎంక్వయిరీ చేయించండి కమిటీ వేయండి అంటే దిక్కులేదు. చీఫ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి, శ్రీకాకుళం వచ్చి కమిటీ వేస్తా మంటే వేయవద్దని పెద్దలు చాలమంది వేయకుండా చేసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయని ప్రభుత్వానికికూడా తెలుసును. నిజంగా కమిటీ ఎందుకు వేయ కూడదు? సమాజంలో ఏదో ఒక వస్తువు పోయిందని 9 మంది జేబులు వెతికిన తరువాత 10 వ ఆసామీ వద్దంటే ఏమి అనుకోవాలి? అతడు పెద్దమనిషి అనుకోవాలా లేక దొంగతనం చేశాడని అనుకోవాలా? అధ్యక్షులవారుకూడా దీనిని గురించి చెప్పినారు. 143 లక్షలు ఏమయినట్లు? డ్రాట్ పరియాలో పనులు చేశామంటున్నారు. బిల్సు డ్రాచేసి ఖర్చు అయినవి అంటున్నారు. పని జరగలేదు. పనులు ప్రారంభించిన తరువాత పనులు చేయకూడదని ఆర్డర్సు జారీచేసినారు. కలెక్టరును అడిగితే ఏమిచేయాలండి నాలుగుకోట్లు 5 కోట్లు వస్తాయనుకున్నాము. ఎస్టిమేట్సు తయారుచేసి పనులు ప్రారంభించారు. కంప్లీటు అయినవాటికి బిల్సు పే చేయకుండా కంట్రాక్టర్సును త్రిప్పుతున్నారు. సగం చేసిన పనులను ఆపివేయమంటున్నారు. ఆ విధముగా ఉంటే జిల్లా అభివృద్ధి ఎట్లా అవుతుంది? ఎందుకు జాప్యం చేస్తున్నారు? డబ్బు ఎందుకు యివ్వడం లేదు. ఇప్పుడు ప్రారంభించినటువంటి పనులు పూర్తి చేయడానికి 80 లక్షల రూపాయలు వెంటనే పంపించండి అని కలెక్టరుగారు కోరారు. పని పూర్తి అయే పరిస్థితిలో పేమెంటు యివ్వకుండా పెండింగ్‌గా ఉన్నవాటికోసం 20 లక్షలు పంపిస్తే తప్ప లాభంలేదు. పని పూర్తికావడానికి 80 లక్షలు పెండింగ్ బిల్సు యివ్వడానికి 20 లక్షలు తప్పకుండా యిస్తారని పంపిస్తారని ఆశిస్తున్నాను. సైక్లోన్ రిలీఫ్‌గురించి ఎక్కువగా చెప్పవలసిన అవసరము లేదనుకొంటాను. సక్రమముగా ఖర్చు కాలేదు, దానిక్రింద గ్రాంటుచేసిన డబ్బు ఆ ఏరియాలో చాలదు అంటే ఎక్కడైతే బాధపడ్డారో, ఎక్కడైతే సహాయము చేయాలో అక్కడ చేశారని జవాబు బ్రహ్మానందరెడ్డిగారు చెబుతూవుంటే దానికి ఏమి అనుకోవాలో అర్థము కాలేదు. సైక్లోన్ ఎఫెక్టెడ్ కాని ఏరియాలలో ఖర్చు చేశారు అంటే దానిని మంత్రిగారు సమర్థిస్తున్నారు. ఆ సమర్థన ఎంతవరకు సబబు ఆ వేది మంత్రిగారు ఆలోచించాలి. స్పెసిఫిక్ కంప్లెయింట్ అంటున్నారు. బోర్డుమెంబరు విఠల్‌రావుగారు విశాఖపట్టణము వచ్చినప్పుడు ఇచ్ఛాపురం సమితి ప్రెసిడెంటు, తుంబపా సమితి వైస్ ప్రెసిడెంటు ఈ వర్క్సులో యిటువంటి అన్యాయాలు జరిగినవి, వచ్చి తనిఖీ చేయించాలి అని స్పెసిఫిక్‌గా చెబితే ఇవన్నీ ఎక్కడ చూస్తాము అని జవాబు వారు చెప్పారు. నేనుకూడ స్వయముగా కంప్లెయింట్ వారికి యిచ్చాను. ఈవిధంగా ప్రమాణాలు వస్తూవుంటే

న్యాయము ఎక్కడ జరుగుతుందనుకోవాలి అధ్యక్షా. డ్రాట్ రిలీఫ్ వర్క్సుకు సంబంధించి, సైక్లోన్ రిలీఫ్ వర్క్సుకు సంబంధించి ఒక కమిటీని వేసి విచారించి ఎంతవరకు న్యాయము వున్నది పరిశీలించాలని మనవిచేస్తున్నాను. రెమిషన్ గురించి ఒకమాట చెప్పాలి. ప్రభుత్వ పాలసీ మంచిదే. మంచి ఉద్దేశ్యముతోనే యిస్తున్నారు. రెమిషను యిచ్చినదగ్గర లాండు రెవెన్యూ కలెక్షను చేయకూడదని తాఖీదులున్నవి. కాని రెవెన్యూ కలెక్షన్లు బలవంతాన చేసిన ఘట్టాలు ఎన్నో వి. బి రాజుగారు మంత్రిగా వున్నప్పుడు వారిదృష్టికి తీసుకొని వచ్చాము. స్పెసిఫిక్‌గా వారి దృష్టికి తెస్తే విచారణ చేసి ఆఫీసర్లమీద చర్య తీసుకొంటాము అన్నారు. 1, 2 కేసులు వారిదృష్టికి తీసుకొనివచ్చాను. చూస్తాము అన్నారు. విచారణ జరిగినదో లేదో తెలియదు. నరసన్నపేట తాలూకా సత్యవరం గ్రామములో ఎలాట్‌మెంటు చేయకుండా, జప్తుచేసిన ఘట్టము, లెవీకి ధాన్యము యివ్వలేదని రెసిడెన్షియల్ హౌస్‌ని సీల్ చేసినట్లు 6-2-1969 న నేను వి. బి. రాజుగారికి, రెవెన్యూ సెక్రటరీగారికికూడ యిచ్చినట్లు జ్ఞాపకము, టెలిగ్రాములు యిచ్చివున్నాను. లెవీకి సంబంధించి రెవెన్యూమినిస్టరుగారు సమాధానము చెప్పలేదనుకొంటాను. దానినిగురించి టెలిగ్రాము పంపిస్తే వారు నాకు సమాధానము పంపించారు. 21-7-1969 న వారు నాకు యిచ్చిన సమాధానము చదువుతాను.

"Your telegram dated 6-2-1968—land revenue-Narsannapet taluq, Satyanarayanapuram village—removal of a pair of buffaloes and sealing of residential houses of Smt. Y. Padmavatamma and Smt. Mahalakshmamma regarding.

I am directed to state that the Collector of Srikakulam enquird into the matter and reported that the destraint of the buffaloes was made after observing all the formalities and that it was in order. The Collector, Srikakulam has also reported that Smt. Y. Padmavatamma filed a criminal complaint against the revenue officer concerned and that the same is pending."

బఫెలోస్‌ని ఎటాచ్‌చేశారని, హౌస్ సీల్‌చేశారని టెలిగ్రామ్‌లో యిచ్చాను. బఫెలోస్‌గురించి అన్నారుగాని. హౌస్ సీలింగ్‌గురించి సమాధానము లేదు. దాన్నిగురించి ఎంక్వయిరీ చేశారా? ఎంక్వయిరీ చేసినట్లు కలెక్టరు అనవచ్చు. 6-2-1969 న టెలిగ్రామ్ యిస్తే 6 మాసాలు పోయినతరువాత జవాబు వచ్చినది. ఎంక్వయిరీ చేయడానికి 6 మాసాలు పట్టినదా? స్పెసిఫిక్ ఎలిగేషన్సు చేస్తే సరియైన చర్య తీసుకొంటామంటున్నారు. జవాబు యివ్వడమే చర్య అనుకొంటున్నారా? ఏమి చర్య తీసుకొన్నారు? ఇది నిజమని చూపించడానికి నేను డి.యస్.ఓ ని తీసుకొనివెడితే రెసిడెన్షియల్ హౌస్ సీల్ చేసివున్నది. ఇటువంటివి పట్టించుకోంకు మేము ఆఫీసర్ల పనులలో ఎట్లా కలిచేస్తామని డి. యస్. ఓ గారు చల్లగా జారిపోయారు. కలెక్టరుకు రాయాలని చెప్పారు. రెసిడెన్షియల్ హౌస్ అయితే సీల్ తీసివేసి, ఆ ఉద్యోగస్థులపైన సరియైన చర్య తీసుకోవాలని చెప్పాను. ధాన్యమూ దాచినట్లయితే కేసులు పెట్టండి అని చెప్పాను. కాని వారు రాలేదు. కేసు పెట్టారు అంటున్నారు. వారు ధనవంతులు

కనుక వారిపైన కేసు పెట్టినా ఫరావాలేదుకాని సామాన్య ప్రజానీకము అయితే, 2, 3 ఎకరాలు వున్న రైతుపైన యిటువంటి చర్య తీసుకొంటే వాని గతి ఏమి కావాలి? మంత్రిగారు యిటువంటివి దృష్టిలో పెట్టుకొని రైతులకు న్యాయము కల్గించాలని కోరుచున్నాను. జిల్లా విభజనగురించి చెబుతూ క్రొత్తగా ఒంగోలును ఫారమ్ చేస్తున్నాము, నెల్లూరు, గుంటూరు, కర్నూలు 3 జిల్లాలు కలిసి 70 లక్షల జనాభా వున్నది. విస్తీర్ణము ఎక్కువగా వున్నది. అందుచేత పరిపాలనా సౌలభ్యం కోసము జిల్లావిభజన చేశామని మనవిచేశారు. మంచినీరు కావాలంటే డబ్బు లేదంటున్నారు. ఇరిగేషను సౌకర్యాలు కల్గించాలంటే డబ్బు ఎక్కడ వుంది అంటారు. క్రొత్తగా జిల్లా ఫారమ్ చేస్తే ఎన్ని లక్షలు ఖర్చు అవుతుందో దృష్టిలో వుంచుకొనే చేస్తున్నారా? రాజకీయ కారణాలవల్ల క్రొత్తజిల్లాను సృష్టిస్తున్నారా అని అడుగుతున్నాను ఒంగోలు యిప్పుడు వచ్చినదికాని గుంటూరు, నెల్లూరు, కర్నూలు 3 జిల్లాలు 70 లక్షల జనాభాఅయితే శ్రీకాకుళం, విశాఖపట్టణము రెండు జిల్లాలు కలసి 50 లక్షలు జనాభా వున్నది. ఆ ప్రాతిపదికనే తీసుకొంటే విజయనగరము జిల్లాను ఎందుకు ఫారమ్ చేయకూడదు? 70 లక్షలు 4 జిల్లాలు చేస్తే ఒక్కొక్క జిల్లా 17 లక్షలు అయినది. అట్లాగే 50 లక్షలను 3 జిల్లాలు చేస్తే ఒక్కొక్క జిల్లా జనాభా 17 లక్షలు అవుతుంది. అదే కారణము చెబితే విజయనగరము జిల్లాను ఎందుకు ఫారమ్ చేయకూడదు అని అడుగుచున్నాను. చిన్న జిల్లా అయితే పరిపాలనా సౌలభ్యము వుంటుందంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పెద్దది అయిపోయినది, తెలంగాణారాష్ట్రము కావాలంటే వారికి ఎందుకు ముఖ్యమంత్రిగారు ఒప్పుకోరు? చిన్నరాష్ట్రమయితే పరిపాలనా సౌలభ్యము తెలంగాణాకు వుండదా? చక్కగా పరిపాలన చేసుకోరా? ఒంగోలుజిల్లా కావలసినప్పుడు విజయనగరంజిల్లాను ఎందుకు ఏర్పాటుచేయరు? పి. వి. జి. రాజుగారు వున్నంతకాలము విజయనగరంజిల్లాను ఇస్తామన్నారు. వారు ఇప్పుడు ఎక్కడవున్నారో తెలియదు.

శ్రీ సి. వి. కె. రావు: —ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారి సొంతఆస్థా?

శ్రీ యస్. జగన్నాథం: —సొంతఆస్థిగా వున్నట్లే ప్రవర్తిస్తున్నారు. మంచినీరు సరఫరా చేయడానికి డబ్బులేదని అంటూ 29 మంత్రులు అయినారు. ఇంకొక 5 మందివస్తే వారికిడబ్బు ఎట్లావస్తుంది? ఇక లాండ్ రిఫారమ్స్ ఏఉద్దేశ్యముతో చేస్తున్నారో అర్థముకావడంలేదు, లాండ్ సీలింగ్సు పెట్టారు. 12 సంవత్సరములవుతోంది. దానిక్రింద ఏమాత్రము భూమిని తీసుకున్నారు? ఈయాక్టు అమలు చేసినతరువాత ఒక్క సెంటుభూమికూడ పంచడానికి మిగలలేదని రంగారెడ్డిగారు రెవిన్యూ మినిష్టరుగా వున్నప్పుడు ఇక్కడచెప్పినట్లు జ్ఞాపకము. అదేనిజమైతే దానిని ఎందుకు తీసుకురావడము? లాండ్ సీలింగ్సుకిసంబంధించి వందలకేసులు శ్రీకాకుళం ఆర్. డి. ఓ. ఆఫీసులో వున్నవి. 10 సంవత్సరాలైనా తేలలేదు, ఎంతభూమి తీసుకుంటున్నారు? దానికిడబ్బు యిస్తున్నారా? లేక బాండ్సు యిస్తున్నారా? ఇదేమైనా వంచకము చేస్తున్నారా? అని అడుగుతున్నాము. ఈవిధంగా లాండ్ రిఫారమ్సు పేరుతో, దేశాన్ని యింకా

ఎంతకాలము మోసముచేస్తారు ? చేసినదేదో ఖచ్చితముగా చెప్పాలి. ఈవిధంగా చేస్తే రైతులు బాగుపడలేరు. ఇవతల భూస్వాములు బాగుపడలేరు. టెనన్సీ యాక్టును 1956 లో తీసుకువచ్చారు, కౌలుదారుకు రక్షణ కల్పిస్తామని అంటున్నారు, కౌలుదారుకు రక్షణకల్పిస్తున్నారో, భూస్వామందుకు రక్షణ కల్పిస్తున్నారో అర్థము కావడములేదు. తాలూకా ఆఫీసులలో కొన్ని వందల టెనన్సీ పిటిషన్సు వున్నవి. ఎన్నిసంవత్సరాలయినా ఈ డిస్‌ప్యూట్స్ తేలలేదు. దానినిగురించి పదే పదే అసెంబ్లీలో చెలుతున్నాము. కనీసం జురిస్‌డిక్షను మార్చండి. మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు పంపించండి ఏరెండు మూడు మాసాలకో డిస్‌ప్యూట్ సెటిల్ అవుతాయంటే చూస్తామన్నారు. ఇంతవరకు లేదు. లాండ్ పిటిషన్సుకు ఇవాళ వాయిదావేస్తే కలెక్టరునుంచి స్టాఫు ఇబ్బడిముబ్బడిగా శ్రీకాకుళం అనో లేక మంత్రిగారు వస్తున్నారు వారి పనులు చూసుకోమనో ఇవి పక్కకు నెడుతున్నారు. రెండు మూడు సంవత్సరాలయినా ఈటెనెన్సీ డిస్‌ప్యూట్సు సెటిల్ కాకుండావున్నాయి. ఈ జురిస్‌డిక్షను మార్చాలి. ఈచట్టాన్ని ప్రతిసంవత్సరం పొడిగిస్తున్నారు. కౌలుదారుకు రక్షణ కల్పిస్తామన్నారు. రైతుకు ఎంతవరకు రక్షణ కల్పించారు. ఉన్నవన్నీ ఊడగొట్టారు. రంజుతుకింద సాగుచేసుకునే పాలేరు ఈనాడులేడు. ఫారం సర్వెంట్సునుపెట్టి భూమిని దున్నిస్తామంటున్నారు. ఎవరైతే భూమిని ఇచ్చకాలుపెట్టి భూమిని సాగుచేస్తున్నారో ఈనాడు వారు ఫారం సర్వెంట్సుగా పనిచేయవలసిన ఖర్మ ఈ టెనన్సీ ఆక్టుక్రింద పట్టింది. సంవత్సరసంవత్సరానికి ఈఫారం సర్వెంటు మారిపోతున్నాడు. ఏమిరక్షణ కల్పిస్తున్నారు. అందుచేత ఏదయినా చేయదలచుకుంటే వెంటనే పెట్టాలి. పాలేరు భూమిదున్నుకున్నప్పుడు రక్షణ కల్పించాలంటే తక్షణం చర్యతీసుకోవాలి. బంజరు లాండ్సు ఒకప్రక్క డిస్ట్రిబ్యూట్ చేస్తుంటే ఒకప్రక్క తహశీలుదారు ఎవిక్షను నోటీసులిస్తున్నారు. అసైన్‌మెంటా అంటే లేదంటున్నారు. అసైన్‌మెంట్ లేనప్పుడు ఎవిక్షను నోటీసు ఎందుకివ్వాలి. కలెక్టరుగారు లీజుకిచ్చినాగాని పట్టాలుఇచ్చే అధికారినినేను నాఇష్టమని ఎవిక్షనుచేసే కేసెస్ ఉన్నాయి. తరువాత పెనాలిటీను విపరీతంగా వేస్తున్నారు, హరిజనులు కూలీనాలి చేసుకుని కష్టపడి ఫలితంతెచ్చే బంజరుభూమి ఉన్నదంటూ 25 సెంట్సు ఆక్రమించుకుంటే విపరీతమైనపెనాలిటీ వేస్తున్నారు. 25 సెంట్సుకు 5 రూపాయలు కట్టవలసుంటే పెనాలిటీ 200 వేస్తే ఏమనుకోవాలి. ఒక విషయంలో తహశీలుదారు ఎవిక్షనుఇస్తే రాజుగారు స్టేఇచ్చారు. ఆ స్టేఇచ్చిన భూమికిక్రింద 500 రూపాయలు పెనాలిటీ వేశారు. ఆర్. డి. ఓ. దగ్గరకు కలెక్టరుదగ్గరకు జమాబంది ఆఫీసరు దగ్గరకు వెళ్ళాము. కాపీలు ఇమ్మని అడిగాము. కలెక్టరుగారు చూస్తామన్నారు. పెనాలిటీలు పదిరెట్లు వేస్తే ఎలాం. తహశీలుదారుగారు మామూలుప్రకారం చేయాలంటారు. ఆదే విజయమైతే ప్రభుత్వం ఆ జి. ఓ. రద్దుచేయాలని కోరుతున్నాను. ప్రాజెక్టు పరియాక్రింద ఉన్నవి ల్యాండ్సు మార్కెటు రేటుకు ఇస్తామంటున్నారు. పేదలకు మార్కెటురేటుకివ్వడం అంటే వారు ఎక్కడనుంచి తెచ్చికడతారు. 15

సంవత్సరాల నాయిదాఖీర్మానంపై చేసుకోవచ్చుంటున్నారు. తిండికిలేక బాధ పడుతున్నారు కడుపుకక్కుర్తికి బంజరుభూమిని ఆక్రమించుకున్నారు. అలాంటప్పుడు మార్కెటురేటు తెమ్మంటే పండించినతంట వానికుటుంబానికి భుక్తికి చాలకపోతే డబ్బుఎక్కడనుంచి తెమ్మంటారు మీరు, సుమారు 50 ఎకరాల పట్టాదారుకు శక్తి లేనప్పుడు........

శ్రీ ఎం. మాణిక్యరావు :—సర్, తమరు లోపలుండి డిప్యూటి స్పీకర్ గారు ఛయిర్‌లో ఉన్నప్పుడు గంట క్రితము ఇద్దరు స్టూడెంటు లీడర్సును అరెస్టు చేశారు. దానికి డిప్యూటి ఛీఫ్ మినిస్టరుగారు 15 నిమిషాలలో జవాబిస్తామన్నారు. హోం మినిస్టరుగారు ఇక్కడున్నారు. నేను పోలీసు కంట్రోలు రూముకు పోయినాను. నేను వారిని ఏ కారణమువల్ల అరెస్టు చేసినారని అక్కడున్న ఆఫీసరుగారిని అడిగినాను. వారు కమీషనరును అడగండి మాకు తెలియదన్నారు. నేను పదినిమిషాలు నిలబడి వారిని కలవకుండా వచ్చినాను. ఛీఫ్ మినిస్టరుగారు అందరిని రిలీజు చేయమన్నప్పుడు వారిని అరెస్టు చేయడం మంచి పని కాదు. దానికి జవాబివ్వాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The Deputy Speaker who was in the Chair, I think had asked the Deputy Chief Minister to find out as to what has acutually happened and to make a statement after 15 minutes. Now the Home Minister will make a statement and tell the House what has happened.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, మాణిక్యరావుగారు చెప్పినట్లు ఛీఫ్ మినిస్టరుగారు స్టేట్‌మెంటు చేశారు. వారందరిని రిలీజ్ చేయడం జరిగింది. ఈరోజున శ్రీ మల్లికార్జున, శ్రీ పుల్లారెడ్డి కొంతమంది విద్యార్థులు మెడికల్ కాలేజికి వెళ్ళి అక్కడున్న స్టుడెంట్సును ప్రిన్సిపాలును త్రెటన్ చేయడం జరిగింది; ఈ రోజు ఫోర్సుబుల్‌గా ఉస్మానియా మెడికల్ కాలేజికి వెళ్ళి పర్మిషన్ లేకుండా లోపలకు వెళ్ళి అక్కడున్న స్టుడెంట్సును, స్టాఫ్‌ను త్రెటన్ చేయడం జరిగింది. తరువాత ప్రిన్సిపాలుగారు రక్షణ ఇవ్వవలసిందిగా వ్రాతపూర్వకంగా కమిషనర్ ఆఫ్ పోలీసుకు పంపడం జరిగింది. అక్కడ వారు లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌ను భంగకరంగా అల్లరి చేస్తుంటే 151 క్రింద వారిద్దరిని అరెస్టు చేయడం జరిగింది.

Mr. Speaker :—Tomorrow I will ask him to ascertain full details and inform the House.

Sri M Manik Rao :—I will also give a full account of what has happened. How they are dealing with the movement. I will also explain tomorrow.

Mr. Speaker :—The reference which Mr. Badrivishal Pitti made to Mr. Thimmareddy's incident at Vijayawada and Mr. Thimmareddy's observations all of them have been expunged from the records.

***

Mr. Speaker :—This will not form part of the Record. The Discussion that has taken place now will not form part of the Record· Now we go to the next item·

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన శాఖ. సభ్యులు చాలా మంచి విషయాలు చెప్పినారు. ఇంకా చెప్పాలని అనుకొన్నవాళ్ళకు అవకాశము లేకపోయింది. వారుకూడా ఏదైనా చెప్పవలసిన సలహాలు ఉంటె చెప్పితే తప్పక స్వీకరించి తగు చర్య తీసుకొంటానని మనవి చేస్తున్నాను. గడచిన సంవత్సరము శ్రీకాకుళం జిల్లాలో బ్రహ్మాండమైన గాలివాన, రాష్ట్రమంతా 20 జిల్లాలలో కూడా దాదాపు పూర్తిగా కరువు కాటకాలు, కోస్తా జిల్లాలలో తరువాత కమ్మంమెట్టు, నెల్లూరు జిల్లాలలో బ్రహ్మాండమైన వరదలు, కని విని ఎరుగని కష్టాలు, నష్టాలు సంభవించినాయి. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వము మనము ఆశించినదానికంటె ఇంకా హెచ్చుగా మనకు సహాయము అందించింది. ప్రజానీకము, సంస్థలు. దేశమంతా కూడా శ్రీకాకుళములో వచ్చిన తుఫానుగాని. రాష్ట్రమంతా వచ్చిన కరువు కాటకాలకుగాని సర్కారు జిల్లాలలో వచ్చిన వరదలకు గాని వ్యక్తులు, సంస్థలు ప్రత్యేకమైన సహాయము చేసినాయి. కొన్ని పత్రికలు ప్రత్యేకంగా నిధులు వసూలు చేసినాయి. ఆంధ్ర పత్రిక ప్రత్యేకంగా నిధులు వసూలు చేసింది డబ్బు, బట్టలు, తిండి గింజలు, మందులు, అనేక రూపములో దేశములో సంస్థలు వ్యక్తులు, పసిపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళవరకు సహాయం చేసినారు. ఎవరైతే ఈ కరువుకు, తుపానుకు సహాయపడినారో ఆ వ్యక్తులు, సంస్థలకు మన ప్రభుత్వము తరఫున, మన ప్రజల తరఫున వారికి నేను హృదయపూర్వక నమస్కారాలు అందజేస్తున్నాను. మరి యీ సంవత్సరము సీజను కొంచెము బాగానే ప్రారంభం అయింది. ఇంకా కొన్నిచోట్ల పడవలసిన వర్షము పడలేదు. కొన్ని చోట్ల కొంచెము హెచ్చుగా కూడా వర్షము పడి పైర్లకు కొంత దెబ్బ తీసిందేమోనని అనిపిస్తున్నది. కర్నూలు జిల్లాలో కొన్ని ప్రాంతాలలో, విశాఖపట్నంలో కొన్ని పైర్లకు కొంత దెబ్బ తీసిందేమో అనిపిస్తున్నది. అయినా సరే రాష్ట్రమంతటా కూడా ఏ సంవత్సరము తీసుకొనినా కరువు వల్లనో, వరద వల్లనో 10 పర్సెంటు, 15 పర్సెంటు మామూలుగా ఉండి తీరుతుంది. ఆ విధంగా చూచినప్పుడు ఈ సంవత్సరం చాలా నార్మల్‌గా ప్రారంభం చేసినామని చెప్పడానికి అవకాశము ఉన్నది. తరువాత, దేవుని దయ మనమీద ఉందనే విశ్వాసము ఉన్నది. వచ్చే సంవత్సరము పైర్లు బాగా పండి రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని, రాష్ట్రము సుభిక్షంగా ఉన్నప్పుడు, ప్రభుత్వానికి ఇవ్వవలసిన పన్నులు ఇస్తారని నేను మనవిచేస్తున్నాను. ఈ వర్షాలు బాగా పడేటట్లుగా ఉంటే నీళ్ళు కావలసినన్ని ఉండేటట్లయితే, ఈ సెహాల్టీస్ కూడా ఎక్కువగా ఉండేదానికి అవకాశము ఉండదు. ఈ కరువు కాటకాలు ఎక్కువగా వచ్చినప్పుడు, ఈ సెనాల్టీలు కూడా ప్రారంభమవుతాయి, అందువల్ల మరి ప్రజలలో చాలా సుముఖత ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ ఇచ్చిన కట్ మోషన్స్ అన్నీ 10, 11 హెడ్స్‌క్రింద డిపైడ్ చేసుకొంటే సుము

*** Expunged as ordered by the Chair.

ఖంగా ఉంటుంది. ఆసైన్మెంట్సు అని, పర్మే సెటిల్మెంటు అని, ఇనాం ల్యాండ్స్ ఎస్టేట్ ల్యాండ్స్ అని, కాంపెన్సేషన్ టు జమీందార్స్ అని, ముట్టేదార్ సిస్టం అని, ఈ సైక్లోన్, ఫ్లడ్, డ్రాట్, లాండ్ రిఫారమ్స్, ల్యాండ్ రెవిన్యూ, డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్, మరికొన్ని చిన్న విషయాలు ఉన్నాయి. కాని సభ్యులు చాలా తృప్తిగా ఉంటుంది, వారు చెప్పిన విషయాలకు, ఒకొకక్క దానికి కొద్దిగా అయినా సరే అప్రిషియేషన్, జవాబు ఇచ్చేటట్లుగా ఉంటె బాగుంటుంది. అధ్యక్షా, అప్పారావు ప్రారంభం చేశారు చర్చ. ఆయన సభ ముందు మాట్లాడినా, ఎప్పుడు మాట్లాడినా. వివరాలతో నిమిత్తం లేకుండా మోస్ట్ ఎక్సైటింగ్ గా, మోస్ట్ స్వీట్ ఉపవ్యాసము చేస్తారు. ఎక్కడలేని సామ్యాలన్నీ తీసుకొని వస్తూ ఉంటారు ఆయన. వైరు చూస్తే బారెడు, కంకి చూస్తే మూరడు, దున్నితే హుళక్కి అని అంత మంచి మాటలు చెప్పుతూ ఉంటారు. మాటలే కాదు, పొడుపులు కూడా కొంచెము ఉంటాయి వారి దగ్గర. వాటికి నేను కొంచెము జవాబు చెప్పుకోవలసిన అగత్యము ఉన్నది. శిస్తు ఒకరికి కడితే రశీదు ఇంకొకరికి పోతూ ఉన్నది అని ప్రారంభము చేశారు. ఇదేదో జరుగుతూ ఉన్నది, జరిగే విషయాన్ని వారు ముచ్చటించారు. అధ్యక్షా, ఈ చేసిన మంచి పనిని జమకట్టేది కష్టము. ఏదైనా పొరబాట్లు జరిగితే దానిని జమకట్టేదానికి చాలా చక్కని—సినిమాలో ఉండేవాళ్ళు పేరు చెప్పితే అది అబ్జెక్షన్ అవుతుంది. చక్కని అత్తగారి మాదిరి కొంతమంది ఉంటారు, అవసరమే. మంచి చెప్పేటట్లయితే గర్వపడి పోతారేమోనని పొరపాట్లు ఏదైనా ఉంటే చెప్పడం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. ఆ పొరపాట్లను సర్దుబాటు చేసుకొంటాము. 1947 లో స్వరాజ్యం వచ్చిన తరువాత ఇంతవరకు దేశంలో రాష్ట్రంలో ఎంత మంచిపని జరిగింది, ఎంత అభివృద్ధి జరిగింది అనేవిషయానికి సంబంధించి లెక్కలు మనకు పూర్తిగాలేవు. కాని, ఉన్నటువంటి లోపాలనుగురించి చెప్పటం జరుగుతున్నది. ఒకరికి శిస్తు కడితే ఒకరు రశీదు ఇవ్వటము, ఒకరి స్వాధీనంలో భూమి ఉంటే, ఇంకొకరికి హక్కువున్నట్లు ఏర్పాటుచేయటము, ఆనాటి కాలము నుండి వస్తున్నటువంటి పాడువాడుక. దానిని చాలామటుకు సవరించటం జరుగుతున్నది. బంజరు భూములు, అనాధీనం భూములు సాగుచేసుకొంటున్న బీద వారందరికి ఆ భూములపై హక్కు ఇస్తే యీబాధ పోతుందని మనవిచేస్తున్నాను: దానినిగురించి వారు పది రోజులనుండి నేను ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. సీనియర్ ఆఫీసర్స్ చక్కని సలహాలు యిచ్చినారు. ఈ ఫీల్డులో అనుభవం కలిగిన శాసనసభ్యులు రైతాంగానికి నాయకత్వం వహించిన వారు చాలా మంది నాదగ్గరకు వచ్చినప్పుడల్లా నేను వారితో యీ విషయాలే మాట్లాడుతున్నాను, వారి సలహాలు తీసుకొంటున్నాను. జగన్నాథంగారికి ఒక హామీ ఇస్తున్నాను. వ్యవసాయమంత్రిగా, వ్యవసాయధారుడుగా, గ్రామీణ ప్రజలతో పనిచేసిన సేవకుడుగా నా అనుభవాలను నేను రెవిన్యూమంత్రి అయినంతమాత్రమున మరచిపోనని హామీ ఇస్తున్నాను. నేను గ్రామాలలో తిరిగినప్పుడు, రైతాంగాన్ని కలిసినపుడు వచ్చిన అనుభవాలు చాలా వున్నవి. నేను మరచిపోయేటట్లుగా ఉంటే ఎప్పటికప్పుడు మీరు నాకు సలహా ఇవ్వటానికి మీకు సర్వహక్కులు వున్న

పని మనవిచేస్తున్నాను. రెవిన్యూ ఎకౌంట్స్ సరిగా లేవన్నారు. నిజమే. అసలు కరణాల లెక్కలలో ఉన్న రహస్యాలను పైకి తేవాలంటే సీనియర్ మోస్ట్ కలెక్టర్, సీనియర్ మోస్ట్ ఎడ్వకేట్స్ నుంచి కూడ కాదు. గూడూరులో వుండిన పెద్ద అడ్వకేట్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ గారు కూడ కరణాలకు లొంగవలసి వచ్చినది. వారు కూడ ఒకప్పుడు చెప్పినారు. ఏమైనా అయినది గాని — నేను కరణం సంగతి జాగ్రత్తగా చూచుకోకపోతే నాకూ కష్టాలే — అని వారు మనవిచేసినారు. అందువల్ల యీ ఎకౌంట్స్ ఒకవద్దతికి తీసుకురావాలనే ఆలోచన వున్నది.

మిస్టర్ స్పీకర్ :— ఇది కరణాలకు ఒక కాంప్లిమెంట్‌గా తీసుకోవాలా ! ఏవిధంగా తీసుకోవాలి ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అధ్యక్షా, యీనాడు కంప్లెయింట్స్‌కంటె కాంప్లిమెంట్సే బాగుంటాయి. కాంప్లిమెంట్స్ ద్వారానే కత్తులు మారేది యీ కాలంలో సామాన్యమైనది. అందువల్ల కాంప్లిమెంట్స్ అవే అనుకొందాము. దాని కొరకు కూడ సర్దుబాటు చేయాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో ముప్పాతికమంది అటు కరణాలకో, ఇటు మునసబులకో సంబంధం ఉన్నవారే చాలామంది ఉన్నారని మనవిచేస్తున్నాను. అప్పారావుగారు పేదవారు భూమి అమ్ముకొన్నా, కొనుక్కొన్నా, రిజిస్ట్రేషన్‌కు సంబంధించి స్టాంప్ డ్యూటీ తగ్గిస్తే బాగుంటుంది అన్నారు. ఆ సలహా బాగానే వుంది. నేను ప్రభుత్వంతో సంప్రదిస్తే ఇది ఎంతమటుకు ఆచరణయోగ్యమని మా ఎక్స్‌పర్ట్స్ సలహా ఇస్తారో అనుమానం వుంది. అయినాసరే దీనిని గురించి కేబినెట్‌లో, ఎక్స్‌పర్ట్స్‌తో చర్చచేస్తున్నానని మనవిచేస్తున్నాను. ఇపుడు బ్యాంక్సు నేషనలైజ్ అయినవి కదా, యీ కోఆపరేటివ్స్, తక్కావీస్ లేకుండా, పాపులేషన్ బేసిస్‌గానో, ఏరియా బేసిస్‌గానో నాలుగైదు గ్రామాలకు ఒక వయబుల్ యూనిట్‌గా ఒక వన్ మెన్ బేంక్ పెట్టి ఆ బ్యాంకులో అప్పులు తీసుకునే దానికి పాస్ బుక్స్ తయారుచేసి వారికి ఎలిజిబిలిటీ ఫర్ బారోయింగ్ 10 వేల రుపాయలు ఆస్తి వుంటే, వెయ్యి, రెండువేలు, మూడువేలు అప్పు తీసుకొనేటట్లుగా వుంటే బాగుంటుందని, దానికి ఏదన్నా ఎక్కడైనా అనుకోని విధంగా నష్టం జరిగితే దానికి ప్రభుత్వ సెక్యూరిటీవుండి, అరకంగా ఆదనంగా క్రెడిట్ ప్రొవిజన్ చేసేటట్టుగా ఉంటే రైతులకు చాలా బాగా వుంటుంది అనే మాట చాల రోజుల నుండి వింటున్నాము. దానినిగురించి ప్రభుత్వం కొంత పరిశీలన చేసింది. చాలో యే కాలంలో, యీ ప్రయత్నాన్ని కొంచెం దగ్గరకు తీసుకుపోయే దానికి సాధించుకొనేదానికి దేవుడు నాకు బలం ఇస్తాడని ఆశిస్తున్నాను. రెమిషన్ రూల్సు రూల్సుగానే వున్నవి, ఆచరణలో లోపాలు చాలా వున్నవి అని చెప్పినారు. నిజమే. ఆ ఫేక్ట్ ఎడ్మిట్ చేయవలసినదే. నిన్న చిత్తూరు జిల్లాకు సంబంధించిన ఐదుగురు శాసనసభ్యులు నావద్దకువచ్చి చెప్పినారు. చిత్తూరుజిల్లాలో కరువువచ్చి చెరువులలో చారెడునీళ్ళు లేకపోయినప్పటికి, అయకట్టుదారులతో సాగుచేస్తున్నట్లు వుంటే, దానిక్రింద వాటర్ రేటుతో కూడ వసూళ్లు చేస్తున్నారు. అదిన్యాయమా

అని అడిగారు. నేను ఎగ్రికల్చర్ మినిస్టర్ గా కలెక్టర్ను ఆఫీసర్స్‌ను అడిగితే వారు దానికిసరిగా జవాబుచెప్పరు. ఇపుడు రెవిన్యూ మినిస్టర్ గా నాకు జవాబు చెప్పవలసివుంటుంది నేను ఏమి సంగతి అని రెవిన్యూ డిపార్టుమెంటును అడిగాను. ఇక్కడవున్న పెద్ద ఆఫీసర్స్—అది వసూలు చేసి వుండకూడదు; అది సాగుఅయ్యేటట్లు వుంటే, దాని క్రింద డ్రయిఎసెస్ మెంట్ చేయవలసినదేగాని మిగతాది చేసి వుండకూడదు అన్నారు. నేను మీకు ఎష్యూరెన్స్ ఇస్తున్నాను. చేసినతప్పు ఒప్పుకోవడము నాకు స్వభావము. ఆ రకంగా రెవిన్యూ డిపార్టుమెంట్ పేరుతో చేయకూడని చోట్ల వసూలుచేస్తే దానికి క్షమాపణ చెప్పుకొంటున్నాను. అది వాపసు ఇప్పించేదానికి ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను.

ఒక గౌరవసభ్యుడు :—పది సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నది రిఫండ్ ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా? మంత్రిగారికి రైతు బాంధవులని పేరు. అది వసూలు చేయకూడదు అని వారే చెప్పారు. పది సంవత్సరాల నుండి వసూలు చేస్తున్నది రిఫండ్ చేయిస్తారా?

మిస్టర్ స్పీకర్ :—పది సంవత్సరాలనుండి చేస్తుంటే—ఇంకా ఎక్కువ క్షమాపణ చెప్పుకోవచ్చును.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కొన్నిచోట్ల లెక్కలు లేకుండా పోవడం జరుగుతుంది. మూడునాలుగేండ్లు అయినతరువాత లెక్కలు కనబడవు. ఆరకంగా కాకుండా దీనిని ఎంతవరకు రుజువు చేయటానికి వీలుంటుందో—ఆ రుజువైనంత వరకు ఏదైనా ఎక్సెస్ కలెక్షన్ చేసివుంటే. దానిని ఎడ్జస్ట్ చేయించి వచ్చే కాలంలో వాళ్ళకు జమచేసుకొనటానికి ప్రయత్నం చేస్తాను. రెమిషన్ విషయంలో చాలా ఉన్నాయి. తెలంగాణా రూల్సు బాగా ఉన్నాయి.

శ్రీమతి టి. ఎస్. అనసూయమ్మ :—పంట ఎండిపోయినపుడు చెరువులో బావి పెట్టుకోడానికి ఎందుకు పర్మిషను ఇవ్వకూడదు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చెరువులో బావులు పెట్టుకోడానికి పర్మిషన్ ఇచ్చాము ఒక సభ్యులు చెప్పినారు—మీరు జి. ఓ. లు ఇష్యూ చేస్తూవుంటారు. మంచి సలహాలు ఇస్తూవుంటారు. ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తూ వుంటారు. కాని అది ఉద్యోగస్థుల ఆఫీసులో వున్నవి కాని ప్రజానీకానికి తెలియటం లేదు. కాని అందరికి తెలియచేసే ప్రయత్నం చేస్తారా అన్నారు. అవన్నీ టేబుల్ మీద పెట్టటం జరుగుతున్నది.

శ్రీ వి. వి. కె. రావు :—మిమ్మల్ని పొగిడి, ఉద్యోగస్థులను తిట్టిన వారు ఎవరు? తిడితే మిమ్మల్ని ఉద్యోగులనుకూడ తిడుతూవుంటాము. మిమ్మలను పొగిడి ఉద్యోగులను తిట్టినవారు ఎవరు?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కాదు. సి. వి. కె. రావు గారు చాలా మంచి సోదరులు. బయటకు పోయినతర్వాత అందరిని కాంప్లిమెంట్ చేస్తూవుంటారు పీపల్ ఇంటరెస్ట్ గురించి చెప్పారు. నేను ఒక కార్యకర్తగా మినిస్టర్ గా

చూచింది ఏమిటంటే—ఫ్లడ్ కరువుకాటకాలు వచ్చిన సంవత్సరాలలో కూడ ఈ పీనల్ ఇంటరెస్ట్ కట్టటం జరుగుతున్నది దానిని నేను విచారణచేసి సర్దుబాటు చేస్తానని మనవిచేస్తున్నాను శాంతయ్యగారు హరిజనులు, గిరిజనులు, పేదలకు సంబంధించిన విషయాలు చాలా చక్కగా చిత్రించారు.

శ్రీ ఎం. వి. వరాంకుశం :—పీనల్ ఇంటరెస్ట్ గురించి గౌరవనీయులైన రైతు బాంధవులు చెబుతున్నారు. వారు యీ పదవి స్వీకరించిన ఫలితంగా యీ సంవత్సరం ఆంధ్రప్రాంతం కరువు తుఫాన్‌కు గురి అయింది. ఏ కారణము చేత పెనాల్టి విధించినప్పటికీ కూడ 68 ఫసలీకి లేకుండా వారు రద్దుచేయటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అంత అథారిటీ నాకు లేదు శాంతయ్య గారు చెబుతూ బంజరు భూములు, బంచ రాయి భూములు, ఇనాము భూములు అడవి ప్రాంతంలో తీసవారు, కోయవారు చేస్తున్న భూములు హరిజనులకు, గిరిజనులకు, పేదవారికి పట్టాలు ఇవ్వటమునకు జాప్యం జరుగుతున్నది అన్నారు. అది అంతరు సభ్యులు చెప్పారు. ప్రతిరోజు దానిని గురించి ప్రశ్నలు వస్తున్నప్పుడు జవాబు చెబుతున్నాము. దానిని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొంటామని మనవి చేస్తున్నాను గోవిందరావు గారు నన్ను ఈస్ట్ యూరోపియన్ కంట్రీస్‌కు పోయి అక్కడ సామాన్య ప్రజలకు సంబంధించిన పరిపాలన ఎట్లా జరుగుతున్నదో చూచివస్తే బాగుంటుందన్నారు. చాలామంది బెంగాల్ నుండి కేరళ నుండి పోతున్నారు. నాకుకూడ అక్కడనుండి ఆహ్వానము వస్తే బాగుంటుంది నా అంతట నేను పోయేదానికిలేదు. ఆ ప్రభుత్వంవారు ఆహ్వానించాలి. వారు కొంతమందిని ఆహ్వానిస్తున్నారు. మమ్మల్ని ఆహ్వానించటంలేదు. I wish I would get an opportunity. I have no objection to go to these countries not only to see European countries....... రష్యాకు చైనాకు పంపిస్తే కూడ పోయేదానికి సిద్ధంగా వున్నాను. గోవిందరావు గారు 10 ఏ. ల లోపు లాండ్ రెవిన్యూకు సంబంధించి అది సక్రమంగా జరగటంలేదని చెప్పారు. అది నేను కూడ ఒప్పుకొంటున్నాను. జాయింట్ పట్టాలవల్ల దానిలో చిన్న చిక్కులు వున్నవి. ఉద్యోగస్థులకు మనం హుకుం ఇచ్చేటప్పుడు చిక్కులు లేకుండా చేసినపుడు వారు సక్రమంగా చేయటానికి వీలుంటుంది. దానినిగురించి మన సెక్రటేరియట్ వారు చూస్తున్నారు. ముఠాదారీ సిస్టం గురించి చెప్పారు. అది మన జూరిస్‌డిక్షన్‌లో లేదు. దానికిసంబంధించి కొన్ని సలహాలు ఢిల్లీకి పంపించడం జరిగింది. ఆ కాగితాలు త్వరలో ప్రెసిడెంటు ఆమోదం పొంది వస్తాయని ఆశిస్తున్నాను. అది వచ్చినపుడు ఆచిక్కు వుండదు. ఎస్టేట్స్ ఇనాము—టెనెన్సీ గా ఎందుకు కాలేదు; ఎందుకు పూర్తికాలేదు అన్నారు. నిజమే. కొన్ని నిల్చిపోయాయి. దానికి [illegible] రావుగారికి కూడ తెలుసు. అవి హోల్ ఇనామ్, పార్ట్ ఇనామ్, అనే టెక్నికల్ డిఫికల్టీస్ కొన్నివున్నవి. అవి [illegible] వెంటనే యీ ప్రాసెస్‌ను పూర్తిచేయాలనేది ప్రభుత్వపుద్దేశ్యమని మనవిచేస్తున్నాను.

Sri K. Govinda Rao :—For determining the tenure of a particular estate, does it require twenty years ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—20 సంవత్సరాల లోపల మొట్టమొదట దీని వాల్యూమ్ ఎంత, ఈ ప్రొద్దుట ఎంతలో ఉన్నదని చూచేటట్లుగా ఉంటే అంత నిర్ణీతమైన మాటరాదు. అపోజిషనులో కూర్చున్న తరువాత, అందులో ఆ పేరుతో వుండే అపోజిషన్ అన్నతరువాత కొంచెం ఘాటుగా మాట్లాడవలసిన అగత్యం వుంటుంది కాబట్టి వారు మాట్లాడుతూవుంటారు.

శ్రీ కె. గోవిందరావు :—లాండ్ రెవిన్యూ సర్ చార్జి గురించి చెప్పండి.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సర్ చార్జినిగురించి మనవిచేస్తాను. It is a thing to be examined నేను స్ట్రేయిట్‌గా చెప్పలేను. సూర్యనారాయణ గారు పాస్ బుక్‌ను గురించి చెప్పినారు. మొట్టమొదట ప్రకాశం పంతులుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కర్నూలులో ప్రభుత్వం వున్నప్పుడు ప్రయత్నం చేసినది. ప్రభుత్వంలో కారణాలు కొన్ని, విలేజి ఆఫీసర్స్ కారణాల వల్లయిది జరగకపోయింది. దానిని కొంచెం ముందుకు సాగదీసేదానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. రాఘవరెడ్డిగారు భూసంస్కరణల గురించి చాలా మంచిమాటలు చెప్పినారు. ఇప్పుడు ఒక రకంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగినంత భూసంస్కరణలు ఈ దేశంలో ఏరాష్ట్రంలో జరగలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. శివయ్య (పుట్టూరు) :—భూస్వాముల దగ్గరనుంచి తీసుకొని ఎంత భూమి పంచినారు ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—స్వరాజ్యం వచ్చినప్పుడు శివయ్యగారు హైస్కూల్ స్టూడెంటు. అప్పటినుంచి జరిగిన చరిత్ర తెలియక జరిగిన చరిత్ర చదవక, చదువుకొనేదానికి అధికారంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం కావలసిన సావకాశాలు కలుగచేయని దానివల్ల, తెలియనిదానివల్ల కొన్ని మాటలు మాట్లాడుతూ వుంటారు. దానికి నేను ఏమి తప్పు పట్టుకోవడంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అదేదో మాకంతా తెలియదని వారికే తెలుసునని, మేముచదువుకోలేదని అంటున్నారు. I will take objection.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—వారు శిష్యుడు మనకు.

Mr. Speaker :—He does not mean anything serious. He is requesting all members to make a full study.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అట్లా అంటే సంతోషమే. మాకేమీ తెలియకుండా మాట్లాడుతున్నాము అంటున్నారు.

శ్రీ కె. రామనాథం :—భూసంస్కరణలు పుస్తకాలలో చదువుకోమంటున్నారు. విలేజస్‌లో ఎక్కడా కనబడడంలేదని మేము అంటున్నాము.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—సభ్యులు సలహాలు యిచ్చేటప్పుడు దానికి కొంచెం కారం పెట్టినప్పుడు నేను మళ్ళీ జవాబు యిచ్చేటప్పుడు కూడ కొంచెం కారం తగిలించకుండా పోతే వారికి రుచి సరిగా దొరకదు. భూసంస్కరణల పేరుతో ప్రకాశం పంతులుగారు, కళా వెంకటరావుగారు ఆనాడు ఎస్టేట్ ఎబాలిషన్ పెట్టినది భూసంస్కరణ కాదా. ఈనాం ఎబాలిషన్ భూసంస్కరణ కాదా ? స్వరాజ్యం వచ్చినతరువాత యిక్కడ 1951 లోనో, 1952 లోనో బూర్గుల రామ కృష్ణారావుగారి ఆధ్వర్యం క్రింద జాగీరుదారీలు, జమిందారీలు ఎబాలిష్ చేయడం భూసంస్కరణలు కాదా ? ఇది ఏదో పాత యిల్లు పడగొట్టి కొత్త యిల్లు కట్టేటంత సులభమైన పనికాదు. దీనితో పపని చేసినప్పటికి కొంతమందికి తృప్తి, కొంతమందికి అసంతృప్తి వుండే అవకాశం వున్నది. వీటన్నిటికి మించి కోర్టు ప్రమేయం కూడా దీనిలో వున్నది. కాబట్టి దీనిని చాల చాల జాగ్రత్తగా చేయ వలసి యున్నది. ఈ ప్రభుత్వం త్వరపడి తప్పులుచేయదే, తప్పులు చేసేటట్లుగా ఉంటే దీనిని దిగదీయవచ్చుననే ఆలోచనలు కూడ కొంత మందికి ఉంటాయి. ఒక్కొక్కతూరి తప్పులు చేస్తున్నా అలాటి పెద్దతప్పులు చేసేదానికి మటుకు మేము సిద్ధంగాలేమని మనవిచేస్తున్నాను. భూసంస్కరణలకు సంబంధించి చేయగలిగినంత మేముచేసేదానికి తయారుగా వున్నామని మనవిచేస్తున్నాను. (Inturruption) తుఫానుబాధితులకు సంబంధించి సహాయం పూర్తిగాఅందలేదన్నారు. మా శాయ శక్తులాకృషి చేసినాము ప్రయత్నాలు జరిగినాయి, సహాయం జరిగింది. అక్క డక్కడ లోపాలు ఉన్నాయని చెపుతున్నారు. నేను చెబుతున్నాను. ఈ దినం కాంగ్రెసు కాకుండా యితర ప్రభుత్వాలు దేశంలో కొన్ని రాష్ట్రాలలో వచ్చి నాయి. అక్కడ శాసనసభలలో జరిగే వివరాలు అన్నీ మనం చూడకపోయినా వినకపోయినా, పత్రికలలో వచ్చినంతవరకైనా వినేటట్లుగా ఉంటే కాంగ్రెస్ పేరుతో జరిగే ప్రభుత్వాలను మటుకు ప్రత్యేకంగా శ్లాఘించవలసిన అగత్యం ఉన్నది. అపోజిషన్ సభ్యులతో కూడ నేను మనవిచేస్తున్నాను.

Sri G. Sivaiah :—Will the hon Minister agree with me that feudalism still exists predominantly in Andhra area ?

శ్రీ పి తిమ్మారెడ్డి :—నేను ఒప్పుకొనేవి చాల ఉన్నాయి. It is not feudalism by having land. There is the worst and more destroying feudalism in the name of hoarding of money-underlying money. There is much more feudalism-intellectual feudalism.

శ్రీ కె. గోవిందరావు :—ఇప్పుడు ఉన్న వాటిలో ఏది అంటారు తమరు?

Sri P. Thimma Reddy :—Intellectual feudalism No. 1.

శ్రీ సి. వి. కె. రావు :—ఇంటలెక్చుయల్ కాంగ్రెస్ట్‌లో కొరడంలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చదువుకోవడంతోనే ఇంటలెక్చుయల్స్ కారు. ఇంటలెక్చుయలిజమ్ ఒకటి. డబ్బు ఒకటి. ఏదనో భూమి దగ్గరకు వచ్చినది. అక్కడ ఏదో ఒక విధానంతో వాళ్లు బ్రతుకుతూ ఉంటే దానిని బ్రద్దలు చేసే దానికి, దానిని ఉపయోగించుకొని విప్లవాలు తెచ్చుకొనే మాటలు చెపుతూ

ఉంటే అవి సులభంగా కొనసాగవు అని మనవిచేస్తున్నాను. తెలంగాణాలో శిస్తులు పెరిగినాయి అన్నారు. అది నేను వివరాలు తెలుసుకోవాలి. తెలంగాణాలో సర్వే అన్నారు. కొంత సర్వే జరిగింది. ఇప్పుడు ఒక సభ్యుడు మాట్లాడుతూ ఏజెన్సీస్‌లో జరిగినదానివల్ల వారికి భూమి మీద హక్కు లేకుండా యిబ్బంది పడుతున్నారు అన్నారు. అందువల్ల సర్వే పార్టీస్‌ను ఎక్కువగా మేము ఏజెన్సీస్‌కు పంపించి పూర్తి చేయాలని మేము ప్రయత్నం చేస్తున్నాము. అంతమాత్రాన ప్లేన్స్‌లో ఉండే డిస్ట్రిక్ట్స్‌లో నెగ్లెక్ట్ చేస్తున్నామని కాదు. ఇంకా స్పెషల్ స్టాఫ్ కూడ పెట్టి ఎక్కడెక్కడ ఈ పని అవసరమో అక్కడ చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని మనవిచేస్తున్నాను. బుచ్చిరామశ్రేష్టిగారు మినరల్ రాయల్టీస్ కావాలి అన్నారు. నేను ఇండస్ట్రీస్ మంత్రిగారితో, పంచాయితీ రాజ్ మంత్రిగారితో మాట్లాడినాను. Whatever is due that will be adjusted at the earliest time possible in the next three or four months, I am promising now. స్వాతంత్రయోధుల గురించి భాస్కరరావుగారు మాట్లాడినారు. స్వాతంత్ర్యయోధులను మరచిపోలేదు. ఈ దినం దేశంలో స్వరాజ్యము వచ్చినదనినా, అక్కడక్కడ జాతీయ ప్రభుత్వాలు ఉండినా, ప్రజాస్వామ్యం వచ్చినా స్వతంత్రయోధుల యొక్క సేవా ఫలితమేనని మనవి చేస్తున్నాను. నాకు సంబంధించిగాని, మన ముఖ్యమంత్రిగారికి సంబంధించిగాని, నేడు ఉన్న ప్రభుత్వానికి సంబంధించిగాని స్వాతంత్ర యోధులకు చేయగలిగిన సహాయము చేసి వారి మర్యాదకు భంగంరాని విధంగా చూసుకొనే దానికి సిద్ధంగా ఉన్నామని మనవిచేస్తున్నాను. మాధవరావుగారు పట్వారీల గురించి విలేజి అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించి మైసూరు సిస్టమ్ పెట్టమన్నారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు :—చాల చక్కగా చెప్పారు సంతోషమే. వారు రిక్లమేషన్‌కు లోన్ పెట్టుకుంటే యివ్వలేదట. తూర్పు గోదావరి జిల్లా నుంచి వచ్చారు. 8 సంవత్సరములు అయిందట. జ్యోతిష్కులు ఆయన ఆయుర్దాయం దగ్గరికి వస్తున్నదని చెపుతూ స్వయంగా చూద్దామని వచ్చారట. వారికి ఎంతవరకు సానుకూలం చేస్తున్నారు దానికి ప్రత్యేకమైన ఏర్పాటులు చేస్తున్నారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆయన నాకు నోటీసు యిచ్చినాడు. ఇక్కడనే ఉన్నారు. రెవెన్యూ సెక్రటరీ దగ్గరకు ఆయనను రెండు మార్లు పంపించినాను. రెవెన్యూ సెక్రటరీ మిగతా డిపార్టుమెంటుల దగ్గరకు పంపినారు. ఆయనకు భూమి ఉన్నది, ఆ భూమిని తాకట్టు పెట్టుకొని లాండ్ మార్టుగేజ్ బ్యాంకు వారు యివ్వాలి. లాండ్ మార్టుగేజ్ బ్యాంకువారు ఏ కారణంచేతనో ఆయనకు అప్పు యివ్వకుండా ఉన్నారు. నాకు ఏదైనా చూస్తావా, లేకపోతే నీ యింటి దగ్గర చచ్చేదా అని నాకు నోటీస్ యిచ్చినాడు. ఆయన ఎప్పుడు వస్తాడోనని ఆయన కోసం నేను చూచుకొని ఉన్నాను. ఆయనకు ఏ రకంగా నేను తోడ్పడగలనో చూద్దామని.

మాధవరావుగారు మైసూరు సిస్టమ్ పెట్టమన్నారు. ఈ దేశంలో గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి తెలుసు. కరణము, మునసబ్

వీరికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నది. వాటిని తీసివేయాలనే ఉద్దేశ్యంకాదు. ఏ ప్రొద్దుటికైనా వారిచేత అందరికి సమ్మతంగా ఉండేటట్లుగా వాళ్లు సహాకారం చేసి ప్రభుత్వానికి వాళ్ళు పని చేసేదానికి ఇంపాజిబుల్ అన్న ప్రొద్దు-automatically it will happen. Let me have an opportunity Sir. వారితో పాటుగా, వారికంటే ఎక్కువగా, యీ పరిస్థితిలో వుండే బాధలన్నీ చూసిన వాడిని, పర్సనల్‌గా కూడా అనుభవించిన వాడిని. నాకు ఒక అవకాశం యివ్వండి. కరెక్ట్ చేయడానికి.

తరువాత, బోర్డ్ ఆఫ్ రెవిన్యూ రద్దు చేయాలని అన్నారు. నేను నిన్న కౌన్సిల్‌లో కూడా చెప్పాను. దానికి సంబంధించి కొన్ని పాయింట్స్ వున్నాయి. కరెక్టు చేసుకోవలసినవి. వారు ప్రభుత్వంతో సంబంధంలేకుండా, వారి ఆర్డర్సు ఫైనల్ అనిపించుకునేవి కొన్ని వున్నాయి. నాతో చాలామంది సభ్యులువచ్చి చెప్పారు.-ప్రభుత్వానికి లేని పవర్సు వారికి ఎందుకు వుండాలి? అని. ఆ పవర్సు ప్రభుత్వానికి ఎందుకు లేవు? అని నన్ను ప్రశ్నించారు. ఎందుకులేవో నాకు తెలియదు నేను నిన్న మొన్న యిది చేపట్టాను. అందువల్ల యీ వివరాలన్నీ పరిశీలించి....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అందువల్లనే అది సర్‌వైవ్ అవుతున్నది మంత్రిగారికికూడా ఏమీ తెలియని పరిస్థితి వుండబట్టే రెవెన్యూ బోర్డు తన వేగరీస్‌తో అట్లాగే సర్‌వైవ్ అవుతున్నది. ఇప్పుడయినా దానిని పట్టించుకుని చూస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చూద్దాం. పెద్దవారు చెప్పినతరువాతకూడా చూడకపోతే ఎట్లా?

శ్రీ ఎ. మాధవరావు :—బోర్డ్ ఆఫ్ రెవిన్యూ గురించి అప్పుడప్పుడూ యిక్కడ రావడం. మేము చూస్తున్నాం, ఆలోచిస్తున్నామని మంత్రులు చెప్పడం జరిగిపోతూ వున్నది. దానిని అట్లాగే వదిలివేయడం జరుగుతున్నది. ఇప్పుడు టమిల్‌నాడ్ ప్రభుత్వం బోర్డ్ ఆఫ్ రెవిన్యూను అబాలిష్ చేయడానికి చర్యలు తీసుకుంటూవున్నది. ఇక్కడ మాత్రం ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అని చెప్పడం మాత్రం జరుగుతూవున్నది. ఇంకా ఆలోచనమీద ఆలోచనగానే వుంటే ఎట్లా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్షా, విమర్శకు పాయింట్సు లేనప్పుడు వాళాపిగణపతింభోటే పాటవలె రెవిన్యూ బోర్డు ప్రస్తావన వస్తూవుంటుంది. దీనిలో ఏమైనా లోపం వుంటే సవరించడానికి ప్రయత్నిస్తామని చెప్పాను.

శ్రీ జి. లచ్చన్న :—రెవిన్యూ బోర్డు గురించి చెలికి వాళాపిగణపతింభోటే పాటవలె వున్నదన్నారు. దానిపైన ప్రభుత్వం ఎప్పుడడిగినా ఆలోచిస్తున్నాం ఆలోచిస్తున్నాం అంటున్నది మరి అది ఏ సామెతమాదిరిగా వుందో కూడా చెప్పండి. ప్రతిసారీ ఆలోచిస్తున్నాం, ఆలోచిస్తున్నాం అని చెబుతున్నారుగదా.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—లచ్చన్నగారు, మాధవరావుగారు, రాఘవ రెడ్డి, గోవిందరావువంటి స్పెషలిస్టులు కొంతమంది వున్నారు. ఆ స్నేహితులను పిలిచి, వారితో కూర్చుని యిందులో ఏమేమి లోపాలు వున్నాయో, ఎందుకు రద్దు చేయమంటున్నారో నేను మాట్లాడి, స్పెసిఫిక్‌గా ప్రపోజల్స్ తీసుకుని అవి మార్చడానికి ఎంతవరకు వీలు వుంటుందో చూసి, Either we correct it and make it an useful institution to the approval of all of you or abolish it. అధ్యక్షా, సబ్సిడీస్‌కు సంబంధించి వెంకటేశంగారు చెప్పారు. నిజమే. ఆయిల్ ఇంజిన్స్, ఎలక్ట్రిక్ మోటార్స్‌కు సంబంధించి 64-65 నుంచి అనుకుంటాను యిచ్చాము. For some reason or other they have not been adjusted. As Agriculture Minister I wrote personal letter to the Samithi Presidents that they may take some personal interest. కొంత మంది మాత్రం శ్రద్ధతీసుకున్నారు. ఇంకా, కొంతమంది తీసుకోలేదు. నేను వెంకటేశంగారికి ప్రత్యేకంగా కృతజ్ఞత తెలియజేస్తున్నాను. I will take special steps to see that the subsidies are given. It may be ten to twelve years. Subsidies will be given to the farmers who deserve it. అధ్యక్షా, నిరంజనరావుగారు చక్కని విషయాలు చెప్పారు. ఆయన విప్లవాత్మకమైన మార్పులు రావాలి అన్నారు. అవి ఏవో ఆయన నాకు చెబితే నేనెప్పుడూ ఆయనకు అవైలబుల్, మేము కూర్చుని డిస్కస్ చేయడానికి అవకాశం వుంది.

తరువాత, రాజన్ పంటల భీమా కావాలి అన్నారు. నేను కావాలంటున్నాను. అయితే, ఇది చాలా చిక్కులతో కూడిన విషయం. కొంత మంది స్నేహితులు ఏమి సలహా యిచ్చారంటే లాండ్ రెవిన్యూలో హెల్త్ సెస్ ఎడ్యుకేషన్ సెస్, రోడ్ సెస్ అని ఏ విధంగా వసూలు చేస్తున్నారో అదేవిధంగా ఇన్సూరెన్స్‌కు సంబంధించికూడా కొంతతీసుకొని, కరువుకాటకాలు వచ్చినప్పుడు, సైక్లోన్ వచ్చినప్పుడు దానిద్వారా వారికి సహాయంచేస్తే బాగుంటుంది అని సలహా యిచ్చారు. I am not second to any friend here about the insurance for cattle and crops. నేను వెంటనే యిది చేస్తాను, చేయను అని వాగ్దానం చేయడం సాధ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అది కంకరెంట్ సబ్జెక్ట్; సెంట్రల్ సబ్జెక్టా అనేది తెలుసుకోవడానికి 14 సంవత్సరాలు పట్టింది. అది ఏమైనా తేల్చుకున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—నేను ఒక్కడినే కాదు, యింటరెస్టెడ్; మనకంటే పెద్ద గవర్నమెంటు అనిపించుకునే సెంట్రల్ గవర్నమెంట్, బిగ్ లీడర్ దె ఆర్ ఆల్ ఇన్‌వాల్వ్‌డ్ యిన్ దిస్.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 'ఇన్‌వాల్వ్‌డ్' కావడంవల్లనే బయటపడడంలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇదేమీ కాంట్రోవర్శియల్ విషయం కాదు; ఇందులో రాజకీయాలేమీ లేవు. ఇది ప్రజలకు సంబంధించిన విషయం. ఇదేదో స్వార్థంతో, యితర కారణాలతో ప్రభుత్వం చేయటేదు అనుకోవద్దు. కేంద్ర ప్రభుత్వంగానీ, రాష్ట్రప్రభుత్వంగాని చేయాలనే ఆలోచనలోనే వున్నది. ఆ చిక్కుల గురించి చెప్పగలిగినంత సావకాశం నాకు లేదు. నేను వివరాలు తెలుసుకొని మనవి చేస్తాను.

సుబ్బరామిరెడ్డిగారు తెపి కేసెస్ చాలా వున్నాయన్నారు. సంజీవరెడ్డి గారు సివిల్ సప్లయ్స్ పోర్టిఫోలియో తీసుకున్న తరువాత, వారు నాతో కన్సల్ట్ చేయడం జరిగింది, ఆఫీసర్సుతో కూడా కన్సల్ట్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారితో కూడా చెప్పారు. ఎక్కడెక్కడయితే తెపి కొంచెం యిబ్బందికరంగా కష్ట పరిస్థితులలో వేశారో ఆ కేసుల గురించి పరిశీలించి withdraw చేస్తామన్నారు.

తరువాత, శాంక్ మెయిన్‌టెనెన్స్ విషయం వుంది. పంచాయితీరాజ్ వచ్చిన తరువాత మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి తీసుకోవలసినంత శ్రద్ధ తీసుకోవడం లేదని మనవిచేశారు. ఇంతకుముందు సైకిల్ సిస్టమ్ అనేది వుండేది. పదేళ్లలో ప్రతి చెరువుకు ఫస్ట్‌క్లాస్ అయిన రిపేర్ జరుగుతూ వుండేది ఇప్పుడు కొంత మన్నుకొట్టడం రాళ్లు జారిపోతే తీసి గుచ్చిపెట్టడం తప్ప ఇంకే పని జరగడంలేదు. దీనిని గురించి పంచాయితీరాజ్, పి. డబ్ల్యు. డి. తో ఆలోచించి సరియైన విధంగా చేస్తామని మనవిచేస్తున్నాను. తరువాత, జమీందారీ టాంక్స్ విషయంలో స్పెషల్ ప్రొవిజన్ వున్నదనుకుంటాను. వున్నదో లేదో... ఆ విషయంకూడా చూస్తాం. తరువాత, ఆయన కరణం మునసబులను చిత్రగుప్తుడు, వతుత్రకుడితో పోల్చారు.

శ్రీ జి. లచ్చన్న :—టాంక్స్ విషయంలో, మైనర్, మీడియం, మేజర్ యిరిగేషన్‌కు సంబంధించి ఎన్నివున్నాయో, వాటి వివరాలను కలెక్టర్సుకు వ్రాసి ఆ లిస్టు తెప్పించి, దానిపైన ఒక నిర్ణయం తీసుకొని, ఎవరికైనా ఆ పనిని ఎంట్రస్టు చేస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అవును వున్నాయి కొన్ని యిబ్బందులు. ఈ చెరువు ఎవరిది పి. డబ్ల్యు. డి. దా, మైనర్ యిరిగేషన్‌దా, అనేది తేలకుండా కొన్ని టెక్నికల్ డిఫికల్టీస్ వున్నాయి. త్వరలోనే వాటిని సర్దుబాటు చేస్తామని అనుకుంటున్నాను

తరువాత, పర్మనెంట్ ఎరాడికేషన్ మెజర్స్, ఫామిన్‌కు సంబంధించి, ఏమి తీసుకుంటారు ? అని సుబ్బరామిరెడ్డిగారు అడిగారు. దానిని గురించి మీకు తెలుసు ముఖ్యమంత్రిగారు రెండు మూడేళ్లనుంచి ప్రయత్నం చేయడం, యీదఫా, Fourth Plan లో దీనికి ప్రొవిజన్ కూడావున్నది. పూర్తిగా కరువు ప్రాంతాలు ఎక్కడనో మీకు తెలుసు. దీనికి కొంత ప్రత్యేకత యిచ్చి, ఏదయినా చేయాలని కొంతమంది శాసన సభ్యులు అన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఆ విధంగా చేస్తామని మనవిచేశారు.

ఎస్టేట్స్‌లో అప్పీల్స్ కాలం యింకా కొంత ఎక్స్టెండ్ చేయాలన్నారు. దానిని పరిశీలనచేసి, ఏమి చేయుడానికి వీలు వుంటుందో తరువాత చెబుతాను.

తరువాత, రామనాథంగారు రైతులకు అప్పులు యివ్వడానికిగాను కొంత మొత్తాన్ని కేటాయించినప్పటికీ, వారికి యివ్వలేక పోతున్నారన్నారు. ప్రభుత్వంద్వారా అప్పు యిచ్చేటప్పుడు మరల వసూలుఅయ్యే అవకాశం వుంటేనే యివ్వండి, లేకపోతే లేదు అని మనం వ్రాసుకున్న రూల్సు వున్నాయి. అటువంటి కొన్ని యిబ్బందులు వున్నాయి. బహుశా ఆ యిబ్బందులను అధిగమించడానికి వీలు వుంటుందనుకుంటాను. త్వరలోనే ఎంతవరకు వీలు వుంటుందో పరిశీలన చేయించి, . వాటిని అధిగమించి అప్పులు యివ్వడానికి అవకాశం వుంటే తప్పనిసరిగా పరిశీలన చేయవచ్చు.

శ్రీ కె. రామనాథం :—అప్పు గ్రాంటు చేసినా, ఆ డబ్బు తీసుకోవడం లేదు అంటున్నారు. అది నిజం కాదు.

శ్రీ పి తిమ్మారెడ్డి :—వారి మంచికి సంబంధించే ఎవరయినా చెప్పడం జరుగుతూ వుంటుంది. ఎక్కడయినా తీసుకోకపోవడం కూడా జరుగుతూ వుంటుంది. రూల్సు ఈ విధంగా వున్నప్పుడు తీసుకోకపోవడంకూడా జరుగుతూ వుంటుంది.

తరువాత, కరణాలు భూములు సర్వే చేయడం గురించి చెప్పారు. ఇది చాలా మంచి సజెషన్. తప్పకుండ మేము దీనిని కన్సిడర్ చేస్తాం.

తరువాత, మాలె వెంకటనారాయణగారు పట్టణాలలో వరదలువస్తే ఏమి చర్యలు తీసుకుంటారు ? అని అడిగారు. మూడు నాలుగేళ్లక్రిందట ఏలూరు పట్టణానికి వరదలు వస్తే ప్రభుత్వం పూర్తిగా సహాయం చేసినది. ఈ సంవత్సరం కూడా—మొన్న వర్షాలువచ్చినప్పుడు నేను ఏలూరులోనే వున్నాను. ఆ మధ్యాహ్నం, చూస్తూవుండగానే కట్టలు త్రెంచుకుని కొన్ని పల్లెలను, పొలాలను ముంచివేయటం జరిగింది. దానిని గురించి కూడా యోచన చేస్తాం.

తరువాత వేమయ్యగారు కి.2 డి. అన్నారు. వారి సలహా నేను తీసుకున్నాను. తరువాత, వెంకటరెడ్డిగారు రెవిన్యూలో యిన్ని టయర్స్ ఎందుకన్నారు. టయర్స్ లేకపోతే మేడమీదికి ఒక్కసారి జంప్ చేసి ఎక్కలేముగదా పది పదకొండు మెట్లు వుంటేనే మేడ ఎక్కగలం.

శ్రీ సి. వి. కె. రావు :— రెవిన్యూ ఎన్నో ఫ్లోర్‌తో వుంది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— కొన్ని టయర్స్ వుండక తప్పదు. అప్పుడే వివరాలన్నీ చూసుకొనడానికివీలుంటుంది[illegible] అవకాశముంటుందని

మనవిచేస్తున్నాను. ఆయన ఒక్కరే జిల్లా డెవలప్‌మెంట్ బోర్డ్సు మంచివి అన్నారు. నిజంగా అవి మంచివి అయితే, కాస్త ఫంక్షనింగ్‌లో ఆలస్యం జరుగుతూ...............

శ్రీ జి. లచ్చన్న :— ప్రజాభిప్రాయం అనేది మెజారిటీ ఒపీనియన్‌పై ఆధారపడివుంటుందా : ఒక్కరి ఒపీనియన్‌పై ఆధారపడి వుంటుందా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—కొన్నిలోపాలు వుంటే వుండవచ్చు. అంతమాత్రం చేత మొత్తం సిస్టమ్ బాగుండలేదని చెప్పడానికి వీలు వుండదు. కలెక్టరు, జిల్లా పరిషత్ ఛైర్మన్ యిద్దరే కూర్చోకుండా, వారు యితరుల సలహాలు కూడా తీసుకుని, నిర్ణయాలన్నీ మళ్ళీ పరిషత్తుముందుపెట్టి, చేస్తే సక్రమంగా జరుగు తుంది. లేకపోతే, ఒక్కొక్కసమయంలో చిన్న సలుసే పెద్ద విభేదాలకు కారణం అవుతుంది. వెంకటరెడ్డిగారు చెప్పినట్లుగా, ప్రతిదానికి వారు ప్రభు త్వంవద్దకురాకుండా, వారే స్వయంగా పనిచేసుకోవడానికిగల అవకాశాలనుగురించి పరిశీలన చేస్తామని చెబుతున్నాను. ఆ సలహాయిచ్చినందుకు వారికి థాంక్స్ చెబుతున్నాను.

అధ్యక్షా, ఇంకా చాలా విషయాలున్నాయి. ఈశ్వరరెడ్డిగారు చాలా మంచి విషయాలు చెప్పారు. జగన్నాథంగారు క్లోజ్ చేస్తూ—సైక్లోన్ రిలీఫ్‌కు యిచ్చిన డబ్బు చాలా మిస్‌యూజ్ అయిందన్నారు. వుయార్... .... ... ఆ బంగారునోటితో చెప్పడమేగాక, ఆ బంగారుచేత్తో కొంచెం వ్రాసి ఛేవాలు పెట్టి రికమెండ్ చేసినాచాలు. ఆ విషయం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ జి. లచ్చన్న :— వ్రాసినవి వున్నాయి. నేను వుదయంలేను. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ—లచ్చన్నగారు కూడా మా కలెక్టర్‌గారు చాలా మంచివారు అని చెప్పారనిచెప్పారట, నేను మంచి అన్నతర్వాతనే కాబోలు ట్రాన్స్‌ఫర్ వచ్చింది. అదివరకు ట్రాన్స్‌ఫర్ లేదు. ఆయన్ని ట్రాన్స్ ఫర్ చేయ్యండి, మీ కొంపా, మా కొంపా తీస్తున్నాడు అని నేను యీ శాసన సభలో మొత్తుకొని ఏడిస్తే, నేను మంచివాడినని చెప్పానని ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారట. చాలా గొప్పపని చేశారు. మొత్తం రెండుకోట్ల ముప్పయ్ లక్షలు గుటకాయస్వాహా చేశారు. వ్రాసిస్తే అనే ప్రశ్న వచ్చింది. జిల్లా పరిషత్తు యునానిమస్ రిజల్యూషను, మెమొరాండము వారిదగ్గరవున్నాయి. వా రిపోర్టు వున్నది. ఎన్నిమిస్‌యూజ్ జరిగాయో, వాటిమీద విచారణ లేదని వారుచెబు తున్నారుకాని, వ్రాసివ్వలేదని కాదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—చెప్పింది-వినవలసిన అగత్యం వుంది, వింటున్నాను. ఇంకా ఏదైనావుంటే కూడా దయచేసి పంపించండి, అని మనవిచేస్తున్నాను. రెవిన్యూ బోర్డు ఎబాలిషను జన్మాభూమి ఎబాలిషను అన్నారు, కాదు.

శ్రీ జి. లచ్చన్న :— మంత్రివర్గం ఎబాలిషనుగురించి చెప్పలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— సభ్యులు చక్కగా సలహాలు చేశారు.

Mr. Speaker ;—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

to criticise the Government for its miserable failure in distributing waste lands to Girijans, Harijans and other backward classes and also to landless poor

The Cut motion was negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో కౌలుదారీ హక్కులను సమస్యలను అమలు జరపనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో పేద రైతులకు బంజర్లు పంపకము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,86,21.000 for Land Revenue by Rs. 100

బంజరు భూములు పంపకం చేస్తామని చెప్పుతూ అడవి బంజరు సేద్యందార్లపై మైదానములలో బంజర్ల సేద్యందార్లపై సేద్యమునుండి వెట్టివేయుటకై వేలాది పేదరైతు కూలీలపై గిరిజనుల కోయ లంబాడి ప్రజలపై విచ్చల విడిగా సాగించుచున్న ప్రభుత్వ దమన కాండకు నిరసనగా

The Cut motions were negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

భూ సంస్కరణలు చేస్తామని పేరుకు సీలింగు పెట్టి మిగులు భూమిని ఒక యకరము కూడా పేదలకు పంచకుండా భూసంస్కరణ భూటకపు సంస్కరణలుగా మార్చిన భూస్వామి అనుకూల విధానానికి నిరసనగా

The Cut motion was negatived

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21 000 for Land Revenue Rs. 100.

For failure of the Government to distribute the banjar lands to the landless poor inspite of repeated assurances.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

For failure of the Government to supply the loans in flood affected areas in the State.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో లక్షల యకరాల సాగుకు లాయక్కైన బంజరువుండగా, దానిని భూములులేని పేదలకు అర్జీలు పెట్టుకున్నా యివ్వక ఆలస్యముచేస్తూ వున్నందున

To reduce the allotment of Rs. 3,36,21,000 for Revenue by Rs. 100

ఏజన్సీ ఏరియాలోని ముఠాదారీపద్ధతి రద్దు చేసి, అక్కడిభూములను గిరిజనులకు పట్టాలివ్వక యిబ్బందులను కలిగించుచున్నందుకు నిరసనగా;

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100.

గత పదిసంవత్సరములనుండి హరిజనులు రాష్ట్రమొత్తముగా ఇండ్లస్థలాలను కేటాయించవలెనని అర్జీలు పెట్టుకున్నా, పట్టాలివ్వక జాప్యముచేస్తూ వున్నందుకు నిరసనగా :

The cut motions were negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో నీటిఎద్దడికి గురియైన గ్రామాలలో ప్రత్యేక కేటాయింపులు లేక రిగ్గులను నకాలములో పంపక ప్రజలను యిబ్బందులపాలు చేసినందుకు మరియు శాశ్వత పరిష్కారములను తీసికోనందున నిరసనగా.

The cut motion was negatived.

Mr Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs 100

రాష్ట్రములోవున్న బంజరుభూములు పేదలకు ఉచితంగా పట్టాలనుఇచ్చుట లోను, బినామి, దొంగపట్టాలు రద్దుపరుచుటలో, భూస్వాములక్రిందవున్న భూములు తీసికొని పేదలకు పంచుటలోను, జాప్యము చేయుచున్న ప్రభుత్వపు విధానములు చర్చించుటకు

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs 100.

సక్రమమైన భూసంస్కరణలు తెచ్చుటలోను కౌలుదార్ల రక్షణచట్టములు తెచ్చుటలోను, జమీందారీరద్దు చట్టములోని, సెక్షన్. 8,2 డి.వి. సవరించి,

జమీందారీ, ఇనాముదారీ, రైతులకు కల్పించుటలోను పేదరైతులకు జరుగు, అక్రమ, అన్యాయములు అరికట్టుటలో ప్రభుత్వముచేయు జాప్యమును నిరసించుటకు.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs 100

To urge on Government to take up the ameliorative measures to improve the economic condition of the village officers in the etates by giving the L D. C. scales of pay.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the alloment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To urge on Government to waive the collection of Land Revenue from the ryots who do not possess more than 5 acres of wet or, 10 acres of dry land.

To reduce the alloment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

For not reducing the rates of assessment fixed for inam lands under Inam Assessment Act which is by far in excess of the ryotwari rates prevailing in Visakhapatnam district for the same classification of lands, in spite of the fact that an order had been issued by the Government a few years back to reduce these excessive rates to the level of ryotvari rates.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

For not adjusting the land revenue assesment collected under A. P. Sugarcane levy Act in the state and Visakhapatnam district, in particular during the period from 1968 till to-date, towards the land revenue payable in ensuing years since the Act had been repealed.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

ఖమ్మం జిల్లా 1962 లో బంచరాయి సాగుదార్లు శాశ్వత పట్టాలకై ఇచ్చిన విజ్ఞప్తులకు ఇంతవరకు పట్టాలు ఇవ్వని ప్రభుత్వ విధానాలకు నిరసనగ

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs 10)

ఖమ్మం జిల్లాలో భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో షెడ్యూల్డు ట్రైబ్ వారు సాగుచేయుచున్న టి. ఎ. భూములను పట్టాలివ్వడంలో జాప్యం జరుపుతున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

తుఫాను పీడిత ప్రాంతములలో సహాయక చర్యలలో రెవిన్యూ అధికార్ల అవకతవకలను అరికట్టలేని ప్రభుత్వ వైఫల్యమును గూర్చి అందుకు నిరసనగా.

The Cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revene by Rs. 100

భూమిశిస్తు రద్దుచేయనందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను.

The Cut motion motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

తుఫాను బాధితులకు ప్రభుత్వ సహాయం చేయుటలో రెవిన్యూ అధికార్లు విలంబనచేస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకుగాను—

To reduce the allotment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

బంజరు భూముల పంపిణీలో విలంబన చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను——

The Cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

అనిశ్చిత వసరుల క్రింద శిస్తులు తగ్గించుతామని 1962 భూమిశిస్తు హెచ్చింపు చట్టము చేసిన సందర్భంలో ఇచ్చిన హామీని ఈనాటి వరకు తెలంగాణాలో అమలు జరుపనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

భూస్వాముల స్వాధీనంలో వున్న వేలాది ఎకరాలు లావుని భూములను వారినుండి స్వాధీనము చేసుకోకపోగా స్వాధీనం చేసుకొనుచున్న పేదలపై కేసులు పెట్టు ప్రభుత్వ విధానాలకు నిరసనగా——

. To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

బంజరు భూములు భూమిలేని పేదలకు పంచుతామని చెప్పి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఈనాటికి పంచబడకపోగా సాగుచేసుకొనుచున్న పేదలను బేదఖలు చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 8,86,21,000 for Land Revenue by Rs. 100

రూల్సుకు విరుద్ధంగా భూస్వాములకు పట్టాలిచ్చినట్లు నల్లగొండ జిల్లా గురిజాల, గట్టుప్పాల, చినకాపార్తి గ్రామాల్లో ఇబ్రహీం పట్టణం తాలూకా ఆరుట్ల గ్రామంలో జరిగిన అక్రమాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చినా ఈనాటివరకు పట్టాలను రద్దుపరచి వాస్తవ సాగుదార్లకు ఇవ్వనందుకు —

To reduce the allotment of Rs. 8,86,21,000 for Land Reveue by Rs. 100

ఈ సంవత్సరం తీవ్రమైన కరువుచే బాధపడుచున్న నల్లగొండ జిల్లాలోని అనేక ప్రాంతాలకు మరియు రాష్ట్రంలోని కరువుకు గురియైన యితర ప్రాంతాలకు సహాయం చేయకుండా వున్న ప్రభుత్వ విధానాలకు —

To reduce the allotment of Rs. 8,86,21,000 for land Revenue by Rs, 100

సైక్లోన్‌చే బాధింపబడిన యీ ప్రాంతాలలోని ప్రజానీకానికి సహాయం చేస్తామని వాస్తవ బాధితులకు కాకుండా తమ ఆశ్రితులకు మరియు మామూళ్లు యిచ్చుకోగలిగినవారికి మాత్రమే సహాయం చేస్తున్న ప్రభుత్వ విధానానికి నిరసనగా —

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not taking up re-settlement of lands.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not sanctioning of Panjani Tank Punganur Taluq, Chittoor District,

To reduce the allotment of Rs. 8,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not abolishing the Land Revenue in the State.

To reduce the allotment of Rs. 8,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not removing the Check post at Nagiri, Chittoor District.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not removing the Belt area.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not issuing "property Books"

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not scraping Land Revenue.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue.

To criticise the Government for not assigning the Banjar lands to landless.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not preparing the list of landless poor in the State.

To reduce the allotment of Rs. 3,36 21,000 for Land Revenue by Rs. 100

To criticise to Government for not taking steps to change the present setup of remission granting system.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not fixing up the standards and capacities of all irrigation tanks.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not bringing Cattle Insurance in the State.

The Cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not bringing the Legislation for Crop Insurance.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not bringing a progressive land reforms legislation.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not exempting land revenue for the Ryots of having below 10 acres.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise, for failure of the Goverement for not distributing all the Government waste lands to the landless poor.

To reduce the allotment, of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

తుఫానుకు గురిఅయిన రైతులు భూములు మరమ్మత్తు చేసుకొనుటకు ప్రభుత్వంచేసే ఋణ సహాయంలో జరుగుచున్న అవకతవకలను నివారించలేక పోయినందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs 3,36,21,000 for Land Revenue by Rs. 100

తుఫానువల్ల నష్టపడిన పొగాకు బ్యారన్‌లను పునర్నిర్మాణం చేసుకొనుటకు గాను తగిన ఋణ సహాయం ప్రభుత్వం అందచేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

గుంటూరు జిల్లా చిలుకలూరిపేటలో సబ్ ట్రెజరీ ఏర్పాటు చేయవలసిందిగా ఎన్ని పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా పక్షపాతంతో వ్యవహరిస్తూ యింతవరకు నిర్మాణం చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

The cut motions were negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

తెలుగు అధికార భాషగా రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో సమగ్రంగా అమలు జరుపనందుకు ప్రభుత్వ చర్య విషయంలో

The cut motion was decvared negatived.

Sri Vavilala Gopalakrishnayya pressed for division and the House divided thus:-Ayes-20, Noes—112, Neutrals-Nil.

The cut motion was negatived.

Mr. Speaker:—The question is:

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

For not abolishing Board of Revenue.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

బంజరు భూములు నిరుపేదలైన హరిజనులకు పట్టాలు మంజూరు చేయుటలో జాప్యం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను—

To reduce the allotment of Rs. 3,36,21,000 Land Revenue by Rs. 100

తుఫానువల్ల నష్టపడిన రైతులకు తక్కావి అప్పులు సక్రమంగా అందజేయ నందులకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 3,:6,21,000 for Land Revenue by Rs. 100

తుఫానువల్ల నష్టపడిన రైతులకు భూములు మరమ్మత్తులు చేసికొనుటకు ఎటువంటి సహాయం చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

తుఫానువల్ల నష్టపడిన పొగాకు బ్యారెన్సును పునర్నిర్మాణం చేసికొనుటకు ఎటువంటి ఆర్థిక సహాయం యింతవరకు చేయనందుకు ప్రభుత్వమును విమర్శించు టకుగాను

To reduce the allotment of Rs 3,36,21,000 for Land Revenue by Rs. 100

For not allowing Harijans to enter into the lands assigned to them by granting stays at Vuggnadi, Polireddipale n of Sullurpet Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

For not appointing Harijans as collectors in sufficient number.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs 100

To criticise the Government for not giving loans for harijans for improvement of the Banjar lands assigned to them at Sathyavedu Chittoor Dist. and Sullurpet, Nellore District.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for not declaring the Sathyavedu Taluk of Chittoor District and Sullurpet Taluk of Nellore district as famine areas and stop collections.

The Cut motions were negatived.

Mr. Speaker :— The question is :

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

వరంగల్లు జిల్లా పరకాల తాలూకాలో గ్రామాధికారులు-లంచము తీసి కొని బంజరు భూములు [illegible] చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు కూడా వారినే సమర్థించు చున్నారు. కొన్ని గ్రామములలో

స్వయం గ్రామాధికారులు బంజరు భూములు పట్టా చేసుకొని అమ్ముచున్న ఉదంతములు చాలా కలవు. కావున దానికి నిరసనగా కోత కోరడమైనది.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100.

To criticise the Government for its inefficient revenue administration.

To reduce the allotment of Rs. 3,35,21,000 for Land Revenue by Rs. 100

For criticising the Government for not compensating Kakinada fisherman of Dummulupeta whose belongings like nets and other impliments were lost in fire accident.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100.

To criticise the Government for its failure and half hearted measure in assigning land, to the landless poor.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100.

To criticise the Government for its failure in implimenting land reforms and per injusties to the poor tenants by coluding with the rich landlards

To reduce the allotment of Rs. 3,80,21,000 for land Revenue by Rs. 100.

To criticise the Government for exploiting the poor and middle seasoniry,

To reduce the allotment of Rs. 3,35,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for it taxation system making the rich richer and poor poorer.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for putting the sea shore lands of Kakinada Taluk in the hands of exploiting rich people.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100.

To criticise the Government for its revenue authorities trading on the ignorance of the pooer peasantry.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100.

To criticise the Government for squandeling public money by Payment of compensation to rich Zamindars.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100.

To criticise the Government for continueing the Revenue Board which outlined its purpose and has become a burdensome bureaucrating mecninery.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for its amending in revenue system in Telangana Districts under the cover of affected situation.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

For the failure of the Government in keeping the village officers as serfs of the Government.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for its failure in giving adequate help to the recent cyclone affected poeple of Andura Pradesh.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the District authorities of East Godavari for their derliction of duty in not providing cheep and good rice to the poor people of Kakinada.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for encouraging rivelries in the N. G. Os. in the State.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for not assigning forest banjar lands to girijans and leaving them in the clutches of exploitees.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for its negligence and indifference to the demands of the poor for house-sites.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government for its failure in evolving social security measures and unemployment relief to the village poor.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue
by Rs. 100

To criticise the Government in not providing social security to retired army and Navy men in Kakinada area.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for its neglect of the backward areas in East Godavari District.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for its failure in not collecting taxes properly due.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not carry the land reforms effectively in the State.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenu by Rs. 100

As the Government did not postpone the collections of land Revenue and loans in Chittoor District due to famine and drought conditions.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not take effective steps to distribute Banjar lands to the landless poor in Chittoor District in general and Puttur tq. in special

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not appoint necessary staff for the survey of lands and to split up joint pattas in the State.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not provide sufficient staff in Tq. Office Puttur (Chittoor District.)

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not provide sufficient funds to complete the extention building constructions at Tq. Office, Puttur (Chittoor Dt) and also for not electrifying the Tq. Buildings.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government did not extent time limit to preper petitions before the settlement offices, to get pattas for the lands that were included in poramboka lands in the State.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

As the Government, is not considering to make Karvetinagaram in Puttur Tq. Chittoor Dt as sub-taluk.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for its failure in not developing the backward area of East Godavari District with irrigation, communications, electricity and better living conditions.

To reduce the allotment of Rs. 3,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for its neglect famine stricken Rayalaseema, Visakhapatnam areas and other places in the State.

To reduce the allotment of Rs. 8,86,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for encouraging black-marketing in food grains due to its partiality towards rich landlords.

To reduce the allotment of Rs. 3,36,21,000 for Land Revenue by Rs. 100

To criticise the Government for its failure to improve the conditions of low paid staff of Revenue Department.

The cut motions were negatived.

Mr. Speaker :— I shall now put the motion to vote.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 3,36,21,000 under Demand No. I-Land Revenue."

The motion was adopted.

DEMAND No. XXVIII–WELFARE OF SCHEDULED TRIBES, AND OTHER BACKWARD CLASSES, Rs. 7,44,28,700

The Minister for Social Welfare (Sri D. Perumallu) :— Mr. Speaker, Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 7,44,28,700 under Demand No. XXVIII–Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes."

Mr. Speakear :— Motion moved.

Sri G. Latchanna :— Sir I beg to move :

To reduce the allotment of Rs 7 44 28,700 for Welfare of Scheduled Tribes, Castes and other Backward Classes by Rs. 100

To criticise the Government for the [illegible] failure of the Government in not developing the Socio Economic conditions of the Scheduled Tribes in the State.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

To criticise the Government for its exploitation of Scheduled Tribes through its Financial Corporation.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribe by Rs. 100

To criticise the Government for delaying the report of the Backward Classes Commission and not providing the assured facilities to the "other Backward Classes" which were in vogue till 1962.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribe etc by Rs. 100

To criticise the Government for not providing housing facilities and employment to the Scheduled caste inspite of the mandatory provisions envisaged in the Constitution.

Mr. Speaker :— Cut motions moved.

Sri K. Ramanatham : — Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

పేద హరిజనులకు యీ గాంధి శతజయంతి సంవత్సరంలో కూడ యిళ్ల స్థలాలను బంజరు భూములను పంచి ఇవ్వడంలో సరైన శ్రద్ధ చూపించనందువల్ల

Mr. Speaker :—Cut motion moved.

Sri Mohd Rajab Ali :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 00

హరిజన విద్యార్థులకు హాస్టల్సులో భోజన సదుపాయములు లేనందుకు స్కాలర్‌షిప్పు శాంక్షను చేయుటలో ఆలస్యము చేయుచున్నందులకు నిరసనగా-

Mr. Speaker :— Cut motion moved.

Sri Mohd. Rajab Ali :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,44,28,700 for Scheduled of Welfare of Scheduled Tribes etc by Rs. 100

ఖమ్మం జిల్లాలో హరిజనుల ఇండ్ల స్థలాలకై పెట్టుకున్న అర్జీలను పరిశీలించుటలో జరుగుతున్న ప్రభుత్వ జాప్యానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs 00

For not framining Rules till now although the Agency (Transfer of lands) Act of 1959 had been enacted 10 years ago.

Mr. Speaker :— Cut motions moved.

Sri B. V. Ramanayya :— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,44,28,700 for W[illegible] of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for its failure for not providing proper housing to the Scheduled Castes and other poorer Section of the society.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs 100

To criticise the Government for not increasing the scholarship amounts for the Scheduled Castes and Scheduled Tribes and other Backward Classes students in view of the abnormal increase in the monthly mess bills etc.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for not appointing a Legislative Committee for review of the constitutional saf-guard and make recommendations for the better deal of the Scheduled Castes and other weaker sections of the society.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for not appointing a Judicial Commission on the atrocities committed on the Scheduled Castes and other weaker sections of the society including Bheemavaram Scheduled Caste Sarpanch murder and other atrocities committed on the Scheduled Castes people of this entire village.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for not observing this principle of reservation in the initial recruitment in all cadres of the Scheduled Castes and the Scheduled Tribes.

Mr. Speaker :—Cut motions moved.

Sri B. V. Ramanayya :—Sir. I beg to move;

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for not observing the principle of reservation for the Scheduled Castes and Scheduled Tribes in promotions in service which is guaranteed under the constitution.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To criticise the Government for the failure to improve the lot of the Scheduled Castes, Tribes and other backward classes.

Mr. Speaker:—Cut motions moved.

Sri Teegala Satyanarayana :—Sir, I beg to move:

To reduce the allotment of Rs, 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 10.

To express dissatisfaction for the policy of the Government in issuing stay orders at award stage pertaining to the Land Acquisition cases to the Scheduled Castes and Schedulted Tribes

Me. Speaker:—Cut motion moved.

Sri S. Vemayya :—I beg to move :

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on Government to take up ameleorative measures to improve the economic social and living conditions of the fisherman in the State.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on the Government to hand over all the D. C. Lands and C.T. Lands and lands under the regulation of 1917 so as to assign all the lands which are yet to be assigned, through the D.S.W, to the members of Scheduled Castes and Scheduled Tribes.

To reduce the allotment of Rs. 7,44,28.700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

హరిజన, గిరిజనులకు ఉచిత విద్యావిధానము అందచేయుటలోను, మంచి నీళ్ల బావులు త్రవ్వించుటలోను, గృహవసతి కల్పించుటలోను, ఉద్యోగాల రిజర్వేషన్ అమలు జరుపుటలో, అంటరానితనం తొలగించుటలోను, భూస్వాముల దౌర్జన్యం నుండి హరిజన గిరిజనుల రక్షించుటలోను, హాస్టళ్ల వాటికిచ్చే గ్రాంట్లు పెంచుటలోను విఫలమగుచున్న ప్రభుత్వం విధానం చర్చించుటకుగాను

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100.

For the failure of the Government to provide a hut to live in, a well for drinking water, way to walk the cheries, a site for burial ground, roof to hut, clothing to protect body from the cold, bread to eat and land to grow food grains, medical and legal to the Scheduled Castes and Scheduled Tribes in the State.

Mr. Speaker:—Cut motions moved.

Sri S. Vemayya :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on the Government to form a Financial Corporation for benefit of the Scheduled Castes.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

To urge on Government to appoint a Legislative Commission to Review reservation of posts and allotments and expenditure pertaining to the Scheduled Castes and Scheduled Tribes.

Mr. Speaker :—Cut motions moved.

Sri Katari Muniswamy :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

ఇతర వెనుకబడిన తరగతుల వారికి విద్యా విషయకంగా తగిన సహాయం చేయుటలో ప్రభుత్వం విఫలత చెందినందున ప్రభుత్వమును విమర్శించుటకుగాను.

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc. by Rs. 100

ఇతర వెనుకబడిన తరగతుల నిర్ధారణకై నియమింపబడిన కమిషన్ రిపోర్టు యింతవరకు పూర్తి చేయక ఆలస్యం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకుగాను

Mr. Speaker :—Cut motions moved.

Sri R. Mahananda :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,44,28,700 for Welfare of Scheduled Tribes etc by Rs. 100

Government failed to open Hostels for Backward Classes and also for Scheduled Castes and Tribes at each High School Centre and to enhance the boarding grants and other educational facilities.

Mr. Speaker :—Cut motion moved.

The House then Adjourned Till Half-past-Eight of the Clock on Wednesday, the 10th September, 1969.

## అనుబంధం

### డిమాండు నెం. XXVIII — షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, ఇతర వెనుకబడిన తరగతుల సంక్షేమం

సభాపతి మహాశయా ! షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులు మొదలైనవారి సంక్షేమంకోసం రూ. 7,44,28,700 ల బడ్జెటు డిమాండుకు సభవారి ఆమోదం కోరుతున్నాను. 1968–69 లో ఈ డిమాండు క్రింద రూ. 6,45,400 ల మొత్తం కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమశాఖ ( ఆదివాసీ సంక్షేమశాఖతోసహా ) బడ్జెటు 1967–68 లో రూ. 1,78,48,400 లు మాత్రమే ఉండగా ఈ నాడది రూ. 7,44,28,700 లకు పెరిగిందని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను. గాంధీ శతజయంతి సందర్భంగా దళితజాతులవారి అభ్యున్నతికోసం వినియోగించేందుకు రూ. 1 కోటి కేటాయించడం గమనార్హం. దీనికితోడు తెలంగాణా ప్రత్యేకాభివృద్ధి పథకాల నిమిత్తం ప్రణాళికక్రింద రూ. 11,25,000 ల మొత్తం కేటాయించబడింది. అంతేకాక, సాంఘిక సంక్షేమశాఖకు సంబంధించిన సాంఘిక భద్రతా పథకంక్రింద వార్ధక్యపు పింఛనులు, భిక్షుకగృహాల విషయంలో రూ. 1,16,97,100 ల మొత్తం ఇతర డిమాండుల క్రింద అంటే XXVII, XXXIV ల క్రింద కేటాయించబడింది.

షెడ్యూల్డు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారి సంక్షేమం కోసమూ వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికీ సాంఘిక సంక్షేమశాఖ ఈ క్రింద పథకాలను చేపట్టింది :

#### షెడ్యూల్డు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులు

ఈ వర్గాలవారి సంక్షేమంకోసం 1968–69, 1969–70 సంవత్సరాలకు ప్రణాళిక, ప్రణాళికేతర పథకాలక్రింద మొత్తం బడ్జెటు కేటాయింపులు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

| | | (రూ. లక్షలలో) | |
|---|---|---|---|
| | | 1968–69 | 1969–70 |
| ప్రణాళిక కేటాయింపు : | | | |
| (కేంద్ర ప్రతిపాదిత పథకాలతోసహా) | .... | 54,44,800 | 80,75,000 |
| మామూలు కేటాయింపు | .... | 8,60,57,700 | 5,04,51,400 |

షెడ్యూల్డు కులాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారి అభివృద్ధికోసం ఈ క్రింది పథకాలు అమలు జరుపబడ్డాయి :

## విద్యార్థి వేతనాలు, విద్యా సౌకర్యాలు

హాస్టలు ఖర్చులు, బోధనారుసుము, ప్రత్యేక రుసుములకు, పుస్తకాలు, పలకలు, దుస్తులు వగైరాల కొనుగోలుకుగాను ఈ పథకం క్రింద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఇవ్వబడుతున్నది. 1968-69 లో రూ. 1,30,58,300 ల మొత్తం కేటాయించబడింది. 1969-70 వ సంవత్సరానికిగాను రూ. 1,30,46,000 లు ప్రతిపాదించబడింది.

దీనికితోడు కేంద్ర ప్రభుత్వం పోస్టు మెట్రిక్యులేషను విద్యార్థి వేతనాల కోసం ఈ దిగువ తెలిపిన మొత్తాలను సమకూర్చింది. 1968-69 లో ఇందులో ఖర్చయిన మొత్తం ఆయా అంశాల కెదురుగా చూపబడింది :

| వర్గం | 1968-69 ప్రణాళిక క్రింది కేటాయింపు | 1968-69 లో అయిన వ్యయం | 1969-70 కేటాయింపు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | | | ప్రణాళిక | ప్రణాళికేతర | |
| | రూ. | రూ. | రూ. | రూ. | రూ. |
| షెడ్యూల్డు కులాలు | 32,80,000 | 38,12,074 | 4,00,000 | 32 80,000 | 36,80,000 |
| వెనుకబడిన తరగతులు | 11,89,800 | 12,46,469 | — | 11.90,000 | 11,90,000 |

కేంద్ర ప్రభుత్వపు విద్యార్థి వేతనాల మంజూరు విషయంలో అర్హులైన షెడ్యూల్డు కులాల విద్యార్థులలో విద్యార్థి వేతనాలకోసం దరఖాస్తు పెట్టుకొన్న వారందరికి అవి మంజూరు చేయబడుతున్నాయి. ఇందునిమిత్తం అయిన ఖర్చు నంతటినీ 1968-69 వరకు కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ ఉండేది. ఆ తరువాత మంజూరు చేయబడే కేంద్ర ప్రభుత్వ విద్యార్థి వేతనాలకు ఆగిన ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం మామూలు బడ్జెటు కేటాయింపులో నుంచి భరించవలసి ఉంటుందని కేంద్రం తెలియజేసింది. 1968-69 పరిమితికి మించి ఖర్చయిన మొత్తాన్ని కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వగలదని కూడా కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఆ ప్రకారంగా మామూలు [illegible] ఈ పథకం క్రింద రూ. [illegible] లక్షలు కేటాయించబడింది.

## సబ్సిడీ పొందే హాస్టళ్లు

ఇవి ప్రైవేటు వ్యక్తులు, సంస్థల యాజమాన్యం క్రింద నడుపబడుతున్నాయి. వీటిలో నివసించే విద్యార్థులకు ఉచిత భోజన, నివాస వసతి సదుపాయాలు సమకూర్చబడతాయి. నెలకు ఒక్కొక్కరికి రూ. 20 ల ప్రకారం సంవత్సరంలో 10 నెలలపాటు ఈ హాస్టళ్లను నడపడానికిగాను హాస్టలు యాజమాన్య వర్గాల సబ్సిడీ మంజూరు చేయబడుతుంది. తలనూనె, అలంకరణ ద్రవ్యాలు మున్నగు వాటికోసం బాలికలకు నెలకు ఒక రూపాయి అదనంగా ఇవ్వబడుతుంది. ప్రభుత్వం నుండి సబ్సిడీ పొందుతున్న హాస్టళ్ళు 918 ఉన్నాయి. వీటిలో 48, 845 మంది బోర్డర్లు ఉన్నారు. వీరిపోషణ నిమిత్తం ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేస్తుంది. వీటిలో 819 బాలికల హాస్టళ్ళు ఉన్నాయి. వీటిలోని బాలికల సంఖ్య 9480.

1968-69 లో రూ. 87,297 లక్షలు (వెనుకబడ్డ కులాల కోసం రూ. 66.651 లక్షలు, వెనుకబడిన తరగతుల కోసం రూ. 20.646 లక్షలు) సమకూర్చబడింది. 1969-70 బడ్జెటులో అంతే మొత్తం కేటాయించబడింది. ప్రైవేటు హాస్టళ్లకు భవనపు గ్రాంట్లు మంజూరుచేసే నిమిత్తం 1968-69 లో కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద రూ. 0.60 లక్ష కేటాయించబడింది. 1969-70 లో ఇందు నిమిత్తం రూ. 2.00 లక్షలు కేటాయించబడింది.

జీవనవ్యయం పెరుగుదలను దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో ఉండే హాస్టళ్ల విషయంలో ఒక్కొక్కరికి నెలకు రూ. 20 ల నుండి రూ. 25 లకు పెంచడానికి, ఇతర హాస్టళ్లు అన్నింటి విషయంలో ఒక్కొక్క బోర్డరుకు నెలకు రూ. 20 నుండి రూ. 22 కు పెంచాలని ప్రభుత్వ నిర్ణయించింది. బాలికలకు లోగడ మాదిరిగానే తలనూనె మున్నగువాటికోసం ఒక రూపాయి అదనంగా ఇవ్వడం కొనసాగగలదు.

## ప్రభుత్వ హాస్టళ్లు

వీటికోసం 1968-69 లో రూ. 60.677 లక్షలు మొత్తం (ప్రణాళిక కేటాయింపు రూ. 3,750 లక్షలు + మామూలు కేటాయింపు రూ. 56.921 లక్షలు) కేటాయించబడింది. 1969-70 కోసం రూ. 56.077 లక్షలు (ప్రణాళిక కేటాయింపు రూ. 4.00 లక్షలు + మామూలు కేటాయింపు రూ. 52 077 లక్షలు) కేటాయించడానికి ఉద్దేశించబడింది, ప్రస్తుతం 317 ప్రభుత్వం హాస్టళ్ళు ఉన్నాయి. (అందులో 269 బాలురవి, 48 బాలికలవి.) వీటిలో మొత్తం 16,896 మంది బోర్డర్లున్నారు.

ఈ సంవత్సరం ఇప్పటికే 18 ప్రభుత్వ హాస్టళ్ళు ప్రారంభించబడ్డాయి. మరో 12 హాస్టళ్లను ప్రారంభించాలని సంకల్పించబడింది. ఒక్కొక్క హాస్టలులో 30 మంది బోర్డర్లుంటారు. బడ్జెటులో కేటాయించబడిన రూ. 4.00 లక్షల ప్రణాళిక నిధుల నుండి భరించబడుతోంది.

సబ్సిడీపొందే హాస్టళ్ల విషయంలో మాదిరిగానే, జిల్లా కేంద్రాలలో ఉండే ప్రభుత్వ హాస్టళ్ల విషయంలో ఒక్కొక్క బోర్డరుకు నెలకు ఇచ్చే బోర్డింగు గ్రాంటు రూ. 20 నుండి రూ. 25 కు పెంచబడింది. ఇతర హాస్టళ్లు అన్నింటి విషయంలో ఒక్కొక్క బోర్డరుకు నెలకుఇచ్చే బోర్డింగు గ్రాంటు రూ. 20 నుండి రూ. 23 కు పెంచబడింది. కేవలం కళాశాల విద్యార్థుల కోసం నడపబడుతున్న హాస్టళ్ళ విషయంలో ఒక్కొక్కరికి నెలకు ఇచ్చే బోర్డింగు ఖర్చు రూ. 30 నుండి రూ. 40 కి పెంచబడింది.

### సాంఘిక సంక్షేమ పాఠశాలలు

ఆంధ్ర ప్రాంతంలో 582 సాంఘిక సంక్షేమ ఎలిమెంటరీ పాఠశాలలున్నాయి. ఇవి కేవలం షెడ్యూల్డు కులాల పిల్లల కోసం నడపబడుతున్నాయి. ఈ పాఠశాలలు హరిజనవాడలోనే ఉన్నాయి. కృష్ణా జిల్లాలో 2, తూర్పు గోదావరి జిల్లాలో 1, నెల్లూరు జిల్లాలో 1-మొత్తం నాలుగు ఉన్నత పాఠశాలలు వారికోసం నడపబడుతున్నాయి. ఈ పాఠశాల లన్నిటిలో సుమారు 16 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు ఈ సంస్థలను నడపడానికిగాను 1968-69 లో రూ. 17.810 లక్షల మొత్తం కేటాయించబడింది. వీటి నిర్వహణ నిమిత్తం 1969-70 లో కూడా అంతే మొత్తం కేటాయించడానికి సంకల్పించబడింది. ఎలిమెంటరీ పాఠశాలలన్నీ పంచాయతీ సమితుల నియంత్రణ క్రింద ఉన్నాయి. 4 ఉన్నత పాఠశాలలు విద్యాశాఖ డైరెక్టరు నియంత్రణ క్రిందికి ఇటీవలే బదలీ చేయబడినాయి.

### మధ్యాహ్న భోజనాలు

సాంఘిక సంక్షేమ పాఠశాలలలో చదివే షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం క్రింద ఒక్కొక్కరికి రోజు ఒక్కంటికి 20 పైసలు ఖర్చు కాగల మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుంది. హరిజన విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యేటట్లు చూడడంకోసం ఈ వసతి కల్పించబడుతున్నది. ఇందుకోసం 1968-69 లో రూ. 10.587 లక్షలు ప్రత్యేకించబడింది. 1969-70 లో పాఠశాలలన్నిటిలోను కేర్ సంస్థవారి మధ్యాహ్న భోజనాలు ప్రవేశపెట్టబడ్డాయి. కేర్ సంస్థ మధ్యాహ్న భోజనాల ఏర్పాటు సందర్భంలో కాగల మామూలు ఖర్చులగురించి సాంఘిక సంక్షేమ పాఠశాలలు అద్దె భవనాలలో వున్నచోట్ల లేదా ప్రభుత్వ భవనాలు దెబ్బతిని వున్నచోట పాఠశాల భవనాల నిర్మాణంకోసం ఈ బడ్జెట్‌లో రూ. 10 587 లక్షలు కేటాయించబడింది.

### వృత్తి శిక్షణ

షెడ్యూల్డు కులాల ప్రజలతో సాంకేతిక నైపుణ్యాన్ని అధికంచేస్తే వారి జీవనభృతిని వారె గడించుకునేటట్లు చేయడంకోసం వడ్రంగం, దర్జీ, బుట్టల్లికం, తోళ్ళ పదును, తోలు సామగ్రుల ఉత్పత్తి వగైరాల వృత్తులలో శిక్షణ గరపటానికి గాను శిక్షణ మరియు ఉత్పత్తి కేంద్రాలు నెలకొల్పబడ్డాయి. రాష్ట్రంలో

ఇలాంటి కేంద్రాలు 28 ఉన్నాయి. అందులో 560 మంది శిక్షణ పొందటానికి వీలున్నది. శిక్షణ 12 మాసాలపాటు వుంటుంది. శిక్షణ పూర్తి అయ్యాక శిక్షణ పొందినవారికి ఉచితంగానే పనిముట్లు పరికరాలు సమకూర్చబడతాయి. 1968-69 లో రూ. 4.854 లక్షలు కేటాయించబడింది. 1969-70 లో రూ. 4.078 లక్షలు కేటాయించటానికి ఉద్దేశించబడింది.

### మంచినీటి బావులు

షెడ్యూల్డు కులాల వారికి మంచినీటి వసతి కల్పించడం కోసం 1968-69 లో ప్రణాళికేతర పథకం క్రింద రూ. 8.710 లక్షలు, 1969-70 లో రూ. 8.280 లక్షలు కేటాయించబడింది.

### ఇండ్ల స్థలాలు, గృహనిర్మాణ పథకాలు

హరిజనవాడలు ఎక్కువ భాగం ఇరుకుగా వుంటాయనే విషయం, ఒక ఇంటిలో పెక్కు కుటుంబాలు వుంటాయనే విషయం అందరు ఎరిగినదే. అట్టి హరిజనవాడ లన్నిటిలోను అదనంగా ఇండ్ల స్థలాలను సమకూర్చవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. అందుచేతనే హరిజనులకు ఇండ్ల స్థలాలను సేకరించి ఒక్కొక్క కుటుంబానికి ఐదేసి సెంట్ల చొప్పున ఉచితంగా ఇండ్ల స్థలాలను ఇస్తున్నది. సేకరించిన ఇండ్ల స్థలాలలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారి కోసం 12 శాతం మంజూరు చేయబడతాయి. స్థలాలను కేటాయించిన మీదట త్వరగా ఇండ్లను నిర్మించడం కోసం ప్రోత్సాహక గ్రాంటుగా ప్లాటుకు వంద రూపాయాలు ఉచితంగా ఇవ్వబడుతుంది.

1968-69 లో ఇందు కోసం రూ. 22.50 లక్షలు కేటాయించబడింది. 9,742 కుటుంబాలకు ఇండ్ల స్థలాలు కేటాయించబడ్డాయి. ఇండ్లు కట్టుకోటానికి 7,585 కుటుంబాలకు సహాయం కూడా అందచేయబడింది. 1968-69 లో ఇందుకు అయిన ఖర్చు రూ. 87.17 లక్షలు. 1969-70 లో దీని కోసం రూ. 40 లక్షలు కేటాయించటానికి ఉద్దేశించబడింది.

### సాంఘిక, నైతిక, సంస్కరణ పథకాలు

వృద్ధులు, అశక్తుల కోసం హైద్రాబాదులో ఒకటి విజయవాడలో మరొకటి మొత్తం రెండు గృహాలు వున్నాయి. హైద్రాబాదు గృహాలలో 200 మంది, విజయవాడ గృహాలలో 50 మంది వున్నారు. ఈ సంస్థలలో చేర్చుకోబడిన వృద్ధులు, అశక్తులకు ఉచితంగా భోజనం, బట్టలు, ఇతర సౌకర్యాలు కల్పించబడతాయి. ఈ గృహాలలో కేవలం ఆహారం కోసం ఒక్కొక్కరికి నెలకు రూ. 20 చొప్పున ఖర్చు అవుతుంది. జీవనవ్యయం పెరిగిన కారణం చేత ఈ ఏడాది నుంచి ఆహారం ఖర్చు నివాసి ఒక్కొక్కరి గురించి నెలకు రూ. 20 నుంచి రూ. 30 లకు పెంచడం జరిగింది.

### అనాధాశ్రమాలు

అనాథాశ్రమాలు ఒకటి హైదరాబాదులోను, మరొకటి కాకినాడలోను మొత్తం రెండు వున్నాయి. హైదరాబాదు గృహంలో 65 మంది. కాకినాడ గృహంలో 60 మంది వున్నారు. ఇందులో వున్నవారికి ఉచితంగా భోజనం, బట్టలు, నివాస వసతి, విద్య వగైరా సమకూర్చబడతాయి. కేవలం ఆహారం గురించి ఒక్కొక్కరి మీద నెలకు రూ. 20 వెచ్చించబడుతున్నది. జీవన వ్యయం పెరిగిన కారణం చేత ఈ ఆశ్రమాలలోని ఆహారం ఖర్చు నివాసి ఒక్కొక్కరి గురించి నెలకు రూ. 20 నుంచి రూ. 25 లకు పెంచడం జరిగింది. ఈ రెండు ఆశ్రమాలకు నిర్వహించడం కోసం 1968-69 లో 0.695 లక్ష కేటాయించబడింది. 1969-70 లో ఇందు కోసం అంతే మొత్తం కేటాయించబడింది.

### షెడ్యూల్డు తెగల సంక్షేమం

షెడ్యూల్డు తెగల వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి ఆదివాసి ప్రాంతాలను అభివృద్ధి చేసే నిమిత్తం 1968-69. 1969-70 సంవత్సరాలలో ఈ క్రింద తెలియచేయబడిన మొత్తాలు కేటాయించబడినాయి :

| | (రూ. లక్షలలో) | |
|---|---|---|
| | 1968-69 | 1969-70 |
| రాష్ట్ర ప్రణాళిక .... | 20.127 | 19.000 |
| కేంద్ర ప్రతిపాదిత పథకాలు | 33 277 | 46.750 |
| మామూలు పథకాలు .... | 98.267 | 94.695 |
| మొత్తం | 151.671 | 160.445 |

పై కేటాయింపులు ఈ క్రింది పథకాలను అమలుపరచడానికి ఉద్దేశింపబడినాయి :

**విద్య:**

ఆదివాసి ప్రాంతాలందు సాంప్రదాయక సమాజాలలో క్రమానుగతమైన ప్రగతిని సాధించే ప్రముఖమైన సాధనంగా విద్య ఉపయోగపడుతున్నది. కాని ఆదివాసి విద్యార్థిని ఆశ్రమపాఠశాలలో గాని, బోర్డింగ్ హోమ్‌లో గాని చేర్పించకుండా చూడటం వారికి స్వకమైన విద్యను ఉచితంగా కల్పించడం ప్రభుత్వం యొక్క విధానమైవున్నది అందుచేత ప్రభుత్వం ఈ క్రింది విద్యాసౌకర్యాల నిమిత్తం

రూ. 78,807 లక్షలు కేటాయించింది. శాఖ మొత్తం బడ్జెటులో ఈ కేటాయింపు దాదాపు సగం వుంటుంది.

1. రాష్ట్రప్రభుత్వం నివాస, నివాసేతర ఉపకార వేతనాలు ఇవ్వడం.
2. మట్రిక్ అనంతర కోర్సులకుగాను భారత ప్రభుత్వ ఉపకార వేతనాలు ఇవ్వడం.
3. 278 ఎయిడెడు హాస్టళ్ళకు బోర్డింగు గ్రాంట్లు మంజూరు చేయడం
4. ఆదివాసీ బాలబాలికలకు 105 ప్రభుత్వ హాస్టళ్ళను నిర్వహించడం.
5. 71 ఆశ్రమ పాఠశాలలను నిర్వహించడం.
6. 20 సెకండరీ పాఠశాలలను నిర్వహించడం.
7. 880 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలను నిర్వహించడం.
8. 888 ఎయిడెడ్ ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు గ్రాంట్లు మంజూరు చేయడం.
9. ఆదివాసీ విద్యార్థులకు పుస్తకములు, పలకలు, దుస్తులు సరఫరా చేయడం.
10. మధ్యాహ్న భోజనాలు సమకూర్చడం.
11. 66, 678 పిల్లలకు జాతీయం చేసిన పాఠ్యపుస్తకాలను సరఫరా చేయడం.
12. ఆశ్రమ పాఠశాలలు, బోర్డింగు హోమ్ పిల్లలకు విహార యాత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయడం.

గాంధీ శతజయంతి సంవత్సరంలో చెప్పుకోదగిన విషయ మేమంటే ప్రభుత్వం ప్రస్తుతమున్న 85 ప్రభుత్వ హాస్టళ్ళలోని 2,884 విద్యార్థులకు అదనంగా 2,000 ఆదివాసీ పిల్లలకు వసతి కల్పించే మరొక 40 క్రొత్త ప్రభుత్వ హాస్టళ్ళను రాష్ట్రమంతటా ప్రారంభించడం.

ఈ ప్రభుత్వ హాస్టళ్ళుకాక, ఈ గాంధీ శతజయంతి సంవత్సరంలో, ఇప్పటికే 4,698 మంది బోర్డర్లతో పనిచేస్తున్న 166 ప్రయివేటు హాస్టళ్లకు అదనంగా 2,825 మంది షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు జాతుల, సంచార జాతుల విద్యార్థులకు వసతి కల్పించే నిమిత్తం 165 క్రొత్త ప్రయివేటు హాస్టళ్ళకు ప్రభుత్వం గుర్తింపు నిచ్చింది. ప్రభుత్వ హాస్టళ్ళలో మంజూరైన సంఖ్య ఎంతైనప్పటికి ప్రవేశాన్ని కోరే ఆదివాసీ విద్యార్థులందరికీ ప్రవేశం కల్పించాలని కూడ ఆదేశాలు జారీ చేయబడ్డాయి.

పరీక్షల్లో తమకు అవకాశాల మెరుగు పరచు కోవడానికి వీలుగా ఎ.పి.పి.ఎస్.సి.' యు.పి.ఎస్.సి., స్టెనోగ్రాఫీ, పరీక్షలు ఇతరసంస్థల ద్వారా నిర్వహించబడే పోటీ పరీక్షలకు షెడ్యూల్డు కులాలకు, షెడ్యూల్డు తెగలకు చెందిన అభ్యర్థులకు తగిన బోధన, శిక్షణ నిచ్చేందుకుగాను కేంద్ర రంగం క్రింద హైదరాబాదులో పరీక్షా పూర్వ శిక్షణ కేంద్రం స్థాపించడం అన్నది ఈ సంవత్సరం తీసుకున్న మరొక ముఖ్యమైన చర్య.

ప్రస్తుతం 71 ఆశ్రమ పాఠశాలల్లో 3,756 బోర్డర్లు వుంటున్నారు. వీరికి అదనంగా దాదాపు 200 మంది బోర్డర్లకు వసతి కల్పించే 5 క్రొత్త ఆశ్రమ పాఠశాలలను ఈ సంవత్సరం ప్రారంభించాలనికూడ సంకల్పించబడింది. ప్రస్తుతం దోర్నల్‌లో వున్న ఉచితబోర్డింగు హోమ్ నందు 100 మంది బోర్డర్లు వుంటున్నారు. దీనిని 200 మంది బోర్డర్లకు వసతి వుండగల పెద్ద ఆశ్రమ పాఠశాలగా మార్చాలని ప్రతిపాదించబడింది.

ఈ గాంధీ శతజయంతి సంవత్సరంలో కళాశాల విద్యార్థులకు విజయవాడలో ఒకటి, హైదరాబాదులో ఒకటి మొత్తం 2 ప్రభుత్వ హాస్టళ్ళు, శ్రీకాకుళం విశాఖపట్నం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో మూడు, ఆదిలాబాదు, ఖమ్మం జిల్లాలో రెండూ ప్రీమెట్రిక్ విద్యార్థులకు 5 కేంద్రీయ హాస్టళ్ళు ప్రారంభించాలనే ప్రభుత్వ ఆలోచనకూడ వున్నది. వీటిలో ఒక్కొక్కదానిలో 100 మంది బోర్డర్లకు వసతి ఏర్పాటు చేయబడుతుంది. వీటికి అంచనా వేయ బడిన ఖర్చు రూ. 5.186 లక్షలు. ఈ హాస్టళ్ళలోని విద్యార్థులకు ప్రత్యేక బోధనా సౌకర్యాలుకూడ లభ్యమయ్యేటట్లు చేయడానికి సంకల్పించబడింది. ఈ హాస్టళ్ళలో యోగ్యులైన విద్యార్థులు మాత్రమే చేర్చుకోనబడుతారు. ఇవి ఆదర్శవంతమైన పద్ధతిలో నడపబడుతాయి.

ఈ విద్యా కార్యక్రమాలనన్నింటిని అమలు జరపడానికి 1968-69 వ సంవత్సరములో రూ. 80.185 లక్షల మొత్తం కేటాయించబడింది. కాగా 1969-70 వ సంవత్సరంలో రూ. 78.807 లక్షల మొత్తం కేటాయించ బడింది.

## ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు

ఈ శీర్షిక క్రింద దిగువ తెల్పిన కార్యక్రమాలు వుంటాయి.

*1. పోడుసాగు నిరోధక పథకాలు :*

(ఎ) సర్వే, సెటిల్ మెంట్లు.

(బి) ఎక్కువ దిగుబడినిచ్చే పంటలు పెంపొందించడం.

(సి) దుక్కి ఎద్దుల సరఫరా.

(డి) చిన్న తరహా నీటిపారుదల.

(ఇ) కాలనీల ఏర్పాటు.

(ఎఫ్) ఇతర వ్యవసాయ కార్యక్రమాలు.

ఇంతవరకు శ్రీకాకుళం జిల్లాలోని పార్వతీపురంలో, ఖమ్మం జిల్లాలోని భద్రాచలంలోని సర్వే కార్యక్రమాలు పరిమితంగా జరుగుతుండేవి. తమకున్న భూముల విషయంలో పూర్తి అక్రమణ హక్కులను ఆదివాసీ రైతులు త్వరగా అనుభవించేందుకు వీలు కలిగించే దృష్టితో ప్రభుత్వం రాష్ట్రంలో సర్వే జరుగని షెడ్యూలు ప్రాంతాలను సర్వే చేయడానికి పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టడానికి నిశ్చయించింది. ఈ పనికిగాను నాలుగు సర్వేపార్టీలను మంజూరు చేస్తూ ఉత్తరువులు జారీచేయబడ్డాయి. ఈ పని సాధ్యమైనంత త్వరగా జరిగేటట్లు చూడడానికి తగుచర్యలు తీసుకోబడుతున్నాయి.

రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలలో అమలునందువున్న ముఠాదారి మాల్ గుజారి భూస్వాములను రద్దుచేసేందుకు రెగ్యులేషన్లు రూపొందించబడ్డాయి. రెగ్యులేషన్లు రాష్ట్రపతి ఆమోదాన్ని పొందడానికిగాను భారత ప్రభుత్వానికి పంపబడ్డాయి. ఈ భూస్వామ్యాలు రద్దుకావడంతో ఈ ప్రాంతాలలోని భూమి రైత్వారీ పద్ధతులక్రింద సెటిలుమెంటు చేయబడగలదు.

ఆదివాసీ ప్రజలు గిట్టుబాటు అయ్యేవిధంగా వ్యవసాయం చేసుకునేటట్లు చూడడంకోసం 1968-69 లో రూ. 2.25 లక్షల ఖర్చుతో ఆదివాసులకు బంగాళాదుంపలు, సంకరజాతి మొక్కజొన్న, జొన్న మొదలైన ఎక్కువ దిగుబడినిచ్చే విత్తనాలు సరఫరా చేయబడ్డాయి. ఈ పనికి 1969-70 లో రూ. 1.00 లక్ష వినియోగించాలని ప్రతిపాదించబడింది. కేంద్ర ప్రతిపాదిత పథకాలనుండి ఆదివాసీ అభివృద్ధినిధులక్రింద కేటాయించబడిన మొత్తాలకిది అదనంగా వుంటుంది. ఆదివాసీ అభివృద్ధినిధి రూ. 85 00 లక్షల మొత్తంలో 60 % ఆదివాసీ అభివృద్ధి బ్లాకు కార్యక్రమాలలో వ్యవసాయరంగానికిగాను కేటాయించబడింది. ఈ విధంగా వ్యవసాయరంగంక్రింద 24 ఆదివాసీ అభివృద్ధి బ్లాకులకు కేటాయించిన మొత్తం రూ. 21.00 లక్షలవుతుంది.

ఏజన్సీ ప్రాంతాల్లోని ఆదివాసులకు 1968-69 సంవత్సరంలో రూ. 0.20 లక్ష వ్యయంతో 50 జతల దుక్కిటెద్దులు సరఫరా చేయబడినాయి. కానీ 1969-70 లో రూ. 1,86 లక్షల ఖర్చుతో 840 జతల దుక్కిటెద్దులను సరఫరా చేయాలని ప్రతిపాదించబడింది.

ఏజన్సీ ప్రాంతాల్లో నీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధిపరచడానికి సాధారణ కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి 1969-70 లో రూ. 1.00 లక్ష మొత్తాన్ని వినియోగించాలని సంకల్పించబడింది. 1968-69 లో వినియోగించిన మొత్తం రూ. 1.15 లక్షలు. పోడుసాగు పద్ధతిని మాన్పించి ఆదివాసులు స్థిరనివాసం ఏర్పరచుకునేటట్లు చేయడానికిగాను సమగ్ర కార్యక్రమక్రింద కాలనీలు ఏర్పాటుచేసే పథకాలను అమలుజరపటానికి సంకల్పించబడింది. దీనికి 1969-70 లో రూ. 2.20 లక్షల మొత్తం ఖర్చు అవుతుంది. దీనిక్రింద భూములను సేద్యార్హం చేయడం, గృహనిర్మాణం, మంచినీటి బావులు త్రవ్వడం, దుక్కిటెద్దుల్ని సరఫరాచేయడం జరుగుతుంది.

ఈ ప్రత్యేక పథకాలుకాకుండా, ఏజన్సీ ప్రాంతాల్లోని వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచేందుకు, ఆదివాసులు మెరుగైన, ఆధునిక పరికరాలను వాడేటట్లు చేయడానికి వెనుకటి ప్రణాళికా కాలాలలో ప్రారంభించిన ఈ క్రింది సంస్థలు నిర్వహింపబడుతున్నాయి :

1. కాకినాడ, రాజమండ్రి, అరకు, బొబ్బిలి, అనకాపల్లి, ఏలూరులలోనూ ఖమ్మం జిల్లాలోనూ ప్రదర్శన విభాగాలు ఏర్పాటు.

2. తూర్పు గోదావరి జిల్లాలోని సిరిగిండలపాడులో ఉద్యాన వికాసక్షేత్రం నిర్వహణ.

3. అరకులోయ. సీతంపేట, జి. వి. పురంలలో వ్యవసాయ క్షేత్రాలు.

పైన పేర్కొన్న ప్రత్యేక కార్యక్రమాల కదనంగా ఈ సంస్థల నిర్వహణకుగాను 1969-70 వ సంవత్సరానికి రూ. 2,366 లక్షల మొత్తం కేటాయించబడింది.

II పశు వైద్యం :

ఏజన్సీ ప్రాంతాల్లో పశువుల రోగాలను నివారించడానికి, పశు సంపదను అభివృద్ధిపరచడానికి, వెనుకటి ప్రణాళికలలో ప్రారంభించబడిన ఈ క్రింది పశు వైద్య సంస్థలు, ప్రణాళికేతర పథకాల క్రింద నిర్వహింపబడుతున్నాయి :

(ఎ) విశాఖపట్నం జిల్లా అరకు లోయలోనూ, పశ్చిమగోదావరి జిల్లా పోలవరంలోనూ, ఖమ్మం జిల్లా భద్రాచలంలోనూగల పశు వైద్యశాలలు.

(బి) విశాఖపట్నం జిల్లా చింతపల్లిలో గల పశు క్షేత్రం.

(సి) శ్రీకాకుళం జిల్లా పెద్దగొత్తిలి, తాడికొండ. కేదూరిపురంలోనూ, తూర్పు గోదావరి జిల్లా రాజవమ్మంగిలోనూ, విశాఖపట్నం జిల్లా పెదవలసలోనూ, పశ్చిమ గోదావరి జిల్లా దర్భగూడెంలోనూ, ఖమ్మం జిల్లా కూనవరం, చెలమ గ్రామాలలో గల పశువుల ప్రథమ చికిత్సా కేంద్రాలు.

(డి) విశాఖపట్నం జిల్లా పాలకుంపేట, కృష్ణదేవిపేట, చింతపల్లిలలోనూ, తూర్పు గోదావరి జిల్లా అడ్డతీగల, రంపచోడవరంలోనూ, ఖమ్మం జిల్లా భద్రాచలం, వెంకటాపురంలోనూ, పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెంలోనూ గల చిన్నతరహా పశువైద్యశాలలు.

ఈ సంస్థల నిర్వహణకోసం 1968-69 లో రూ. 1,818 లక్షల మొత్తం కేటాయించబడగా 1969-70 లో రూ. 1.844 లక్షల మొత్తం కేటాయించబడింది.

III. *ఆర్థిక, అభివృద్ధి సంస :*

1957 లో ఈ సంస్థ నెలకొల్పబడింది. కేవలం అప్పులిచ్చే షావుకారులైన, మధ్యస్థ వ్యక్తులనుండి ఆదివాసులను తప్పించడంద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడమే ఈ సంస్థయొక్క ప్రధాన లక్ష్యం. ఆదివాసులు సేకరించిన చిన్నతరహా అటవీ సంపదను ఈ సంస్థ గిట్టుబాటైన ధరలకు కొనుగోలు చేస్తుంది. అంతేకాకుండా ఆదివాసులకు అవసరమైన ఆహార ధాన్యాలు, వినియోగ వరకులు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు మొదలైనవాటిని సంస్థ సబబైన రేట్లకు అమ్ముతుంది. ఇవికాక (ఎ) కాటా మూలధన ఋణాలు, (బి) అత్యవసర ఋణాలు, (సి) హామీ ఋణాలువంటి కొన్ని పరపతి సౌకర్యాలనుకూడా ఆదివాసులకు ఈ సంస్థ కలుగజేస్తుంది. ఇప్పటినుండి యితర ఋణాలు అన్నిటిని సంస్థద్వారానే సమకూర్చడానికి ప్రతిపాదించబడింది. ఈ సంస్థ కార్యకలాపాలు, ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలోని శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, తెలంగాణా ప్రాంతంలోని ఖమ్మం, వరంగల్లు జిల్లాలకు పరిమితమై వున్నాయి. ప్రాథమిక సంస్థలను తెరవడంద్వారా ఈ సంస్థ కార్యకలాపాలు ఆదిలాబాదు, మహబూబ్‌నగరులకుకూడా విస్తరింపచేయడానికి సంకల్పించబడింది. ఈ సంస్థ సాధారణ నిర్వహణకుగాను 1969-70 లో ప్రణాళికేతర బడ్జెటుక్రింద రూ. 7.10 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంస్థను పటిష్ఠం చేయడానికిగాను ప్రణాళిక బడ్జెటుక్రింద గ్రాంటు రూపములో రూ. 8 లక్షలు ఋణరూపంలో రూ. 1.00 లక్ష కేటాయించబడ్డాయి. ఆదివాసి ప్రజల అవసరాలను తీర్చేందుకు వీలుగా సంస్థయొక్క పని విధానాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయవచ్చునో చూడడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

IV *ఆదివాసీ అభివృద్ధి బ్లాకులు :*

ఆదివాసీ సంక్షేమానికిగాను భారతప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పథకాలలో అత్యంత ప్రధానమైన కార్యక్రమం ఏమిటంటే రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆదివాసి ప్రాంతాల సమగ్రమైన అభివృద్ధి నిమిత్తం ప్రత్యేకంగా బహుళార్థసాధక బ్లాకులను ఏర్పాటు చేయడం. అరకు, పాడేరు, ఉట్నూరు, నర్సంపేటలలో 2వ ప్రణాళికా కాలంలో 4 బహుళార్థసాధక బ్లాకులు ప్రారంభించబడ్డాయి. క్రమేణా బహుళార్థసాధక బ్లాకు అన్న పేరును మార్చి దానికి ఆదివాసీ అభివృద్ధి బ్లాకు అనే పేరు పెట్టబడింది. ఆదివాసుల ఆర్థిక, సాంఘిక ప్రమాణాలను పెంపొందింపజేసే నిమిత్తం మూడవ ప్రణాళికా కాలంలో వివిధ షెడ్యూల్డు ప్రాంతాల్లో 29 ఆదివాసి అభివృద్ధి బ్లాకులు ప్రారంభించబడ్డాయి. బ్లాకుల అభివృద్ధికై విద్య, వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, పశువైద్యం, కమ్యూనికేషన్లు, మధ్యతరహా నీటిపారుదల మొదలైన వివిధ రంగాలలో, ఆదివాసీ అభివృద్ధి బ్లాకులు సమగ్రమైన కార్యక్రమాల్ని చేపడతాయి. 1968-69 లో రూ. 25.90 లక్షల మొత్తాన్ని భారత ప్రభుత్వం కేటాయించింది. కాగా 1969-70 సంవత్సరానికి రూ. 86.00 లక్షల మొత్తాన్ని కేటాయించింది. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రతిపాదిత పథకాలక్రింద యీ బ్లాకులకు గ్రాంటుగా విడుదల చేయడం జరుగుతుంది.

V *కమ్యూనికేషన్లు* :

ఏజన్సీ ప్రాంతాలలో కమ్యూనికేషన్ల సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో రోడ్లు, భవనాల శాఖయొక్క నియతమైన కార్యక్రమాలను నిర్వహించడానికి గాను ఆదివాసీ సంక్షేమ బడ్జెటునుండి లోగడ నిధులు కేటాయించబడ్డాయి. అయితే నాల్గవ ప్రణాళిక ప్రతిపాదనలకు తుదిరూపం యిస్తూ కేంద్ర నిర్వహణ బృందం రోడ్డు పనులను యికమీదట కేంద్ర రోడ్డు రిజర్వునిధి పైకాలతో చేపట్ట వచ్చునని, ఆదివాసీ సంక్షేమరంగానికి చెందిన నిధులను కేటాయించరాదని సూచించింది. అందుచేత రోడ్డుపనుల కార్యక్రమంకోసం 1969-70 లో ఎటి మొత్తం కేటాయించబడలేదు.

ఈ ఆర్థికాభివృద్ధి పథకాలన్నింటికి సంబంధించి 1968-69 లో రూ. 68.05 లక్షలు వినియోగించడానికి సంకల్పించబడింది.

## ఇతర పథకాలు

*1. ఎరుకలు, యానాదులు, సుగాలీలకోసం పథకం* :

ఆదివాసీ ప్రాంతాలలో నివసించే ఆదివాసి కులాలవారు మాత్రమే కాక మైదానప్రాంతాలలో నివసించే మూడు తెగలు అంటే, ఆంధ్రప్రాంతంలోని ఎరుకలు, యానాదులు, సుగాలీలుకూడా 1956 లో షెడ్యూల్డు తెగలుగా ప్రకటించబడ్డారు. ఈ తెగల జీవన పరిస్థితులను మెరుగుపరచే ఉద్దేశంతో ఈ క్రింది ప్రత్యేక పథకాలు రూపొందించబడ్డాయి :

(1) ఇళ్ల స్థలాలకోసం భూమిని సేకరించడం.

(2) ఇళ్లు కట్టుకోవడానికి సహాయం చేయడం.

(3) గృహనిర్మాణంకోసం సహాయం చేయడం.

(4) మంచినీటి బావులు ఏర్పాటు చేయడం.

(5) దుక్కిటెద్దులను యివ్వడం.

ఇళ్ల స్థలాలు సేకరించేనిమిత్తం, వారికి కేటాయించబడిన స్థలాలలో ఇళ్లు కట్టుకొనేందుకు సహాయం మంజూరు చేసేనిమిత్తం 1968-69 వ సంవత్సరంలో రూ. 7.286 లక్షల మొత్తం వినియోగించబడింది. ఇందునిమిత్తం 1969-70 లో రూ. 5.00 లక్షలు వినియోగించడానికికూడా సంకల్పించబడింది. 1969-70 లో 200 ఇళ్లు, 25 మంచినీటి బావులు, 250 జతల యెద్దులనుకూడా వీరికి సమకూర్చాలని ఉద్దేశించబడింది. ఇందుకుగాను 1968-69 లో రూ. 1.50 లక్షలు వినియోగించగా యిప్పుడు రూ. 2.00 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

II. *శిక్షణ, పరిశోధనా సంస్థ :*

ఆదివాసి సాంస్కృతిక పరిశోధన, శిక్షణ విషయాల సంస్థ మూడవ ప్రణాళికా కాలంలో హైదరాబాదులో ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థలో రెండు విభాగాలున్నాయి. ఒకటి పరిశోధనా విభాగం రెండవది శిక్షణ విభాగం. పరిశోధనా విభాగం క్లాసులలో అనేక అధ్యయనపు పనులు చేపట్టింది. సాంఘిక ఆర్థిక సర్వేలు జరిపించి సవర, నాయక్‌పోడు, ఎరుకులవంటి వైయక్తిక తెగలపై మొనోగ్రాఫులను కూడా ఈ విభాగం పూర్తి చేసింది. రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాలలో పనిచేస్తున్న వివిధవర్గాలకు చెందిన 276 మంది అధికార్లకు ఈ సంస్థ శిక్షణనిచ్చింది. సంస్థ సాధారణనిర్వహణకుగాను 1939-70 వ సంవత్సరంలో రూ. 8.693 లక్షల మొత్తం కేటాయించబడింది. కేంద్ర ప్రతిపాదిత పథకాల క్రింద ఈ సంస్థను విస్తరింప చేయడానికి రూ. 1.50 లక్షల మొత్తం కేటాయించబడింది.

III. *వైద్యం, ప్రజారోగ్యం :*

ఏజన్సీ ప్రాంతాలలోని ఆదివాసులు మలేరియా, యాసు, కుష్ఠు వంటి వివిధ వ్యాధులకు గురి అవుతూంటారు. వారికి సరియైన వైద్య సహాయం అందజేసే వుద్దేశంతో, ఏజన్సీ ప్రాంతాల్లో మలేరియా నిరోధక కార్యకలాపాలు నిర్వహించడమే కాకుండా 18 ఆసుపత్రులు, 16 వైద్యశాలలు, 12 సంచార వైద్య యూనిట్లు, 110 ప్రసూతి శిశుసంరక్షణ కేంద్రాలు కూడా నిర్వహించబడు తున్నాయి. 1968-69 వ సంవత్సరంలో రూ 6.707 లక్షలు మొత్తం కేటాయించబడింది. 1969-70 వ సంవత్సరంలో వీటి నిర్వహణ నిమిత్తం రూ. 6.069 లక్షల మొత్తం వినియోగించాలని ప్రతిపాదించబడింది.

## విముక్త జాతులు, సంచార జాతులు, పాక్షిక సంచార జాతులు.

కొందరు ఆదివాసులు నేరస్థ తెగల చట్టం క్రింద ప్రకటించబడ్డారు. వారి ప్రవర్తనను పోలీసుశాఖవారు గమనిస్తూ ఉండేవారు. ఈ సాంఘిక కళంకం మూలంగా వడ్డెర, దొమ్మర, సుగాలి కింతలి-కళింగ, కంజరభట్, సీల్‌పికారి, కాతెరి, బోయ తెగలకు చెందినవారిని తిరస్కార భావంతో చూడడం జరుగుతుండేది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత నేరస్థ తెగల చట్టం రద్దు చేయబడిన కారణంగా ఈ తెగలు విముక్త జాతులుగా ప్రకటించబడ్డాయి. ఈ తెగల వారికి పునరావాసం కల్పించి ఏదో ఒక వృత్తిలో వీరిని స్థిరపర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలను చేపట్టింది. 1968-69 లో ఈ క్రింది పథకాల నిమిత్తం రూ. 18.877 లక్షల మొత్తం కేటాయించబడగా 1969-70 వ సంవత్సరంలో రూ. 28.695 లక్షల మొత్తం కేటాయించబడింది.

(i) *విద్య :*

1. 165 ప్రాథమిక పాఠశాలలను నిర్వహించడం;
2. సహాయం పొందే 68 హాస్టళ్ళకు గ్రాంట్లు ఇవ్వడం;

3. నివాస, నివాసేతర విద్యార్థి వేతనాలు ఇవ్వడం.

4. మెట్రిక్ అనంతర కోర్సులకు భారత ప్రభుత్వం విద్యార్థి వేతనాలు ఇవ్వడం.

5. ప్రభుత్వ హాస్టళ్ళు నిర్వహించడం.

(ii) ఆర్థికాభివృద్ధి పథకాలు :

1. కాలనీలను నిర్వహించడం.

2. దుక్కిటెద్దులను సరఫరా చేయడం.

(iii) ఇతర పథకాలు :

1. భూమిని సేకరించడం, ఇళ్ళు కట్టుకోవడానికి సహాయం చేయడం.

2. గృహ నిర్మాణానికి సహాయం చేయడం.

ఆంధ్ర ప్రాంతంలోని ఎరుకుల, యానాది, సుగాలి కులాలు షెడ్యూల్డు తెగలుగా వర్గీకరించబడగా తెలంగాణాలో ఇవే కులాలు విముక్త జాతులుగా ప్రయోజనాలను పొందడం జరుగుతున్నది. వీటినికూడా షెడ్యూల్డు తెగలుగా వర్గీకరించాలనే ప్రతిపాదనలు భారత ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వీరికి ఏ విధమైన అన్యాయం జరుగకుండా చూడాలనే ఉద్దేశంతో, ఆంధ్ర ప్రాంతంలోని షెడ్యూల్డు తెగలవారికి ఇచ్చే విద్యా వసతులను వీరికికూడ ఇవ్వాలని షెడ్యూల్డు తెగలకోసం క్రొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ హాస్టళ్ళలో తెలంగాణా ప్రాంతంలోని ఎరుకుల, యానాది, సుగాలి కులాలవారి పిల్లలను ఆంధ్ర ప్రాంతంలోని వారితో సమానంగా చేర్చుకోవాలనీ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

అంతేకాకుండ విముక్త జాతులలో ఇంకా వెనుకబడివున్న సంచార జాతుల అభ్యర్థులకు విద్యా సౌకర్యాలను ఎక్కువగా కల్పించడానికి వీలుగా ప్రభుత్వం 1,100 మంది బోర్డర్లకు వసతి కల్పించడానికిగాను క్రొత్తగా 22 ప్రభుత్వ హాస్టళ్ళను గాంధీ శతజయంతి సంవత్సరంలో ప్రారంభించింది. లింగాలలోని హాస్టలు, వ్యవసాయ క్షేత్రాలను ఆదివాసి సంక్షేమశాఖకు బదిలీ చేయవలసిందిగా ఉత్తరువులు ఇదివరకే జారీచేయబడ్డాయి. హాస్టలును, క్షేత్రాన్ని పునర్వ్యవస్థీకరించే ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. షెడ్యూల్డు తెగలు, విముక్త జాతులు, సంచార జాతుల విద్యార్థులకోసం ప్రస్తుతంవున్న ప్రైవేటు హాస్టళ్ళలోని 4,898 మంది బోర్డర్లకు అదనంగా 2,825 మంది బోర్డర్లకు వసతి కల్పించేందుకు 165 క్రొత్త ప్రైవేటు హాస్టళ్ళను గాంధి శతజయంతి సంవత్సరంలో ప్రభుత్వం గుర్తించడం మరొక ముఖ్యవిషయం.

షెడ్యూల్డు తెగల విషయంలో మాదిరిగనే విముక్త జాతులకు కేటాయించబడిన మొత్తంలో సగానికి పైగా ఈ జాతులలోనివారి విద్యాభివృద్ధి నిమిత్తం వినియోగించబడుతున్నది. దీని తర్వాత భూమి సేకరణ, గృహ నిర్మాణ విషయాలు లెక్కలోకి వస్తాయి. ఇందుకుగాను రూ. 6,50 లక్షలు మొత్తం కేటాయించబడింది. ఈ కార్యక్రమాలుకాక "విముక్త జాతుల కాలనీలు" అని ప్రస్తుతం పిలువబడే ఇదివరకు జరిగిన వేరుపెట్ట నివాసాలు స్థూలకు

వున్నాయి. ఆంధ్ర ప్రాంతంలో ఈ కాలనీలు — గుంటూరుజిల్లా సీతానగరం, స్టూవర్టుపురంలలో రెండు, కర్నూలు జిల్లా సిద్ధాపురంలో ఒకటి ఉన్నాయి.

మాజీ నేరస్థ తెగల అభివృద్ధి నిమిత్తం, వారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చి, మానసిక దృక్పథాన్ని మార్చి వారిని బాధ్యతాయుతులైన పౌరులుగా తీర్చిదిద్దడానికిగాను 1914 లో ఈ సెటిల్మెంట్లు ప్రారంభించబడ్డాయి. ప్రస్తుతం సీతానగరం, సిద్ధాపురం కాలనీలు డిప్యూటీ తహసిల్దారు హోదాగల మేనేజర్ల నిర్వహణక్రింద ఉండగాస్టూవర్టుపురం కాలనీ ఉద్ధరణ దళం నిర్వహణక్రింద ఉంది. ఈ మూడు కాలనీలపై కలెక్టర్లు మామూలుగా పర్యవేక్షణాధికారులై నప్పటికీ స్టూవర్టుపురం కాలనీ విషయాలు మాత్రం మద్రాసులోని ఉద్ధరణ దళం టెరిటోరియల్ కమాండర్ నియంత్రణ క్రింద వున్నాయి. ఈ టెరిటోరియల్ కమాండర్ ప్రతినిధి ఒకరు ఈ కాలనీకి మేనేజరుగా వున్నారు. సీతానగరం స్టూవర్టుపురం కాలనీల జనాభాలో అధిక భాగం ఎరుకలు సిద్ధాపురం కాలనీలో వడ్డర్లు, నిర్షికార్లు వున్నారు, ఇవి వ్యవసాయ సెటిల్మెంట్లు. స్టూవర్టుపురంలో సుమారు 1,200 ఎకరాలు, సీతానగరంలో 156 ఎకరాలు, సిద్ధాపురం కాలనీలో 1,06604 ఎకరాలు వ్యవసాయానికి లభ్యమవుతున్నాయి. ఈ కాలనీలలోని వారందరికి భూములు కేటాయించబడినాయి.

ఈ కాలనీలలో నివసిస్తున్న వారి పిల్లల ప్రయోజనం కోసం స్టూవర్టుపురంలో 1 ఉన్నత పాఠశాల, 1 ప్రాథమిక పాఠశాల, సీతానగరంలో 1 ఉన్నత ప్రాథమిక పాఠశాల, సిద్ధాపురంలో 1 ప్రాథమిక పాఠశాల నడపబడుతున్నాయి. ప్రతి కాలనీలోను గ్రామీణ వైద్యశాలలు వున్నాయి. ఒక గ్రామీణ వైద్యాధికారి, ఆయన సిబ్బంది అందులో పని చేస్తారు. సీతానగరం కాలనీ వైద్యశాలకు అనుబంధించబడి ఒక ప్రసూతి విభాగం కూడా వున్నది. సిద్ధాపురంలో 91 ఇళ్ళు, సీతానగరంలో 27 ఇళ్లు స్థిరనివాసుల కోసం నిర్మించబడ్డాయి. కాలనీలలో వుండేవారిలో చాలామంది వ్యవసాయదార్లు. కూలి పని కాతుగుకు బండితోలడం. రిక్షాలాగడంవంటి ఇతర మార్గాల ద్వారా కూడ వీరు తమ ఆదాయాన్ని గడించుకుంటున్నారు. సంచార జాతులను స్థిరపర్చడానికై ఇటువంటి కాలనీలనే స్థాపించడానికి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అదివాసీలు షెడ్యూలు ప్రాంతాలలో భూమిని సేకరించడంపై విధించబడిన నిర్బంధం విషయంలో ఇప్పుడున్న చట్టబద్ధమైన నిబంధనను, వడ్డీ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడం, ఋణ విమోచన నిమిత్తం తోడ్పడడంవంటి విషయాలను ప్రభుత్వం ఇప్పుడు సమీక్షిస్తున్నది. అదివాసులకు అవసరమైన సంరక్షణ చర్యలు కొనసాగేటట్లు చూడడంకోసం పై నిబంధనలను ఏ విధంగా విస్తరింపచేయవచ్చునో, సవరించవచ్చునో అనే అంశాన్ని పరిశీలించే ఉద్దేశంలో ఈ సమీక్ష జరపబడుతున్నది. అదివాసులు త్వరితంగా అభివృద్ధి చెందేట్లు చూడడానికి వీలుగా ప్రస్తుత అభివృద్ధి పథకాలను తగిన విధంగా మార్చే లేదా విస్తరింపచేసే అంశాలను పరిశీలించే ఉద్దేశ్యంతో అదివాసీ ప్రాంతాలందు ఇప్పుడున్న అభివృద్ధి పథకాల విషయంలో ప్రభుత్వం. సాధారణ సమీక్ష జరుపగలదు.

## సాంఘిక సంక్షేమం

ప్రభుత్వ హాస్టళ్ళు, సబ్సిడీపొందే హాస్టళ్లు 1960–61, నుండి వాటికైన ఖర్చు ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య వివరాలు :

### ప్రభుత్వ హాస్టళ్ళు

| | ప్రభుత్వ హాస్టళ్ళ సంఖ్య | ఖర్చు చేసిన మొత్తం | ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 960–61 : | | రూ. | |
| ఆంధ్ర .... | 50 | 6,91,000 | 2,801 |
| తెలంగాణా .. | 28 | 3,07,000 | 1,876 |
| | 78 | 9,98,000 | 4,677 |
| 1961–62 : | | | |
| ఆంధ్ర .. | 62 | 8,21,006 | 2,946 |
| తెలంగాణా ... | 34 | 4,92,019 | 2,085 |
| | 96 | 13,13,025 | 5,031 |
| 1962–63 : | | | |
| ఆంధ్ర .... | 65 | 8,52,843 | 3,136 |
| తెలంగాణా ... | 38 | 5,56,599 | 2,205 |
| | 103 | 14,09,442 | 5,341 |
| 1963–64 : | | | |
| ఆంధ్ర ... | 75 | 9,00,769 | 4,290 |
| తెలంగాణా.... | 50 | 6,54,112 | 2,934 |
| | 125 | 15,54,881 | 7,224 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 1964–65 : | | రూ. | |
| ఆంధ్ర ... | 90 | 13,32,060 | 5,291 |
| తెలంగాణా ... | 88 | 11,50,462 | 4,175 |
| | 178 | 24,82,522 | 9,466 |
| 1965–66 : | | | |
| ఆంధ్ర ... | 106 | 18,39,649 | 7,725 |
| తెలంగాణా .... | 96 | 15,42,000 | 5,931 |
| | 202 | 33,81,649 | 13,656 |
| 1966–67 : | | | |
| ఆంధ్ర ... | 179 | 25,00,000 | 10,015 |
| తెలంగాణా ... | 172 | 24,00,000 | 8,861 |
| | 351 | 49,00,000 | 18,876 |
| 1967–68 : | | | |
| ఆంధ్ర .... | 145 | 27,19,200 | 8,565 |
| తెలంగాణా ... | 163 | 25,19,400 | 8,086 |
| | 308 | 52,38,600 | 16,651 |
| 1968–69 : | | | |
| ఆంధ్ర .... | 148 | 37,94,100 | 8,400 |
| తెలంగాణా .... | 169 | 22,12,600 | 8,496 |
| | 317 | 60,07,[illegible]00 | 16,896 |

### సమ్మతించిన హస్తకళ

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 1960-61 : | | రూ. | |
| ఆంధ్ర .... | 416 | 16,79,400 | 11,196 |
| తెలంగాణా ... | 78 | 3,88,900 | 2,592 |
| | 494 | 20,68,300 | 13,788 |
| 1961-62 : | | | |
| ఆంధ్ర .... | 575 | 23,20,000 | 15,407 |
| తెలంగాణా .... | 101 | 5,07,500 | 3,583 |
| | 676 | 28,27,500 | 18,990 |
| 1962-63 : | | | |
| ఆంధ్ర .... | 646 | 37,01,650 | 24,677 |
| తెలంగాణా .... | 136 | 6,82,950 | 4,553 |
| | 782 | 43,84,600 | 29 230 |
| 1963-64 : | | | |
| ఆంధ్ర ... | 816 | 40,16,550 | 26,777 |
| తెలంగాణా .... | 162 | 8,06,400 | 5,378 |
| | 978 | 48,22,950 | 32,155 |
| 1964-65 : | | | |
| ఆంధ్ర .... | 932 | 47,90,000 | 30,840 |
| తెలంగాణా .... | 210 | 11,46,000 | 7,506 |
| | 1,142 | 59,36,000 | 37,348 |
| 1965-66 : | | | |
| ఆంధ్ర .... | 927 | 69,20,000 | 33,402 |
| తెలంగాణా .... | 205 | 16,78,000 | 8,062 |
| | 1,132 | 85,98,000 | 41,464 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 1966–67 : | | రూ. | |
| ఆంధ్ర ... | 888 | 69,17,415 | 31,057 |
| తెలంగాణా... | 187 | 16,42,610 | 7,833 |
| | 1,025 | 65,60,025 | 38,890 |
| 1967–68 : | | | |
| ఆంధ్ర ... | 770 | 58,48,640 | 27,737 |
| తెలంగాణా.... | 167 | 14,91,480 | 6,876 |
| | 937 | 78,35,120 | 34,113 |
| 1968–69 : | | | |
| ఆంధ్ర .... | 764 | 68,65,100 | 36,214 |
| తెలంగాణా.... | 154 | 68,65,600 | 36,:81 |
| | 918 | 18,780,7 0 | 72,345 |

1959-60 నుండి మంజూరైన భారత ప్రభుత్వ ఉపకార వేతనాల వివరాలు తెలిపే పట్టిక

| వర్గం | | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|---|
| 1959–60 : | | | రూ. |
| షెడ్యూల్డు కులాలు | .... | 1,815 | 8,79,148 |
| షెడ్యూల్డు తెగలు | .... | 98 | 44,812 |
| ఇతర వెనుకబడిన తరగతులు | .... | 1,955 | 12,86,989 |
| | | 3,868 | 22,04,944 |
| 1960–61 : | | | |
| షెడ్యూల్డు కులాలు | .... | 2,209 | 10,97,977 |
| షెడ్యూల్డు తెగలు | .... | 122 | 56,652 |
| ఇతర వెనుకబడిన తరగతులు | .... | 1,793 | 18,30,866 |
| | | | 24,85,495 |
| | | 4,124 | 40,70,990 |

| వర్గం | | మంజూరైన దరఖాస్తులసంఖ్య | ఖర్చు |
|---|---|---|---|
| **1961–62 :** | | | రూ. |
| షెడ్యూల్డు కులాలు | .... | 2,614 | 13,12,120 |
| షెడ్యూల్డు తెగలు | .... | 148 | 79,613 |
| ఇతర వెనుకబడిన తరగతులు | .... | 1,772 | 13,24,532 |
| | | 4,534 | 27,16,265 |
| **1962–63 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | ... | 3,474 | 17,10,913 |
| షెడ్యూల్డు తెగలు | .... | 185 | 1,09,826 |
| ఇతర వెనుకబడిన తరగతులు | ... | 1,727 | 13,70,298 |
| | | 5 386 | 31,91,035 |
| **1963–64 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | .... | 3,441 | 17,60,947 |
| షెడ్యూల్డు తెగలు | .... | 187 | 1,10,204 |
| ఇతర వెనుకబడిన తరగతులు | .... | 1,810 | 13,30,057 |
| | | 5,438 | 32,01,208 |
| **1964–65 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | .... | 3,479 | 18,93,769 |
| షెడ్యూల్డు తెగలు | .... | 190 | 1,10,640 |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులు | .... | 1,897 | 18,47,790 |
| | | 5,566 | 38,52,199 |

| వర్గం | | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|---|
| **1965-66 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | . | 5,161 | 21,38,011 |
| షెడ్యూల్డు తెగలు | .. | 217 | 1,24,060 |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులు | .. | 1,843 | 13,29,800 |
| | | 7,221 | 35,91,871 |
| **1966-67 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | .. | 5,293 | 24,49,368 |
| షెడ్యూల్డు తెగలు | .. | 256 | 1,55,329 |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులు | . | 2,276 | 13,29,800 |
| | | 7,825 | 39,34,497 |
| **1967-68 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | .. | 5,368 | 28,45,678 |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులు | . | 1,970 | 11,89,800 |
| | | 7,338 | 40,35,478 |
| **1968-69 :** | | | |
| షెడ్యూల్డు కులాలు | .... | 7,588 | 38,12,074 |
| ఆర్థికంగా వెనుకబడిన తరగతులు | .... | 2,180 | 12,46,469 |
| | | 9,768 | 50,58,543 |

## రాష్ట్రీ ప్రభుత్వ ఉపకార వేతనాల వివరణ

| కులం | 1960-61 | | 1961-62 | | 1962-63 | |
|---|---|---|---|---|---|---|
| | మంజూరయిన దరఖాస్తుల సంఖ్య | మంజూరయిన మొత్తం | మంజూరయిన దరఖాస్తుల సంఖ్య | మంజూరయిన మొత్తం | మంజూరయిన దరఖాస్తుల సంఖ్య | మంజూరయిన మొత్తం |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| | | రూ | | రూ | | రూ |
| షెడ్యూల్డు కులాలు | 56,235 | 21,84,268 | 39,281 | 28,57 250 | 50,447 | 25,18,650 |
| షెడ్యూల్డు తెగలు | — | — | 2,928 | 56,870 | 1,874 | 31,510 |
| విముక్త జాతులు | — | — | 1,525 | 46,744 | 2,412 | 52,925 |
| మారిన మతాంతరులు | 9,909 | 11,28,620 | 10,602 | 11,95,067 | 10,587 | 12,08,929 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 16,300 | 17,68,725 | 15,984 | 17,88,871 | 17,727 | 19,25,797 |
| మొత్తం | 82,484 | 50,81,613 | 70,320 | 64,44,822 | 82,[illegible]97 | 57,27,811 |

| కులం | 1963-64 మంజూరయిన దరఖాస్తులసంఖ్య | 1963-64 మంజూరయిన మొత్తం | 1964-65 మంజూరయిన దరఖాస్తులసంఖ్య | 1964-65 మంజూరయిన మొత్తం | 1965-66 మంజూరయిన దరఖాస్తులసంఖ్య | 1965-66 మంజూరయిన మొత్తం | 1966-67 మంజూరయిన దరఖాస్తులసంఖ్య | 1966-67 మంజూరయిన మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (8) | (9) | (10) | (11) | (12) | (13) | (14) | (15) |
| | | | | రూ. | | రూ. | | రూ. |
| షెడ్యూల్డు కులాలు | 40,963 | 25,03,590 | 40,810 | 26,55,928 | 8,764 | 16,74,078 | 7,608 | 14,08,767 |
| షెడ్యూల్డు తెగలు | 1,375 | 81,029 | 2,721 | 1,78,473 | 434 | 30,267 | 685 | :,11,683 |
| విముక్త జాతులు | 606 | 37,493 | 1,084 | 50,806 | 78 | 14,026 | 143 | 25,000 |
| మారిన మతాంతరులు | 9,720 | 11,33,557 | 9,220 | 10,46,721 | 5,146 | 8,60,745 | 5,283 | 11,18,091 |
| ఇతర వెనుకబడిన తరగతులు | 14,960 | 19,35,236 | 20,560 | 27,08,881 | 14,528 | 36,07,478 | 14,329 | 34,41,632 |
| మొత్తం | 67,624 | 55,90,905 | 74,395 | *66,34,254 | 28,945 | 62,36,596 | 27,948 | 61,00,178 |

* జిల్లాపరిషత్తులు, కలెక్టర్లచే మంజూరు చేయబడిన నివాసేతర ఉపకారవేతనాల వివరాలిందులో చేరవు.

Appendix

| 1967—68 | | 1968—1969 | |
|---|---|---|---|
| మంజూరయిన దరఖాస్తుల సంఖ్య | మంజూరయిన మొత్తం | మంజూరయిన దరఖాస్తుల సంఖ్య | మంజూరయిన మొత్తం |
| (16) | (17) | (18) | (19) |
| 10,260 | 19,98,757 | 18,189 | 30,28,592 |
| — | — | — | — |
| — | — | — | — |
| 6,608 | 11,70,127 | 7,589 | 15,[illegible]2,579 |
| 19,426 | 45,99,330 | 20,302 | 47,65,700 |
| *36,294 | 77,68,214 | 40,880 | 93,71,871 |

* జిల్లాపరిషత్తులు, కలెక్టర్లచే మంజూరు చేయబడిన నివాసేతర ఉపకార వేతనాల వివరాలిందులో చేరవు.

(Statement)

ఆదివాసీ సంక్షేమం—షెడ్యూల్డు తెగలు

1967-68 నుండి మంజూరైన భారత ప్రభుత్వ ఉపకార వేతనాల వివరాలు తెలిపే పట్టిక

| వర్గం | | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|---|
| 1967-68 : | | | రూ. |
| షెడ్యూల్డు తెగలు | .... | 262 | 1,50,861 |
| విముక్త జాతులు | .... | 257 | 1,40,000 |
| | | 519 | 2,90,861 |
| 1968-69 . | | | |
| షెడ్యూల్డు తెగలు (కేంద్ర ప్రతిపాదిత పథకాలు) | .... | 345 | 1,57,242 |
| విముక్త జాతులు (డిటో) | .... | 323 | 1,41,887 |
| | మొత్తం | 668 | 2 99,129 |

రాష్ట్ర ప్రభుత్వ ఉపకార వేతనాల వివరాలు

| వర్గం | | మంజూరైన దరఖాస్తుల సంఖ్య | ఖర్చు |
|---|---|---|---|
| 1967-68 : | | | రూ. |
| షెడ్యూల్డు తెగలు | ... | 472 | 90,093 |
| విముక్త జాతులు | .... | 76 | 14,662 |
| | మొత్తం | 548 | 1,04,755 |
| 1968-69 : | | | |
| షెడ్యూల్డు తెగలు | | 7,064 | 3,08 556 |
| విముక్త జాతులు | .... | 2,831 | 1,86,806 |
| | మొత్తం | 9,895* | 4,95,359 |

* 1968-69 లో కలెక్టర్లచే మంజూరు చేయబడిన నిఘాసేతర ఉపకార వేతనాలు కూడా ఇందులో చేరును.

## షెడ్యూల్డు తెగలు

ప్రభుత్వ హాస్టళ్ళు, సబ్సిడీపొందే హాస్టళ్లు, 1967–68నుండి వాటికైనఖర్చు, ప్రయోజనం పొందిన బోర్డర్ల సంఖ్య వివరాలు :

### ప్రభుత్వ హాస్టళ్ళు

| సంవత్సరం ప్రాంతం | ప్రభుత్వ హాస్టళ్ళసంఖ్య | ఖర్చుచేసిన మొత్తం | ప్రయోజనం పొందిన బోర్డర్లసంఖ్య |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1967–68 : | | రూ. | |
| ఆంధ్ర ... | 8 | 71,884 | 295 |
| తెలంగాణా... | 17 | 1,84,686 | 526 |
| | 25 | 2,56,570 | 821 |
